ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ fb.com/vaartha
Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
11-12-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 313 పేజీలు: 12 వెల: 6.50

పార్లమెంటులో అవే నిరసనలు, వాగ్వాదాలున 9లో
కర్ణాటక మాజీ సిఎం ఎస్ఎం కృష్ణ కన్నుమూత

# రాజ్యసభ చైర్మన్‌పై అవిశ్వాసం నోటీసు



జగదీప్ ధన్‌ఖడ్

## ఇండియా కూటమి పార్టీల్లో 50 మందికిపైగా సంతకాలు

## బాధాకరమే.. తప్పడం లేదు: జైరామ్ రమేష్

**న్యూఢిల్లీ, డిసెంబరు 10:**కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్‌పై అభిశంసన తీర్మానం ప్రవేశపెట్టింది. చైర్మన్‌పై ఇచ్చిన అవిశ్వాసం నోటీసుపై 50 మందికిపైగా సంతకాలుచేసారు. కాంగ్రెస్, బెంగాల్ టిఎంసి, ఆమ్ ఆద్మీపార్టీ అరవింద్‌కేజ్రీవాల్, అఖిలేష్‌యాదవ్ సమాజ్‌వాదిపార్టీ, తమిళనాడు డిఎంకె, ఆర్జెడిలకు చెందిన ఎంపిలు సంతకాలుచేసిన నోటీసును రాజ్యసభ సెక్రటేరియట్‌కు పంపించారు. ఇండియా కూటమిలోని అన్ని పార్టీలకు మరో ప్రత్యామ్నాయం లేకనే నోటీసు ఇవ్వాల్సి వచ్చిందని కాంగ్రెస ప్రధాన కార్యదర్శి జైరామ్‌రమేష్ అన్నారు. ఈ నిర్ణయం ఎంతో బాధాకరమే అయినా కూడా తప్పనిపరిస్థితుల్లో పార్లమెంటరీ ప్రజాస్వామ్యం పరిరక్షణకోసం ఈ చర్యలు తీసుకోవాల్సి వచ్చిందని ఆయన అన్నారు. టిఎంసి ఎంపి సాగరికఘోష్ మాట్లాడుతూ పార్లమెంటును ప్రస్తుత ప్రభుత్వం ఖూనీచేస్తోందని, పార్లమెంటరీ ప్రజాస్వామ్య పరిరక్షణకోసమే అవిశ్వాస తీర్మానానికి నోటీసు ఇవ్వాల్సి వచ్చిందని అన్నారు. అయితే ప్రతిపక్షానికి తగినంతమంది సభ్యులు లేరని టిఎంసి వర్గీయులు చెపుతున్నారు. లోక్‌సభలో వలే కాకుండా ఇక్కడ అంతమంది లేరని, ఉన్నా మరికొందరు విభేదిస్తారని అందువల్ల ఈ తీర్మానం వీగిపోవచ్చన్న అంచనాలుకూడా ఉన్నాయి. ధన్‌కర్‌పై అవిశ్వాస తీర్మానం ముందుకుపోవాలంటే 50శాతంకుపైగా ఒక్కరయినా ఎక్కువ ఉండాలి. లోక్‌సభలో కూడా ఇదే మెజార్టీతో ఆమోదం పొందుతుంది. విపక్షానికి తగినంత మెజార్టీ లేనంతకాలంధన్‌కర్‌ను తొలగించే వీలుండదని అన్నారు.ఇదిలా ఉంటే జార్జిసోరోస్, సోనియా గాంధీకి సన్నిహిత >>2

## మరో 1000 సచివాలయాల్లో

# ఆధార్ కేంద్రాలు

## జనన మరణాల నమోదుకు కొత్త పోర్టల్



## వచ్చేదంతా వాట్సప్ గవర్నెన్స్

## విభాగాల వారీగా రియల్‌టైమ్ డ్యాష్‌బోర్డులు

## ఆర్టీజీఎస్‌పై సమీక్షలో సిఎం చంద్రబాబు

**విజయవాడ, డిసెంబరు 10,ప్రభాతవార్తప్రతినిధి:** సమర్ధవంతమైన పాలన అందించేలా రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ శాఖలు సాంకేతికతను విస్తృతంగా వినియోగించుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. రియల్‌టైమ్‌లో సమాచారాన్ని సేకరించి మిగిలిన శాఖలతో అనుసంధానం కావాలన్నారు. అన్ని శాఖల సమాచారాన్ని ఆర్టీజీఎస్ సమీకృతం చేసి, మొత్తంగా పర్యవేక్షించాల్సి ఉంటుందని చెప్పారు. మొదటగా ప్రతిశాఖలో సమాచార సేకరణ జరగాలని, తర్వాత ఆ సమాచారాన్ని సమీకృతం చేసుకోవాలని.. అంతిమంగా వాట్సప్ గవర్నెన్స్ ద్వారా అత్యుత్తమ సేవలు అందించాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. మంగళవారం సచివాలయంలో సీఎంవోతో సహా ఆర్టీజీఎస్‌కు చెందిన అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఇకపై వాట్సప్ వేదికగా సరికొత్త వ్యవస్థను తీసుకుని రావాలనుకుంటున్నామన్నారు. ప్రతి ఒక్కరికికి ప్రయోజనవంతంగా ఈ వ్యవస్థ ఉంటుందన్నారు. కుల ధృవీకరణ దగ్గర నుంచి ఆదాయ ధృవీకరణ పత్రం, ఇతర ధృవపత్రాలను పొందేందుకు వాట్సప్‌ను వేదిక చేసుకునేలా వ్యవస్థను రూపొందించాలని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా చెప్పారు. ప్రజల నుంచి వినతులు స్వీకరించేందుకు ఏఐ, డీప్‌టెక్ వంటి టెక్నాలజీ సేవలు వినియోగించుకుని వేగంగా పరిష్కరించాలని సూ చించారు. వినతుల పరిష్కార విధానం, ప్రజల సంతృప్తి స్థాయి కూడా ఆర్టీజీఎస్ పరిశీలించాలని అన్నారు.విజువల్స్ ఇంటిగ్రేషన్ విధానాన్ని మంచి ప్రయోజనకరంగా మనం వినియోగించుకోవాలన్నారు.ఈ దిశలోనే మనం డ్రోన్లు, సీసీ కెమె రాలు, శాటిలైట్లు, ఐవోటీ డివైజ్‌ల ద్వారా సేకరిస్తున్న విజువల్స్‌ను కూడా సమీకృతం చేయాల్సి ఉందని ముఖ్యమంత్రి అధికారులకు చెప్పారు. ఇటీవల గూగుల్ మ్యాప్‌ల ద్వారా గుర్తించిన గంజాయి తోటలను డ్రోన్ల సాయంతో ధృవీకరించుకోవడం జరిగిందన్నారు.దీని వలన మాదక ద్రవ్యాలు,మత్తు పదార్ధాల నియంత్రణకు అత్యంత ఉపయుక్తమవుతుందన్నారు.డ్రోన్లు అన్నిరంగాల్లో మనం వినియోగించుకోవాలనుకుంటున్నాం,ఆ దిశలో మన కార్యచరణ ఉందన్నారు. ఇక రానున్న రోజుల్లో పంట తెగుళ్లను గుర్తించి, రైతులను అప్రమత్తం చేసేందుకు డ్రోన్లు వినియోగించాలని ముఖ్యమంత్రి సూచించారు. వ్యవసాయరంగంలో మనం ఫలితాలు సాధిస్తామన్నారు.తెగుళ్ళ నివారణతో మనం వ్యవసాయ ఉత్పత్తిరంగంలో మంచి ఫలితాలను సాధిస్తామన్నారు. రాష్ట్రంలోని రహదారులపై జరుగుతున్న ప్రమాదాలకు గల కారణాలను అన్వేషించేందుకు డ్రోన్ల ద్వారా ప్రమాద స్థలాలను గుర్తించి పరిష్కరించాలన్నారు.

**ధాన్యం సేకరణపై రైతుల్లో సంతృప్తి** రాష్ట్రంలో ప్రభుత్వం చేపట్టిన ధాన్యం సేకరణపై రైతుల్లో సంతృప్తి వ్యక్తమవుతోందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఐవీఆర్ఎస్ ద్వారా చేపట్టిన అభిప్రాయ సేకరణలో నాణ్యతకు తగ్గ ధర, 48గంటల్లో డబ్బులు జమ చేయడం, రవాణా సౌకర్యం, గోనె సంచుల లభ్యతపై 90 శాతానికి పైగా రైతులు తమ సంతృప్తి వ్యక్తం చేశారని చెప్పారు. సంతృప్తి స్థాయి తెలుసుకోవడం ద్వారా మరింత మెరుగ్గా సేవలు అందిం చవచ్చుని ముఖ్యమంత్రి అన్నారు. ఒకవేళ ఎక్కడైనా అసంతృప్తి ఉంటే ఎందుకు వ్యక్తమవుతోందనే దానిని పరిశీలించి తక్షణం ఆ >>2



మంగళవారం రాజ్యసభకు నామినేషన్లు దాఖలు చేస్తున్న టీడీపీ అభ్యర్థులు సానా సతీష్, బీదా మస్తాన్‌రావు, బిజెపి అభ్యర్థి ఆర్.కృష్ణయ్య

## మూడు రాజ్యసభ సీట్లకు

# ముగ్గురి నామినేషన్లు

## టిడిపి అభ్యర్థులుగా సానా సతీష్, బీదా మస్తాన్‌రావు, బిజెపి తరఫున ఆర్.కృష్ణయ్య

**విజయవాడ,డిసెంబరు 10,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి రాజ్యసభలో ఖాళీ అయిన మూడు ఎంపి స్థానాల భర్తీకి సంబంధించి టిడిపి అభ్యర్థులుగా బీద మస్తాన్ రావు,సానా సతీష్ బాబు,బిజెపి తరుపున ఆర్. కృష్ణయ్యలు నామినేషన్లు దాఖలు చేశారు.మంగళవారం అసెంబ్లీ భవనంలో రాజ్యసభ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆర్.వనితారాణి వద్ద రాజ్యసభ ఎంపి అభ్యర్థులుగా వారు నామినేషన్లను దాఖలు చేశారు.మూడు రాజ్యసభ స్థానాలకు ముగ్గురు అభ్యర్థులే నామినేషన్ల దాఖలు చేయడంతో నామినేషన్ల పరిశీలన, ఉప సంహరణల గడువు అనంతరం వారి ఎన్నిక ఏకగ్రీవం కానుంది.

ఈనామినేషన్ల దాఖలు సమయంలో అభ్యర్థులు తరపున ఆయా పార్టీల ప్రతినిధులుగా రాష్ట్ర మంత్రులు నాదెండ్ల మనోహర్,కొల్లు రవీంధ్ర,అనగాని సత్యప్రసాద్,సత్యకుమార్ యాదవ్, కె.అచ్చన్నాయుడు,పి.నారాయణ, పలువురు ఎంఎల్ఏలు తదితరులు పాల్గొన్నారు. ఇక నామినేషన్లు దాఖలు అనంతరం బీదా మస్తాన్ రావు, సానా సతీశ్, ఆర్. కృష్ణయ్య మీడియాతో మాట్లాడుతూ ఏపీ అభివృద్ధికి తమవంతు కృషి చేస్తామని >>2



## ముఖ్యమంత్రితో వంగవీటి రాధా భేటీ

**విజయవాడ, డిసెంబరు10,ప్రభాతవార్త ప్రతినిధి:** సీఎంవో నుంచి మాజీ ఎంఎల్ఏ, టీడీపీ నేత వంగవీటి రాధాకృష్ణ(రాధా)కు పిలుపు వచ్చింది.దాంతో వెలగపూడి సచివాలయంలోని సీఎంవో కార్యాలయానికి చేరుకున్నారు.ఆయనతో సీఎం చంద్రబాబుతో రాధా ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. అయితే ఈ సమావేశ వివరాలు వెల్లడి కావాల్సి ఉంది.వంగవీటి రాధా రెండు సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేయలేదు. 2019, 2024 ఎన్నికల్లో ఆయన టీడీపీకి విస్తృత ప్రచారం చేసారు.రాధా టీడీపీలో స్దిరమైన నాయకునిగా ఉన్నారు. ఇటీవల ఆయనకు అస్వస్థతకు గురైన సందర్భంలో సీఎం చంద్రబాబు ఆయనను పరామర్శించారు. నారా లోకేష్ నేరుగా ఆయన ఇంటికి వెళ్ళి పరామర్శించారు.రాధాకు టీడీపీ అధిష్టానం గతంలో రెండుపర్యాయాలు శాసనమండలి పదవి ఇవ్వడానికి ఆసక్తి చూపినా ఆయన అంగీకరించలేదుంటున్నారు.అయితే ఇటీవల రాజ్యసభ టిక్కెట్టు ఆయనకు ఇస్తు >>2

# 17న రాష్ట్రపతి రాక

## విస్తృత ఏర్పాట్లకు సిఎస్ ఆదేశం

**విజయవాడ,డిసెంబరు 10,ప్రభాతవార్తప్రతినిధి:** ఆల్ ఇండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ప్రథమ స్నాతకోత్సవంలో పాల్గొనేందుకు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈనెల 17వ తేదీన రానున్న నేపథ్యంలో అందుకు సంబంధించి విస్తృతమైన ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఎయిమ్స్ మంగళగిరిలో ఉంది.ఇక్కడి రాష్ట్రపతి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లపై మంగళవారం రాష్ట్ర సచివాలయంలో సిఎస్ ఆయా శాఖల అధికారులతో సమీక్షించారు.ఈసందర్భంగా సిఎస్ మాట్లాడుతూ దేశప్రథమ పౌరురాలైన రాష్ట్రపతి రాష్ట్రపర్యటన విజయవంతం చేసేందుకు ప్రోటోకాల్ నిబంధనల ప్రకారం ఏ చిన్నపాటి పొరపాట్లకు ఆస్కారంలేని రీతిలో కటుట్టిదిట్టమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఇందుకు సంబంధించి వివిధశాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి రాష్ట్రపతి పర్యటన విజయవంతానికి చర్యలు తీసుకోవాలని సిఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు.



రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



సిఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్

తాత్కాలిక కార్యక్రమం ప్రకారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈనెల 17వ తేదీన ఉ.11.20 గం.లకు భారత వాయుసేన విమానంలో గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకుంటారని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ వెల్లడించారు.తదుపరి అక్కడి నుండి రోడ్డుమార్గంలో బయలుదేరి >>2



మంగళవారం అధికారులతో ఉన్నతస్థాయి సమావేశంలో గృహ నిర్మాణశాఖ పురోగతిపై సమీక్షిస్తున్న మంత్రి పార్థసారధి

## ప్రతి నియోజకవర్గానికి

# ఒక 'మోడల్ కాలనీ'

## శ్వాశత సదుపాయాలకు అధిక ప్రాధాన్యం: మంత్రి పార్థసారధి

**విజయవాడ,డిసెంబరు10,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గానికి ఒక మోడల్ కాలనీగా అభివృద్ధి చేయాలని రాష్ట్ర గృహ నిర్మాణం సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో జరుగుతున్న నిర్మాణాలపై మంగళవారం సచివాలయంలో మంత్రి ఉన్నతస్థాయి సమావేశంలో గృహ నిర్మాణ శాఖ పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఇళ్ల నిర్మాణాలు జరుగుతున్న కాల నీలలో శ్వాసిత మౌలిక సదుపాయాలు కల్పనకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, రహదారులు, మంచినీరు విద్యుత్, డ్రైనేజీ తదితర సదుపాయాలను యుద్ధ ప్రాతిపదికపై ఏర్పాటు చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఈ మోడల్ కాలనీలలో ఏర్పాటు చేయవలసిన మౌలిక సదుపాయాలు కల్పనకు >>2

# వీధికెక్కిన 'మంచు' జగడం

**హైదరాబాద్, (సరూర్‌నగర్) డిసెంబరు 10, ప్రభాతవార్త:** టాలీవుడ్ సీనియర్ నటుడు మోహన్ బాబు ఇంట్లో ఏర్పడ్డ గొడవలు మరింత ముదిరాయి. సోమవారం వ రకు పోలీసుల ఫిర్యాదుల వరకే పరిమితమైన మోహన్ బాబు ఆయన తనయుడు మనోజ్‌లు మంగళవారం వీధి పోరాటానికి దిగారు. శివార్లలోని జల్‌పల్లిలో గల మో హన్ బాబు ఫాం హౌజ్‌లో రెండు రోజులుగా జరుగుతున్న గొడవలు మంగళవారం రాత్రి అనూహ్యంగా ఒకరిపై మరొకరు దాడిచేసుకునే వరకు వెళ్లాయి. మరోవైపు అ టు మోహన్ బాబు, ఇటు మనోజ్ తమకు భద్రత కల్పించాలని పోలీసు ఉన్నతాధికారులను కోరారు. ఇంకోవైపు మోహన్ బాబు ఆయన తనయుడు విష్ణుల గన్ లైసెన్స్‌లను వెంటనే జప్తు చేసి, తుపాకులను స్వాధీనం చేసుకోవాలని రాచకొండ పోలీసు కమిషనర్ సుధీర్ బాబు సిటీ పోలీసులకు సిఫార్సు చేశారు. ఈ ఆదేశాల నేపథ్య ంలో సిటీ పోలీసులు మోహన్ బాబు, విష్ణులకు ఫోన్ చేసి వెంటనే ఆయుధాలను స్వాధీనం చేయాలని ఆదేశించారు. కాగా జల్‌పల్లిలోని తన ఫాం హౌస్ వద్ద గొడవ ల వివరాలను సేకరించేందుకు వచ్చిన మీడియా సిబ్బందిపై మోహన్ బాబు ధూషణలకు పాల్పడుతూ దాడికి దిగారు.

## మోహన్‌బాబు, మనోజ్‌లపై కేసులు నమోదు

## నేడు తమ ఎదుట హాజరుకావాలని మోహన్‌బాబుకు రాచకొండపోలీసుల ఆదేశం

## దూషణలతో మీడియాపై దాడి చేసిన వైనంన

## జల్‌పల్లిలోని ఫామ్‌హౌస్ వద్ద సడలని ఉద్రిక్తత

## తుపాకులు సరెండర్ చేయాలని మోహన్, విష్ణుకు సిటీ పోలీసులు ఆదేశం



మంగళవారం మీడియాపై దాడి చేస్తున్న నటుడు మోహన్‌బాబు

మోహన్ బాబు ప్రవర్తనను నిరసిస్తూ జూబ్లీహి ల్స్‌లోని ఆయన ఇంటి వద్ద మంగళవారం రాత్ర మీడియా సిబ్బంది ధర్నాకు దిగారు. ఇంకోవైపు మోహన్ బాబును బుధవారం ఉదయం తమ ఎదుట హాజరు కావాలని రాచకొండ పోలీసులు ఆదేశించారు. టాలీవుడ్ సీనియర్ నటుడు మోహన్‌బాబు కుటుంబ గొడవలు ముదురుతున్నాయి. సోమవారం నాడు ఫిర్యాదుల వరకు వున్న ఇరువర్గాలు మంగళవారం దాడుల వరకు వెళ్లాయి. సోమవారం సాయంత్రం ఇరువర్గాల మధ్య గొడవలు శాంతించేలా >>2



## ఆర్జీవీకి ముందస్తు

# బెయిలు

**విజయవాడ, డిసెంబరు 10,ప్రభాతవార్త ప్రతినిధి:** రాంగోపాల్‌వర్మకు ఏపీ హైకోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. కాగా దర్యాప్తునకు సహకరించాలని, పోలీసులు కోరినప్పుడు విచారణకు హాజరుకావాలని రాంగోపాల్‌వర్మను ఆదేశించింది. సోషల్ మీడియాలో చంద్రబాబు, పవన్, లోకేశ్‌పై అసభ్యకర పోస్టులపై కేసుకు సంబంధించిన పిటిషన్ పై ఏపీ హైకోర్టు ఇవాళ విచారణ చేపట్టింది. ఈ మేరకు వర్మకు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. కాంట్రవర్సీలకు కేరాఫ్ రామ్ గోపాల్ వర్మకు ముందస్తు బెయిల్‌తో భారీ ఊరట దొరికిందని చెప్పుకోవచ్చు. గతంలో ఆయన తీసిన వ్యూహం అనే సినిమాను తీసారు. తర్వాత చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, నారా లోకేష్, ఆయన సతీమణిలను కించపర్చే విధంగా పోస్టులను పెట్టారని ఇటీవల ఏపీలో పలు పోలీస్ స్టేషన్ లలో ఫిర్యాదులు అందాయి. ఈ క్రమంలో పోలీసులు కేసుల్ని నమోదు చేసి విచారణకు రావాల్సిందిగా పోలీసులు నోటీసులు జారీ చేశారు. కానీ ఆర్జీవీ మాత్రం పోలీసులకు చిక్కకుండా తనకు టైమ్ కావాలని, సినిమాల్లో బిజీగా ఉన్నానని రిక్వెస్ట్ లెటర్ సైతం పంపించారు. మరోవైపు ఏపీ హైకోర్టులో ముందస్తు బెయిల్ ఇవ్వాలని కూడా పిటిషన్ దాఖలు >>2

## సజ్జలపై తొందరపాటు చర్యలొద్దు: హైకోర్టు

**విజయవాడ,డిసెంబరు10,ప్రభాతవార్తప్రతినిధి:** టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న వైసీపీ అగ్రనేత సజ్జల రామకృష్ణారెడ్డికి ఏపీ హైకోర్టులో ఊరట లభించింది. సజ్జల రామ కృష్ణారెడ్డిపై మరో రెండువారాలపాటు తొందరపాటు చర్యలు తీసుకోవద్దని హైకోర్టు పోలీసులను ఆదే శించింది.ఈ కేసులో సజ్జల ముందస్తు బెయిల్ కోరుతూ ఇటీవల పిటిషన్ >>2

# ఎన్‌హెచ్30పై కారు దగ్ధం



## పోలీసుబలగాల హైఅలర్ట్

## ముగిసిన మావోయిస్టు వారోత్సవాలు

**చింతూరు, డిసెంబరు 10 ప్రభాతవార్త :** చింతూరు మండలం సర్వేల గ్రామం సమీపంలో మావోయిస్టు మంగళవారం తెల్లవారుజామున కారును దగ్ధం చేశారు.అయితే కారులో ఉన్న వ్యక్తులను మావోయిస్టులు అపహరించారా?లేక భయంతో పారిపోయారా? తెలియాల్సి ఉంది. డిశంబర్ 2నుండి 8వరకు మావోయిస్టుల >>2



బంగ్లాదేశ్‌లో మైనారిటీలపై దాడులకు నిరసనగా ప్రదర్శన జరిపిన హిందూ సంస్థల సభ్యులు

# రాజ్యసభ ఛైర్మన్‌పై అవిశ్వాసం నోటీసు

>> సంబంధాలున్నాయన్న వివాదంపై పార్లమెంటు మంగళవారం కూడా వాయిదాపడింది. బిజెపి ఎంపీలు సభలో ఒక్కసారిగా లేచి సభను సజావుగా సాగనీయండలేదని ఆరోపించారు. విపక్ష ఎంపీలు ఉత్తర్‌ప్రదేశ్‌లోని సంభాల్‌మసీదు సర్వే పరంగా తలెత్తిన హింస, రైతుల కనీసమద్దతుధర ఆందోళన, మణిపూర్ హింస వంటి వాటిపై చర్చించాలంటూ పట్టుబడుతుండటంతో మంగళవారంకూడా వాయిదా పడ్డాయి. ప్రతిరోజు కూడా చర్చజరగాలని మేం పట్టుబడుతున్నా ఇష్టపడటంలేదని కాంగ్రెస్ సభ్యురాలుప్రియాంక గాంధీ వాద్రా మీడియాతో మాట్లాడుతూ చెప్పారు. ఇక బిజెపి పరంగా మంత్రి గిరిరాజ్‌సింగ్ మాట్లాడుతూ కాంగ్రెస్ కపటనాటకం ఆడుతున్నారని, జార్జిసోరోస్‌తో సోనియాకు ఉన్న సంబంధాలపై ఎందుకు స్పష్టత నివ్వడంలేదంటూ విమర్శించారు. గడచిన రెండురోజులుగా సోరోస్ అంశం రాజ్యసభను కుదిపేస్తోంది. స్వతంత్రకాశ్మీర్ కావాలన్న వివాదాస్పదమైన వాదాలురావడంతో ఈ లింకు భారత ప్రతిష్టకు మచ్చతెస్తోందని, దేశ భద్రత ఆందోళనకరం అవుతుందని అన్నారు. నడ్డా లేవనెత్తిన వివాదాన్ని మల్లికార్జునఖర్గే తూర్పారబట్టారు. దీనితో ఇరుపక్షాల ఎంపీలు లేచి నిరసనలు తెలపడంతో పదేపదే వాయిదాలుపడుతూ వచ్చాయి. రాజ్యసభ ఛైర్మన్ చర్యకు విముఖత ప్రకటించడంతో కాంగ్రెస్ ఆయనపై అవిశ్వాసం ప్రవేశపెట్టింది. జగదీప్‌ధన్‌కర్ సోనియాపై వచ్చిన అన్ని వ్యాఖ్యలను ఆమోదించారని, బిజెపి ఎంపీలు ఇచ్చిన 11 నోటీసులను అనుమతించారని, తాము లేవనెత్తిన అంశాలను మాత్రం తిరస్కరించారన్నారు. సభాపక్ష నాయకుడు అబద్ధాలు చెప్తున్నారని కాంగ్రెస్ వాదించింది. బిజెపి ఎంపీలు అక్కడితో ఆగకుండా రాహుల్‌గాంధీ దేశద్రోహి అని మాట్లాడుతూ సోరోస్‌తోపాటు కొనిన అమెరికా ఏజెన్సీ లమద్దతుతో భారత్‌ను నిర్వీర్యంచేసే కుట్రలుజరుగుతున్నాయన్నారు. అయితే అమెరికా ప్రభుత్వం మాత్రం బిజెపి చేస్తున్న వాదనలపై స్పందించింది. అవి ఎంతమాత్రం వాస్తవం కావన్నారు. భారత్‌లోని అధికార పార్టీ ఇలాంటి ఆరోపణలుచేయడం తీవ్రనిరుత్సాహాన్ని కలిగించిందని అన్నారు. ప్రభుత్వం స్వతంత్ర సంస్థలతో కలిసి పనిచేస్తుందని వృత్తిపరమైన అభివృద్ధి, సామర్థ్యం పెంపు వంటివాటికి ప్రోత్సాహం ఇస్తుం దన్నారు. అంతేకాకుండా సంపాదకీయనిర్ణయాల్లో ఎట్టిపరిస్థితుల్లోను జోక్యం చేసుకోదన్నారు.

## మూడు రాజ్యసభ సీట్లకు ముగ్గురి నామినేషన్లు

>> చెప్పారు. చంద్రబాబు అధ్యక్షతలో ఏపీ అన్ని రంగాల్లో ముందుకెళ్లేందుకు ప్రయత్నం జరుగుతుందని, వారికితోడు మేముకూడా తమవంతు సహకారం అందిస్తామని చెప్పారు. రాజ్యసభ సభ్యులుగా తమకు అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలిపారు. బీజేపీ తరుపున రాజ్యసభ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన ఆర్. కృష్ణయ్య మీడియాతో మాట్లాడుతూ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ఏపార్టీలో ఉన్నా నేను బీసీల సంక్షేమంకోసం పనిచేస్తానని స్పష్టం చేశారు. నేను ఏ పార్టీలోకి వెళ్లలేదు నన్ను పిలిచి సీటిచ్చారని పేర్కొన్నారు. బీజేపీయే తనను ఆహ్వానించి రాజ్యసభ సీటు ఇచ్చిందని ఆర్. కృష్ణయ్య తెలిపారు. తనను రాజ్యసభకు ఎంపిక చేసిన ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, ఏపీ సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఏపీ బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరికి ఆర్. కృష్ణయ్య అభినందనలు తెలిపారు.

## సజ్జలపై తొందరపాటు చర్యలొద్దు: హైకోర్టు

>> దాఖలు చేశారు. కూటమి ప్రభుత్వం అధికా రంలోకి వచ్చాక తమను వేధిస్తున్నారని సజ్జల ఆరోపించారు. ముఖ్యంగా, తనపై 41ఎ నోటీసులకు అవకాశం లేని సెక్షన్లతో కేసులు పెట్టి అరెస్ట్‌చేయాలని ప్రయత్నిస్తున్నారని వివరించారు. అందుకే తనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలని సజ్జల కోర్టును కోరారు. ఈ పిటిషన్ పై ఉన్నతన్యాయస్థానం నేడు విచారణ చేపట్టింది. ఇరువైపులా వాదనలు విన్న హైకోర్టు గతఆదేశాలను మరోరెండువారాలు పొడిగించింది. తదుపరివిచారణను రెండువారాలకు వాయిదా వేసింది.

# ఆధార్ కేంద్రాలు

>> సమస్యను పరిష్కరించాలని సూచించారు. సోషల్ మీడియాలో వచ్చే సమాచార ప్రామాణికతను విశ్లేషించి, అవసరమైతే తగిన చర్యలు తీసుకోవాలని చెప్పారు.

**95 శాతం దాటిన హౌస్‌హోల్డ్ ట్యాగింగ్ :** రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన హౌస్‌హోల్డ్ జియో ట్యాగింగ్ చివరి దశకు వచ్చిందని, ఇప్పటికే 95 శాతం కుటుంబాల జియో ట్యాగింగ్ పూర్తిచేశామని అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ట్యాగింగ్ సక్రమంగా జరిగిందా, లేదా అనేది సరిచూసుకోవాలని ముఖ్యమంత్రి చెప్పారు. **రూ.20 కోట్లతో వెయ్యి ఆధార్ కిట్ల కొనుగోలు :** ఆధార్ సంబంధిత సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఇందుకు అవసరమైన మరో వెయ్యి ఆధార్ కిట్ల కొనుగోలుకు సంబంధించిన రూ.20కోట్ల నిధుల మంజూరుకు ముఖ్యమంత్రి అనుమతిచ్చారు. వీలైనంత త్వరగా గ్రామ-వార్డు సచివాలయాల్లో వెయ్యిఆధార్ సెంటర్లను ఏర్పాటు చేయాలని సూచించారు. **ప్రత్యేక పోర్టల్ నందు భారీ ప్రాజెక్టుల ప్రగతి :** రాష్ట్రంలో రూ.100 కోట్లకు పైగా వ్యయంతో చేపట్టిన వివిధ ప్రాజెక్టుల పర్యవేక్షణకు ఒక పోర్టల్‌ను రూపొందించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ఈ పోర్టల్‌లో కేంద్ర ప్రభుత్వ పరిధిలో చేపడుతున్న 80 ప్రాజెక్టుల సమాచారాన్ని రియల్‌టైమ్‌లో అప్‌డేట్ చేయాలని చెప్పారు. **జననమరణ ధృవ పత్రాలకు కొత్త పోర్టల్ :** రాష్ట్రంలో జనన - మరణ ధృవపత్రాలు పొందేందుకు తలెత్తుతున్న ఇబ్బందులకు శాశ్వత పరిష్కారంగా తీసుకువస్తున్న నూతన వెబ్ పోర్టల్‌ను వచ్చే ఏడాది జనవరి 1న ప్రారంభించాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. పంచాయతీ రాజ్ - పట్టణాభివృద్ధి శాఖల సమన్వయంతో ఈ పోర్టల్ కొనసాగాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.

# ఎన్‌హెచ్30పై కారు దగ్ధం

>> వారోత్సవాలు ఉండటంతో ఎటువంటి అవాంఛ నీయ ఘటనలు జరగకుండా డిశంబర్1 నుండే జాతీయ రహదారి ఎన్.హెచ్.30పై రాత్రి సమయంలో రాకపోకలను పోలీసులు పూర్తి స్థాయిలో నిలిపివేశారు. ఎటపాక మండలం నెల్లిపాక వద్ద పోలీసులు,సిఆర్‌పిఎఫ్ బలగాలు విధులు నిర్వహిస్తూ భద్రాచలం వైపు నుండి చింతూరు వచ్చే అన్ని వాహనాలను వయా కూనవరం వైపుగా మళ్ళిస్తున్నారు. చింతూరు మండలం చట్టి సమీపంలో కూనవరం జంక్షన్ వద్ద చింతూరు పోలీసులు పికెట్ ఏర్పాటు చేసి చింతూరు వైపు నుండి జాతీయ రహదారిపై భద్రాచలం వైపు వెళ్ళే అన్ని వాహనాలను కూనవరం మీదుగా భద్రాచలం వెళ్ళవలసిందిగా సూచిస్తున్నారు. రాత్రి సమయంలో తిరిగే అన్ని బస్సు సర్వీసులను నిలిపివేశారు. అయినా చింతూరు మండలం సర్వేల వద్ద మావోయిస్టులు కారును దగ్ధం చేయటం, ఘటన స్థలం వద్ద ఎటువంటి లేక దొరకకపోవటం, కారుకు సంబంధించి ఏ వ్యక్తులు కూడా ఇప్పటి వరకు ఎటువంటి సమాచారం తెలియకపోవటం, ఘటన స్థలంలో కారు డీజిల్ ట్యాంక్ మూత తీసి అందులో డీజిల్‌తో కారును దగ్ధం చేసినట్లు స్పష్టం అవుతుంది. కారులోకి రోడ్డు ప్రక్కన ఉండే మొద్దులు వేసి కారును దగ్ధం చేయటం సంచలనంగా మారింది. కారుకు సంబంధించిన ఎటువంటి ఆనవాళ్ళు అక్కడ లభించలేదు. మావోయిస్టులు వస్తే అయితే గత ఏడాది డిశంబర్ 20న ఇదే జాతీయ రహదారిపై వీరాపురం వద్ద కారును దగ్ధం చేసిన మావోయిస్టులు బ్యానర్లు అక్కడ ఆ ప్రాంతంలో వెదజల్లారు. కాని సర్వేల వద్ద జరిగిన ఘటన స్థలంలో ఎటువంటి ఆనవాళ్ళు లభించలేదు. కారు నెంబర్ కాని,ఎటువంటి వివరాలు లేకపోవటంతో పోలీసులు ఇంజన్ నెంబర్ సహాయం తో చిరునామా తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు. చింతూరు వైపు నుంచి భద్రాచలం వెళ్ళే వాహనాలు జాతీయ రహదారిపై వెళ్ళ కుండా ,కూనవరం మీదుగా వెళ్లేలా సూచి స్తున్నా ఈ ప్రాంతంలో రహస్య రహదారులపై అవగాహన ఉన్న కొందరు చట్టి వద్ద రెడ్‌క్రాస్ భవనం వెనకవైపు నుంచి ఉన్న రోడ్డు మీదుగా జాతీయ రహదారిపైకి సింగనగూడెం వద్ద ప్రవేశి స్తున్నారు. మరో రహదారి వర్థిస్‌ఫుడ్‌లోని కుంకుమ సమీపంలో ఉన్న చిడుమూరు మీదుగా వయా బుర్కనకోట నుండి జాతీయ రహదారి మీదకు వచ్చి భద్రాచలం వైపు వెళ్తున్నారు. ఈ రెండు మార్గాల్లో వెళ్ళే వాళ్ళు పోలీసుల ఆదేశాలను ధిక్కరించి ,కూనవరం మీదుగా వెళ్ళ లేక,పోలీసుల కూనవరం చెక్‌పాయింట్‌కు సం బంధంలేని ప్రాంతం నుంచి ప్రయాణిస్తున్నారు. ఈ నేపధ్యంలోనే ఈ ఘటన చోటుచేసుకుంది. కారులో ప్రయాణిస్తున్న వ్యక్తులు ఎం త మంది. వాళ్ళు ఎక్కడ ఉన్నారు. భయంతో పారిపోయారా లేక కారును దగ్ధం చేసిన మావోయిస్టులు వారిని అపహరించారా?,కారు ఇన్సురెన్స్ కోసం ఏమైనా కారుకు సంబంధించిన వ్యక్తులే ఏమైనా దగ్ధం చేశారా? అనే అనుమానాలతో అనేక కోణాల్లోపోలీసులు కూపీలాగుతున్నారు. పోలీసు బలగాలు హై అలర్ట్ ప్రకటించాయి. సాయంత్రం 5గంllలనుంచే జాతీయ రహదారిపై వాహనాలు వెళ్ళకుండా నిలిపివేశారు. నిత్యం వందలాది వాహనాలతో కళకళలాడే జాతీయ రహదారిపై ఒక్క వాహనం కూడా లేకపోవటంతో నిశబ్ద వాతవరణం నెలకొంది. ఇది తాజా పరిస్దితి.



మంగళవారం న్యూఢిల్లీలో మానవ హక్కుల దినోత్సవాన్ని జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న రాష్ట్రపతి ముర్ము

# సచివాలయంలో ఆశ కార్యకర్త ఆత్మహత్యాయత్నం
## ఎంఎల్‌హెచ్‌పి వేధింపులతో తీవ్ర మనస్థాపం

**ఉరవకొండ, డిసెంబరు 10 ప్రభాతవార్త:** అనంతపురం జిల్లా ఉరవకొండ పట్టణంలోని లక్ష్మినరసింహ కాలనీలోగల సచివాలయం-5 పరిధిలో పనిచేసే శర్మాస్‌బీ అనే ఆశ కార్యకర్త మంగళవారం సచివాల యంలోనే ఆత్మహతా య్యత్నం చేయడం కలకలం రేపింది. సాయంత్రం సచివాలయంలో ఉద్యోగులందరూ చూస్తుండగానే ఆమె వివిధ రకాల మాత్రలు మింగి ఆత్మహత్యా యత్నం చేసి కుప్పకూలిపోగా తోటి ఉద్యోగులు ఆమెను స్థానిక ప్రభుత్వాసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. బీపీ మీటర్ కనబడకుండా పోయినప్పటి నుంచి అదే సచివాలయం పరిధిలో పనిచేసే ఎంఎల్‌హెచ్‌పీ శర్మాస్‌బీను ఇష్టారాజ్యంగా తిడుతూ అందరి ముందు అవమానపర్చేలా వ్యవహరిస్తుండటం, మంగళవారం కూడా ఇదే విషయమై దూషించడంతో తీవ్ర మనస్థాపంతో ఆమె ఆత్మహత్యా యత్నం చేసినట్లు తోటి ఆశ కార్యకర్తలు మీడియాకు తెలిపారు. ఆత్మహత్యా యత్నం చేసిన శర్మాస్‌బీ ప్రస్తుతం కోలుకొంటుండగా ఘటనపై వైద్య ఆరోగ్యశాఖ అధికారులు విచారణ చేపట్టినట్లు తెలిసింది. పోలీసులు బాధితురాలి స్టేట్‌మెంట్ రికార్డు చేసినట్లు సమాచారం.

## నేడు,రేపు కలెక్టర్ల సమావేశం
### ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రెండో సారి

**విజయవాడ, డిసెంబరు 10,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో బుధవారం నుంచి రెండు రోజుల పాటు కలెక్టర్ల సమావేశం జరగనుంది. వెలగపూడి సచివా లయంలో సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన బుధ,గురువారాల్లో ఈ సదస్సు జరగనుంది. ఆరు నెలల పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, స్వర్ణాంధ్ర విజన్ 2047 డాక్యుమెంట్, నూతనంగా తీసు కొచ్చిన పాలసీలు, వంటి అంశాలపై సీఎం దిశానిర్దేశం చేయనున్నారు. రానున్న నాలుగున్నరేళ్లు ఏ విధమైన లక్ష్యాలతో ముందుకెళ్లాలన్న అం శంపై ఈ సమావేశంలో చర్చించనున్నారు. 26 జిల్లాల కలెక్టర్లు, 40 శాఖల అధిపతులతో జరిగే ఈ సదస్సులో వారి అభిప్రాయాలను సీఎం తెలుసుకోనున్నారు. అయితే గత ప్రభుత్వం ఐదేళ్లలో కేవలం ఒకే ఒకసారి మాత్రమే కలెక్టర్లతో సమా వేశం నిర్వహించగా కూటమి ప్రభుత్వం ఏర్పడ్డ ఆరు నెలల్లోనే రెండవ సారి సమావేశం నిర్వహి స్తోంది.

## ముఖ్యమంత్రితో రాధా భేటీ

>> న్నారనే ప్రచారం జరిగింది. అనుహ్యంగా ఆ సీటు ఆయనకు దక్కలేదు, ఈ క్రమంలో జనసేన రాజ్యసభ సీటుకు పోటీకి రాకపోవడంతో నాగేంద్రబాబు ఏపీ కేబినెట్‌లో బెర్తు ఖాయం చేసినట్లు చంద్రబాబు ప్రకటించారు. ఈ అంశంపై రాధా ఏ విధంగా స్పందించకపోగా, అధిష్టానం అవస రాన్ని బట్టి తనను వినియోగించుకుంటుందని ఈ విషయంలో తనకు ఎటువంటి ఇబ్బంది లేదని తెలికగా తీసివేసారు. అయితే రాధాకు ప్రభుత్వపరంగా బాధ్యత అప్పగించడం బాగుం టుందనే అభిప్రాయం మంత్రి నారా లోకేష్ సీఎం చంద్రబాబు వద్ద వ్యక్తం చేసినట్లు ఈ ఉదయం కథనాలు విస్తృతంగా ప్రచారంలోకి వచ్చాయి. ఈ పరిణామాలనడుమ రాధాను సీఎంవోకు పిలిపించడం రాధా వర్గీయుల్లో ఆశ్చర్యం కలిగిస్తోంది, ఆయనను ఎందుకు సీఎం పిలిపించి మాట్లాడారనే అంశంపై ఇంకా స్పష్టత రాలేదు. రాధా సేవలు పార్టీకి, ప్రభుత్వానికి అవసరమని చంద్రబాబు వారిద్దరి బేటీలో వ్యాఖ్యానించినట్లు కథనం.

## ఆర్జీవీకి ముందస్తు బెయిలు

>> చేశారు. ఈ క్రమంలో ప్రస్తుతం ఏపీ హైకోర్టు మాత్రం. కీలక ఆదేశాలు ఇచ్చినట్లు తెలుస్తోంది. ఆర్జీవీపై నమోదైన కేసులపై ముం దస్తు బెయిల్ ఇస్తు ఏపీ హైకోర్టు తాజాగా, ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలుస్తోంది. అయితే అప్పుడెప్పుడో తాను మాట్లాడిన మాటలపై వారు స్పందించకుండా మరేవరో స్పందించి ఫిర్యాదులు చేయడం ఏంటని ఆర్జీవీ ఫైర్ అయ్యారు. దీని వెనకాల ఎవరో ఉన్నారని మం డిపడ్డారు. అంతేకాకుండా తాను ఆన్‌లైన్ లో పోలీసుల ఎదుట హాజరవుతానని చెప్పారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 10/12/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:24
1st Prize Rs.100000/- 097661
2nd Prize Rs.7000/- 38678
3rd Prize Rs.3500/-
07406 30147 30759 42888 43119
44064 49164 76835 79750 90268
4th Prize Rs.200/-
0077 0586 1317 1593 1756
2351 2970 3814 4250 5627
5th Prize Rs.100/-
0093 0704 2069 2815 3179
4459 7455 7456 7639 7887
6th Prize Rs.50/-
0003 2461 4106 6558 8219 9187
0121 2517 4303 6564 8268 9208
0218 2561 4386 6829 8283 9260
0298 2575 4527 6901 8297 9314
0416 2669 5361 7052 8308 9503
0468 2913 5429 7103 8313 9555
0565 2940 5596 7148 8346 9573
0750 3065 5746 7202 8402 9584
1167 3085 5835 7291 8429 9595
1605 3108 6008 7437 8702 9642
1708 3141 6116 7484 8813 9659
1872 3142 6148 7547 8848 9682
1882 3343 6192 7645 8859 9842
1946 3345 6284 7742 8914 9894
2169 3448 6399 7773 9097 9984
2181 3641 6486 7816 9143
2348 3688 6499 8074 9182

SINGAM SERIES Dr No:24
1st Prize Rs.100000/- 456392
2nd Prize Rs.7000/- 57168
3rd Prize Rs.3500/-
00255 07629 15780 51494 58956
70869 84211 89968 91457 92403
4th Prize Rs.200/-
0235 0293 1573 1779 3850
5149 5658 6591 6641 9410
5th Prize Rs.100/-
0812 2880 2947 4001 4945
5589 7153 9204 9360 9818
6th Prize Rs.50/-
0086 2202 4146 5486 6662 8727
0155 2249 4463 5615 6673 8814
0371 2251 4544 5635 6700 8855
0612 2264 4724 5737 6896 9100
0647 2428 4729 5756 6934 9127
0680 2502 4765 5808 7014 9165
0889 2793 4785 5876 7399 9265
0950 2806 4820 6016 7472 9333
1019 3524 4860 6018 7634 9449
1138 3565 4863 6150 7731 9534
1218 3573 4931 6206 7827 9648
1247 3683 4997 6218 8063 9686
1332 3742 5004 6254 8345 9687
1380 3805 5080 6297 8432 9730
1453 3890 5136 6351 8445 9884
1590 3895 5143 6477 8494
2121 4021 5442 6503 8582

KUIL SERIES Dr No:24
1st Prize Rs.100000/- 025647
2nd Prize Rs.7000/- 08315
3rd Prize Rs.3500/-
00159 16667 23910 35082 46523
63684 70700 71348 79419 92036
4th Prize Rs.200/-
0210 2759 2930 3461 5852
6729 7099 8250 8256 9114
5th Prize Rs.100/-
0019 0147 0453 0635 1376
3762 5913 7908 8268 9366
6th Prize Rs.50/-
0039 1827 3982 6073 7124 8396
0053 1994 4161 6074 7205 8645
0136 2194 4299 6102 7305 8937
0269 2221 4311 6228 7340 9065
0489 2225 4462 6236 7389 9070
0575 2566 4617 6241 7410 9115
0623 2694 4670 6323 7436 9423
0652 2881 4794 6415 7510 9455
0659 3366 4815 6549 7552 9585
0663 3394 4998 6569 7653 9647
0733 3431 5021 6598 7731 9742
0783 3589 5114 6668 7883 9844
0790 3655 5248 6688 7926 9847
0889 3718 5541 6753 7963 9883
1150 3768 5570 6798 8029 9892
1257 3779 5677 6943 8262
1449 3874 5952 6985 8328

ROSA SERIES Dr No:24
1st Prize Rs.100000/- 199291
2nd Prize Rs.7000/- 83850
3rd Prize Rs.3500/-
02422 09173 37099 37610 50487
54380 79111 81204 87166 97059
4th Prize Rs.200/-
1143 2989 3407 3442 3664
4036 5261 5351 7591 7797
5th Prize Rs.100/-
0256 1352 2775 3010 3087
3755 4006 7043 8982 9186
6th Prize Rs.50/-
0019 1841 2817 4726 6247 7933
0057 1939 2885 4747 6429 7958
0082 1977 2980 4924 6491 7966
0325 2134 3143 4934 6860 8041
0460 2136 3398 5017 6872 8055
0526 2143 3486 5054 6933 8289
0697 2197 3532 5059 7007 8313
0804 2309 3603 5124 7081 8339
0885 2328 3696 5330 7399 8948
0947 2344 3729 5466 7420 8970
0956 2418 3760 5508 7582 9373
0983 2467 3892 5525 7599 9428
1161 2486 4120 5600 7604 9498
1485 2578 4429 5650 7614 9604
1799 2715 4517 5767 7802 9725
1826 2730 4555 6204 7924
1833 2768 4673 6216 7930

KUMARAN SERIES Dr No:24
1st Prize Rs.100000/- 523288
2nd Prize Rs.7000/- 43847
3rd Prize Rs.3500/-
01713 12961 28930 43149 59915
61099 61314 67673 69429 82129
4th Prize Rs.200/-
0535 1192 1737 6261 6263
7292 7901 8184 9295 9770
5th Prize Rs.100/-
0136 0171 1158 1786 1998
2585 3036 3556 5876 9707
6th Prize Rs.50/-
0116 2042 3136 4900 6627 8841
0279 2201 3159 4984 6691 8860
0311 2429 3188 5180 6851 8916
0421 2525 3243 5538 6931 9133
0519 2537 3363 5588 7374 9252
0549 2567 3633 5716 7457 9280
0567 2622 3734 5788 7501 9462
0639 2634 3744 5816 7513 9507
0999 2652 3790 5836 7681 9573
1365 2677 3799 5844 8084 9575
1367 2694 3986 5888 8109 9597
1412 2707 4172 6305 8220 9656
1658 2725 4188 6389 8242 9713
1676 2728 4465 6471 8478 9836
1703 2822 4487 6530 8562 9947
1871 2853 4625 6532 8832
2017 2870 4781 6561 8834

VISHNU SERIES Dr No:24
1st Prize Rs.100000/- 632760
2nd Prize Rs.7000/- 36103
3rd Prize Rs.3500/-
05159 23946 24463 28818 29142
35964 49814 54657 79612 87241
4th Prize Rs.200/-
0061 2798 3015 3100 3939
4591 5671 8553 8929 9231
5th Prize Rs.100/-
0099 0589 4590 4881 7253
7321 7397 7652 8123 9255
6th Prize Rs.50/-
0002 1123 2724 4528 7154 9201
0016 1191 2769 4664 7582 9264
0017 1218 2797 4942 7692 9280
0090 1243 2842 5394 7761 9314
0121 1300 2988 5820 7771 9422
0135 1392 3034 5832 7896 9424
0152 1447 3048 5890 7906 9503
0338 1534 3454 5933 8074 9526
0458 1673 3462 6145 8181 9555
0501 1732 3537 6337 8208 9563
0505 1922 3771 6415 8267 9646
0585 1972 3929 6434 8312 9771
0591 2185 3972 6518 8592 9866
0736 2307 4177 6557 8601 9869
0834 2343 4213 6590 8719 9994
0870 2553 4269 6605 9009
1015 2701 4362 6829 9155

THE GOVERNMENT OF BODOLAND
Results of 10/12/2024
M.R.P. ₹.2/-

DEAR SERIES Dr No:24
1st Prize Rs.100000/- 739142
2nd Prize Rs.7000/- 70427
3rd Prize Rs.3500/-
15737 27011 36875 59635 64620
66008 70881 71218 79290 89509
4th Prize Rs.200/-
1492 1736 2346 3771 4496
6197 7969 8019 9070 9222
5th Prize Rs.100/-
2660 3277 3752 4462 6787
6815 7800 7965 9206 9486
6th Prize Rs.50/-
0060 1288 2794 4911 6742 8528
0078 1468 2832 4974 6769 8560
0109 1592 2999 4989 7086 8614
0186 1742 3307 5122 7147 8652
0258 1755 3318 5334 7209 8710
0306 1816 3464 5398 7230 8844
0415 1817 3492 5435 7335 8951
0442 2045 3612 5568 7349 9029
0555 2165 4019 5652 7511 9343
0556 2210 4206 5879 7671 9353
0638 2376 4414 5939 7692 9634
0750 2405 4585 5955 7702 9636
0888 2486 4737 6093 7848 9723
1025 2492 4759 6336 8025 9746
1033 2697 4800 6435 8089 9913
1059 2710 4809 6487 8351
1086 2738 4844 6611 8513

THANGAM SERIES Dr No:24
1st Prize Rs.100000/- 284144
2nd Prize Rs.7000/- 50665
3rd Prize Rs.3500/-
03848 05144 09325 19281 37550
46107 54937 65083 80837 95340
4th Prize Rs.200/-
1113 4016 4285 4541 6170
6223 7261 8912 9085 9823
5th Prize Rs.100/-
0369 0722 2619 3214 4486
5826 6378 7927 9321 9902
6th Prize Rs.50/-
0076 1734 3490 5213 6160 7735
0644 1736 3542 5373 6180 8188
0662 1818 3567 5380 6225 8279
0956 2160 3668 5601 6234 8637
1030 2333 4028 5606 6310 8785
1138 2334 4168 5609 6395 8951
1206 2400 4185 5617 6592 9184
1222 2641 4389 5621 6645 9314
1246 2649 4414 5691 6723 9422
1250 2704 4614 5715 6802 9497
1400 2724 4671 5786 6887 9516
1444 2953 4713 5812 7090 9556
1524 3003 4754 5817 7163 9740
1533 3064 4898 5827 7314 9745
1596 3070 5028 6027 7361 9861
1645 3299 5159 6037 7690
1668 3366 5198 6118 7731

ABBLE SERIES Dr No:24
1st Prize Rs.100000/- 418346
2nd Prize Rs.7000/- 72904
3rd Prize Rs.3500/-
06063 14639 23203 43163 45992
49314 63319 71187 78679 94396
4th Prize Rs.200/-
5527 6131 6402 6744 6765
8434 8648 8934 9317 9965
5th Prize Rs.100/-
0493 3757 3820 3880 4306
4470 5728 7590 8047 9905
6th Prize Rs.50/-
0060 1726 3033 3991 5473 7827
0065 1883 3042 4072 5625 8115
0157 1898 3082 4191 5725 8246
0275 1917 3124 4193 5830 8608
0417 1992 3247 4457 5948 8625
0624 2016 3385 4461 6332 8867
0807 2029 3458 4508 6542 8878
1101 2051 3478 4594 6627 8912
1110 2187 3502 4869 6634 8990
1123 2198 3541 4933 7044 9074
1168 2259 3549 5041 7201 9195
1227 2514 3573 5208 7208 9203
1261 2739 3669 5262 7316 9296
1387 2755 3680 5331 7509 9621
1602 2771 3762 5354 7638 9693
1659 2917 3786 5410 7756
1695 3032 3846 5421 7808

NALLANERAM SERIES Dr No:24
1st Prize Rs.100000/- 246146
2nd Prize Rs.7000/- 72420
3rd Prize Rs.3500/-
08940 12638 15658 38378 44970
54133 65641 66635 82256 85736
4th Prize Rs.200/-
1632 2517 2546 3007 3329
3737 7440 7804 8011 9836
5th Prize Rs.100/-
0126 0930 1844 2102 3262
5215 5615 5897 8228 9008
6th Prize Rs.50/-
0066 1551 2767 5668 7082 8367
0240 1579 2769 5806 7085 8515
0550 1669 2885 5817 7539 8547
0626 1709 2910 5931 7723 8723
0677 1720 3229 5933 7735 8745
0688 1750 3249 6132 7763 8766
0997 1942 3276 6152 7780 8828
1011 2095 3422 6185 7785 9024
1089 2171 3602 6315 7821 9064
1093 2218 3638 6426 7853 9114
1102 2284 4348 6687 7903 9303
1169 2293 4531 6719 7969 9363
1232 2314 4567 6730 8001 9796
1247 2475 4835 6781 8007 9848
1435 2518 4911 6915 8127 9913
1491 2550 5257 6964 8303
1550 2711 5544 7007 8351

SWARNALAXMI SERIES Dr No:24
1st Prize Rs.100000/- 948193
2nd Prize Rs.7000/- 83271
3rd Prize Rs.3500/-
15567 26701 37144 48549 59274
61170 61830 72213 83812 94178
4th Prize Rs.200/-
0345 2118 2580 3157 4063
4576 5522 5822 7575 8592
5th Prize Rs.100/-
0738 0945 0999 2013 3734
8226 9007 9189 9457 9780
6th Prize Rs.50/-
0010 1283 3717 5257 7578 8843
0120 1397 3814 5408 7632 8915
0162 1463 3817 5472 7690 8925
0370 1473 3902 5701 7733 8927
0458 1483 4038 5745 7779 8990
0550 1551 4298 5755 7818 9202
0560 1579 4350 6117 7834 9271
0729 1872 4424 6210 7918 9374
0901 2234 4458 6315 7956 9395
0946 2579 4500 6325 8004 9399
0959 2657 4694 6684 8007 9696
0960 2802 4873 6789 8253 9703
1007 2857 4942 6971 8470 9799
1048 3034 5035 7149 8637 9843
1094 3263 5177 7374 8690 9878
1115 3588 5178 7418 8794
1121 3598 5256 7529 8822

LION SERIES Dr No:24
1st Prize Rs.100000/- 836781
2nd Prize Rs.7000/- 82824
3rd Prize Rs.3500/-
14664 25797 36350 47451 58461
58875 69145 71394 82354 93409
4th Prize Rs.200/-
0142 1460 1945 3774 5267
6102 6767 7400 7909 8287
5th Prize Rs.100/-
2102 3384 4558 4899 5254
5491 7643 8601 9481 9624
6th Prize Rs.50/-
0096 1626 2758 4620 6411 8390
0127 1637 2817 4743 6807 8617
0242 1743 2839 4910 6843 8654
0271 1756 2974 5144 6909 8679
0474 1768 2982 5172 7060 8790
0813 1851 3017 5311 7173 8874
0873 1944 3044 5534 7268 8884
0913 2086 3060 5601 7269 9129
1003 2101 3321 5620 7450 9437
1075 2203 3329 5677 7844 9739
1136 2205 3376 5678 7868 9780
1161 2285 3451 6091 7976 9889
1236 2302 3563 6128 8217 9905
1425 2448 3623 6224 8262 9986
1443 2644 3863 6240 8293 9988
1495 2688 3938 6242 8317
1522 2694 4224 6289 8342

# ఒక 'మోడల్ కాలనీ'

>> అవసరమైన నిధులు పై వెంటనే నివేదికను తయారు చేయాలని,ఆ నివేదిక ప్రకారం ఈ కాలనీల అభివృద్ధికి అవసరమైన నిధులను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరుకు ప్రయిత్నం చేద్దామని మంత్రి తెలియజేశారు.ప్రస్తుతం ప్రతి లబ్దిదారునికి తక్కువ వడ్డీకి ఇస్తున్న 35 వేల రూపాయలు రుణాన్ని లక్ష రూపాయలకు పెంచేవిధంగా ప్రణాళిక తయారు చేయాలని మంత్రి ఆదేశించేరు.లబ్దిదారుకులకు ఇళ్ళ నిర్మాణాలలో ఇసుక,ఇతర సామాగ్రికి ఏవిధమైన ఇబ్బందులు ఎదురుకాకుండా చూడాలని మంత్రి సూచించేరు. ఇప్పటికే నిర్మాణాలు ప్రారంభించిన ఇళ్లను త్వరగా పూర్తి చేయడానికి అవసరమైన చర్యలు చేపట్టాలని,సకాలంలో గృహనిర్మాణాలు పూర్తికాకపోతే భవిష్యత్తులో ఇల్లు మంజూరు కానీ పరిస్థితి ఉన్నందున లబ్ధిదారులకు అధికారులు అవగాహన కల్పించాలని మంత్రి శ్రీ పార్థ సారధి కోరేరు.పిఎంవై2 పథకం కింద ఇళ్ళు నిర్మించటానికి కేంద్రంతో ఒప్పందం పూర్తే అయినందున లబ్దిద్దరులను ఎంపిక చేయటానికి చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. అధికారులు నిత్యం కాలనీలలో పర్యటిస్తూ ఇళ్ళ నిర్మాణాలు త్వరగా పూర్తి చేయడానికి చర్యలు చేపట్టాలని మంత్రి శ్రీ పార్థసారథి ఆదేశించేరు.

**నాణ్యతకు అధిక ప్రాధ్యాన్యత:** గృహనిర్మాణాలులో నాణ్యతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని,నిర్మాణాలులో ఉపయోగించే ఇసుక సిమెంట్ స్టీల్ తదితర సరుకులలో నాణ్యత ఉండాలని లాబ్ లలో పరిక్షలు నిర్వహించాలని మంత్రి సూచించేరు.పెద్ద కాలనీలలో డ్రోన్లద్వారా నాణ్యతను పరిశిలించాలని మంత్రి సూచించారు.లబ్దిదారులకు నిర్మాణా సామాగ్రి అందుబాటులో ఉంచాలని, నిర్మాణ సామగ్రి దుర్వినియోగం కాకుండా చూడాలని ఆయన అన్నారు.అదేవిధంగా లబ్దిదారులకు సకాలంలో నిధులను విడుదల చేయాలని మంత్రి ఆదేశించేరు, రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రాజబాబు రాష్ట్ర రాష్ట్రంలో నిర్మాణాల పురోగతిని మంత్రికి వివరించారు ఈ సమావేశంలో గృహ నిర్మాణ సంస్థ చీఫ్ ఇంజనీర్ జీవి ప్రసాద్ సూపరెండెంట్ ఇంజనీర్లు నాగభూషణం, జయ రామాచారి తదితర అధికారులు పాల్గొన్నారు.

# వీధికెక్కిన 'మంచు' జగడం

>> కనిపించడం తెలిసిందే.అయితే మంగళవారం ఉదయం నుంచి పరిస్థితులు ఒక్కసారిగా మారిపోయాయి. మొదట జల్‌పల్లి ఫాం హౌస్ వద్ద విష్ణు, మనోజ్ తరపున వచ్చిన బౌన్సర్లు గొడవకు దిగారు. అయితే పోలీసులు ఇరువర్గాలను సము దాయించారు. దీని తరువాత మంచు మనోజ్ తన సతీమణి మౌనికారెడ్డితో కలిసి కారులో నేరుగా డిజిపి కార్యాలయంలో అదనపు డిజి (శాంతి భద్రతలు) కలిసి తనకు భద్రత కల్పించాలని కోరారు. ఆ తరువాత నేరుగా కారులో జల్‌పల్లిలోని మోహన్ బాబు ఫాం హౌస్‌కు వెళ్లగా అక్కడి సెక్యూరిటీ సిబ్బంది గేట్లు తెరిచేందుకు ని రాకరించారు. దీంతో మనోజ్ కారుదిగి సెక్యూరిటీ సిబ్బందితో వాగ్వాదానికి దిగారు. ఏడు నెలల తమ కుమార్తె ఇంట్లో వుందని మోనిక ఆందోళన వ్యక్తం చేసినా సె క్యూరిటీ సిబ్బంది పట్టించుకోలేదు. దీంతో మంచు మనోజ్ తన బౌన్సర్లతో గేట్లను బద్దలు కొట్టుకుంటూ లోపలికి వెళ్లాడు. ఇదే సమయంలో మోహన్ బాబు వెంట వుండే సెక్యూరిటీ సిబ్బంది మనోజ్ బౌన్సర్లను అడ్డుకోవడంతో పాటు వారిని నెట్టివేశారు. ఈ సమయంలో మీడియా సిబ్బంది అక్కడ జరుగుతున్న ఘటనల వివరాలను సేకరించేందుకు రాగా మోహన్ బాబు ఒక్కసారిగా వారిపై ధూషణలకు పాల్పడుతూ ఇష్టానుసారం రెచ్చిపోయి దాడికి పాల్పడ్డారు. మోహన్ బాబు దాడిలో రెండు ఛా నళ్ల విలేఖరులకు గాయాలు తగలగా వారి కెమెరాలు ధ్వంసం అయ్యాయి. దీంతో జల్‌పల్లిలోని ఫాం హౌస్‌లో ఒక్కసారిగా ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన డంతో పహాడి షరీఫ్ పోలీసులు వెంటనే ఘటనా స్థలికి చేరుకుని మోహన్ బాబు, మనోజ్‌ల బౌన్సర్లను ఫాం హౌస్ నుంచి బయటకు తరలించారు. కాగా అటు మోహన్ బాబు ఇటు మనోజ్‌లు ఇచ్చిన ఫిర్యాదులపై పహాడి షరీఫ్ పోలీసు స్టేషన్‌లో తండ్రీ కొడుకులు మోహన్‌బాబు, మనోజ్‌లపై మంగళవారం రెండు కేసులు నమోదు చేశారు. మోహన్‌బాబు ఫిర్యాదుతో మంచు మనోజ్, అతని భార్య భూమా మౌనికపై ఐపిసి 329, 351(బీ.ఎన్.ఎస్ ) సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. అలాగే మనోజ్ ఫిర్యాదు మేరకు మోహన్‌బాబు అనుచరులపై 329, 351, 115(బీ.ఎన్.ఎస్) సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఇదిలాఉంటే.. మంగళవారం ఉదయం మంచు విష్ణు దుబాయి నుంచి హైదరాబాద్ చేరుకున్నారు. జల్‌పల్లిలోని ఇంటికి వెళ్లే మార్గమధ్యంలో ఆయన మీడియాతో మాట్లాడారు. తమ కుటుంబంలో చిన్నపాటి సమస్యలు తలెత్తాయని, త్వరలోనే అన్నీ పరిష్కారం అవుతాయని విష్ణు అన్నారు. **మౌనికతో పెళ్లి ఇష్టంలేదు:** మంచు ఫ్యామిలీ గొడవలపై మోహన్‌బాబు ఫాంహౌస్‌లో పనిచేసే మహిళ చెప్పిన విషయాలు ఏమిటంటే...మోహన్‌బాబు, మంచు మనోజ్ గొడవపడ్డారు.. తండ్రీ కొడుకులు నెట్టుకున్నారు. మనోజ్‌కు దెబ్బలు తగల్లేదు. ఈ నేపథ్యంలో మంచు లక్ష్మీ వచ్చి నచ్చచెప్పారు. అని పనిమనిషి చెప్పడం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది.

# 17న రాష్ట్రపతి రాక

>> మధ్యాహ్నాం 12.05 గం.లకు మంగళగిరి ఎయిమ్స్ కు చేరుకుని అక్కడ జరిగే ఎయిమ్స్ ప్రధవ స్నాతకోత్స వంలో పాల్గొన్న అనంతరం గన్నవరం విమానాశ్రనం నుండి తిరిగి ప్రయాణం అవుతారని తెలిపారు. భారత రాష్ట్రపతి పర్యటనలో రాష్ట్ర గవర్నర్,రాష్ట్ర ముఖ్యమంత్రి,కేంద్ర,రాష్ట్ర మం త్రులు తదితర ప్రముఖులు పాల్గోనున్నందున అందుకనుగుణంగా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని సంబంధిత శాఖల అధికారులను సిఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ ఆదేశించారు.

## వారం - వర్జ్యం

తేది : 11-12-2024, బుధవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయనం,
హేమంత ఋతువు, శుక్లపక్షం,
ఏకాదశి రా.1.10
రేవతి ఉ.11.47
వర్జ్యం : ఉ.6.11-7.39
దు.ఉ.11.46-12.30
శుభసమయం : ఉ.6.30-7.15,
సా.5.30-6.30
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం :** విలాసవంతమైన జీవితాన్ని గడపాలనుకుంటారు. క్రయ విక్రయాలలో ప్రోత్సాహం లభిస్తుంది.

**వృషభం :** ఊహించని ఒడిదుడుకులను ఒక సందర్భంలో మీలో ధైర్యానికి మీరే ఆశ్చర్యపోతారు.

**మిథునం:** ధనాదాయ మార్గాలను మెరుగుపరచుకోవడానికి విదేశాలకి వెళ్ళనవసరం లేదని భావిస్తారు.

**కర్కాటకం :** రాని మొండి బాకీల పైన దృష్టిని సారిస్తారు. వాహనం కొనుగోలు సూచనలు గోచరిస్తున్నాయి.

**సింహం:** స్నేహితులకు మీ వంతు సహాయ సహకారాలను అందిస్తారు. ఇంటా బయటా అనుకూలం.

**కన్య :** వ్రాతపూర్వక ఒప్పందాలలో ఆర్థిక వ్యవహారాలలో మధ్యవర్తిగా వ్యవహరించక పోవడం ఉత్తమం.

**తుల :** ఎంతోకాలం మీరు అనుకుంటున్న విధంగా ఒక కొత్త గ్రంథ రచనకు పూనుకుంటారు.

**వృశ్చికం:** ప్రయాణాలకు అనుకూలమైన సమయం కాదు. శ్రమానంతరం కాంట్రాక్టులు దక్కుతాయి.

**ధనుస్సు:** కళాసాహిత్య సాంస్కృతిక సినీరంగాలలోని వారు వ్యూహాత్మకంగా వ్యవహరించడం మంచిది.

**మకరం:** ప్రకృతి వైద్యం పట్ల మక్కువ చూపుతారు. జీవిత భాగస్వామితో స్వల్ప విభేదాలు ఏర్పడుతాయి.

**కుంభం:** పిల్లలకు పెంపుడు జంతువులను బహుమతిగా ఇచ్చే సూచనలు ఉన్నాయి.

**మీనం :** గతంలో దూరమైన వారు తిరిగి మీకు చేరువ అయ్యే సూచనలు ఉన్నాయి. ధనలాభం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

11-12Pg3exHMNWJQE.qxd:11-12Pg3exHMNWJQE.qxd 01/01/01 9:30 AM Page 1





కృష్ణాతరంగ్ అంతర కాలేజీ యువజనోత్సవ వేడుకలు జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభిస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర

## యువతలోని ప్రతిభాపాటవాలకు విద్యార్థి దశ నుంచే పునాది

### మంత్రి కొల్లు రవీంద్ర

**- కృష్ణాతరంగ్ అంతర కాలేజీ యువజనోత్సవాలు ప్రారంభించిన మంత్రి**

**విజయవాడ,డిసెంబరు 10,ప్రభాతవార్తప్రతినిధి:** యువతలోని ప్రతిభాపాటవాలు వెలుగులో రావాలంటే అందుకు విద్యార్థి దశ నుంచే పునాది పడాలని ఏపీ ఎక్సైజ్‌శాఖా మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు.సాంస్కృతిక కళలు,క్రీడా నైపుణ్యతను పెంచడానికి తమ ప్రభుత్వం సీఎం చంద్రబాబు నేతృత్వంలో స్థిరచిత్తంతో పనిచేస్తోందన్నారు. విజయవాడ కాకరపర్తి భావనారాయణ కాలేజీలో కృష్ణాతరంగ్ అంతర కాలేజీ యువజానోత్సవ వేడుకలు మంత్రి కొల్లు రవీంద్ర ఆధ్వర్యంలో జ్యోతి ప్రజ్వలనతో ఘనంగా ప్రారంభమయ్యాయి. యువతలో ఉన్న కళలను బయటకు తీయడం, ప్రోత్సహించడంలో యువజా నోత్సవాల పాత్ర చాలా కీలకం 2008లో కృష్ణా యూనివర్శిటీ ఏర్పాటు చేసుకోవడం, నా నియోజక వర్గంలో ఉండటం ఆనందంగా ఉంది కృష్ణా యూనివర్సిటీలో మెరుగైన సదుపాయాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది. యువతలో ఉన్న కళలపై ఉన్న ఆశక్తిని ప్రపంచానికి చాటి చెప్పే అవకాశం ఈ కార్యక్రమం ద్వారా కలిగింది. రాష్ట్ర యువతకు మెరుగైన ఉద్యోగ ఉపాధి కల్పించాలని ప్రభుత్వం తాపత్రయ పడుతోంది. గత ఐదేళ్ల విద్యా వ్యవస్థ అధ్వాన్నంగా తయారైంది. అందుకే ఇప్పుడు విద్యార్థులకు అన్ని రకాలుగా సహకరించి విద్యా పరంగా అండగా నిలవాలని నిర్ణయించాం. గతంలో క్రీడల మంత్రిగా పని చేశాను. యువత క్రీడలు, కళలపై ప్రత్యేక శ్రద్ధ చూపేలా ప్రోత్సహించాను. యువతలో ఉన్న స్కిల్ అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. యువతలో స్కిల్ డెవలప్మెంట్ చేయాలని అనుకుంటు న్నామన్నారు ప్రతి విశ్వ విద్యాలయంలో క్రీడా.సాంస్కృతిక రంగాలకు సంబంధించి ఏపీ ప్రభుత్వం చర్యలు తీసు కుంటుందన్నారు. భారతీయ సంప్రదాయక కళల పరిరక్షణ బాధ్యత యువతపై ఉందన్నారు. ఆధునీక నాట్యాల కన్నా సంప్రదాయ నాట్యరీతులైన కూచిపూడి,భారత నాట్యం,ఆంధ్ర నాట్యం వంటి అపూర్వమన్నారు. సాంస్కృతిక ప్రక్రియలు ఉత్తేజాన్ని అందిస్తాయన్నారు.



## గోవా మద్యం డంప్ పై ఎమ్మెల్యే పరిటాల సునీత ఆగ్రహం

### - దీని వెనుక ఎవరున్నారన్నది నిగ్గు తేల్చాలి

**అనంతపురం, డిసెంబర్ 10, (ప్రభాతవార్త బ్యూరో)** రాప్తాడు రైల్వే గేట్ సమీపంలోని ఒక తోటలో భారీగా గోవా మద్యం డంపు దొరకడంపై ఎమ్మెల్యే పరిటాల సునీత తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అంశంపై ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగ మద్దయ్య, అసిస్టెంట్ కమీషనర్ మునిస్వామితో ఎమ్మెల్యే సునీత ఫోన్లో మాట్లాడారు. అసలు గోవా నుంచి మద్యం ఎలా వచ్చింది... ఇక్కడ ఎవరెవరు డంప్ చేశారు... దీని వెనుక ఉన్న సూత్రధారులు, పాత్ర దారులు ఎవరన్నది ఆరా తీశారా అని ఎక్సైజ్ అధికారులను ప్రశ్నించారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు పరారీలో ఉన్నందున పూర్తి వివరాలు త్వరలో తెలుస్తాయని ఎక్సైజ్ అధికారులు తెలియజేసారు. సాంకేతిక వ్యవస్థను ఉపయోగించి కచ్చితంగా దీని వెనక ఉన్న సూత్రధారులు, పాత్ర దారులు ఎవరన్నది మూలాలతో సహా నిగ్గు తేల్చాలన్నారు. ఎంతటి వారైనా సరే ఉపేక్షించవద్దని ఆమె స్పష్టం చేశారు. నిష్పక్షపాతంగా విచారణ చేసి వాస్తవాలు బయట పెట్టాలన్నారు. రాప్తాడు పోలీసులు కూడా ఇలాంటి వాటిపై గట్టి నిఘా ఉంచాలన్నారు. రాప్తాడు పరిసర ప్రాంతాల్లో అక్రమ మద్యం, అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా చూడాలని ఎమ్మెల్యే సునీత ఆదేశించారు.

# తిరుమల సమాచారం

## 17నుండి సుప్రభాతసేవ రద్దు

### - ధనుర్మాసంలో గోదాతిరుప్పావై ప్రవచనాలు



**తిరుమల,డిసెంబర్ 10ప్రభాతవార్త ప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి మాసోత్సవాల్లో అత్యంత విశిష్టమైన ధనుర్మాసం ఈనెల 16వతేదీ నుండి ప్రారంభం కానుంది. ఆ రోజు ఉదయం 6.57 గంటలకు ధనుర్మాసఘడియలు మొదలు కానున్న నేపథ్యంలో ఈనెల 17వతేదీ మంగళవారం నుండి వేకువజామున తిరుమల వేంకటేశ్వరునికి నిర్వహించే సుప్రభాతసేవ రద్దుచేశారు. ఆ సేవ స్థానంలో గోదాదేవి తిరుప్పావై ప్రవచనాలు నివేదిస్తారు. తిరుప్పావైతోనే నెలరోజులు తిరుమల ఆలయంలో ఆలయ అర్చకులు,పండితులు స్వామివారిని మేల్కొలుపుతారు. 2025 జనవరి 14వతేదీ మంగళవారంతో ధనుర్మాసఘడియలు ముగుస్తాయి. ధనుర్మాసం పురస్కరించుకుని తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి నిత్యకైంకర్యాలు నిర్వహిస్తారు. బిల్వపత్రాలతో సహస్రనామార్చన చేస్తారు. శ్రీవిల్లిపుత్తూరు చిలుకలను ప్రతి రోజూ స్వామివారికి అలంకరిస్తారు. ధనుర్మాసం సందర్భంగా శ్రీవారికి విశేష నైవేద్యాలుగా దోశ,బెల్లందోశ,సుండలు,సీరా,పొంగల్ వంటి ప్రసాదాలను నివేదిస్తారు. ధనుర్మాసానికి విశేష ప్రాధాన్యం ఉంది. దేవతలు సూర్యోదయానికి ఒకటిన్నర గంటముందుగా నిద్రలేచి బ్రహ్మ ముహూర్తంలో శ్రీమహావిష్ణువును ప్రత్యేకంగా ప్రార్థిస్తారు. ఈ మాసానికి సౌరమానంలో ప్రత్యేక ప్రాధాన్యత ఉంది. 12మంది ఆళ్వార్లులలో ఆండాళ్(గోదాదేవి)ఒకరు. ఈమెను నాచియార్ అని కూడా పిలుస్తారు. శ్రీవేంకటేశ్వరస్వామిని స్తుతిస్తూ ఆండాళ్ రచించిన 30 పాశురాలను కలిపి తిరుప్పావై అంటారు. ఆళ్వార్ దివ్యప్రబంధంలో తిరుప్పావై ఒకభాగం, ఈ తిరుప్పావై పఠనం ఆలయంలో నెలరోజులు పూర్తిగా ఏకాంతంగా జరుగుతుంది.

## 15న వెంకన్న ఆలయంలో కార్తీకదీపం



**తిరుమల,డిసెంబర్ 10ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన పౌర్ణమి ఘడియల్లో కలియుగవైకుంఠం ాసుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో 15వతేదీ ఆదివారం సాయంత్రం కార్తీకదీపోత్సవాలు వెలిగిస్తారు. ప్రతి ఏటా కార్తీకదీపాలను శ్రీవారి ఆలయంలో ఆగమోక్తంగా వేడుకగా జరిపిస్తారు. సాయంత్రం నిత్యకైంకర్యాలు ముగిసిన తరువాత ఆలయంలో నేతిదీపాల వత్తులతో ఆలయ అర్చకులు,అధికారులు శాస్త్రోక్తంగా ఛత్రచామర ,మంగళవాయిద్యాల నడుమ ఈ నేతిదీపాలు వెలిగిస్తారు. తొలుత ఆలయంలోపల సన్నిధి నుండి బంగారువాకిలిలోపల కులశేఖరపడి, రాములవారిమేడ, ద్వారపాలకులు, బంగారువాకిలి, వెండివాకిలి, యోగనరసింహ స్వామి ఆలయం, వరదరాజస్వామి సన్నిధి, ధ్వజస్తంభం, మహద్వారం, రంగనాయకుల మండపం, అఖిలాండం, బేడి ఆంజనేయస్వామి ఆలయం, పుష్కరిణి పరిసరాల్లో నేతి దీపాలు వెలిగిస్తారు. అనంతరం ఆలయంలోపల స్వామివారికి విశేష పూజలు, హారతి ఇస్తారు. ఈ సందర్భంగా ఆదివారం సాయంత్రం సహస్రదీపాలంకార సేవ రద్దయ్యింది.

## 15న దత్తజయంతి మహోత్సవం

### - మొగలిచెర్ల మందిరంలో విశేషపూజలు

**తిరుపతి,డిసెంబర్ 10ప్రభాతవార్తప్రతినిధి:** మార్గశిరమాసం పౌర్ణమిఘడియల్లో ఆదివారం 15వతేదీ దత్తజయంతి మహోత్సవం నిర్వహిస్తున్నారు. నెల్లూరుజిల్లా లింగసముద్రం మండలం మొగలిచెర్లగ్రామంలో కొలువైన అవధూత దిగంబర దత్తాత్రేయమందిరంలో ఈ ప్రత్యేక కార్యక్రమాలు ఉదయం 5గంటల నుండి రాత్రి పల్లకీసేవ వరకు జరగనున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త పవని నాగేంద్రప్రసాద్‌తెలిపారు. ఆదివారం ఉదయం 5గంటల నుండి మందిరంలో బృందావన అభిషేకం, 11రకాల భోగ హారతులతో విశేష ప్రభాతసేవ జరుగుతుంది. ఉదయం 9.30గంటల నుండి దత్తహోమం, రాత్రి 7గంటలకు పల్లకీసేవ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. భక్తులకు ఆరోజు మధ్యాహ్నం, రాత్రి అన్నప్రసాద వితరణ జరుగుతుందన్నారు. భక్తులు విశేష పూజలకు 9908973699 ,9948742865నంబర్లకు సంప్రదించవచ్చున్నారు.

## జనవరి 10నుండి వైకుంఠద్వార దర్శనం

**తిరుమల,డిసెంబర్ 10ప్రభాతవార్తప్రతినిధి:** ప్రముఖ వైష్ణవాలయాలలో వైకుంఠద్వార దర్శనాలకు సమయం సమీపిస్తోంది. పవిత్ర మైన ధనుర్మాసంలో వచ్చే ఏకాదశిని వైకుంఠ ఏకాదశిగా, ద్వాదశిని వైకుంఠద్వాదశిగా ప్రసిద్ధి. కలియుగవైకుంఠం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో మోక్షమార్గం వైకుంఠద్వారం రానున్న జనవరి 10వతేదీ తెల్లవారుజామున 1.45గంటలకు తెరచుక ోనుంది. రానున్న ఏడాదిలో కూడా పదిరోజులుపాటు వైకుంఠద్వారం తెరచి భక్తులకు మోక్షమార్గం దర్శనం చేయించేలా టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. పదిరోజులపాటు దాదాపు 7లక్షలమంది భక్తులు ఆరోజుల్లో వైకుంఠద్వార దర్శనం చేసుకునేలా తిరుమల తిరుపతి దేవస్థానం ఏర్పాట్లు చేయనుంది. జనవరిలో వైకుంఠద్వారం తెరచి ఉంచే 10వతేదీ నుండి జనవరి 19వరకు పదిరోజుల పాటు ఎలాంటి సిఫార్సులేఖలు స్వీకరించరు. దర్శన టిక్కెట్, టోకెన్లు లేని భక్తులను ఆలయంలోపలకు అనుమతించరు. రాజ్యాంగ పరిధిలోని ప్రోటోకాల్ విఐపిలు స్వయంగా వస్తేనే పరిమితంగా బ్రేక్ దర్శనాలు జారీ చేస్తారు. ప్రత్యేక దర్శనాలు చంటిపిల్లలు, దివ్యాంగులు,వృద్ధులు, ఎన్‌ఆర్‌ఐలు అన్ని ప్రత్యేక దర్శనాలు రద్దుచేశారు. వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనం, శ్రీవాణి ట్రస్ట్, తిరుపతిలో ఆఫ్‌లైన్‌లో టోకెన్లు జారీచేయ నున్నారు. పవిత్రమైన ధనుర్మాసంలో వైకుంఠ ఏకాదశి పర్వదినాన జనవరి 10వతేదీ శుక్రవారం ఉదయం 9గంటల నుంచి 10గంటల వరకు స్వర్ణరథం జరుగుతుంది. శ్రీదేవిభూదేవి సమేతంగా మలయప్పస్వామి వారు విశేష అలంకరణలో స్వర్ణరథాన్ని అధిరోహించి ఆలయ మాఢవీదుల్లో ఊరేగనున్నారు. 11వతేదీ ద్వాదశిరోజు పవిత్ర పుష్కరిణిలో స్వామివారి చక్రత్తాళ్వార్‌కు చక్రస్నాన మహోత్సవం జరిపిస్తారు.

## పులి సాగర్‌పై పోలీసుల దౌర్జన్యం

### జాతీయ ఎస్సీ కమిషన్ చైర్మన్ మానవ హక్కుల సంఘాలకు వైఎస్సార్సీ ఫిర్యాదు

**విజయవాడ,డిసెంబరు10,ప్రభాతవార్తప్రతినిధి:** రాజమహేంద్రవరంలో దళిత యువకుడు పులి సాగర్‌పై పోలీసులు అమానవీయంగా వ్యవహరించిన ఘటనలో బాధ్యులైన పోలీస్ అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బాధిత యువకుడితో కలిసి వైయస్సార్‌సీపీ ప్రతినిధి బృందం, ఢిల్లీలో జాతీయ ఎస్సీ కమిషన్ చైర్మన్ కిషోర్ మక్వానా, జాతీయ మానవ హక్కుల సంఘం ఛైర్‌పర్సన్ విజయభారతి సాయానీని కలిసి వేర్వేరుగా ఫిర్యాదు చేశారు. వైయస్సార్‌సీపీ ఎంపీ గురుమూర్తి, రాజ్యసభ సభ్యుడు గొల్ల బాబురావు, పిల్లి సుభాష్ చంద్రబోస్, మాజీ ఎంపీలు మార్గాని భరత్, గోరంట్ల మాధవ్‌తో కలిసి, జాతీయ ఎస్సీ కమిషన్, ఎన్‌హెచ్‌ఆర్‌సీని కలిసిన పులి సాగర్, తనపై జరిగిన దౌర్జన్యాన్ని వివరించారు. నగరంలోని ఒక కాలనీలోని స్థానిక సమస్యపై సోషల్ మీడియాలో పోస్ట్ పెడితే, ప్రకాశ్‌నగర్ పోలీసులు తనను స్టేషన్‌కు పిలిపించి, అర్ధనగ్నంగా సెల్‌లో నిలబెట్టారని, పైగా అక్కడ మహిళా కానిస్టేబుళ్లను కాపలాగా పెట్టారని పులి సాగర్ తెలిపారు. తన విద్యార్హతలు, కులంతో పాటు ఇతర వివరాలతో స్టేట్‌మెంట్ తీసుకున్న తర్వాత, సీఐ ఎస్‌కె బాజీ తీవ్ర దుర్భాష లాడారని, కులం పేరుతో దూషించారని.. చివరకు హతమారుస్తామని కూడా బెదిరించారని చెప్పారు. పార్టీ ఓటమితో సైకోగా మారి, సోషల్ మీడియాలో పోస్ట్ చేశానంటూ, పోలీసులు ఒక కాగితంపై రాసి, తనతో బలవంతంగా సంతకం చేయించుకున్నారని పులి సాగర్ వెల్లడించారు. కాగా, ఫిర్యాదుల అనంతరం ఎంపీలు గొల్ల బాబూరావు, గురుమూర్తి, మాజీ ఎంపి మార్గాని భరత్ మాట్లాడుతూ, విద్యావంతుడైన దళిత యువకుడు పులి సాగర్ పట్ల రాజమహేంద్రవరం, ప్రకాశ్‌నగర్ స్టేషన్ పోలీసులు దారుణంగా వ్యవహరించారని గుర్తు చేశారు. అధికార తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేను సోషల్ మీడియా పోస్ట్ ద్వారా ప్రజా సమస్యపై ప్రశ్నించడాన్ని నేరంగా పరిగణించారని, కేసు నమోదు సందర్భంలో చట్ట పరంగా అనుసరించాల్సిన నిబంధనలను పూర్తిగా ఉల్లంఘించారని వారు తెలిపారు.

## కార్మికుల సంక్షేమం, ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ

### కార్మిక, ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీసెస్ మంత్రి వాసంశెట్టి సుభాష్



**సచివాలయం,డిసెంబర్ 10,ప్రభాతవార్త :** రాష్ట్రంలోని కార్మికుల భద్రతకు,సంక్షేమానికి,ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతను ఇస్తుందని రాష్ట్ర కార్మిక,ఫ్యాక్టరీలు,బాయిలర్స్ ,ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీసెస్ శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు.మంగళవారం రాష్ట్ర సచివాలయం పబ్లిసిటీ సెల్లో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కర్మాగారాలో ్ల ప్రమాదాల నివారణకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా వసుధా మిత్రి కమిటిని ఏర్పాటుచేశారన్నారు.ఈ కమిటి రాష్ట్రంలోని అన్ని పరిశ్రమలను పరిశీలించి,ప్రభుత్వానికి త్వరలోనే నివేదిక అందజేసే అవకాశముందని,అది అందినవెంటనే తగు చర్యలు చేపడతామన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దిశానిర్దేశంతో కార్మికశాఖపై ఎప్పటిప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ ముందుకెళ్ళడం జరుగుతోందన్నారు.రాష్ట్రంలో 96డిస్పెన్సరీలు,4ప్రాంతీయ ఆస్పత్రులు,4డయాగ్నస్టిక్ సెంటర్లు ఉన్నాయన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోనికి రాగానే యలమంచిలి,గుణదలలో ఈఎస్ఐ ఆస్పత్రులను ప్రారంభించామన్నారు. అదేవిధంగా రాజధాని అమరావతిలో 150 మరియు 500పడకల ఆస్పత్రికి కర్నూలు,నెల్లూరు తదితర ప్రాంతాల్లో ఈఎస్ఐ ఆస్పత్రుల ఏర్పాటుకు కేంద్రం సూత్రప్రాయంగా ఆమోదం తెలిపిందన్నారు.త్వరలోనే ఇవి అన్నీ కార్యరూపం దాల్చేలా చర్యలు చేపడతామన్నారు.గత ప్రభుత్వ హాయాంలో సేఫ్టీ ఆడిటింగ్ ఏజెన్సీలు కలెక్షన్ ఏజెన ్సీలుగా మారిపోయాయన్నారు.

## అన్నదాతకు అండగా వైఎస్సార్సీ పోస్టర్ల ఆవిష్కరణ



**అనంతపురం, డిసెంబర్ 10, (ప్రభాతవార్త బ్యూరో)** అనంతపురం రైతుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈనెల 13వ తేదీన జిల్లా కేంద్రంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు ర్యాలీ నిర్వహించి జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించనున్నారు."అన్నదాతకు అండగా వైఎస్ఆర్సిపి" అనే నినాదంతో ర్యాలీకి సంబంధించి పోస్టర్లను మంగళవారం అనంతపురంలో వైసిపి నేతలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకట రామిరెడ్డి, కళ్యాణదుర్గం, ఉరవకొండ, శింగనమల నియోజకవర్గాల వైసిపి సమన్వయకర్తలు తలారి రంగయ్య, విశ్వేశ్వరరెడ్డి, వీరాంజనేయులు, ఎమ్మెల్సీ మంగమ్మ, జిల్లా పరిషత్ చైర్పర్సన్ గిరిజమ్మ, మేయర్ వసీం , డిప్యూటీ మేయర్ లు కోగటం విజయ భాస్కర్ రెడ్డి, వాసంతి, వైసీపీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు వెన్నపూస రవీంద్రారెడ్డి, వైసీపీ నేతలు చాకలి రంగన్న, బీసీ రమేష్, మదన్ మోహన్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి, శ్రీదేవి, కృష్ణవేణి ఇతర వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈనెల 13న జిల్లా పరిషత్ కార్యాలయం వద్ద ఉన్న వైయస్సార్ విగ్రహం వద్ద నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించి జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించనున్నారు.. ఈ కార్యక్రమం విజయవంతం కోసం వైసీపీ నేతలు సన్నాహాలు చేస్తున్నారు.. వైఎస్ఆర్సిపి నాయకులు , కార్యకర్తలు , ప్రజాప్రతి నిధులు, రైతులు, పెద్ద ఎత్తున తరలి రావాలని నేతలు పిలుపునిచ్చారు.

## ఎస్సీ సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందిస్తాం

### సాంఘిక సంక్షేమ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి



**విజయవాడ, డిసెంబరు 10,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోఎస్సీ సంక్షేమ పథకాలన్నీ అర్హులైన వారికి అందిస్తామని, గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన ఎస్సీ సంక్షేమ పథకాలన్నింటినీ తిరిగి పునరుద్ధరిస్తామని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి తెలిపారు.. విజయవాడ నాలుగవ డివిజన్ వరలక్ష్మీ నగర్ లో రూ. 80 లక్షలతో నిర్మించిన కమ్యూనిటీ హాలు ను మంగళ వారం మంత్రి బాల వీరాంజనేయ స్వామి ప్రారంభించారు.. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన ఐదు నెలల్లోనే ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో ప్రారంభించిన కమ్యూనిటీ హాల్స్ ను జనరల్ నిధులతో పూర్తి చేసి ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.. గత ప్రభుత్వం కమిటీ హాల్స్ ను పూర్తి చేయకుండా నిర్లక్ష్యం వహించారని, రాష్ట్ర వ్యాప్తంగా అసంపూర్తిగా ఉన్న కమ్యూనిటీ హాల్స్ ను త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు.. త్వరలోనే రాష్ట్రంలోని క్రిస్టియన్స్ అందరికీ క్రిస్మస్ కానుక అందిస్తామన్నారు. అంబేద్కర్ విదేశీ విద్యా దీవెన పథకాన్ని పునరుద్ధరిస్తామన్నారు. రాష్ట్రంలో రూ. 340 కోట్లతో నూతన ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలను నిర్మిస్తామన్నారు.. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా డిసెంబర్, జనవరి నెలలోనే రుణాలు అందిస్తామన్నారు. గత ప్రభుత్వం ఎస్సీ కార్పొరేషన్ ని మూడు ముక్కలు చేసి నిధులు అందివ్వకుండా నిర్లక్ష్యం చేశారన్నారు.. లిడ్ కాప్ కు నిధులు అందించి రుణాలు అందిస్తామన్నారు.. ఆటోనగర్ లో విలువైన భూములను అన్యాక్రాంతం చేశారని, అక్కడ పిపిపి మోడల్ లో వాటిని అభివృద్ధి చేస్తామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా హాస్టల్స్ రిపేరుకు రూ.140 కోట్లు కేటాయించా మన్నారు.. ఈ ఐదు నెలల పాలనలో హాస్టల్ విద్యార్థులకు కార్పొరేట్ వైద్యం అందించి, వారి ఆరోగ్యానికి కాపాడే చర్యలు తీసుకున్నా మన్నారు. అమరావతిలో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహానికి స్థలం కేటాయిస్తే గత ప్రభుత్వం స్థలాన్ని మార్చి విజయవాడ స్వరాజ్ మైదానంలో ఆ విగ్రహం పెట్టారన్నారు.. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ప్రాజెక్టుకు సంబంధించి అసంపూర్తిగా ఉన్న హాల్స్, తదితర పనులను పూర్తి చేస్తామన్నారు.. విజయవాడ నగరంలో ఉన్న హాస్టల్స్ రిపేర్ కి రూ. 42 లక్షల నిధులు కేటాయించామన్నారు. గత ప్రభుత్వం విద్యార్థులకు చెల్లించాల్సిన హాస్టల్ బకాయిలను కూడా చెల్లించకుండా విద్యార్థులను పట్టించుకోలేదన్నారు.ఏ విద్యార్థిని ఇబ్బంది పెట్టకుండా డిసెంబర్ నెలలోనే బకాయిలు చెల్లిస్తామన్నారు.. నాణ్యతతో కూడిన యూనిఫామ్స్, బ్యాగులను పాఠశాలలు ప్రారంభానికి ముందే విద్యార్థులకు అందిస్తామన్నారు.

## లోన్ యాప్ నిర్వాహకుల వేధింపులకు యువకుడు బలి

### ఫోటోలు మార్ఫింగ్, అవమానంతో ఆత్మహత్య

**విశాఖపట్నం, డిసెంబర్ 10, ప్రభాతవార్త:** ఒక్క క్లిక్ తో లోను మీ సొంతం అంటూ ప్రచారం చేస్తున్న లోను యాప్ వలన యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఆధార్ కార్డు ఉంటే చాలు, సిబిల్ కూడా అక్కర్లేదు అని చెప్తూ కష్టాల్లో ఉన్నవారిని ఆకర్షించి వారి జీవితాలతో ఆటలు ఆడుకుంటున్నారు. ఫోన్ యాప్ డౌన్లోడ్ చేసుకుంటే మోసగాళ్ల చేతికి చిక్కినట్లే కాంటాక్ట్ నంబర్లు తోపాటు ఫోటోలు డేటా కూడా వారు సేకరిస్తారు. పొరపాటున లోను తిరిగి చెల్లించకపోతే ఈ డేటాతో వారి జీవితాలను నాశనం చేస్తున్నారు. ఈ కోవలోనే పెళ్లయి నెలకే తన జీవితాన్ని ఓ యువకుడు నాశనం చేసుకున్నాడు. వివరాల్లోకెళ్తే మహారాణిపేట పోలీస్ స్టేషన్ పరిధిలో నరేంద్ర (21) కుటుంబంతో నివాసం ఉంటున్నాడు. అతనికి వివాహం జరిగి 40 రోజులు గడిచింది. లోన్ యాప్ ద్వారా ఆయన కొంత లోన్ తీసుకున్నట్లు సమాచార. అయితే అందులో 2000 రూపాయలు చెల్లించలేదని కంపెనీ వారు ఫోన్ కాల్ చేసి వేధించే వారిని తెలుస్తుంది. అతను తోపాటు ఆయన భార్య ఉన్న ఫోటోలు మార్ఫింగ్ చేసి కుటుంబ సభ్యులకు పంపించడంతో వారు నరేంద్రకు సమాచారం అందించారు.

అది భరించలేని నరేంద్ర ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దీంతో కుటుంబ సభ్యులు మహారాణిపేట పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులు అక్కడ చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సిపిఐ రెడ్ షర్ట్ వలంటీర్స్ జన సేవాదళ్ శిక్షణ శిబిరం ప్రారంభం

**విజయవాడ,డిసెంబరు10,ప్రభాతవార్తప్రతినిధి:** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ శతజయంతోత్సవాల సందర్భంగా నిర్వహిస్తున్న రెడ్ షర్ట్ వాలంటీర్స్ జన సేవాదళ్ శిక్షణా శిబిరాన్ని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు జిల్లా కార్యదర్శి దోనెపూడి శంకర్ తో కలిసి మంగళవారం ప్రారంభించారు ఎన్టీఆర్ జిల్లా నందిగామ సాంస్కృతిక సమావేశ ప్రాంగణంలో శిక్షణ శిబిర ప్రారంభ సూచక గా సిపిఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ పతాకాన్ని ఆవిష్కరించారు.అయ్యదేవర కాళేశ్వరరావు ట్రస్టు మైదాన ప్రాంగణానికి భారీ ర్యాలీగా చేరుకున్నారు జన సేవాదళ్ శిక్షణ శిబిరాన్ని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు ప్రతాకావిష్కరణ తో ప్రారంభించారు ఈ సందర్భంగా ముప్పాళ్ళ నాగేశ్వరరావు మాట్లాడుతూ సుదీర్ఘ ఉద్యమాల పోరాట చరిత్ర కలిగిన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ శతజయంతోత్సవాల సందర్భంగా నిర్వహించ తలపెట్టిన జన సేవదళ్ కార్యక్రమం గురించి వివరించారు ఈనెల 20 వ తారీఖున సిపిఐ పార్టీ 100వ జయం తోత్సవాల నిర్వహణలో భాగంగా ప్రజా పోరాటాలను ముమ్మరం చేస్తూ కార్మిక కర్షక సమస్యలను ఎదుర్కొంటూ డిసెంబర్ 26 వ తేదీ నాటికి 99 సంవత్సరాలు నుండి 100 వ సంవత్సరంలో అడు గెడుతున్న సందర్భంలో జరుగు తున్న ఉత్సవాలనుగా ఘనంగా నిర్వహించుకోవాలన్నారు బ్రిటిష్ వారి నుండి దేశ రక్షణకు ఎన్నో పోరాటాలు చేసామన్నారు.


pnb Housing Finance Limited Ghar Ki Baat

**అనుబంధం-IV-A- ఇ-వేలం- స్థిరాస్తి/లు యొక్క బహిరంగ అమ్మకపు ప్రకటన**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 యందు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 ద్వారా చదువదగు రూల్ 8(6) నిర్దేశిత ఇ-వేలం-స్థిరాస్తుల అమ్మకపు ప్రకటన

నమోదిత కార్యాలయం : 9వ అంతస్తు, అంతరిక్ష్ భవన్, 22, K.G. మార్గ్, న్యూఢిల్లీ-110001, ఫోన్: 011-23357171, 23357172, 23705414, వెబ్‌సైట్: www.pnbhousing.com.

బ్రాంచి కార్యాలయం : # 39-3-1, 2వ అంతస్తు, అంజనేయులు జ్యుయెల్లర్స్ పైన, MG రోడ్, విజయవాడ-520010

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి ప్రత్యేకించి కాలమ్ నెం.A యందు పేర్కొనబడిన రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)లకు నోటీసు జారీ చేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్ వద్ద తనఖా పెట్టబడిన/ఛార్జ్ చేయబడిన కాలమ్ నెం.D యందు తెలుపబడిన స్థిరాస్తు(ల)ను, (కాలమ్ నెం.C యందు పేర్కొనబడిన) వాస్తవ M/s. PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్/సెక్యూర్డ్ క్రెడిటార్, నిర్మాణాత్మకంగా/భౌతికంగా స్వాధీనం చేసుకొని యున్నారు మరియు దిగువ తెలుపబడిన వివరముల ప్రకారం "ఏది ఎక్కడ" ఉందో అక్కడే, ఏది ఎలాగుందో అలాగే, మరియు ఏదైతే ఉందో దానినే" ప్రాతిపదికన అధీకృత అధికారిచే వేలం ద్వారా విక్రయించబడును. సెక్యూరిటీ ఇంట్రెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యందు ఇటి తేదీ నాటికి సవరింపబడిన విధంగా గల రూల్ 8(6) మరియు 9 ప్రకారంగా కాలమ్ నెం.A యందు తెలిపిన విధంగా కేసును బట్టి రుణగ్రహీతలు/తనఖాదారులు (మృతి చెంది ఉన్నట్లయితే) వారి యొక్క రుణగ్రహీత(ల)/తనఖాదారు(లు)/చట్టబద్ధవారసులు, చట్టబద్ధ ప్రతినిధులు (తెలిసినవారు లేదా తెలియనివారు), ఎగ్జిక్యూటర్లు, పాలనాధికారులు, సక్సెసర్లు, అసైనీలకు నోటీసులు ఇవ్వబడుచున్నవి. మరిన్ని సవివరమైన నియమ నిబంధనల కొరకు (వేలానికి సంబంధించిన) M/s. PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ యందు ఇవ్వబడిన లింకును, సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క వెబ్‌సైట్‌ను అనగా www.pnbhousing.com చూడవచ్చును.

| రుణం నెం. /రుణగ్రహీత పేరు/ సహ-రుణగ్రహీత / హామీదారు /చట్టబద్ధ వారసులు (A) | డిమాండ్ చేయబడుచున్న మొత్తం & తేదీ (B) | స్వాధీనత తరహా (C) | తనఖాపెట్టబడిన ఆస్తుల వివరణ (D) | రిజర్వ్ వెల (RP) (E) | EMD (RP యొక్క10%) (F) | బిడ్ సమర్పణకు చివరి తేదీ (G) | బిడ్ ఇంక్రిమెంటల్ రేట్ (H) | ఇన్‌స్పెక్షన్ తేదీ మరియు సమయం (I) | వేలం తేదీ మరియు సమయం (J) | తెలిసిన అభ్యంతరాలు/ కోర్టుకేసులు ఉన్నట్లయితే (K) |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| HOU/VJWD/1019/748567 భీటిమల శంకర్ నాగు/భీటిమల పుష్పావతి/ ఎలక్ట్రికల్ వరల్డ్, B.O: విజయవాడ | రూ. 28,26,382.45 & 08.04.2021 | భౌతికం | ఇండియా, ఆంధ్రప్రదేశ్ 521456, కృష్ణా, ఇబ్రహీంపట్నం, బృందావన్ బ్లాక్ 1, 3వ అంతస్తు, ఫ్లాట్ నం. 411. | రూ. 34,16,000 | రూ. 3,41,600 | 16.01.2025 | రూ. 10,000 | 27.12.2024 ఉ.11.00గం.ల నుండి సా.5.00 గం.ల | 17.01.2025 మ.02.00గం.ల నుండి మ.3.00గం.ల | * లేవు/ తెలియవు |

*దీనికి తదుపరి వడ్డీ, @ 18% P.A వర్తించే తగు వ్యయములు, ఖర్చులు మొ॥నవి చెల్లింపు తేదీ వరకు మరియు/లేదా రియలైజేషన్ వరకు. **PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి యొక్క ఎరుక మరియు సమాచారం మేరకు పైన తెలుపబడిన స్థిరాస్తి పై కాలమ్ నెం. K యందు తెలుపబడినవి తప్పించి మరెటువంటి ఇతర అభ్యంతరములు/క్లెయిమ్‌లు గానీ లేవు. తదుపరి అట్టి అభ్యంతరములు ఉన్నచో, అట్టి వానిని సఫలీకృతులైన కొనుగోలుదారు/బిడ్డరు చెల్లించవలసి యుంటుంది. ఆసక్తి గల కొనుగోలుదారు/ బిడ్డర్లు తెలుపబడిన విధంగా ఏవైనా అభ్యంతరములు ఉన్నచో వాటిని తామే స్వయంగా తెలుసుకోవలసి యుంటుంది.

1. పైన తెలుపబడిన స్థిరాస్తులు/సెక్యూర్డ్ ఆస్తులపై ఈ తేదీ వరకు PNBHFL యొక్క అధీకృత అధికారి సదరు ఆస్తి విక్రయించేందుకు, కేటాయించేందుకు, మరియు/లేదా అమ్మివేయుటకు ఎటువంటి ఆటంకపరిచే ఆర్డరుగానీ, మరియు కోర్టువారి ఇంజెక్షన్ గానీ లేదు. 2. కాలమ్ నెం.Kలో తెలిపిన విధంగా ఆసక్తి గల కొనుగోలుదారు/బిడ్డరు మరియు ఆసక్తిగల పార్టీలు స్వతంత్రంగా ఏవేని అభ్యర్థనలు వగైరాలు ఉన్నచో, వానిని పర్యవేక్షించుకొనగలరు. కాని టైటిల్‌యొక్క డాక్యుమెంట్ల పరిమితిలో కాదు ఇందుకు సంబంధించిన టైటిల్ PNBHFL కార్యాలయం యందు బిడ్డింగ్‌లో పాల్గొనే ముందు టెండరు/బిడ్ దరఖాస్తునకు ముందు లేదా ఆఫర్లు ఇచ్చే మునుపు అన్ని విధాలుగా పరిశీలించి సంతృప్తి చెందేందుకుగాను లభ్యంగా గలదు. బిడ్డర్లు బిడ్ ఫారముతోపాటుగా ఈ వేలానికి సంబంధించిన అన్ని నియమ నిబంధనలపై సంతకం చేయవలసి ఉంటుంది. 3. సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యందలి రూల్ 9 (3) నిబంధనలను అనుసరించి, బిడ్డర్లు/కొనుగోలుదారు అమ్మకపు మొత్తం (బయానా ధరావత్తును ఒకవేళ డిపాజిట్ చేసినట్లయితే దానితో సహా) అమ్మకపు విలువలో 25% మొత్తాన్ని చట్టబద్ధంగా జమ చేయవలసి ఉంటుంది. అట్టి దానిని అదే రోజున లేదా తదుపరి పని దినాన జమ చేయవలెను. సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నిబంధన 9(2) ప్రకారం సెక్యూర్డ్ క్రెడిటార్ ద్వారా నిర్ణయించిన విధంగా అమ్మకపు విలువలో 25% మొత్తాన్ని జమచేసిన మీదట మాత్రమే సేల్ నిర్ధారించబడుతుంది. మిగతా 75% మొత్తం కొనుగోలుదారునకు సేల్ కన్‌ఫామ్ చేసిన లేఖ మరియు అక్‌నాలెడ్జ్‌మెంట్ తేదీ నుండి 15 రోజులలోగా జమ చేయవలసి ఉంటుంది. విఫలమయితే ఆస్తి/సెక్యూర్ చేయబడిన ఆస్తి సర్ఫాసీ చట్టం యొక్క ఏర్పాటు ప్రకారం పునర్ విక్రయించబడుతుంది. 4. ఇట్టి ఇ-వేలం ద్వారా అమ్మకం విషయంలో తన కార్పొరేట్ కార్యాలయం ప్లాట్ నం.68, 3వ అంతస్తు, సెక్టార్-44, గుర్‌గావ్, హర్యానా 122003 యందు గల M/s. C1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ అధీకృత అధికారికి సహాయం చేస్తోంది. వెబ్‌సైట్: www.bankeauctions.com ఆస్తి యొక్క పరిశీలనకు సంబంధించి ఎటువంటి సహాయం కోసమైనా లేదా బిడ్ డాక్యుమెంట్లను పొందేందుకైనా మరియు ఏదేని ఇతర సందేహ నివృత్తి లేదా రిజిస్ట్రేషన్ కొరకైనా, PNBHFL యొక్క అధీకృత అధికారి అయిన శ్రీ విజయ్ సుంద్రియాల్/వల్లూర్ ఉదయ్ భాస్కర్/ మొబైల్ నం.: 9948562888/97038014149, ఇ-మెయిల్: auction@pnbhousing.com లేదా www.pnbhousing.com ను సంప్రదించగలరు.

ప్రదేశము: విజయవాడ, తేదీ: 10.12.2024 సం/- అధీకృత అధికారి, PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

వార్త


శత్రువుల నుంచి కాపాడుకోవాలంటే వాళ్లని మిత్రులుగా మార్చుకోవడమే ఉత్తమమైన మార్గం.

-స్వామి వివేకానంద

# రైతులంటే ఇంత అలుసా!?

దేశంలో ఇప్పటికీ 70 శాతం మందికి ప్రధాన వ్యాపకం వ్యవసాయమే. మిగిలిన అన్ని రంగాలనూ ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం వ్యవసాయదారుల విషయానికి వచ్చేసరికి ఉదాసీనంగా వ్యవహరిస్తోంది. వ్యవసాయాన్ని లాభసాటిగా కాకపోయినా, కనీసం పెట్టుబడులు వచ్చినా చాలునని అల్పసంతోషులుగా రైతులు వ్యవసాయాన్ని కొనసాగిస్తుంటే వారిపై సర్కారు వారికి ఇసుమంతైనా జాలి లేదు. ఈ విషయాలు స్పష్టంగా కనపడుతున్నవే. వ్యవసాయ రంగంలో సమూలమైన మార్పుల కోసం సుప్రసిద్ధ శాస్త్రవేత్త డాక్టర్ స్వామినాథన్ సిఫార్సులను అమలు జేస్తామంటూ బేషరతుగా కేంద్రంలో, రాష్ట్రాల్లో అధికారంలో నాయకులు మంతనాలు చేస్తుంటారే తప్ప, అమలులో ఒక్క అడుగు ముందుకు పడలేదు. ఏటా కంటితుడుపుగా మద్దతు ధరకు ప్రకటిస్తారే తప్ప, దానిని చట్టబద్ధం చేయమని రైతు అడిగితే పట్టించుకోరు. అన్నింటికన్నా మద్దతు ధర చట్టబద్ధత డిమాండ్ విషయంలోనే ఈసారి రైతులు మళ్ళీ ఉద్యమాన్ని మొదలెట్టారు. అప్పట్లో ఉద్యమించినా సంయుక్త కార్యాచరణ సమితి ఒత్తిడి మేరకు మోడీ పూర్వపు ప్రభుత్వంలో వ్యవసాయ మంత్రి నరేంద్రసింగ్ తోమార్ హామీ ఇచ్చారు. ఆయన రైతు సంఘాల కార్యాచరణ సమితి నాయకులతో పలుసార్లు చర్చలు జరిపారు. ఉత్పత్తి ధరకంటే 50శాతం అధికంగా చెల్లించాలన్న స్వామినాథన్ సిఫార్సులను అమలు జేయాలన్న రైతు నాయకుల డిమాండ్‌ను ఆమోదించలేమని గతంలోనే యూపీఏ ప్రభుత్వం స్పష్టం చేసారు. గత ఫిబ్రవరిలో రైతుల ఆందోళనకు భారత కిసాన్ యూనియన్ అధ్యక్షుడు రాకేష్ తికాయత్ నేతృత్వం వహించారు. దేశవ్యాప్తంగా రైతులు ఒక్కొక్క రాష్ట్రంలో ఒక్కొక్క సమస్యపై ఆందోళన సాగిస్తున్నారు. ఎక్కడా వారికి సంతృప్తికరమైన ముగింపు లభించలేదు. అందరి ఏకైక డిమాండ్ మాత్రం మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలన్నది. గతంలో ఆందోళన సందర్భంగా రైతు సంఘాల్లో చీలిక తేవడానికి ప్రభుత్వం ప్రయత్నించింది. తాజాగా ఆహార ధాన్యాల మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలని కోరుతూ పంజాబ్, హర్యానా సరిహద్దుల్లో శంభు వద్ద రైతులు మళ్ళీ ఆందోళన ప్రారంభించారు. చలో ఢిల్లీ నినాదంతో వారు ఈసారి ట్రక్కులు, ట్రాక్టర్లతో కాకుండా కాలినడకన బయలుదేరారు. తమ డిమాండ్ల సాధనకు రైతులు ఢిల్లీకి కొనసాగించిన పాదయాత్రను పోలీసులు మరోసారి భగ్నం చేశారు. పంజాబ్ హర్యానా సరిహద్దులో ప్రారంభించిన పాదయాత్రపై పోలీసులు బాష్పవాయు గోళాలు ప్రయోగించడంతో పలువురు గాయపడిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో 8 మంది వరకూ రైతులు గాయపడ్డారు. గతంలో తమ ఆందోళనకు ప్రభుత్వం దిగివచ్చి మూడు వ్యవసాయ చట్టాలను రద్దు చేసిందనీ, ఆ సందర్భంలోనే మద్దతు ధరఅంశంపై స్పష్టమైనహామీ ఇచ్చారని కిసాన్‌మోర్చా నాయకుడుసర్వన్సింగ్ పంధేర్ వివరించారు. కానీ అదేమీ జరగ లేదు. మాట తప్పిన ప్రభుత్వంపై మళ్ళీ పోరునకు సిద్ధమయ్యామని ఆయన ప్రకటించారు. రైతులంటే ప్రభుత్వానికి ఎంతో చిన్నచూపు ఉందన్నవిషయం ఇప్పుడు తేటతెల్లం అవుతోందని, అందుకే, తాము పదేపదే ఆందోళనలకు సిద్ధంకావల్సి వస్తోందనీ పంధేర్ ప్రకటించారు. మద్దతు ధరకు చట్టబద్దత కల్పించకపోవడం వల్ల రైతులను వంచించడమేనని ఆయన అన్నారు. రైతులు ప్రతిసారి జరిపి ఆందోళనల ప్రభావం. ఇతర నిత్యావసర వస్తువులధరలపై కనిపిస్తోంది. ప్రభుత్వం ఎటువంటి హామీ ఇవ్వకపోవడంతో రైతులు ప్రతిసారి ఆందోళనకు దిగుతున్నారు. అంతిమంగా వినియోగదారులైన పౌరులు ఇబ్బందులకు గురి అవుతున్నారు. అయితే ఈసారి ఆందోళనలో హర్యానా పోలీసులు చాలా నాటకీయంగా వ్యవహరించారు. 101మంది రైతులు తిరిగియాత్ర ప్రారంభించగా, వారికి పోలీసులు టీ, బిస్కెట్లు పంచడం విస్మయం కలిగింది. అంతేకాకుండా వారిపై పూరేకులను కూడా చల్లడంతో రైతులు విస్తుపోయారు. అటుపై రైతులు ఢిల్లీ వైపువెళ్లడానికి ప్రయత్నించగా, అప్పటివరకు తాము ఆడిన డ్రామాకు తెరదించి పోలీసులు వారిని అడ్డుకోవడం ప్రారంభించారు. రైతులను చెదరగొట్టడానికి నిర్దాక్షిణ్యంగా బాష్పవాయు గోళాలు, జల ఫిరంగులు ప్రయోగించారు. ఈఘటనలో 8 మంది రైతులు గాయపడగా, ఒకరిని దవాఖానకు తరలించినట్టు రైతు నేత శర్వణ్‌సింగ్‌పంథేర్ తెలిపారు. పాలకులు దిగిరావాలని, చివరికి న్యూఢిల్లీ వీధుల్లో ఆరోగ్యం దెబ్బతినే ప్రమాదం ఉన్నా తమ డిమాండ్లు నెరవేరే వరకు దీక్ష చేస్తామని రైతులు స్పష్టం చేశారు. ప్రకృతి వైపరీత్యాల వల్లవాటిల్లే నష్టాలను భరిస్తూ ఎప్పటికప్పుడుపెట్టుబడుల కోసం సొంత ఆస్తులను విక్రయించుకుంటూ వ్యవసాయన్ని వదలలేక పంటలను పండిస్తున్న రైతులకు పెద్దగా లాభాలులేకపోయినా, పెట్టుబడులైనా వచ్చేట్టుచూడటం ప్రభుత్వం కనీస ధర్మం. విపక్షాలనుంచి తమ ఆందోళనలకు సరైన వత్తాసు లభించడంలేదని రైతు సంఘాలు భావిస్తున్నాయి. సంయుక్త కిసాన్ మోర్చాపేరిట రైతు సంఘాలు బలమైన ముందడుగు దిశగా నడవాలనుకుంటున్నాయి. ఎన్ని రాయితీలు, భరోసా కల్పించినా మద్దతు ధరకు చట్టబద్ధత కల్పిస్తే చాలన్న రైతాంగపు కోరికల్ని తీర్చగలిగితే కేంద్రప్రభుత్వా నికి పోయేదేమీలేదు. మద్దతు ధర విషయంలో స్పష్టంగా ఉన్నామన్న ప్రభుత్వం ఆ దిశగా ఆలోచించాలి. పంజాబ్, హర్యానాల నుండి ఢిల్లీపురవీధుల్లోకి ప్రవేశించడానికి వీలులేకుండా పోలీసులు ఆటంక పరచడం పట్ల రైతునేలు ఖండిస్తున్నారు.

మనిషికి నిలబడడం తేలిక, పరిగెత్తడం కష్టం. కాని మనసుకి పరుగెత్తడం తేలిక, నిలబడటం కష్టం.



మహాత్మాగాంధీ

మాటకు మాట ప్రతీకారం కాదు. మౌనమే దానికి సమాధానం.



ప్లినీ

# ఇండో - చైనా సమస్యలకు అంతం ఎప్పుడు?

**అశోక్ కె. కాంత ఒకప్పటి మన దేశ రాయబారిగా చైనాలో ఉన్న వ్యక్తి. చైనాకు సంబంధించిన వ్యవహారాలలో ఆరితేరిన నిపుణుడు. ఆయన మన విదేశాంగ శాఖ మంత్రి చేసిన ప్రకటనలోని విషయాలను నిర్దిష్టంగా విశ్లేషించటమే కాకుండా ఆయన అనుభవాన్ని కూడా ఒక వ్యాసంలో ఉదహరించారు. ప్రభుత్వ పారదర్శకతతోపాటు, ప్రతిపక్షాలు కేవలం విమర్శలకు పరిమితం కాకుండా స్నేహ హస్తాన్ని, దేశ ప్రయోజనాల దృష్ట్యా ఇచ్చినప్పుడే ఇండో, చైనా సమస్యకు సరైన పరిష్కారం లభిస్తుందన్న విషయాన్ని సూచనప్రాయంగా తెలియచేసారు. విశ్వాసాన్ని పెంపొందించే ప్రతిపాదనను చైనా విషయంలో తయారు చేయసంకల్పించి ఇండో చైనా బౌండరీ సెటిల్‌మెంట్ విధాన విషయంలో (2005 ఏప్రిల్‌లో) ఆయనను ప్రతిపక్ష నాయకులతో సంప్రదింపులు జరపాల్సిందిగా ప్రభుత్వం కోరింది. తర్వాత ప్రతిపాదనలను రహస్యంగా ఉంచాల్సిందిగా ప్రతిపక్ష నాయకులను కోరాలని ఆయనను ఆదేశించింది.**



రావులపాటి సీతారాంరావు

చీనీ భారత్ భాయీభాయీ' స్లోగన్, రెండు దేశాల మధ్య పెరిగిన పొరపొచ్చాలతో, అంతర్జాతీయ సంబంధాల హెచ్చుతగ్గులతో మసకబారినా, కొన్నాళ్ల నుంచీ, మళ్లీ ఇరుపక్షాల స్నేహపూర్వక సంకేతాలు-సంబంధాలను మెరుగుపరుస్తాయా అన్న ఆశ చిగురిస్తున్నది. డిసెంబర్ 3, 2024న మన విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ పార్లమెంట్‌లో ఇచ్చిన ప్రకటన ఈ దిశగా ఆశలు నెలకొల్పుతున్నది. ఇండియా, చైనాల మధ్య సంబంధాల విషయంలో అలాంటి అవగాహన 2020సంవత్సరంలోతూర్పు లడక్‌లో చైనా చొరబాట్ల నేపథ్యం దృష్ట్యా వచ్చిన మంచి సంకేతంగా భావించాలి. ఆయన ప్రకటన కొన్ని అంశాలలో స్పష్టతనిచ్చింది. కానీ చాలా ప్రశ్నలు, ప్రశ్నలుగానే మిగిలిపోయాయన్న విషయాన్ని మాత్రం కాదనలేం. చైనా మిలటరీ దళాలను హెచ్చు సంఖ్యలో చేర్చటం దానికి జవాబుగా రెండింతలుగా ఎక్కువ దళాలను మన దేశం ఆ ప్రాంతాలలో ఉంచటం ఇరుపక్షాల సంబంధాలను దిగజార్చిన విషయం తెలిసినదే. కానీ ఎడతెరిపి లేని చర్చల ఫలితంగా ఇరుదేశాలు సైనిక దళాలను వెనక్కి తీసుకున్నాయి. కానీ మంత్రి ప్రకటనలో డిస్ప్లాయమెంటు ఏ విధంగా వెనక్కు తీసుకోబడిన వివరణ లేదు. కేవలం ఫ్రిక్షన్ పాయింట్స్ నుంచి మాత్రమే వెనక్కు తీసుకోవడం జరిగిందని ఆ ప్రకటన చెబుతున్నది. చైనా చొరబాట్లను తక్కువ చేసే రీతిలో 'ఫ్రిక్షన్ పాయింట్లు'గా విధాన పరంగా వ్యక్తపరుస్తున్నారా అన్న సందేహం కూడా కలుగుతున్నది. లోకల్ కండిషన్లను దృష్టిలో ఉంచుకొని ఫ్రిక్షన్ పాయింట్ల విషయంలో ఈ చర్యలు తీసుకోవటం జరిగిందన్న విషయంవరకే స్పష్టత లభించింది. ఇలాంటి చర్యలను తాత్కాలిక పరిమితులతో కూడిన అడుగులుగానే భావించాల్నా లేక తక్షణ అవసరంగా అనుకోవాలన్నా అన్న విషయం ఇంకా ప్రశ్నార్థకంగానే మిగిలిపోయింది. తక్షణ అవసరంగా దళాలను వెనక్కు తీసుకోవటం జరిగిందన్నది మాత్రమే ఆయన ప్రకటనలోని సారాంశం. శాంతి కోసం తీసుకొన్న చర్యగానే ఈ ప్రకటన తెల్పకనే తెలుపుతున్నది. ఎంతగా భారతదేశం స్నేహపూర్వక సంబంధాలు పెంచుకోవాలని ప్రయత్నిస్తున్నప్పటికిని చైనా ఒక అడుగు ముందుకు వేస్తూ రెండు అడుగులు వెనక్కు తీసుకుంటున్న వైనం అంతర్జాతీయ స్థాయిలోని నిపుణులు గమనిస్తూనే ఉన్నారు. సాధారణ సంబంధాలు నెలకొల్పబడ్డాయని అనుకోవటానికి వీలులేదు. ఇరుపక్షాలు ఎడమొహం పెడమొహం వైఖరినే అవలంబిస్తున్నాయని స్పష్టంగా తెలుస్తూనే ఉంది. అయిదు సంవత్సరాల నుంచి ముఖ్యంగా చలికాలం సమయాలలో ఎక్కువ సంఖ్యలో ఇరుపక్షాలు మిలటరీ దళాలను ఈ ప్రాంతాలలో ఉంచే విషయంలో సరైన నిర్ణయం తీసుకున్న సంకేతాలు లేవు. అందువల్లనే 'నర్మాలసీ'కి సంబంధాలు రాలేదని అనుకోవాల్సి వస్తుంది. ఇండో-చైనా విషయంలో అన్ని పార్టీల వారిని ప్రభుత్వం పిలిచి అక్కడున్న పరిస్థితులు సాకల్యంగా చర్చించినప్పుడే దేశంలోని పార్టీల మధ్య విదేశాంగ విధానంలో స్పష్టత లభించటమే కాకుండా చైనా లాంటి దేశాలను అంతర్గతంగా విభేదాలు ఉన్నా అంతర్జాతీయంగా భారతదేశంలోని వారందరూ ఒక్క త్రాటిమీదనే ఉన్నారు అన్న విషయం బహిర్గతమవుతుంది. లేకపోతే ఆధారాలు లేని అపోహలూ, ఆరోపణలూ, అటు ప్రభుత్వం, ఇటు ప్రతిపక్షాల మధ్య రోజురోజుకూ పెరుగుతాయి. చైనా వారు ఇండియా కూటమికి డబ్బు సమకూరుస్తున్నారని ఒకరంటే అమెరికావారు ప్రభుత్వానికి ఇచ్చే సహ



కారం షరతులతో కూడినది అని ప్రతిపక్షాలు ఆరోపణలు చేయడం ప్రజలకు విద్దూరంగానే ఉంటుంది. కానీ బయట ఎంత హాని ఇలాంటి ఆరోపణలు వల్ల దేశ ప్రయోజనాలకు జరుగుతున్నదో రాజకీయ వేడి తగ్గిన తర్వాత తెలుస్తుంది. ఇండో చైనా సంబంధాల విషయంలో కొన్ని ముఖ్య సమస్యలు అపరిష్కృతంగానే ఉన్నాయి. ముఖ్యంగా 'యాక్చువల్ లైన్ ఆఫ్ కంట్రోల్ (ఎ.యల్.సి) విషయంలో 2020 సంవత్సరం తర్వాత స్పష్టత రోజురోజుకూ కరువైపోతున్నది. పార్లమెంట్‌లో విదేశాంగ మంత్రి వాడిన పదం 'తాత్కాలిక పరిమితులతో కూడిన చర్యలు స్టెప్స్ ఆఫ్ టెంపరరీ అండ్ లిమిటెడ్ నేచర్) ఎంతవరకు బేసిక్ సమస్యలను పరిష్కరిస్తాయి? పెట్రోలింగ్ ఎప్పుడూ చేసే ప్రాంతాలలో మొదలు పెడ్తున్నాం అని విదేశాంగ మంత్రి చెప్పారు కానీ కో ఆర్డినేటెడ్ పెట్రోలింగ్ అనేమాట గూడా ఈ సందర్భంలో చర్చల్లో వచ్చింది. అంటే 'ట్రెడిషినల్ పెట్రోలింగ్ పాయింట్స్'లో పరిమితులు లేకుండా మన దళాలు పెట్రోలు చేయొచ్చా లేదా అన్న విషయంలో ఆయన ప్రకటన స్పష్టపర్చలేదు. వై జంక్షన్ తర్వాత డెస్పాంగ్ ప్రాంతాలలో పెట్రోలింగ్ సాధ్యపడుతుందా? ట్రెడిషినల్ ప్రాంతాలు అయినడెస్పాంగ్, డెమ్‌చోంక్ ప్రాంతాలలో ఈ గస్తీ ప్రయత్నాలు ఫలిస్తాయా? 'కో ఆర్డినేటెడ్ పెట్రోలింగ్' అనే ప్రక్రియ కొత్తగా వాడుకలో వినపడుతున్నది. ఇండో చైనా బార్డర్ మానేజ్‌మెంట్‌లో ఇది సాధ్యపడుతుందా? గాల్వాననవాలీలో ఎలాంటి గస్తీకి అవకాశం ఉంది? లైన్ ఆఫ్ పక్చునల్ కంట్రోల్ (ఎల్.ఎ.సి) ఎప్పటికప్పుడు మారుస్తున్నా చైనా ఈ కో ఆర్డినేటెడ్ పెట్రోలింగ్' మిషతో మరింత మన భూభాగాల్లోకి చొచ్చుకొని పోతుందా! ఈ సమస్య సమస్యగానే మిగిలిపోతుందేమో అన్న సందేహం విదేశాంగ నిపుణులను వేధిస్తున్నది. ఎల్.ఎ.సి అనేది ప్రెసిడెంట్ జిన్‌పింగ్ దృష్టిలో సార్వభౌమాధికార పరధులలో ఒక్క ఇంచ్ కూడా కోల్పోని పరిస్థితిగాభావించటం! ఆ ఆలోచనతో అవసరాల మేర తీయని మాటలతో చర్చల పేరుతో ఇండియాను ఏమార్చటం అలవాటుగా మారింది. సత్సంబంధాలు సదాసాగిస్తూనే ఉండాలి కానీ భూభాగాల విషయంలో అంత్యనిష్ఠూరం కంటె ఆది నిష్ఠూరమే మేలు అన్నది మనం గ్రహించకతప్పదు. అప్పటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ చైనా ఆక్రమించుకున్న ప్రాంతంలో ఒక్క గడ్డి మొక్క కూడా మొలవదు అని చెప్పిన మాటకు మూల్యం చెల్లించుకోక తప్పలేదు. అశోక్ కె. కాంత ఒకప్పటి మన దేశ రాయబారిగా చైనాలో ఉన్న వ్యక్తి. చైనాకు సంబంధించిన వ్యవహారాలలో ఆరితేరిన నిపుణుడు. ఆయన మన విదేశాంగ శాఖ మంత్రి చేసిన ప్రకటనలోని విషయాలను నిర్దిష్టంగా విశ్లేషించటమే కాకుండా ఆయన అనుభవాన్ని కూడా ఒక వ్యాసంలో ఉదహరించారు. ప్రభుత్వ పారదర్శకతతోపాటు, ప్రతిపక్షాలు కేవలం విమర్శలకు పరిమితం కాకుండా స్నేహహస్తాన్ని, దేశ ప్రయోజనాల దృష్ట్యా ఇచ్చినప్పుడే ఇండో, చైనా సమస్యకు సరైన పరిష్కారం లభిస్తుందన్న విషయాన్ని సూచనప్రాయంగా తెలియచేసారు. విశ్వాసాన్ని పెంపొందించే ప్రతిపాదనను చైనా విషయంలో తయారు చేయసంకల్పించి ఇండో చైనా బౌండరీ సెటిల్‌మెంట్ విధాన విషయంలో (2005 ఏప్రిల్‌లో) ఆయనను ప్రతిపక్ష నాయకులతో సంప్రదింపులు జరపాల్సిందిగా ప్రభుత్వం కోరింది. తర్వాత ప్రతిపాదనలను రహస్యంగా ఉంచాల్సిందిగా ప్రతిపక్ష నాయకులను కోరాలని ఆయనను ఆదేశించింది. ప్రతిపక్ష నాయకులను విశ్వాసంలోకి తీసుకోవడం వల్ల ఏ విషయమూ నాయకులు బయటకు పొక్కనివ్వలేదు. అంతేకాదు ప్రభుత్వం తమ మీద ఉంచిన బాధ్యతను విశ్వాసాన్ని అమితంగా మెచ్చుకుంది. ఇలాంటి సున్నిత విషయాల్లో ఓర్పు, నేర్పు అన్ని పక్షాలకు ఉండాలని కూడా అభిప్రాయపడడం వల్ల సమస్య అప్పట్లో ఒక స్థాయిలో పరిష్కార దిశగా అడుగేసింది. ముఖ్యమైన అగ్రిమెంట్లు కుదిరాయి కూడా. ఏకాభిప్రాయం ఉంటేనే చైనా ఇండియా లాంటి సున్నిత సమస్యలకు పరిష్కారం లభ్యమవుతుంది. భేదాభిప్రాయాలున్నా వాటిని తొలగించుకొనే అవకాశం చర్చల ద్వారా లభిస్తుంది. అది ప్రస్తుత పరిస్థితుల్లో సాధ్యపడుతుందా? ఈ ప్రశ్నకు జవాబు దొరకాలని ఆశిద్దాం. ●

# ప్రజావాక్కు



## ఊహా చిత్రాలే

తెలంగాణా తల్లి విగ్రహాన్నిగతంలో బి.ఆర్.ఎస్. ప్రతిష్టించినా, ఇప్పుడు కాంగ్రెసు ప్రభుత్వం కొత్త రూపంతో నిర్మించినా అవన్నీ ఊహాచిత్రాలే. దీని కోసం వివాదం ఎందుకు? మరలప్రభుత్వం మారితేవిగ్రహం రూపురేఖలు మారతాయా? ప్రస్తుతం కాంగ్రెసు వారు డిజైన్ చేసిన విగ్రహం ఆకుపచ్చ చీర, గాజులతో ఎడమ చేతిలో జొన్న, మొక్కజొన్న, వరికంకులతో, అభయహస్తం తోకుడిచేయి, మెడలోహారాలతో చక్కగానే మలచారు. కాళ్లకు పట్టాలు, కాలివేళ్లకుమెట్టెలు పెట్టినిండు ముతైదువుగా అలం కరణ చేసినప్పుడుమెడలోమంగళసూత్రం కూడా ఉంటే ఇంకా శోభాయమానంగా ఉండేది.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## దిగజారుడు రాజకీయాలకు పరాకాష్ఠ?

మన రాష్ట్ర శాసనసభ నుంచి మూడు రాజ్యసభ స్థానాలకు ఉప ఎన్నికలు జరగనున్న సందర్భంగా అభ్యర్థుల ఎంపికలో కూటమి భాగస్వామ్య పక్షం బిజెపి అభ్యర్థిగా తెలంగాణా రాష్ట్రానికి చెందిన బీసీ నేత ఆర్.కృష్ణయ్య ఎంపిక దిగజారుడురాజకీయాలకుపరాకాష్ట అని చెప్పాలి! ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి యోగ్యత కలిగిన ఒక్క బీసీ నేత కూడా ఆ పార్టీకి లేడనుకోవాలి? ఆర్ కృష్ణయ్య గారికి కనీసం బిజెపిపార్టీ సభ్యత్వం కూడా లేదు. గతంలో ఆయన రాజ్యసభలో ఏ ఒక్కసమస్య గురించి ప్రస్తావించిన దాఖలాలు కూడా లేవు? ఒక రకంగాఆయన ఎంపిక రాష్ట్ర ప్రజలను మరోసారి అవమా నించడమే!

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు,ఏలూరు జిల్లా

## బడిలో నీరు సురక్షితమేనా ?

బడి ఈడు పిల్లలందరూ బడికి వెళ్లాలని, వారికి ఉచిత నిర్బంధవిద్యఅందించాలని విద్యాహక్కు చట్టం చెబుతుంది. మధ్యాహ్న భోజనాన్నివండి పెట్టే బాధ్యతలను ఏజెన్సీలకు అప్పగించారు. అలాగే విద్యార్థులకు సురక్షిత తాగునీరు అందజేసేందుకు నాడునేడు పథకం కింద శుద్ధజలం ప్లాంట్లు ఏర్పాటుచేశారు. అవి తరచుగా మరమ్మతులకు గురువుతున్నాయి. పలుచోట్ల ట్యాంకు నుంచి వచ్చే నీటినే వంట వండేందుకుఉపయోగిస్తున్నారు. ఈ ట్యాంకులు ఏళ్లతరబడి శుభ్రంచేయక, బ్లీచింగ్ చేయకపోవడంతో విద్యార్థులకు ఇబ్బందులు తప్పడం లేదు.

- చల్లా చంద్రశేఖర్ రెడ్డి, కలువాయి, నెల్లూరు జిల్లా

## బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు ఆపాలి

బంగ్లాదేశ్‌లో మహమ్మద్ యూనస్ ఆపద్ధర్మ ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత అల్పసంఖ్యాకులైన హిందువులపై నానాటికీదౌర్జన్యాలు పెచ్చుమీరుతున్నాయి. హిందువులు లక్ష్యంగా పెట్టుకొని బంగ్లాదేశ్‌లో అత్యాచారాలు, దోపిడీలకు పాల్పడుతున్నారు. దీంతో అక్కడ ఉండడానికి హిందువులు భయపడే పరిస్థితి దాపురించింది. మైనార్టీలుభయభయంగా జీవించాల్సిన దుస్థితి ఏర్పడింది. దేశంలో సర్వ మతాలను సమాన దృష్టితో చూసే మన హిందువులపై ఈ విధంగా దాడులు జరగడం చాలా బాధాకరం. ఈమధ్యనే లేని పోని ఆరోపణలతో ఇస్కాన్ చిన్మయి కృష్ణదాస్‌ను అరెస్ట్ చేశారు. రాష్ట్రపతి, ప్రధానమంత్రి ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించి, అక్కడి ప్రభుత్వం పై గట్టిగా ఒత్తిడి తెచ్చి హిందువులకు రక్షణ కల్పించాలి.

-దాసం వెంకటరెడ్డి, ఊరదాళ్ళపాలెం,ప.గో జిల్లా

## కఠిన శిక్షలే పరిష్కారం

తరగతి గదిలోనే ఉపాధ్యాయుడిని అంతమొందించిన విద్యార్థులను అరెస్టు చేయించడంలో ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం పనితీరు సరి అయినది అయినప్పటికీ, పక్క క్లాస్‌కు నిర్ణీత సమయానికి చేరుకోని టీచర్ ని సస్పెండ్ చేయడం, ప్రతి క్లాస్కు టీచర్లు నిర్ణీత సమయానికి చేరుకోవడంలో విఫలమైన హెడ్మాస్టర్ గారికి షోకాజు నోటీసు ఇవ్వడంసరైనది కాదేమో ఆలోచించాలి. ఇవి క్షమించరాని నేరాలు కాదు. మానవ సహజమైన తప్పిదాలు. మహా అయితే పొరపాటు. తప్పులు కానే కాదు. పరీక్షల్లో చూసి రాస్తున్నందుకు ఇన్విజిలేషన్ డ్యూటీ చేస్తున్న టీచర్ మీద చర్య తీసుకోవడం కూడా అలాంటిదే. దాని కంటే అలా చూసి రాసిన పిల్లలకు, అలాంటి పిల్లలను కన్నందుకు తల్లిదండ్రులకు కూడా శిక్ష వేయాలి. క్లాస్ రూమ్ లో టీచర్ మరణానికి కారణమైన ఈ సందర్భంలో, ఆ పిల్లలతో పాటు ఆ పిల్లల్ని కన్న తల్లిదండ్రులకు కూడా శిక్ష పడాలి.

-వీరగంట భాస్కర్ రావు, బొబ్బిలి

## తెలుగు తల్లిపై ఎందుకు లొల్లి

రాష్ట్రం ఏర్పడి పదేళ్లు దాటినా ఇంకా పార్టీల మధ్య తెలంగాణా తల్లి విగ్రహంపై స్పష్టతలేదు. గతప్రభుత్వం పదేళ్లు పాలించినా కనీసం ఒకచిన్న తెలంగాణా తల్లి విగ్రహాన్ని కూడా అసెంబ్లీలో పెట్టలేదు. తెలంగాణా తల్లి విగ్రహంపై విమర్శలు చేస్తున్నారు భారసానేతలు. రాష్ట్రాభివృద్ధి గురించి ఆలోచించాల్సిన నేతలు విగ్రహాలకోసం లేనిపోనివంతాలకు పోయి పరువు తీస్తున్నారు.

-శ్రీష్టి శేషగిరి, సికింద్రాబాద్

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# ఆహార, ఆవాస కేంద్రాలు మన పర్వతాలు

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

పర్యావరణ పరిరక్షణ, వాతావరణ సకారాత్మక మార్పులు, పేదరిక నిర్మూలన, జీవవైవిధ్య సంరక్షణ, జీవ వ్యవస్థల నియంత్రణ లాంటి పలు ప్రయోజనాలకు పర్వతాలు ఎంతగానో సహకరిస్తున్నాయి. ప్రకృతి ప్రసాదించిన శాశ్వత, సుందర పర్వతాల పరిరక్షణ ప్రాధాన్యాన్ని అవగాహన పర్చడం, పర్వతాల పరిరక్షణ కారణాలను వివరించడం, సుస్థిరాభివృద్ధికి తోడ్పడడం లాంటి అంశాలను విస్తృతంగా చర్చించడానికి ప్రతి యేటా 11 డిసెంబర్‌న ఐరాస నేతృత్వంలో ప్రపంచ దేశాలు అంతర్జాతీయ పర్వతాల దినం (ఇంటర్నేషనల్ మోంటేయిన్ డే) పాటిం చుట జరుగుతున్నది. ఈ వేదికను పర్వత విజ్ఞాన శాస్త్ర వినిమయం, ఉత్తమ నియంత్రణ మార్గాల చర్చ, సమైక్యంగా పర్వతాల పరిరక్షణ యజ్ఞాలను కొనసాగించడం లాంటి ప్రధాన అంశాలను తీసుకోవడం కొనసాగుతున్నది. ఐరాస నిర్ణయం ప్రకారం 2002 ఏడాదిని అంతర్జాతీయ పర్వతాల సంవత్సరం"గా పాటించడం, 2003 నుంచి ప్రతి యేటా 11 డిసెంబర్‌న అంతర్జాతీయ పర్వతాల దినం"గా వేడుకలు జరుపుకోవడం కొనసాగుతున్నది. అంతర్జాతీయ పర్వతాల దినం2024 థీమ్‌గా సుస్థిర భవిష్యత్తుకు పర్వతాల పరిష్కారాలు ఆవిష్కరణ, అను సరణ, యువత" అనబడే అంశాన్ని తీసుకోవడం జరిగింది. ఇన్నొవేషన్‌ను జోడిస్తూ పర్వతాల సంక్లిష్ట సమస్యలకు సమాధానాలు వెతకడం, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పర్వతాలను కాపాడుకోవటం, డిజిటల్ వేదికగా పర్వతాలను పర్యవేక్షణ చేయడం, సృజనశీల ఆలోచనలతో సమస్యలను పరిష్కరించడం, వాతావరణ మార్పులకు అనుగుణంగా నూతన వ్యవసాయ



పద్ధతులను పాటించడం, పర్వతాల పరిరక్షణ నిర్వహణతో పాటు నిధులు ఏర్పాటు చేయడం కొనసాగడం నేటి కనీస అవసరమని భావిస్తున్నాయి ఐరాస సభ్యదేశాలు. పర్వతాల పరిరక్షణతో సంబంధం ఉన్న వాతావరణ సానుకూల మార్పులు, లింగ సమానత్వ సాధన, సామాజిన న్యాయం, ఆవిష్కరణలు, సాంస్కృతిక వికాసం, ఔషధాల కొలువులు, శక్తివనరుల కేంద్రాలు, సమ్మిళిత అభివృద్ధి, పని కల్పన, ఉద్యోగ ఉపాధుల కల్పన, జీవనోపాధికి మార్గాలు, సుజల నిధుల భండాగారాలు, వ్యవ సాయ నెలవులు, గిరిజన జాతులకు అమ్మఒడి, నేలకోతను అరికట్టడం, హరిత క్షేత్రాలుగా నిలవడం, ఆహార పదార్థాల కేంద్రాలు, ఔత్సాహికులను ప్రోత్సహించడం లాంటి లక్ష్యాలను తీసుకొని ప్రపంచవ్యాప్త యువత సుస్థిరాభివృద్ధికి బాటలు వేయాలని ప్రపంచ మానవాళి కోరుకుంటున్నది. పర్వత ప్రదేశాలు 15శాతం ప్రపంచ జనాభాకు ఆవాసాలుగా నీడనిస్తూ, దాదాపు 50 శాతం జీవవైవిధ్య కేంద్రాలుగా మహోన్నత సేవలు చేస్తున్నాయి. మహోన్నత పర్వతాలు 311 మిలియన్ల ప్రపంచవ్యాప్త నిరుపేదల పుట్టినిళ్లు. ప్రకృతి అంటేనే ఎత్తైన పర్వతాలు, జరజరా జారే జీవ నదులు, చల్లగా వీచే శీతల పవనాలు, ధరణిమాత చుట్టిన అందమైన హరిత చీరలు అని మనకు తెలుసు. నేడు పర్యాటకంఅనేక రెట్లు పెరగడంతో పర్వత ప్రాంతాలు తమ సహజత్వాన్ని కోల్పోతూ, కార్బన్ కాలుష్య కూపాలు, హరిత ప్రాంతాల క్షీణత, నేల నాణ్యత పడిపోవడం లాంటి అవాంఛనీయ మార్పులు చోటు చేసుకోవడం విచారకరం. పర్వతాలను కాపాడకపోవడం అంటే మన ఉజ్వల భవిష్యత్తుకు మనమే పునాదులు వేసుకోవడమని తెలుసుకొని సన్మార్గంగా నడుద్దాం, పర్వతాలను ప్రేమతో ఆలింగనం చేసుకుందాం. ●

# పిల్లల జీవన ప్రమాణాల పెంపునకు యునిసెఫ్ కృషి

ఎస్.ఆర్. కిష్టయ్య

అభివృద్ధి చెందుతున్న దేశాలలో పిల్లలు, వారి తల్లుల జీవన ప్రమాణాలు మెరుగుపరచడానికి ఈ సంస్థ కృషి చేయడమే లక్ష్యంగా యునిసెఫ్ ఏర్పాటు జరిగింది. ఐక్య రాజ్య సమితి సంబంధిత అంతర్జాతీయ బాలల అత్యవసర నిధి లేదా ఐక్యరాజ్య సమితి అంతర్జాతీయ బాలల అత్యవసర నిధి యునిసెఫ్ 1946 డిసెంబరు 11న సంస్థ ఏర్పాటైంది. ప్రధాన కార్యాలయం న్యూయార్క్ నగరంలో ఉంది. మొదట దీనిని ఐక్యరాజ్య సమితి అంతర్జాతీయ పిల్లల అత్యవసర నిధి (యునిసెఫ్)అని పిలిచారు. ప్రస్తుతం దీని పేరులో అంతర్జాతీయ, అత్యవసర అనే పేర్లను తొలగించి ఐక్యరాజ్య సమితి బాలల నిధి అని వ్యవహరిస్తున్నారు. రెండవ ప్రపంచ యుద్ధానంతరం 1946 నుండి 1950 వరకు, "అత్యవసర అవసరాల విధానం" అంటే పిల్లల ఆహారం, దుస్తులు, ఆరోగ్య అవసరాలను, ముఖ్యంగా ఐరోపాలో యునిసెఫ్ పన్నెండు దేశాలలో ఐదు మిలియన్ల పిల్లలకు వివిధ రకాల దుస్తులను పంపిణీ చేసింది. క్షయ వ్యాధికి వ్యతిరేకంగా ఎనిమిది మిలియన్లకు టీకాలు వేసింది. పాల ప్రాసెసింగ్, పంపిణీ సౌకర్యాలను పునర్నిర్మించింది. ఐరోపాలో మిలియన్ల మంది పిల్లలకు రోజువారీ అనుబంధ భోజనాన్ని అందించింది. 1951-1960 మధ్య కాలంలో, యునిసెఫ్ అత్యవసర అవసరాలను తీర్చడం కొనసాగించింది. అదే సమయంలో దీర్ఘకాలిక ప్రాయోజిత కార్యక్రమాలకు చేపట్ట నిర్ణయించింది. పిల్లల ఆరోగ్యాన్ని కాపాడటానికి, యునిసెఫ్ క్షయ, కుష్టు వ్యాధి, మలేరియాకు వ్యతిరేకంగా ప్రచారం నిర్వహించింది. పర్యావరణ పారిశుద్ధం కోసం నిబంధనలు రూపొందించింది. తల్లి, పిల్లల ఆరోగ్య సంరక్షణ విద్యను ప్రోత్సహించింది. పిల్లలకుపోషక ప్రమాణాలను పెంచడానికి, యునిసెఫ్ దేశాలకు తక్కువ ధర, అధిక ప్రోటీన్ కలిగిన ఆహార పదార్థాలను ఉత్పత్తి చేయడానికి, అలాగే పంపిణీ చేయడానికి సహాయ పడింది. ప్రజలను వారి ఉపయోగంలో అవగాహన కల్పించడానికి ప్రోత్సహించింది. పిల్లల సాంఘిక సంక్షేమం కోసం, యునిసెఫ్ పిల్లల పెంపకం, గృహ మెరుగుదలపై తల్లులకు అనధికారిక శిక్షణ, డేకేర్, పొరుగు కేంద్రాలు, కుటుంబ సలహా, యువజన క్లబ్‌ల ద్వారా పిల్లలకు సహాయక సేవలను ఏర్పాటు చేసింది. 19611970 కాలంలో యునిసెఫ్ పిల్లలకు దేశ అభివృద్ధికి సహాయం చేసే భావనను పెంపొందించే కార్యక్రమాలకు అనుసరించింది. జాతీయ విధానం, పిల్లలకు సహాయపడే కార్యక్రమాల మధ్య పరస్పర సంబంధాన్ని గుర్తించి, దేశం విధానం" అని పిలువబడే ఈ విధానం, యునిసెఫ్ పిల్లల అవసరాలను తీర్చడంలో ప్రతి దేశం తాను ఏర్పాటు చేసిన ప్రాధాన్యతలను తగిన మార్గాల్లో అమలు చేయడానికి అనుమతించింది. పర్యవసానంగా,




పిల్లల మేధో, మానసిక, వృత్తిపరమైన అవసరాలతో పాటువారి శారీరక అవసరాలనుతీర్చడం, యుని సెఫ్ ఉపాధ్యాయ విద్య, పాఠ్యాంశాల సంస్కరణలకు సహాయం అందించింది, పూర్వ వృత్తిశిక్షణ కోసం నిధులు కేటాయించింది. సాంకేతికం విద్యను, సమాచారాన్ని ప్రోత్సహిం చింది. డెబ్బైల దశాబ్దంలో, యునిసెఫ్ అభివృద్ధి చెందు తున్న దేశాలలో పిల్లల జీవన ప్రమాణాలను పెంచడానికి ప్రయత్నించింది. దాని ప్రయత్నాలను సంబంధిత ప్రభుత్వాలతో సమన్వయం చేసింది. అంతర్జాతీయ, బహుళజాతి, ఆదాయ వనరుల సమకూర్పుకు ప్రభుత్వేతర ఏజెన్సీల నుండి మద్దతును పొందాలని యునిసెఫ్ భావించి, తదను గుణ చర్యలు చేపట్టింది. యునిసెఫ్ 70సంవత్సరాల చరిత్రకు సంబంధించినగణాంకాలు సాధించిన నిర్మాణాత్మక పనిని స్పష్టంచేస్తుంది. కోట్లాదిమంది పిల్లలు పరీక్షించబడ్డారు. చికిత్స పొందారు. చికిత్స కోసం పరీక్షించబడ్డారు. క్షయవ్యాధికి నివారణ టీకాలు, మలేరియా, కుష్టు వ్యాధి నుండి అనేక మిలియన్లమంది రకించబడ్డారు. గ్రామీణ ఆరోగ్య కేంద్రాలు, ప్రసూతి వార్డులు, ఉపాధ్యాయ శిక్షణా పాఠశాలలు, ప్రాథమిక మాధ్యమిక పాఠశాలలు, ప్రీవృత్తి శిక్షణాపాఠశాలలు, ప్రీవొకేషనల్ బోధకులకు శిక్షణ ఇవ్వడానికి పాఠశాలలు, ఆహార సిబ్బందికి శిక్షణ ఇవ్వడానికి పాఠశాలలు, పోషకాహార కేంద్రాలు కమ్యూనిటీగార్డెన్స్, పాఠశాల తోటలు, క్యాంటీన్లు, డే కేర్ సెంటర్లు, మహిళా క్లబ్‌లు కమ్యూనిటీ సెంటర్లకు ఇచ్చిన పరికరాలు, బిలియన్లలో దుస్తు పంపిణీ, అనుబంధ భోజనం వరదలు, భూకంపాలు, ఇతర ప్రకృతి వైపరీత్యాలకు గురైన లక్షలాది మందికి అత్య వసర సహాయం అందించబడింది. యునిసెఫ్ పిల్లల ప్రద ర్శనల కోసం సినిమాలను విడుదల చేసింది. ఈ చిత్రాలలో ఆంగ్లంలో నాలుగు ఉన్నాయి. పిల్లలను ప్రభావితం చేసేపట్టణీకరణ సమస్యలపైఒక డాక్యుమెంటరీ, డిజైన్ నుండి అమ్మకం వరకు యునిసెఫ్ గ్రీటింగ్‌కార్డ్ కథలో ఒకటి ఉన్నా యి. 2019లో, యునిసెఫ్ 137 ప్రభుత్వ భాగస్వాముల తో పాటు, ఇంటర్ గవర్నమెంటల్ సంస్థలు, అంతర్‌సంస్థా గత ఏర్పాట్ల ద్వారా 4.7 బిలియన్ల డాలర్లు అందించాయి. ప్రైవేటు రంగాలతో భాగస్వామ్యాలు ప్రాముఖ్యతను పెంచుకుంటూ, 1.5 బిలియన్ల డాలర్లను అందించాయి. కోవిడ్19 మహమ్మారితో సహా అత్యవసర పరిస్థితుల్లో రెగ్యులర్ వనరుల నిధులతో ప్రపంచవ్యాప్త పిల్లలకు సహకరించింది. యునిసెఫ్ వార్షిక నివేదిక 2019 ద్వారా 2019 చివరినాటికి, యునిసెఫ్ 2018-2021 వ్యూహాత్మక ప్రణాళిక మిడ్‌టర్మ్ మార్క్, నిర్దేశించిన లక్ష్యా లలో 74 శాతం సాధించబడింది. ఇందు లో 5 సంవత్సరాల కంటే తక్కువ వయసు ఉన్న 307 మిలియన్ల మంది పిల్లలు పోషకాహార లోపాన్ని నివారించ డానికి, 17 మిలియన్ల మంది పాఠశాల నుండి బయట పిల్లలు, నైపుణ్యాల అభివృద్ధితో 4 మిలియన్ల పిల్లలు, యువకులు లాభోక్తులైనారు. సురక్షితమైన తాగునీరు 18.3 మిలియన్ల ప్రజలు, ప్రాథమిక పారిశుధ్య సేవలతో 15.5 మిలియన్లు, 96 దేశాలలో281 అత్యవసర పరిస్థితుల్లో మానవతా సహాయం పొందారని నివేదిక స్పష్టం చేసింది. ●

# రోడ్లను పరిశీలించిన కమిషనరు

**విజయవాడ కార్పొరేషన్,డిసెంబరు 9,(ప్రభాతవార్త):** నగరంలో 23 కిలోమీటర్ల మేర రోడ్లను పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ పద్దతిపై అభివృద్ధి చేస్తామని మున్సిపల్ కమిషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. మంగళవారం ఉదయం తన పర్యటనలో భాగంగా ఆయన పిపిపి మోడల్‌లో అభివృద్ధి చేయబోతున్న



17 ప్రాంతాలలో ఉన్న రోడ్లను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,సర్కిల్-1 పరిధి లోని బిఆర్‌పి రోడ్,నెహ్రూ రోడ్,కెటి రోడ్,కుమ్మరిపాలెం,సితార సెంటర్ నుండి సివిఆర్ ఫ్లై ఓవర్ మొత్తం 7.37 కి.మీల రోడ్లును,సర్కిల్-2 పరిధి లోని బిఆర్‌టిఎస్ రోడ్డు,సాంబమూర్తి రోడ్,జివిఎస్‌రాజు రోడ్ మొత్తం 7.26 కి.మీల రోడ్డును,సర్కిల్-3 పరిధిలోని హెచ్‌డీ లైన్ రోడ్,గురునానక్ కాలనీ మెయిన్ రోడ్,పిన్నమనేని పాలిక్లినిక్ రోడ్,టిక్కిలి రోడ్,సిద్ధార్థ స్కూల్ రోడ్,జమ్మిచెట్టు సెంటర్ నుండి సిద్ధార్థ సర్కిల్ వరకు మథర్ థెరిస్సా సర్కిల్ నుండి అమ్మ కళ్యాణమండపం వరకు పివిపి మాల్ రోడ్,రమేష్ హాస్పటల్ రోడ్డు,మొత్తం 8.37 కిలోమీటర్ల రోడ్లను పిపిపి పద్ధతిలో అభివృద్ధి చేయనున్నామన్నారు.ఈ పర్యటనలో చీఫ్ ఇంజనీర్ ఆర్.శ్రీనాథ్,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సామ్రాజ్యం,ఏపీ అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అసెట్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్ సభ్యులు పాల్గొన్నారు.

## సబ్ జైల్ నందు ఘనంగా ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం

**నందిగామ డిసెంబర్ 10 ప్రభాతవార్త:** ప్రపంచంలో తన హక్కులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిలో ఉండాలని జూనియర్ సివిల్ జడ్జి షేక్ రియాజ్ పేర్కొన్నారు. ప్రపంచ మానవ హక్కుల పరిరక్షణ దినోత్సవం సందర్భంగా నందిగామ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నంద్రు బాబు విద్యాసాగర్ అధ్యక్షతన నందిగామ సబ్ జైల్లో ప్రపంచ మానవ హక్కుల పరిరక్షణ గురించి చట్టాల




గురించి ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి షేక్ రియాస్ ఖైదీలకు వివరించడం జరిగినది. ఈ సమావేశానికి సబ్ జైలు సూపర్నెంట్ అధికారి చదల రామారావు సంఘ కార్యదర్శి అద్దంకి మనీ బాబు షేక్ సైదా మౌళేశ్వరరావు అజాద్ జెట్టి కృష్ణ తారా సింగ్ దాదా హుస్సేన్ విజయ్ ప్రవీణ తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు కుట్టుమిషన్లు గ్రైండర్లు అందజేసిన ఎపి లయన్స్ సేవయజ్ఞం



**నందిగామ డిసెంబర్ 10 ప్రభాతవార్త:** ఈరోజు మంగళవారం నందిగామ రామకృష్ణ ప్లాజాలో ఎపి లయన్స్ సేవాయజ్ఞం లో భాగంగా వై గాంధీ ఆద్వర్యంలో 7కుట్టుమిషన్లు, 7గ్రైండర్లు నిరు ఎదలకు యివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ నందిగామ ప్రెసిడెంట్ ఎం.సీతారామయ్య, లయన్స్ మెంబర్ ఆర్. శ్రీధర్, గోపు సుబ్రహ్మణ్యం, పి. రామారావు, ఆర్ఎల్ నరసింహారావు, ఎన్.సాంబ శివరావు, కోమటి రవి, నల్లాని సాంబశివరావు, పబ్బతి నరేంద్ర, పులి రజినీకాంత్ లు పాల్గొన్నారు.

# చౌకధరల దుకాణాల భర్తీకి పరీక్షలు

**తిరువూరు, డిశంబరు 10, ప్రభాతవార్త :** తిరువూరు పట్టణం జిల్లా పరిషత్ హైస్కూల్లో మంగళవారం చౌకధరల దుకాణముల భర్తీ కొరకు పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్ష పర్యవేక్షణకు



వచ్చిన రెవెన్యూ డివిజినల్ అధికారి కుమారి మాధురి ఎటువంటి అవకతవకలు జరగకుండా పరీక్షలు నిర్వహించవలసినదిగా సంబంధిత అధికారులను ఆదేశించారు.

# ఫ్లాగ్ డే ఫండ్ సేకరణలో ఎస్ఆర్ఎం ప్రథమం

### -అవార్డును అందజేసిన జిల్లా కలెక్టర్ నాగలక్ష్మీ

**మంగళగిరి,డిసెంబర్ 10,ప్రభాతవార్త :** జిల్లా ఆయుధ బలగాల ఫ్లాగ్ డే ఫండ్స్ సేకరణలో ఏపి ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ప్రథమస్థానాన్ని కైవశం చేసుకుంది.దేశప్రజల కోసం ప్రాణాలు ఫణంగా పెట్టిన వీర సైనికుల కుటుంబాలను ఆదుకునేందుకు జిల్లా సైనిక సంక్షేమ బోర్డు జిల్లాలోని విద్యాసంస్థలు, యూనివర్సిటీల నుంచి నిధుల సేకరణ చేపట్టింది. రూ.1.25లక్షల నిధుల సేకరణతో నీరుకొండ ఎస్ఆర్ఎం యూని వర్సిటీ ప్రథమస్థానాన్ని దక్కించు కుంది.సేకరించిన నిధులను వర్సిటీ అధికారులు జిల్లా సైనిక్ బోర్డు అధికారులకు అందజేశారు.ఈనెల 7న గుంటూరులో జరిగిన ఫ్లాగ్ డే కార్యక్రమంలో జిల్లా క లెక్టర్ నాగలక్ష్మీ యూనివర్సిటీ అసోసియేట్ డైరెక్టర్ రేవతీ బాలక్రిష్ణకు అవార్డును అందజేసి సత్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ నాగలక్ష్మీ వర్సిటీ విద్యార్థుల వితరణ,సేవాతత్వాన్ని ప్రశంసించారు. 2022-23లోనూ ఏపి ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ఫ్లాగ్ డే నిధుల సేకరణలో ప్రథమస్థానాన్ని దక్కించుకున్నట్లు సైనిక్‌బోర్డు అధికారిణి గుణశీల పేర్కొన్నారు.



# జేసిబిని సీజ్ చేసిన అధికారులు

**అమరావతి, డిసెంబర్ 10 ప్రభాతవార్త :** మండల పరిధిలోని పొందుగల -2లో రీజనల్ విజిలెన్స్ సి.ఐ. శివాజీ ఆధ్వర్యంలో మంగళ వారం ఇసుక రీచ్‌లలో తనిఖీలు నిర్వహించారు. నిబంధనలను ఉల్లంఘించి ఇసుకను తరలిస్తున్న జేసిబిని, లారీలను అధికారులు సీజ్ చేశారు. గ్రీన్ ట్రిబ్యునల్ ఉత్తర్వులకు విరుద్ధంగా జేసిబిలతో ఇసుక తవ్వకాలు జరుపుతున్నారని అధికారులు పేర్కొన్నా రు. సీజ్ చేసిన వాహనాలను పోలీస్‌స్టేషన్‌కు తరలించామన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సి.ఐ. శ్రీనివాసరావు తెలియజేశారు. దాడులలో పాల్గొన్న సి.ఐ.లు కె.చంద్రశేఖర్, శివాజీలు మైనింగ్, రెవిన్యూ అధికారులు మాట్లాడారు. అధికారుల నుండి ఎలాంటి అనుమతులు లేకుండా నదీ గర్భంలో భారీ మిషన్‌లతో అక్రమ ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయన్నారు. అంబడిపూడి ఇసుక రీచ్, మల్లాది ఇసుక రీచ్‌లలో తనిఖీలు నిర్వహించామన్నారు.



## 20న ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,డిసెంబర్ 10,ప్రభాతవార్త : వర్సిటీలోని కామర్స్ అండ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ విభాగం,ద అసోసియేషన్ ఆఫ్ చార్టర్డ్ సర్టిఫైడ్ అకౌంటెంట్స్(ఏసిసిఏ) లు సంయుక్తంగా ఈనెల 20న ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ నిర్వహిస్తున్నట్లు కామర్స్ అండ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ విభాగాధిపతి,డీన్ ఆచార్య ఆర్.శివరామ్‌ప్రసాద్ తెలిపారు.ఈ మేరకు మంగళవారం ఇన్‌చార్జ్ విసి ఆచార్య కె.గంగాధరరావు,సదస్సు బ్రోచర్‌ను ఆవిష్కరించారు.ఇంటర్నేషనల్ ఫైనాన్షియల్ రిపోర్టింగ్ స్టాండర్స్ అనే అంశంపై సదస్సును నిర్వహిస్తున్నట్లు శివరాంప్రసాద్ తెలిపారు.ఈ సందర భంలో ఇన్‌చార్జ్ రెక్టార్ ఆచార్య కె.రత్నషీలా మణి,ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం తదితరులు పాల్గొన్నారు.సదస్సుకు రిసోర్స్ పర్సన్‌గా ముంబైలోని ఏసిసిఏ నుంచి జాకీర్ ఏ.సయిద్,చెన్నై నుంచి కె.రాయిస్టన్ ఎబినేజర్‌లు హాజరవుతారని శివరామ్‌ప్రసాద్ పేర్కొన్నారు.

# విజయవాడ వార్త

# కార్యకర్తల సంక్షేమమే తెదేపా ప్రధాన ధ్యేయం

### ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

**జగ్గయ్యపేట, డిసెంబర్ 10, (ప్రభాతవార్త):** తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సంక్షేమానికి పార్టీ అధిక ప్రాధాన్యతనిస్తుందని, జగ్గయ్యపేట



ఎంఎల్ఏ, టిడిపి జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్ అన్నారు. మంగళవారం పట్టణంలోని 14వ వార్డు విలియంపేటలో జరిగిన పార్టీ సభ్యత్వాల నమోదు కార్య క్రమంలో ఆయన పాల్గొన్నారు. కేవలం రాజకీయాల కోసమే కాకుండా తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సంక్షేమం కోసం కూడా పనిచేస్తుందన్నారు. ఎక్కడా ఏ రాజకీయపార్టీ తీసుకోలేని నిర్ణయంతో కష్టపడే కార్యకర్తల కుటుంబాలను ఆదుకునేందుకు రూ.100ల సభ్యత్వంతో భీమా కల్పిస్తుందని, ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.5 లక్షల బీమా వర్తిస్తుందన్నారు. మట్టిఖర్చులకు కూడా రూ.10 వేలు అందిస్తుందని, పార్టీ జాతీయ అధ్యక్షులు, సిఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ముందు చూపుతో ఇలాంటి హర్షనీయ నిర్ణయాలు తీసుకున్నారన్నారు. కాగా కార్యక్రమంలో కౌన్సిలర్ నకిరికంటి వెంకట్, మాజీ మార్కెట్ యార్డు డైరెక్టర్ మల్లెల కొండ, మాజీ కౌన్సిలర్ మారేపల్లి శౌరి, జిల్లా ఎస్సి సెల్ ఉపాధ్యక్షులు మారేపల్లి బాష, వార్డు అధ్యక్షులు మల్లెల కనకరాజు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ పేషీకి బెదిరింపు కాల్స్

## పోలీసుల అదుపులో మల్లిఖార్జునరావు

**విజయవాడ,డిసెంబరు 10,(ప్రభాతవార్త) ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్‌ను చంపేస్తామంటూ ఓ ఆగంతకుడు ఆయన పేషీకి ఫోన్ కాల్స్ చేయడంతో పాటు సందేశాలు పంపించడం కలకలం సృష్టించిన విషయం తెలిసిందే. బెదిరింపు కాల్స్,సందేశాల గురించి పేషీ లోని సిబ్బంది పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం ఈ విషయాన్ని పోలీసు ఉన్నతాధికారులకు వివరించారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు వేగవంతం చేశారు. బెదిరింపు కాల్స్ చేసిన నూక మల్లిఖార్జునరావును అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు సమాచారం. నిందితుడు మద్యం మత్తులో బెదిరింపు కాల్స్ చేసినట్లు పోలీసులు గుర్తించారు. రహస్య ప్రాంతంలో ఇతనిని విచారిస్తున్నారు. పవన్ కళ్యాణ్ పేషీకి 9505505556 నెంబరు నుండి కాల్ వచ్చినట్లు గుర్తించారు. ఈ నంబరు ఎన్టీఆర్ జిల్లా తిరువూరుకు చెందిన మల్లిఖార్జునరావు పేరుతో ఉందని పోలీసులు తేల్చారు. విజయవాడ లోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం వద్ద టవర్ నుండి కాల్స్ వచ్చినట్లు తేలింది. నగర కమిషనర్ రాజశేఖరబాబు టాస్క్‌ఫోర్స్,స్పెషల్ బ్రాంచ్,లా అండ్ ఆర్డర్ విభాగాలకు చెందిన పోలీసులతో నాలుగు బృందాలు ఏర్పాటు చేశారు. ఆఘమేఘాలపై గాలింపు చేపట్టినా ఫోన్ స్విచ్చాఫ్ చేయడంతో ఎక్కడ ఉన్నది గుర్తించడం కష్టంగా మారింది. విజయవాడతో పాటు తిరువూరు లోనూ గాలింపు చేపట్టిన పోలీసులు ఎట్టకేలకు నిందితుడు మల్లిఖార్జునరావును అదుపులోకి తీసుకున్నారు.

# అధికారులకు 2రోజులు శిక్షణ తరగతులు

**నందిగామ డిసెంబర్ 10 (ప్రభాతవార్త):** నందిగామ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్లు డిజిటల్ అసిస్టెంట్లు మహిళా పోలీసులు మరియు ఏ ఎన్ ఎం లకు సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై సాధనపై శిక్షణ




తరగతులను మంగళ బుధ వారాల నందు నిర్వహిస్తున్నట్లు ఎంపీహెచ్వో భిక్షాలు తెలియజేశారు. ఈ శిక్షణ తరగతుల 10,11 తేదీల నందు ఆయా సంబంధిత అధికారులకు సుస్థిర అభివృద్ధి లక్ష్యాన సాధనపై శిక్షణ తరగతులు ఏర్పాటు చేసినట్లు భిక్షాలు పేర్కొన్నారు. శిక్షణా తరగతులు నిర్వాహకులుగా లింగాలపాడు పి.హెచ్.సి ఎంపీహెచ్వో భిక్షాలు ఐసీడీఎస్ సూపర్వైజర్ వెంకట్రావమ్మ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఆకుల హనుమంతురావు ఎంపీడీవో పంగలూరి శ్రీనివాసరావు సూపరెండెంట్ శర్మ పాల్గొనడం జరిగినది.

# జన సేవాదళ్ శిక్షణ శిబిరాన్ని ప్రారంభించిన సీపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ

**నందిగామ డిసెంబర్ 10 ప్రభాతవార్త:** నందిగామ భారత కమ్యూనిస్టు పార్టీ సీపిఐ శతజయంత్సోవాల సందర్భంగా నిర్వహిస్తున్న రెడ్ షర్ట్ వాలంటీర్స్ జన సేవాదళ్ శిక్షణా శిబిరాన్ని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు జిల్లా కార్యదర్శి దోనెపూడి శంకర్‌తో కలిసి మంగళవారం ప్రారంభించారు. తొలుత నందిగామ ఓసి క్లబ్ నందు శిక్షణ శిబిర ప్రారంభ సూచక గా సిసిఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనెపూడి శంకర్ పతాకాన్ని ఆవిష్కరించగా అక్కడ నుండి నందిగామ అయ్యదేవర కాలేశ్వర ప్రాంగణానికి భారీ ర్యాలీగా చేరుకున్నారు. జన సేవాదళ్ శిక్షణ శిబిరాన్ని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు ప్రతాకావిష్కరణ తో ప్రారంభించారు. ఈ సందర్భంగా ముప్పాళ్ళ నాగేశ్వరరావు మాట్లాడుతూ సుదీర్ఘ ఉద్యమాల పోరాట చరిత్ర నాగేశ్వరరావు మాట్లాడుతూ సుదీర్ఘ ఉద్యమాల పోరాట చరిత్ర కలిగిన భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ శతజయంతోత్సవాల సందర్భంగా నిర్వహించిన తలపెట్టిన జన సేవదళ్ కార్యక్రమం గురించి వివరించారు. ఈ నెల 20 వ తారీఖున సీపిఐ పార్టీ 100వ జయంతోత్సవాల నిర్వహణలో భాగంగా ప్రజా పోరాటాలను ముమ్మరం చేస్తూ కార్మిక కర్షక సమస్యలను ఎదుర్కొంటూ డిసెంబర్ 26 వ తేదీ నాటికి 99 సంవత్సరాలు నుండ 100 వ సంవత్సరంలో అడుగెడుతున్న సందర్భంలో జరుగుతున్న ఉత్సవాలనుగా ఘనంగా నిర్వహించుకోవాలన్నారు. బ్రిటిష్ వారి నుండి దేశ రక్షణ కొరకు ఎన్నో పోరాటాలు చేసిన భారతీయ కమ్యూనిస్టు పార్టీ స్వాతంత్రం లభించిన తర్వాత భూస్వాముల నుండి పేదలకు రక్షణ కల్పిస్తూ ఎన్నో ఉద్యమాలు చేసి ప్రజలకు అండగా నిలిచిన పార్టీ భారతీయ కమ్యూనిస్టు పార్టీగా పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడెక్కడ నుండో వచ్చినవివిధ వర్గాల వారు ఈ ఐదు రోజులపాటు ప్రతిక్షణం జనసేవదల్ అధ్యక్షులుగా ఎవరు ఉంటే వారు తీసుకునే నిర్ణయాలై ఫైనల్‌గా ఉంటాయని వాటి ద్వారా ప్రతి ఒక్క శిక్షణ పొందే కమ్యూనిస్టు ప్రతినిధి నడుచుకోవాలని కోరారు. ఇటీవల జరిగిన ప్రకృతి విలయతాండవం చేసి జ్రలను అతలాకుతలం చేసిన సమయంలో భారీ తుపానుల సంతరించకున్న సమయంలో ఉదాహరణకు ఇటీవల విజయవాడ మునిగిపోయింది నంది గామ మునిగిపోయింది. జగ్గయ్యపేట మునిగి పోయింది. కానీ అనేకమంది కార్యకర్తలు ఒక సంఘటితంగా ఏర్పడి భగత్ సింగ్ ఫాలోయర్స్ అని ఎన్నో సహాయ సహకార కార్యక్రమాలు నిర్వహించిన ఘనత భారత కమ్యూనిస్టు సిద్ధాంతకులదని అన్నారు. యూత్ పెడరేషన్ కార్యక్రమం ఈ రోజు మీరందరూ కూడా అదే సందరభంలో శతజయంతి ఉత్సవాల ప్రారంభ సందర్భంగా జరిగేటువంటి జన సేవదల్ క్యాంపులో పతాకావిష్కరణ చేయటం నిజంగా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని ఎర్రజెండా త్యాగాల బిడ్డగా అవకాశం కల్పించేటటువంటి రాష్ట్ర పార్టీకి యూత్ ఫెడరేషన్ బాద్యులకు విద్యార్థి దశ నుండే బాద్యతలనుస్వీకరించే ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ మీ అందరికీ చక్కటి ఏర్పాట్లు చేస్తామని, మంచి భోజనం, మంచి వసతులు ఏర్పాటు చేయడం జరిగిందని మీరంతా కూడా ఎన్సిసి క్యాటగిరిఅయితే జాతి కోసం దేశం కోసం భారతీయ సమర్థత కోసం ఆశ్రులు బాసిన అమర వీరులదరికి భగత్ సింగ్ లాంటి యోధులందరికీ కూడా త్యాగాలు. వాళ్ళకి నివాళులర్పిస్తూ ఈ సందర్భంగా మీ అందరికీ మరోసారి చెప్పిన విజయవంతం కావాలని మనసారా కోరుకుంటున్నానుఅని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు పరుచూరి రాజేంద్ర బాబు , నక్కిలెనిస్ బాబు కామ్రేడ్స్ నార్ల వెంకటేశ్వరరావు, నందిగామ నియోజకవర్గ కన్వీనర్ చుండూరు సుబ్బారావు. నూతలపాటి వెంకటేష్, మురళి, పృథ్వీ, గోవిందరాజులు, హనుమంతురావు తదితరులు పాల్గొన్నారు.



## ఆర్ అండ్ బి రోడ్డుపై బురద నీరుతో ప్రయాణీకుల పాట్లు

**ఎ కొండూరు, డిశంబరు 10, ప్రభాతవార్త :** ఎ కొండూరు మండలం చీమలపాడు సెంటర్లో ఎన్‌హెచ్-30 రహదారికి ఆనుకొని ఉన్న నూజివీడు-గంపలగూడెం ఆర్ అండ్ బి రాష్ట్ర రహదారి గుంతలు పడి అధ్వాన్నంగా మారడంతో పలువురు వాహన చోదకులు



ప్రయాణీకులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఈ సెంటర్లో ఈ రహదారికి కల్వర్టు లేకపోవడంతో పరిసరాల్లోని డ్రైన్ మురుగునీరు రహదారిపై ప్రవహిస్తూ గుంతల్లో నిల్వ ఉండడం వల్ల ఈ ప్రాంత ప్రయాణీకులు చిరు వ్యాపారులు టిప్పర్లు లారీలు బస్సులు వెళ్లే సమయంలో బురదనీరు పడుతుందని ఆవేదన చెందుతున్నారు. ఇకనైనా సంబంధిత మైలవరం తిరువూరు ఆర్ అండ్ బి శాఖ ఉన్నతాధికారులు ఈ సెంటర్లో ఈ రోడ్డుకు కల్వర్టు నిర్మాణం చేపట్టి మురుగు నీరు వర్షపు నీరు వరద నీటిని నివారించాలని ప్రజలు కోరుతున్నారు.

# ఎన్టీఆర్ జిల్లా వైకాపా అధికార ప్రతినిధిగా ఎన్నికైన చింతకుంట్ల వెంకటరెడ్డికి పలువురి అభినందన

**జగ్గయ్యపేట, డిసెంబర్ 10, ప్రభాతవార్త :** జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలోని వత్సవాయి మండలం భీమవరం గ్రామానికి చెందిన చింతకుంట్ల వెంకటరెడ్డిని ఎన్టిఆర్ జిల్లా వైఎస్ఆర్‌సిపి



అధికార ప్రతినిధిగా నియమించటంపట్ల వైఎస్ఆర్‌సిపి జగ్గయ్యపేట ఇన్‌ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు, పార్టీ నేతలు మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో అభినందించారు. పార్టీని బలోపేతం చేయటంతోపాటు రాబోవు రోజుల్లో పార్టీని గెలిపించుకుని తిరిగి పార్టీ అధినేత వైఎస్ జగన్మోహనరెడ్డిని సిఎంగా చేయటంలో సమిష్టిగా కృషిచెయ్యాలని తన్నీరు నాగేశ్వరరావుతోపాటు పార్టీ నేతలు అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో పార్టీ మాజీ పట్టణ అధ్యక్షులు చౌడవరపు జగదీష్, మండల పార్టీ అధ్యక్షులు బూడిద నరసింహారావు, మాజీ డిసిసి చైర్మన్ చిరుమామిళ్ళ శ్రీనివాసరావు, మాజీ ఎంపిపి పెంటు శ్రీనివాసరావు, ఎస్‌సిసెల్ నేత కన్నమాల శామ్యూల్, ఎస్టి సెల్ అధ్యక్షులు లాహోరి బద్దూనాయక్, బాబు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల అదుపులో జంగమహేశ్వరపాడు నాటు బాంబు పేలుడు కేసులో నిందితుడు



**దుర్గి, డిసెంబర్ 10, ప్రభాతవార్త :** జంగమహేశ్వరపాడు బాంబుల కేసులోని నిందితుడు రామావత్ శ్రీనునాయక్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఎన్నికల సమయంలో జంగమహేశ్వర పాడులో నాటు బాంబులు, వేటకొడవళ్ళను పోలీసులు గుర్తించారు. జులై 7న అదే గ్రామంలో నాటు బాంబు పేలటం ఈ కేసుల్లో పలువురు నిందితులపై పోలీసులు కేసు నమోదు చేశారు. అప్పటి నుంచి ఈ కేసుల్లోని నిందితుడు కాకిరాలకు చెందిన రామావత్ శ్రీనునాయక్ అజ్ఞానంలోకి వెళ్లాడు. అప్పటి నుంచి శ్రీనునాయక్ కోసం పోలీసులు గాలిస్తున్నారు. పోలీసులకు దొరకకుండా తిరుగుతున్న శ్రీనునాయక్ మంగళవారం మాచర్ల కోర్టులో లొంగిపోవటానికి కోర్టు వద్దకు రావటంతో సమాచారం తెలుసుకున్న పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

## కోటక్‌సెక్యూరిటీస్ 2025 మార్కెట్ అవుట్‌లుక్ విడుదల

**విజయవాడ, డిసెంబర్ 10, ప్రభాత'వార్త' :** తమ 2025 మార్కెట్ అవుట్‌లుక్‌ను మార్కెట్లో ఆవిష్కరించినట్లు కోటక్ సెక్యూరిటీస్ ఎండి, సిఇఓ పాల్‌షా తెలిపారు. రాబోయే సంవత్సరంలో పెట్టుబడిదారులు తెలుసుకోవాల్సిన ఈక్విటీ, కమోడిటీలు, కరెన్సీ ఔట్‌లుక్‌లతో పాటు స్థూల ఆర్థిక దృక్పథాన్ని ఈ నివేదిక హైలెట్ చేస్తుందన్నారు. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న భారత ఆర్థిక వ్యవస్థ పటిష్టంగా కొనసాగిస్తుందన్నారు.

# రెవెన్యూ సదస్సుకు 11అర్జీలు : తహాశీల్దార్ ఆశయ్య

**ఎ కొండూరు, డిశంబరు 10, ప్రభాతవార్త :** ఎ కొండూరు మండలం కంభంపాడు గ్రామ సచివాలయం-2 వద్ద తహాశీల్దార్ బి ఆశయ్య రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో తహాశీల్దార్ మాట్లాడుతూ రైతులకు సంబంధించిన వివిధ రకాల భూ సమస్యల పరిష్కారానాకి ఇంకా ఇతరత్ర సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహాశీల్దార్ ఆశయ్య కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోట పుల్లమ్మ, ఎంపిటిసి మెబర్ కోట పుల్లారావు విర్వోలు వెంకట నర్సయ్య, వెంకటేశ్వరరావు, ఎన్ మధుబాబు, నాగుల్ మీరా తదితరులు రైతులు పాల్గొన్నారు. ఈ రెవెన్యూ సదస్సులో 11 అర్జీలు దాఖలైనట్లు తహాశీల్దార్ బి.ఆశయ్య తెలిపారు.



# మనస్థాపంతో యువకుడు ఆత్మహత్య

**ఎ కొండూరు, డిశంబరు 10, ప్రభాతవార్త :** కట్టుకున్న భార్య కాపురానికి రావడం లేదని మనస్థాపానికి గురై ఎ కొండూరు మండల కేంద్రంలో కె.నవీన్-28 అనే యువకుడు సోమవారం రాత్రి ఇంట్లో ఫ్యానుకు ఉరేసుకుని బలవన్మరణం చెందాడని ఎస్సై చల్లా కృష్ణ మంగళవారం ఘటనా స్థలాన్ని పరిశీలించిన అనంతరం మీడియాకు తెలిపారు. మృతుడు వ్యవసాయ కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడని, మృతుడికి ఒక మగ సంతానమని శవాన్ని శవ పంచనామా అనంతరం పోస్టుమార్టం నిమిత్తం తిరువూరు ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై చల్లా కృష్ణ తెలిపారు. స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఐక్యూ13 డిసెంబర్ 11 నుండి విక్రయాలు

**విజయవాడ, డిసెంబర్ 10, ప్రభాత'వార్త' :** భారతదేశపు స్మార్టెస్ట్ స్మార్ట్‌ఫోన్ ఐక్యూ 13 డిసెంబర్ 11 నుండి విక్రయిస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ ఫ్లాగ్‌షిప్ పరికరం అత్యాధునిక ఫీచర్లు, ప్రీమియం డిజైన్‌తో లెజెండ్, నార్డోగ్రే రంగుల్లో 12జిబి+256 జిబి రు.54,999లకు, 16జిబి+512 జిబి 59,999లకు అందిస్తామని, హెచ్‌డిఎఫ్‌సి, ఐసిఐసిఐ బ్యాంక్ క్రెడిట్/డెబిట్ కార్డులపై రు.3వేల ఫ్లాట్ తగ్గింపు మరియు లాంచింగ్ ఆపర్లందిస్తామన్నారు.

# పెన్షనర్ లైఫ్ సర్టిఫికెట్లపై అవగాహన

**తిరువూరు, డిశంబరు 10, ప్రభాతవార్త :** జిల్లా ఖజానా మరియు లెక్కల అధికారి ఎ.రవి పెన్షనర్లకు లైఫ్ సర్టిఫికెట్ల సమర్పణ గురించి అవగాహన కల్పించుటలో భాగంగా మంగళవారం తిరువూరు ఉపఖజానా కార్యాలయమునకు విచ్చేశారు. వారిని పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బల్లిపర ప్రసాద్, తిరువూరు ఉప ఖజానా అధికారి అయిన ఆర్షద్ ఉమర్ మర్యాదపూర్వకంగా కలసి అభినందించారు.



# నరసరావుపేట క్లీన్ అండ్ గ్రీన్‌కు ప్రజలు సహకరించండి : ఎమ్మెల్యే అరవింద్‌బాబు



**నరసరావుపేట, డిసెంబర్ 10 ప్రభాతవార్త :** నరసరావుపేట క్లీన్ అండ్ గ్రీన్‌కు ప్రజలు సహకరించాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు విజ్ఞప్తి చేశారు. మంగళవారం పట్టణంలోని పెద్దచెరువు బైపాస్ రోడ్డు, సరస్వతీ శిశుమందిర్ ప్రాంతాలలో ఆయన పర్యటించారు. నూతనంగా నిర్మిస్తున్న పైపులైన్లు, డ్రైన్ల నిర్మాణానికి సంబంధించి జరుగుతున్న పనులను పర్యవేక్షించారు. స్వయంగా తానే మట్టి కుప్పలను తొలగించి అధికారులకు, సిబ్బందికి సూచనలు చేశారు. శానిటేషన్ డ్రైవ్‌పై ప్రతి రోజు క్షేత్రస్థాయి పరిశీలన ఉంటుందన్నారు. అదే విధంగా స్థానికులకు మౌలిక వసతులను కల్పించడంలో ముందుంటామన్నారు. ఆరోగ్యవంతమైన పట్టణాన్ని తయారు చేసుకునేందుకు అందరి సహకారం అవసరమన్నారు. మున్సిపల్ కమిషనర్ జశ్వంత్‌రావు, అధికారులకు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అభివృద్ధి పనులకు సంబంధించి సూచనలు చేశారు.

# రాజ్యసభ అభ్యర్థులను కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, డిసెంబర్10,ప్రభాతవార్త:** రానున్న రాజ్యసభ ఎన్నికలకు అభ్యర్థులుగా నామినేషన్ వేసిన ఆర్ కృష్ణయ్య, బీద మస్తాన్‌రావు, సానా సతీష్‌బాబులను స్థానిక శాసనసభ్యులు



ప్రత్తిపాటి పుల్లారావు మంగళవారం అసెంబ్లీలో వారిని కలిసి శుభాకాంక్షలు తెలియచేసి వారిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాటితో పాటు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## మిరప పంట సాగుపై శిక్షణ

**నకరికల్లు, డిసెంబర్ 10 ప్రభాతవార్త :** మండలంలోని చేజర్ల, కుంకలగుంట గ్రామాలలో మంగళవారం ఉద్యానవనశాఖ, సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ఫర్ విజిటబుల్స్ సైన్సెస్ అనుసంధానమైన గ్రామాలలో శిక్షణ జరిగింది. జిల్లా ఉద్యానవన అధికారి రమణారెడ్డి, శాస్త్రవేత్త రాధిక, రమ్య, దాసరి నవీన్‌కుమార్‌లు మాట్లాడారు. ఉద్యాన పంటల సాగుతో రైతులకు లాభాలు వస్తాయన్నారు. వాతావరణ పరిస్థితులలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సమగ్ర పోషక యాజమాన్యం గురించి తెలిపారు. కార్యక్రమంలో రైతులు, ఉద్యాన సహాయకులు వెంకట్, వంశీ, వెంకటకృష్ణ పాల్గొన్నారు.

# బీసీ వసతి గృహాన్ని సందర్శించిన జిల్లా సంక్షేమశాఖాధికారి

**నూజెండ్ల, డిసెంబర్10,ప్రభాతవార్త:** ప్రభుత్వ చీఫ్‌విప్, ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు ఆదేశాల మేరకు మండలకేంద్రమైన నూజెండ్లలోని బీసీ బాలుర వసతి గృహాన్ని జిల్లా సంక్షేమశాఖాధికారి బి. శివ



నాగేశ్వరరావు మంగళవారం సందర్శించారు. విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. తదుపరి రికార్డులు పరిశీలించి భోజనశాలను తనిఖీ చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారమే భోజనం తయారు చేయాలని వార్డెన్, సిబ్బందిని ఆదేశించారు. హాస్టల్ నందు విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన మౌలిక వసతులు కల్పించేందుకు ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులతో మాట్లాడి సత్వరమే ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

# దివ్యాంగులను అన్ని విధాలుగా ఆదుకొంటాం : ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్

**పొన్నూరు, డిసెంబర్ 10,ప్రభాతవార్త:** వివిధ రంగాలలో ప్రతిభా పాటవాలను చాటుతున్న ప్రతిభావంతులను టిడిపి ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయం ఆవరణలో మంగళవారం జరిగిన ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే దివ్యాంగుల పింఛన్ రూ.6వేలకు పెంచినట్లు చెప్పారు. దివ్యాంగులను అన్ని విధాలుగా ఆదుకొంటామన్నారు. అవకాశాలు అందిపుచ్చుకున్న అన్ని రంగాల్లో రాణించాలని మనస్ఫూర్తిగా కోరారు. దివ్యాంగులకు ప్రభుత్వం త్రిచక్ర మోటారు వాహనాలను, ఆర్థిక ఆసరా కల్పించిందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగలేకపోయినా ఇచ్చిన మాట ప్రకారం అన్నింటిని నెరవేరుస్తున్నామన్నారు. రాజధాని అభివృద్ధిని గత



పాలకులు నిర్లక్ష్యం చేశారన్నారు. మూడు రాజధానుల పేరుతో కాలయాపన చేశారే తప్ప వారు చేసిందేమీ లేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇప్పుడిప్పుడే అభివృద్ధి కనిపిస్తుందన్నారు. గత పాలకులు రోడ్లను పూర్తిస్థాయిలో నిర్లక్ష్యంగా వదిలేశారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రోడ్లను బాగుచేయించడం, అవసరమైన దగ్గర నూతన రోడ్ల నిర్మాణం చేస్తున్నారు. ఇది ప్రజా ప్రభుత్వం మని, మంచి ప్రభుత్వమని ఇప్పటికే ప్రజలు కొనియాడుతున్నారన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభకు ఏపి దివ్యాంగుల అధ్యక్షుడు నీలం జోజిబాబు అధ్యక్షత వహించారు. సభలో మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు, ఎంపిడిఓ గుమ్మా చంద్రశేఖరరావు, ప్రభుత్వ వైద్యశాల వైద్యుడు డాక్టర్ ఫిరోజ్‌ఖాన్, ఆర్టీసి డిపో మేనేజర్ అజితకుమారి, షేక్ కరిముల్లా, బొర్రు రామారావు, మాదల వెంకటేశ్వరారావు, మురుగుల సాంబశివరావు, పఠాన్ ఫిరోజ్‌ఖాన్, బండ్లమూడి బాబూరావు, పఠాన్ అహమ్మద్‌ఖాన్, టి.లక్ష్మీనారాయణచౌదరి, తదితరులు పాల్గొన్నారు.

# జంగాలపల్లిలో రెవిన్యూ గ్రామ సదస్సు

**నూజెండ్ల, డిసెంబర్10, ప్రభాతవార్త:** మండలంలోని జంగాలపల్లి గ్రామం నందు రెవిన్యూ గ్రామ సదస్సు మంగళవారం నిర్వహించారు. రెవిన్యూ సమస్యల సత్వరమే పరిష్కారమే లక్ష్యంగా రెవిన్యూ సదస్సులు ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరుగుతుందని రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ రమేష్‌కుమార్ చెప్పారు. పాసుపుస్తకాల కోసం 21, పొలం ఆన్‌లైన్ కోసం 15 అర్జీలు స్వీకరించడం జరిగిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్వేయర్ చండీరాణి, వీఆర్వో యోగయ్య, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# నడిగడ్డ, దొండపాడులో పొలం పిలుస్తోంది

**వినుకొండ, డిసెంబర్10, ప్రభాతవార్త:** వ్యవసాయ, అనుబంధశాఖల ఆధ్వర్యంలో మండలంలోని నడిగడ్డ, దొండపాడు గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. మండల వ్యవసాయాధికారి అంజిరెడ్డి గ్రామాల్లోని కంది, వరి, మిరప పంటలను పరిశీలించి తెగుళ్ళనివారణకు క్రిమిసంహారిక మందులను సూచించారు. కార్యక్రమంలో వీఏఏ రామకృష్ణ, ఆంజనేయులు, రైతులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# బీటీ రోడ్ల మరమ్మతులకు రూ.కోటి అయిదు లక్షలు మంజూరు

## - పిన్నెల్లి నుంచి లక్ష్మీపురం వరకు ప్యాచ్ వర్క్‌లు ప్రారంభం

**కారంపూడి, డిసెంబరు 10 ప్రభాతవార్త:** కారంపూడి మండల పరిధిలోని బీటీ రోడ్ల మరమ్మతులకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రవాణా వ్యవస్థ మెరుగుపరచడానికి పెద్దఎత్తున నిధులు మంజూరు చేసింది. దీనిలో భాగంగా మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సహకారంతో కారంపూడి మండలానికి రూ.కోటి అయిదు లక్షలు నిధులు మంజూరయ్యాయి. మండల పరిధిలోని పిన్నెల్లి నుంచి లక్ష్మీపురం వరకు మరమ్మతు పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. దీనికోసం రూ.15 లక్షలు వెచ్చించనున్నారు. అలాగే ఒప్పిచర్ల జంక్షన్ నుంచి లక్ష్మీపురం వరకు రూ.60 లక్షలతో పనులు చేపట్టనున్నారు. కారంపూడి నుంచి వినుకొండ మార్గంలో దాదాపు 8 కి.మీ.కు రూ.30 లక్షలు నిధులు మంజూరయ్యాయి. పనులు ప్రారంభదశల్లో ఉన్నాయి. ఈ సందర్భంగా ఆర్అండ్‌బీ ఏఈ సుబ్బారావు మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాలతో రోడ్ల మరమ్మతులు ప్రారంభించాము. జనవరి నెలాఖరు నాటికి పూర్తిగా బీఈ రోడ్ల ప్యాచ్ పనులను పూర్తి చేస్తామన్నారు.



# రెవెన్యూ సదస్సుకు 34అర్జీలు

**పొన్నూరు, డిసెంబర్ 10,ప్రభాతవార్త:** అపరిష్కృత భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిసు_్తన్న రెవెన్యూ సదస్సులకు మంగళవారం 34 అర్జీలు అందినట్లు తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్ తెలిపారు. మండల పరిధిలోని ఆరెమండ గ్రామంలోజరిగిన గ్రామ సభలో వివిధ సమస్యలకు సంబంధించి అర్జీలు అందించినట్లు చెప్పారు. కొన్ని అర్జీలను అక్కడిక్కడే పరిష్కరించడం జరిగిందన్నారు. మ్యుటేషన్స్‌కు సంబంధించి-6, పట్టాదారు పాసుప్తుకాలు మార్పిడికి-4,ఎఫ్‌లైన్ కోసం ఒక అర్జీ, అడంగల్‌లో పేరు తప్పు సరిచేసుకొనేందుకు ఒక అర్జీ, కుల ధృవీకరణ పత్రాల కోసం-19, ఆదాయ ధృవీకరణ పత్రాల కోసం-3అర్జీలు వచ్చినట్లు చెప్పారు. ప్రజలు సదస్సుల్లో పాల్గొని అర్జీలను అందజేస్తున్నారన్నారు. వచ్చిన అర్జీలను 30రోజుల్లో పరిష్కరించి సంబంధిత అర్జీదారులకు ఎండార్స్‌మెంట్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ సదస్సులో గ్రామ మాజీ సర్పంచి గరిగంటి సాయిబాబు, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మొగసాటి శ్రీనివాస్, అర్బన్ సర్వేయర్ చెన్నంరాజు శ్రీనివాసరాజు, విఆర్వోలు, సిబ్బంది పాల్గొన్నారు



# పల్లె పండుగ అభివృద్ధి పనులను పరిశీలించిన ఎంపిడివో

**నూజెండ్ల, డిసెంబర్10, ప్రభాతవార్త:** పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా ఎన్ఆర్ఈజీఎస్ పథకం నిధులతో మండలంలోని కమ్మవారిపాలెం గ్రామం ఎస్టీ కాలనీ నందు చేపట్టిన సీసీ డ్రైనేజీ పనులను మండల ఎంపిడివో ఉమాదేవి మంగళవారం పరిశీలించారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని లేకుంటే చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఆమె వెంట ఏపీవో ఆంజనేయరాజు, టెక్నికల్ అసిస్టెంట్ భాస్కర్‌రెడ్డి, సతీష్ తదితరులు ఉన్నారు.



# బీసీ హాస్టల్ తనిఖీ చేసిన ఎంపిడివో

**నూజెండ్ల, డిసెంబర్10, ప్రభాతవార్త:** మండలకేంద్రమైన నూజెండ్ల బీసీ బాలుర హాస్టల్‌ను మండల ఎంపిడివో పావులూరి ఉమాదేవి మంగళవారం తనిఖీ చేశారు. విద్యార్థులతో స్వయంగా మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. హాస్టల్‌లో విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు తన అధికార పరిధి మేరకు కృషి చేస్తానని చెప్పారు. విద్యార్థులు చదువుపై శ్రద్ధ పెట్టి ముందుకు సాగాలన్నారు. ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని చెప్పారు. కార్యక్రమంలో ఎంఈవో రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.



# రెవెన్యూ సదస్సుకు ఆరు ధరఖాస్తులు

**దుర్గి, డిసెంబర్ 10, ప్రభాతవార్త :** రాజానగర్‌లో మంగళవారం జరిగిన రెవెన్యూ సదస్సుకు ఆరు ధరఖాస్తులు అందాయి. తహశీల్దారు ఫణీంద్రకుమార్ అధ్యక్షతన జరిగిన సదస్సుకు పట్టాదారు పాస్‌పుస్తకాలు కోసం 3, స్మశాన వాటిక స్థలాన్ని కేటాయించాలని 1, ఇండ్ల స్థలాల పట్టాల కోసం 2 ధరఖాస్తులు అందాయి. ఈ సందర్భంగా తహశీల్దారు ఫణీంద్రకుమార్ మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కార కోసం ప్రభుత్వం నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సదస్సులో వచ్చిన ధరఖాస్తుల సమస్యల పరిష్కారానికి ఎటువంటి రుసుం చెల్లించ అవసరం లేదని, ఎటువంటి భూసమస్యలైన పరిష్కరించుకొని రాజానగర్‌ను భూ సమస్యలు లేని గ్రామంగా తీర్చి దిద్దుకోవాలన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జక్కా రమేష్, విఆర్వో కిరణ్, పంచాయితీ కార్యదర్శి మునీర్, పలువురుగ్రామస్తులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రం సేవలు సద్వినియోగం చేసుకోవాలి

## -మండల వ్యవసాయాధికారి డేగల వెంకట్రామయ్య

**పొన్నూరు, డిసెంబర్ 10,ప్రభాతవార్త:** వరి పండించిన రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో విక్రయించుకొని గిట్టుబాటు ధర పొందాలన్నారు. మిషన్ ద్వారా నూర్చిన ధాన్యాన్ని 17శాతం తేమ వచ్చేటట్లుగా చూసుకోవాలన్నారు. రైతు సేవా కేంద్రంలో 75కిలోల బస్తా రూ.1740 చొప్పున విక్రయించుకోవచ్చన్నారు. తేమశాతం 17పైన 22లోపు ఉన్నవారికి కింటాళకు ఐదు కిలోల చొప్పున కటింగ్ ఉంటుందన్నారు. గోనె సంచులు, హమాలీ ఖర్చులు కూడా ప్రభుత్వమే భరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది సురేష్‌బాబు, సుమజాగాంధీ, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.




రైతులందరూ ధాన్యం కొనుగోలు కేంద్రం సేవలను సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి డేగల వెంకట్రామయ్య కోరారు. మండల పరిధిలోని కట్టెంపూడి, పచ్చలతాడిపర్రు గ్రామాల్లో జరిగిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

# ఎంపిపిఎస్ పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమం

**రాజుపాలెం, డిసెంబర్ 10 ప్రభాతవార్త :** మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని కొండమోడు పరిధిలో నేషనల్ యాంటీ క్రైమ్ అండ్ హ్యూమన్ రైట్స్ ఆఫ్ ఇండియా పల్నాడు జిల్లా శాఖ ఆధ్వర్యంలో వీరమ్మకాలనీ గల ఎంపిపిఎస్ పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం వీరమ్మకాలనీలోని దీనమ్మ ఆశ్రమంలో నేషనల్ యాంటీ క్రైమ్ అండ్ హ్యూమన్ రైట్స్ ఆఫ్ ఇండియా పల్నాడు జిల్లా గౌరవ అధ్యక్షులు చిదేళ్ళ మల్లికార్జునరావు ఆర్థిక సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నేషనల్ యాంటీ క్రైమ్ అండ్ హ్యూమన్ రైట్స్ ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్ ఇన్‌చార్జి గరికపాటి శంకరరావు మాట్లాడుతూ మానవ హక్కుల గురించి, రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కుల గురించి చాలా క్లుప్తంగా వివరించారు. వాటిని సద్వినియోగం చేసినప్పుడు ఇలాంటి మానవ హక్కుల సంఘాలు ముందుకు వచ్చి వాటిని మానవ హక్కులకి భంగం కలగకుండా పని చేస్తున్నామని తెలిపారు. ప్రతి మనిషికి కొన్ని హక్కులు ఉంటాయని అలా అని వాటిని ఎప్పుడూ దుర్వినియోగం చేయకూడదన్నారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు కే.కుమార్, జాయింట్ సెక్రటరీ కాకుమాను శ్రీనివాసరావు, సత్తెనపల్లి నియోజకవర్గం ఇన్‌ఛార్జి ఆ దూరి చిన్నబ్బాయి, గురజాల నియోజకవర్గ నాయకులు, కాలనీలోని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీర బాల నాగేంద్రం, ఉపాధ్యాయులు మహాలక్ష్మి, విద్యార్దులు పాల్గొన్నారు.



# తక్కువ పెట్టుబడితో మేలైన దిగుబడి : ఏవో సంధ్యారాణి

**గురజాల, డిసెంబరు 10 ప్రభాతవార్త:** రైతులు తక్కువ పెట్టుబడితో మేలైన దిగుబడులు సాధించాలని ఏవో సంధ్యారాణి అన్నారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మంగళవారం గురజాల పట్టణంలోని పొలాలను ఆమె పరిశీలించారు. అనంతరం నిర్వహించిన గ్రామసభల్లో రైతులకు సమగ్ర యాజమాన్య పద్ధతులు, ప్రభుత్వ పథకాలు, వ్యవసాయంలో విస్తరణ సేవలు తదితర వాటిపై రైతులకు వివరించారు. కందిలో వచ్చే ఆకుచుట్టు పురుగు నివారణకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



# మండల పరిషత్ కార్యాలయంలో శిక్షణ

**నకరికల్లు, డిసెంబర్ 10 ప్రభాతవార్త :** మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం సర్పంచ్‌లకు, సచివాలయ సిబ్బందికి, పంచాయితీ కార్యదర్శులకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపిడిఓ జి.కాశయ్య, సహాయ కోర్సు డైరెక్టర్‌గా కె.వి.ఎస్.ప్రసాద్, ఏఈ శ్రీనివాసరావు, హెల్త్ సూపర్‌వైజర్ ఆనందకుమారి పాల్గొని మాట్లాడారు. 2030 నాటికి ఐక్యరాజ్యసమితి నిర్దేశించిన సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనకు శిక్షణ ఉపయోగపడుతుందన్నారు. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని తెలియజేశారు.

# నీటి సంఘాల ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించాలి

## -ఇరిగేషన్ డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ ఎన్‌కెవి ప్రసాద్

**పొన్నూరు, డిసెంబర్ 10,ప్రభాతవార్త:** ఈ నెల 14వ తేదీన జరిగే నీటి సంఘాల ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించేవిధంగా సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఇరిగేషన్ చీరాల సబ్ డివిజన్ డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ ఎన్‌కెవి ప్రసాద్ అన్నారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో మంగళవారం పోలింగ్ ఆఫీసర్లకు జరిగిన శిక్షణా కార్యక్రమంలో ఆయన పలు సూచనలు చేశారు. ఈ నెల 14వ తేదీనే నామినేషన్లు, స్వీకరించడం, అవసరమైన చోట పోలింగ్ నిర్వహించడం, ఫలితాలను ప్రకటించడం వంటి మొత్తం ప్రక్రియ జరిగిపోవాలన్నారు. పోలింగ్ సిబ్బంది, పోలింగ్ అధికారులు నీటి సంఘాల ఎన్నికలకు సంబంధించిన నిబంధనలపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఎన్నిక ప్రక్రియ పూర్తయ్యే వరకు ఎన్నికల అధికారులు, సిబ్బంది ప్రత్యేక శ్రద్ధతో, సావధాన చిత్తులై ఉండాలన్నారు. శిక్షణా కార్యక్రమంలో ఎన్నికల అధికారులు డ్రైనేజి సెక్షన్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ కె.వెంకటేశ్వర్లు, ఇరిగేషన్ సెక్షన్-2 అసిస్టెంట్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ సిహెచ్ జానీబాషా, బి.రత్న కిషోర్ సిబ్బంది పాల్గొన్నారు.



# మండలంలో ఘనంగా ప్రపంచ మానవహక్కుల దినోత్సవం

**కారంపూడి, డిసెంబరు 10 ప్రభాతవార్త:** కారంపూడి మండలంలో ప్రపంచ మానవ హక్కుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అలాగే ప్రపంచ మరుగుదొడ్ల వారోత్సవాల్లో



భాగంగా ప్రతి గ్రామంలో మరుగుదొడ్డి నిర్మించుకొని పరిశుభ్రతను పాటిస్తున్న ఇద్దరిని గుర్తించి, ప్రభుత్వ ఆదేశాల మేరకు వారిని సన్మానించారు. గాదెవారిపల్లెలో జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ సిద్ధలింగ మూర్తి పాల్గొని లబ్ధిదారులను సన్మానించారు. ఒప్పిచర్లలో జరిగిన కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాసరెడ్డి లబ్ధిదారులను సన్మానించారు. అదేవిధంగా కారంపూడి గ్రామ పంచాయతీలో గ్రామ సర్పంచి సరస్వతి బాలునాయక్, పెద్దకొదమగుడ్ల గ్రామ పంచాయతీలో స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్ సుబ్బారావు, లబ్ధిదారులైన జయరాజు, నాగుల్‌మీరా, పద్మావతి, లక్ష్మి తదితరులను సన్మానించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ అవసరమైన చోట కమ్యూనిటీ టాయిలెట్లు కూడా ప్రభుత్వం నిర్మిస్తుందన్నారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని ప్రజలు మరుగుదొడ్లను నిర్మించుకొని బహిరంగ మలవిసర్జన రహిత గ్రామాలుగా రూపొందాలన్నారు. ఈ కార్యక్రమాల్లో ఒప్పిచర్ల గ్రామ సర్పంచ్ గంగనపల్లి పుష్పలత, శివరావు, గ్రామపెద్దలు చిరుమామిల్ల శ్రీను, కొండపల్లి చిన్న అప్పారావు, ఇంజినీరింగ్ అసిస్టెంట్ లాల్ అహ్మద్, పెద్దకొదమగుండ్లలో గ్రామ పంచాయతీ జూనియర్ అసిస్టెంట్ జి.రామారావు, ఇంజినీరింగ్ అసిస్టెంట్ సత్యనారాయణరాజు, గాదెవారిపల్లె గ్రామపెద్దలు దోర్నాల బ్రహ్మారెడ్డి, విప్పర్ల చిన ఆంజనేయులు, కాచవరం పంచాయతీ కార్యదర్శి నాయక్, ఇంజినీరింగ్ అసిస్టెంట్ లింగయ్య, ఏపీఓ కోటిరెడ్డి గ్రామస్థులు పాల్గొన్నారు.





# ఏఎల్ కళాశాల అధ్యాపకునికి పిహెచ్‌డి ప్రధానం

**గుంటూరు విద్య, డిసెంబర్ 10,ప్రభాతవార్త :** స్థానిక ఆంధ్రా లూథరన్ బిఈడి కళాశాల అధ్యాపకుడు వడ్డే శేఖర్‌బాబుకు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఎడ్యుకేషన్ విభాగంలో పిహెచ్‌డి ప్రధానం చేసింది.ఏఎల్ కళాశాల ప్రిన్సిపాల్,ప్రొఫెసర్ మాదాసు ఏస్తేరు సునీల పర్యవేక్షణలో "సెల్ఫ్ ఎఫికసి ఆఫ్ అడాలసెన్స్ ఇన్ రిలేషన్ టుస్ట్రెస్,మెంటల్ హెల్త్ అండ్ ఎకడమిక్ అచీవ్‌మెంట్" పరిశోధనకు గాను ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పిహెచ్‌డి ప్రధానం చేసింది.ఈ సందర్భంగా ఏఎల్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మాదాసు ఎస్తేరు సునీల,కళాశాల సిబ్బంది,అధ్యాపకులు,విద్యార్థులు,కుటుంబ సభ్యులు,మిత్రులు డాక్టర్ వడ్లే శేఖర్‌బాబుని అభినందించారు.

# విజయవంతంగా ముగిసిన ఫార్మసీ విద్యార్థుల విజ్ఞానయాత్ర

**గుంటూరు విద్య,డిసెంబర్ 10,ప్రభాతవార్త :** స్థానిక అమరావతిరోడ్డులోని హిందూ ఫార్మసీ కళాశాల విద్యార్థుల ఫార్మాస్యూటికల్ ఎనాలసిస్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో జోసిల్ పరిశ్రమ సందర్శనానికి పేరేచర్ల వెళ్ళినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి.నాగభూషణం తెలిపారు.ఈ యాత్రలో కళాశాల ఎం.ఫార్మసీ మొదటి సంవత్సరం,డి.ఫార్మసీ రెండో సంవత్సరం,డి.మూడవ సంవత్సరం విద్యార్థులు మొత్తం 50మంది పాల్గొన్నారు.విద్యార్థులు జోసిల్ పరిశ్రమలో గోద్రెజ్,లిరిల్,లక్స్ వంటి వివిధ రకాల సబ్బులు,ఇతర రసాయన పదార్థాలు తయారుచేసే విధానాన్ని తెలుసుకున్నారు.కళాశాల అధ్యాపకులు డాక్టర్ పి.సీతారామయ్య,డాక్టర్ పి.నాగరాజు,వి.సుధారాణి కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.



# పేదల వ్యాపారాలకు ఇబ్బందులు కలిగించవద్దు : ఎంహెచ్‌పిఎస్

**రొంపిచర్ల, డిసెంబర్ 10 ప్రభాతవార్త :** పేద, మధ్యతరగతి ప్రజలు తమ కుటుంబాల పోషణ కొరకు ఖాళీ స్థలాలలో, ఫుట్‌పాతులపై చేసుకుంటున్న వ్యాపారాలను అధికారులు తొలగించడం న్యాయం కాదని ఎంహెచ్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి మస్తాన్‌వలి అన్నారు. మంగళవారం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మున్సిపల్ అధికారులు ప్రభుత్వ స్థలాలలో అక్రమంగా నిర్మించిన భారీ భవనాలు, పన్నులు చెల్లించకుండా లక్షల రూపాయలు అద్దెల రూపంలో తీసుకుంటున్న వారి నిర్మాణాలను తొలగించాలన్నారు.

# సాగర్ జలాశయంలో గుర్తు తెలియని మృతదేహం లభ్యం

**విజయపురిసౌత్, డిసెంబరు 10 ప్రభాతవార్త:** మాచర్ల మండలం నాగార్జునసాగర్ కృష్ణా జలాశయంలో గుర్తు తెలియని మృతదేహం లభ్యమైన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. విజయపురిసౌత్ ఎస్సై షేక్ మహమ్మద్ షఫీ తెలిపిన వివరాల ప్రకారం విజయపురిసౌత్‌లోని మేకలగొంది సమీపంలోని కృష్ణా జలాశయంలో ఓ వ్యక్తి మృతదేహం కనిపించడంతో పొలాలకు వెళ్లే రైతులు గమనించి స్థానిక పోలీసు స్టేషన్‌కు సమాచారం అందించారు. ఎస్సై మహమ్మద్ షఫీ సంఘటనా స్థలాన్ని పరిశీలించి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మాచర్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



## సుస్థిరాభివృద్ధి లక్ష్యాల స్థానికీకరణ పై మండల స్థాయి శిక్షణ

**యడ్లపాడు, డిసెంబర్ 10, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం, రాష్ట్రీయ గ్రామ్ స్వరాజ్ అభియాన్ నిధులతో అంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామీణాభివృద్ధి మరియు పంచాయితీ రాజ్ శిక్షణా సంస్థ వారి అధ్వర్యంలో మంగళవారం స్థానిక ఎంపీడివో కార్యాలయంలో ప్రారంబించారు. ఈ శిక్షణా కార్యక్రమాలను మూడు రోజుల పాటు నిర్వహించటం జరుగుతుందని ఎంపీడివో హేమలత తెలిపారు. సుస్థిరరాభివృద్ధి లక్ష్యాల స్థానికీకరణ అను అంశంపై మండల స్థాయిలో నిర్వహిస్తున్నామని తెలిపారు. పది రకాల అంశాలపై శిక్షణ అందజేయటం జరుగుతుందని, తదితర అంశములపై రిసోర్స్ పర్సన్స్ జిల్లా స్థాయిలో శిక్షణ పొందిన మండల స్థాయి అధికారులచే అవగాహన కల్పించే దిశగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. తద్వారా భవిష్యత్ తరాల మనుగడ ప్రశ్నార్ధకంగా ఉన్న పరిస్థితులలో యడ్లపాడు మండలంలోని ప్రతి గ్రామము ప్రస్తుత ప్రజల అవసరాలు తీర్చడంతో పాటు భవిష్యత్ తరాలవారికి వనరులను మిగులుస్తూ వనరులను సద్వినియోగం చేసుకొనుట ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు మెగురుపర్చడంతోపాటు సుస్థిరత సాధించే దిశగా గ్రామాలు అభివృద్ధి చెందడానికి తత్ఫలితంగా 2030వ సంవత్సరం నాటికి ఐక్య రాజ్య సమితి మరియు భారత ప్రభుత్వము నిర్దేశించిన సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు సాధనకు ఈ శిక్షణలు ఎంతగానో ఉపకరిస్తాయని, తెలిపారు. కార్యక్రమంలో ఇవోపిఅర్డి షేక్ జాకీర్ హుస్సేన్, అడ్మినిస్ట్రేటీవ్ అధికారి కెఎన్బి సాయి శ్రీనివాస్, మండల స్థాయిలోని వివిధ శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.



## రెండు గ్రామాలలో పొలం పిలుస్తోంది

**చిలకలూరిపేటరూరల్, డిసెంబర్10, ప్రభాతవార్త:** మండలంలోని యడవల్లి, కట్టుబడివారిపాలెంలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పల్నాడుజిల్లా వనరుల కేంద్రం డిడిఎ యం శివకుమారి మాట్లాడుతూ మిరపలో నల్లతామర నివారణాచర్యల గురించి తెలియచేశారు. భీమా అధికారి లింగయ్య మాట్లాడుతూ పల్నాడుజిల్లాలో వరిపంటను భీమాక్రింద ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. రబీలో వరిపంటవేసే రైతు ఎకరానికి రూ630 ప్రీమియం కట్టటం వల్ల అకాల వర్షాలు, వరదలవలన పంట నష్టపోతే నష్టపరిహారం పొందవచ్చునని తెలియచేశారు. ఏరువాక శాస్త్రవేత్త యం నగేష్ మాట్లాడుతూ మొక్కజొన్నలో కత్తెర పురుగు నివారణ గురించి తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయా ధికారి టి శ్రీలత, ఎఈఓ శ్రీనివాసరావు, వ్యవసాయశాఖ సిబ్బంది, గ్రామాలలోని రైతులు పాల్గొన్నారు.



## తురుమెళ్ల రెవిన్యూ సదస్సులో 21 ధరఖాస్తులు స్వీకరణ

**అమృతలూరు, డిసెంబర్ 10, ప్రభాతవార్త:** ప్రజా సమస్యల పరిష్కారానికి గ్రామాల్లో జరుగుతున్న రెవిన్యూ సదస్సులను ప్రజలు వినియోగించుకోవాలని నియోజకవర్గం స్పెషల్ ఆఫీసర్, హౌసింగ్ పిడి వై.వెంకటేశ్వరరావు తెలిపారు. మండల పరిధిలోని తురుమెళ్ల గ్రామంలో మంగళవారం రెవిన్యూ సదస్సును నిర్వహించారు. అనంతరం తహశీల్థార్ కె.నెహ్రుబాబు మాట్లాడుతూ సదస్సులో మొత్తం 21 ధరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఓబిసి, 1బి, ఆదాయ, కుల ధృవీకరణ సర్టిఫికెట్స్ కోసం 12, వెబ్ల్యాండ్‌కు 5, సర్వే సరిస్సుకు 4 ధరఖాస్తులు వచ్చాయని చెప్పారు. వీటిని సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో డిటి. ఎం.శివయ్య, ఆర్ఐ సౌజన్య, హౌసింగ్ డిఇ డి.సీతారామయ్య, ఎండోమెంట్ ఇఓ శివరామకృష్ణ, హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు, వివిధ శాఖల అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మురికిపూడి ప్రసాద్‌కు మదర్‌థెరిస్సా జాతీయ సేవా పురస్కారం

**చిలకలూరిపేటటౌన్, డిసెంబర్10, ప్రభాతవార్త:** చిలకలూరిపేటకు చెందిన బాపూజి చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు మురికిపూడి ప్రసాద్‌కు మార్కాపురానికి చెందిన ఆదరణ వెల్ఫేర్ సొసైటీ విశేష సేవలు అందించినందుకుగాను ఇటీవల మార్కాపురంలో జరిగిన కార్యక్రమంలో మదర్ థెరిస్సా జాతీయ సేవా పురస్కారాన్ని అందచేశారు. ఈ సభలో మాట్లాడిన వక్తలు ప్రసాద్ మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణా హైకోర్టు సీనియర్ సూపరింటెండెంట్ పివిపి అంజనీ కుమారి, డాక్టర్ సి నారాయణస్వామి, ధనాషి ఉషారాణి, వెంకటేశ్వరరావు, సంస్థ వ్యవస్థాపకులు గొట్టిముక్కల చెన్నకేశవులు, కోడూరి వెంకటేశ్వం రావు తదితరులు పాల్గొన్నారు. మురికిపూడి ప్రసాద్ పురస్కారం పొందటం పట్ల బాపూజి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు ఆరాధ్యుల రామకృష్ణ, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొప్పురావూరి నాగేశ్వరరావు, ఆర్యవైశ్య సంఘం నాయకులు కొత్త కోటేశ్వరరావు, రాచుమల్లు సూర్యారావు, కెవిఎస్ కృష్ణుడు, దివ్వెల సుబ్రహ్మణ్యం, రిటైర్డ్ ఉపాధ్యాయులు ఆత్మకూరి శ్రీనివాసరావు, లోక్‌సత్తా రాష్ట్ర నాయకుడు మాదాసు భానుప్రసాద్, సాధిక్ తదితరులు అభినందనలు తెలియచేశారు.



## చట్టం ముందు అందరూ సమానమే

### -ఎన్‌హెచ్ఆర్‌సీ డివిజన్ గౌరవాధ్యక్షుడు ఆదాం

**పిడుగురాళ్ల, డిసెంబరు 10 ప్రభాతవార్త:** సమాజంలో చట్టం ముందు అందరూ సమానులేనని ఎన్‌హెచ్ఆర్‌సీ (నేషనల్ హ్యూమన్ రైట్ ఆఫ్ కౌన్సిల్) డివిజన్ గౌరవాధ్యక్షుడు వర్ల ఆదాం అన్నారు. పట్టణంలోని మన్యం పుల్లారెడ్డి జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో 31వ జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని ఎన్‌హెచ్ఆర్‌సీ డివిజనల్ చైర్మన్ తాళ్లూరు శేరిబాబు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆదాం మాట్లాడుతూ ప్రజల తరుపు అండగా ఉండి మానవహక్కులను కాపాడతామన్నారు. దేశంలో 1993వ సంవత్సరం నుంచి మానవ హక్కుల దినోత్సవం జరుగుతుందన్నారు. మానవ హక్కుల ఉల్లంఘన జరిగితే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ నేత సంపత్ వెంకట్ యాదవ్, అంబేద్కర్ ప్రచార సేవా సమితి అధ్యక్షుడు దేగల అబ్రహం, ఇన్‌చార్జి హెచ్ఎం శ్రీనివాసరెడ్డి, డివిజనల్ కన్వీనర్ రాజు, జీవరత్నం, జ్యోతి, నలబోతుల గాలయ్య, బోరుపోతు బాబు, ఏసుపోగు సాగర్, ఎస్‌కె నాగూర్ తదితరులు పాల్గొన్నారు.



## తెదేపా నేత సుభాని మృతి

**పిడుగురాళ్ల, డిసెంబరు 10 ప్రభాతవార్త:** పిడుగురాళ్ల పట్టణంలోని 13వ వార్డు టీడీపీ అధ్యక్షుడు షేక్ సుభాని సోమవారం రాత్రి గుండెపోటుతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ జనాబ్ మౌలానా ముస్థాక్ అహ్మద్ పట్టణానికి చేరుకొని సుభాని భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించి అంతిమయాత్రలో పాల్గొన్నారు. అనంతరం ముస్లిం కబరస్థాన్‌లో నమాజు చదివి దువా చేశారు. ఈ కార్యక్రమంలో రుస్తుం బాబు, అబ్దుల్ సలాం, జాన్ వలి, షేక్ బాబావలి, సయ్యద్ అమీర్ అలీ, అబ్దుల్లా అఫీసాబ్, షేక్ సైదా, మస్తాన్‌వలి, ముజీబ్, సయ్యద్ ఇర్షాద్, జనసేన ఖాసీం, సలీం, వాచర్ బుడే, రజాన్ తాజుద్దీన్, షఫి, పఠాన్, జమాల్, ఖాసీంసా, గని, బాషా, సైదా, జిలాని, నాగూర్, నన్నేసా, టీడీపీ, జనసేన నేతలు పాల్గొన్నారు.

## చీమలమర్రి గ్రామంలో రెవిన్యూ సదస్సు

**నకరికల్లు, డిసెంబర్ 10 ప్రభాతవార్త :** గ్రామ సభల ద్వారా రెవిన్యూ సమస్యలను పరిష్కరిస్తామని తహశీల్దార్ కట్టెకోట పుల్లారావు తెలిపారు. 33 రోజుల పాటు జరిగే రెవిన్యూ సదస్సులను ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మండలంలోని చీమలమర్రి గ్రామంలో సోమవారం రెవిన్యూ సదస్సును నిర్వహించారు. ప్రజల సమస్యల పరిష్కారం దిశగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. గ్రామస్థాయిలో భూములకు సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు సంబంధితశాఖల అధికారుల బృందం ప్రతి రెవిన్యూ గ్రామాన్ని సందర్శిస్తుందన్నారు. తమ భూములకు సంబంధించిన అభ్యంతరాలను అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో డి.టి. కె.శ్రీనివాసరావు, సర్వేయర్ వెంకటేశ్వర్లు, ఇన్‌చార్జి ఆర్.ఐ. పురుషోత్తం, రెవిన్యూ అధికారి శ్రీనివాసరావు పాల్గొన్నారు.



## తెదేపా మాజీ కౌన్సిలర్ మృతి

**సత్తెనపల్లి, డిసెంబర్ 10 ప్రభాతవార్త :** టిడిపి మాజీ కౌన్సిలర్ షేక్.మౌలాలి మంగళవారం మృతిచెందారు. ఆయనకు తెలుగుదేశంపార్టీ నాయకులు పలువురు సంతాపం తెలియజేశారు. అనారోగ్యకారణంగా ఆయన మృతిచెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. మౌలాలి పార్థివదేహానికి టిడిపి నాయకులు సయ్యద్ పెద్ద కరిముల్లా, సయ్యద్ మాబు, షేక్.షరీఫ్ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## రికార్డులను పరిశీలించిన రెవిన్యూశాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి

**బాపట్ల, నవంబర్10, ప్రభాతవార్త:** భూమి ఒక తల్లిలాంటిదని జీవితాంతం మనకు అన్నం పెట్టే ఆ భూమికి ఏ సమస్యలు ఉండరాదని రెవిన్యూ శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి ఆర్‌పిసి సోడియా అన్నారు. పర్చూరు మండలం తన్నీరు వారిపాలెంలో మంగళవారం నిర్వహించిన రెవిన్యూ సదస్సుకు ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఆ గ్రామానికి సంబంధించిన రెవిన్యూ దస్త్రాలు, అడంగల్లు, ఆర్ఎస్ఆర్‌లను ఆయన పరిశీలించారు. తొలుత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజలను నిర్దేశించి పంపిన సందేశాన్ని స్థానిక రెవిన్యూ అధికారులు చదివి వినిపించారు. గ్రామకంఠం భూమి వివరాలపై ఆరా తీశారు. రెవిన్యూ అధికారులు, గ్రామ ప్రజలతో ఆయన నేరుగా మాట్లాడారు. ఈ ప్రాంతంలో భూ సమస్యలు ఉన్నాయా అంటూ ప్రజలను వివరాలు అడిగి తెలుసు కున్నారు. జిల్లాకు మారుమూల ప్రాంతంగా ఉన్న ఈ గ్రామంలో అధికారులు పర్యటించినప్పుడే సమస్యలు పూర్తిగా తగ్గిపోతాయని అధికారులకు సూచించారు. అడంగులు కావాలని అర్జీలు పెట్టుకున్న తన్నీరు అమ్మయ్య, అడ్డగడ్డ జాన్ బాబు, టి రంగారావు అడ్డగడ్డ శ్రీనివాసరావులకు వన్‌బి అడంగులను తక్షణమే సిసోడియ చేతుల మీదుగా ఉచితంగా అందజేశారు. అనంతరం ప్రజల నుంచి ఆయన అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల భూమికి శాశ్వత హక్కులు కల్పించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆయన అన్నారు. తప్పులు తడకలుగా ఉన్న రెవిన్యూ దస్త్రాలను సదస్సుల ద్వారా సరిచేస్తామన్నారు. అధికారులు క్షేత్ర పరిశీలనలు లేకపోవడంతో భూ ఆక్రమణలు సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయన్నారు. ఈ సమస్యలన్నింటిని పరిష్కరిస్తామన్నారు. అన్ని జిల్లాలలో రెవిన్యూ సదస్సులు జరుగుతున్నాయని ప్రజలు ముందుకు వచ్చి భూ సమస్యల పరిష్కార కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి మాట్లాడుతూ రెవిన్యూ, భూ సమస్యల రహిత గ్రామంగా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. భూ వివాదాలు లేని గ్రామాలుగా రెవిన్యూ గ్రామాలను తీర్చిదిద్దుత ున్నట్లు తెలిపారు. ఈనెల 6నుంచి ప్రారంభమైన రెవిన్యూ సదస్సులు జనవరి 8వ తేది వరకు జిల్లాలోని 277రెవిన్యూ గ్రామాలు 456 పంచాయితీలలో జరిగేలా చర్యలు తీసుకుంటు న్నామన్నారు. ప్రస్తుతం 37 ప్రాంతాలలో సదస్సులు జరగ్గా 457 అర్జీలు నమోదయ్యా యన్నారు. అందులో 390 ెవిన్యూకు సంబంధించిన అర్జీలు కాగా మిగిలిన 67 అర్జీలు ఇతర శాఖలకు సంబంధించినవని వివరించారు. బాపట్ల ఆర్డిఓ పి గ్లోరియా మాట్లాడుతూ రైతుల శ్రేయస్సు కొరకు రెవిన్యూ సదస్సులను ప్రభుత్వం నిర్వహిస్తుందని తెలిపారు. ఇనగల్లు రెవిన్యూ గ్రామ పరిధిలోని తన్నీరువారిపాలెంలో సదస్సు నిర్వహించడం సంతోషదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, కె ఆర్ సి ఎస్‌డిసి ఎస్ లవన్న, మండల ప్రత్యేక అధికారి డాక్టర్ ఎస్ విజయమ్మ, తాహాశీల్దార్ బ్రహ్మయ్య సర్పంచ్ ఏ వెంకట్రావు, అనుబంధ శాఖల జిల్లా అధికారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## సంక్షేమ వసతిగృహాల మరమ్మతులకు నిధులు మంజూరు: ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి

**మాచర్ల, డిసెంబరు 10 ప్రభాతవార్త:** మాచర్ల నియోకవర్గ పరిధిలోని సంక్షేమ వసతిగృహాల మరమ్మతులకు నిధులు విడుదల చేసినట్లు మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గ పరిధిలోని వసతిగృహాల మరమ్మతులకు రూ.74.29 లక్షలు మంజూరయ్యాయన్నారు. రెంటచింతల ఎస్సీ బాలికల హాస్టల్‌కు రూ.14.95 లక్షలు, మాచర్ల బాలికల హాస్టల్‌కు రూ.21 లక్షలు, కళాశాల బాలుర హాస్టల్‌కు రూ.17.14 లక్షలు, కళాశాల బాలికల హాస్టల్‌కు రూ.21.20 మంజూరయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కొలకలూరు మహిళ శ్రీశైలంలో ఆత్మత్యాయత్నం

**తెనాలి, డిసెంబర్ 10 (ప్రభాతవార్త) :** మండలంలోని కొలకలూరు గ్రామానికి చెందిన బుర్రి వెన్నెల అనె యువతి ఆన్‌లైన్ దా ్వరా తీసుకున్న రుణానికి ఐదింతలు చెల్లించినా రుణం ఇచ్చిన వారి వేదింపుల కారణంగా శ్రీశైలం అడవుల్లో ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఉదంతం ఆలస్యంగా వెలుగు చూసింది. ఆదివారం శ్రీశైల పుణ్యక్షేత్రానికి వెళ్ళిన వెన్నెల శిఖర దర్శనం కోసం ఆలయానికి ఎనిమిది కిలో మీటర్ల దూరంలో ఉన్న శిఖరేశ ్వరాలయానికి వెళ్ళి తనతో తెచ్చుకున్న హ్యాండ్ బ్యాగ్, సెల్‌ఫోన్, ఆలయ ప్రాంగణంలో వదిలి ఆలయ ప్రహరీ గోడ దూకి, నల్లమల అడవిలోకి వెళ్ళింది. ఈ విషయాన్ని గుర్తించిన అటవీశాఖ అధికారులు, పోలీసు సిబ్బంది అడవిలో గాలింపులు జరిపి వెన్నెలను సురక్షితంగా బయటికి తీసుకొచ్చారు. శ్రీశైలం సిఐ ప్రసాద్‌రావు చేపట్టిన విచారణలో ఆర్థిక ఇబ్బందులు కారణంగా ఆలైన్ యాప్‌లో తీసుకున్న 15వేల రూపాయల అప్పుకు ఐదింతలు జమ చేసినా, వారింకా వేదిస్తుండటంతో ఆత్మహత్య చేసుకునేందుకు అడవిలోకి వెళ్ళినట్టుగా తమ విచారణలో తేలిందన్నారు. కాగా వెన్నెలను కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు సమాచారం.



## సత్తెనపల్లిలో రెవిన్యూ సదస్సు

**సత్తెనపల్లి, డిసెంబర్ 10 ప్రభాతవార్త :** సత్తెనపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం సర్పంచ్‌లకు, పంచాయితీ కార్యదర్శులకు, వెల్ఫేర్ అసిస్టెంట్‌లకు ఎంపిడిఓ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 33 రోజుల పాటు జరిగే రెవిన్యూ సదస్సులను ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం దిశగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. గ్రామస్థాయిలో భూములకు సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు సంబంధితశాఖల అధికారుల బృందం ప్రతి రెవిన్యూ గ్రామాన్ని సందర్శిస్తుందన్నారు. కార్యక్రమంలో అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## వాకర్స్ అసోసియేషన్స్ మధ్య ఆధిపత్య పోరు

**మాచర్ల, డిసెంబరు 10 ప్రభాతవార్త:** మాచర్ల పట్టణంలోని వాకర్స్ అసోసియేషన్స్ మధ్య ఆధిపత్య పోరు తారస్థాయికి చేరుకుంది. స్థానిక ఎస్‌కేబీఆర్ డిగ్రీ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీని కొందరు గుర్తు తెలియని వ్యక్తులు మంగళవారం చించి వేయడంతో విభేదాలు పొడచూపాయి. కళాశాలకు చెందిన ఆటస్థలాన్ని వాకర్స్ అసోసియేషన్‌కు అప్పగించారు. గ్రౌండ్ అభివృద్ధి పేరుతో పెద్దఎత్తున వసూళ్లకు పాల్పడ్డారని ప్రజలు చర్చించుకుంటున్నారు.




## సిసి రోడ్డుకు శంఖుస్థాపన

**కర్లపాలెం, నవంబర్10, ప్రభాతవార్త:** కర్లపాలెం మండలం గణపవరం గ్రామంలో బాపట్ల నియోజకవర్గ శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు ఆదేశానుసారం మంగళవారం ఎన్ఆర్ఈజీఎస్ నిధులు క్రింద గణపవరం గ్రామ హిందు స్మశాన వాటికకు సిమెంటు రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కర్లపాలెం మండల మహిళా అధ్యక్షురాలు ఇనుగంటి సునీత, కర్లపాలెం మండల జనసేన పార్టీ అధ్యక్షుడు గొట్టిపాటి శ్రీకృష్ణ, గణపవరం గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గూడూరు విష్ణు, ఇనుగంటి కిరణ్ మరియు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## పొలాలను పరిశీలించిన వ్యవసాయశాఖ అధికారులు

**వెల్దుర్తి, డిసెంబరు 10 ప్రభాతవార్త:** మండల పరిధిలోని మండాది, ఉప్పలపాడు, బోదిలవీడు గ్రామాల్లోని మిరప పంట పొలాలను మాచర్ల ఉద్యాన అధికారి ఎన్.సురేష్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం మిరప పూత, కాయ ఎదుగుదల దశలో ఉందన్నారు. ఈ దశలో రైతులు తీసుకోవాల్సిన చర్యల గురించి వివరించారు. ఆకుముడత వైరస్, బొబ్బర తెలుగు అనేది తెల్లదోమ ఉధృతి వల్ల వస్తుందన్నారు. తెల్లదోమ నివారణకు రైతులు పసుపు రంగు జిగురు అట్టలు ఎకరాకు 20 నుంచి 30 ఏర్పాటు చేసుకోవాలన్నారు. తెగులు ఆశించిన పొలాల్లో నివారణ కోసం తెగులు సోకిన మొక్కలను ప్రారంభ దశలోనే పీకి కాల్చివేయాలన్నారు. తెల్లదోమ నివారణకు జొన్న, మొక్కజొన్న, బంతి పంటను రెండు నుంచి మూడు వరసలు పొలం చుట్టూ నాలుగు వైపులా ఉండేలా నాటుకోవాలన్నారు. వాడాల్సిన రసాయనిక మందులను సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ వీహెచ్ఏ భానుకుమార్, రైతులు పాల్గొన్నారు.



## రెవిన్యూ సదస్సులో పాల్గొన్న ఎమ్మెల్యే కన్నా

**సత్తెనపల్లి, డిసెంబర్ 10 ప్రభాతవార్త :** మండలంలోని నందిగామ గ్రామంలో నిర్వహించిన రెవిన్యూ సదస్సులో మంగళవారం ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. 32 రోజుల పాటు జరిగే రెవిన్యూ సదస్సులను ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలన్నారు. 2019లో వైకాపా ప్రభుత్వం ప్రజల భూములను కాజేశారన్నారు. గ్రామస్థాయిలో భూములకు సంబంధించి సమస్యలను పరిష్కరించేందుకే రెవిన్యూ సదస్సులు జరుగుతున్నాయన్నారు. ప్రజల, ప్రభుత్వ ఆస్తుల రక్షణకు సిఎం నారా చంద్రబాబునాయుడు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, మండల, గ్రామ నాయకులు పాల్గొన్నారు.




## రాజ్యసభకు ఎంపికైన వారికి అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే అరవింద్‌బాబు

**నరసరావుపేట, డిసెంబర్ 10 ప్రభాతవార్త :** రాజ్యసభకు ఎంపికైన బీద మస్తాన్‌రావు, సానా సతీష్, ఆర్.కృష్ణయ్యలను ఎమ్మెల్యే అరవింద్‌బాబు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరవింద్‌బాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం బలహీన వర్గాలవారికి సమాజ సంక్షేమం కోరి పోరాటాలు చేసే నాయకులకు పెద్దపీఠ వేసిందన్నారు. తెలుగుదేశంపార్టీ నుండి బీద మస్తాన్‌రావు, సాన సతీష్‌లు రాజ్యసభకు ఎంపిక కావడం జరిగిందన్నారు. అదే విధంగా బిజెపి నుండి ఆర్.కృష్ణయ్య రాజ్యసభకు ఎంపికయ్యారని తెలియజేశారు. వీరి ఎంపికతో రాష్ట్రానికి అభివృద్ధి జరుగుతుందన్నారు. ప్రభుత్వం చేపడుతున్న అనేక సంక్షేమ పథకాలకు అవసరమైన నిధులను కేంద్రం నుండి తీసుకురావడంతో పాటు రాష్ట్రం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఢిల్లీలో వారు కృషి చేయనున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలియజేశారు.



## అతిథి గృహాన్ని వినియోగంలోకి తేవాలి

### -ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్

**పొన్నూరు, డిసెంబర్ 10, ప్రభాతవార్త:** గత పాలకుల నిర్లక్ష్యం, చేత కాని తనం కారణంగా అభివృద్ధి అన్ని హంగులతో టిడిపి ప్రభుత్వ హయాంలో నిర్మాణం చేసిన పంచాయితీ అతిథి గృహాన్ని ప్రారంభించకుండా నిర్లక్ష్యంగా వదిలేశారని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. రాష్ట్రం విడిపోయాక, అమరావతి రాజధాని అయ్యాక, ఈ ప్రాంతంలో పర్యా టకంగా చెందుతుందన్న ఉద్దేశంతోనే కృష్ణా పుష్కరాల నిధులు రూ.75లక్షలతో పంచాయితీరాజ్ అతిథి గృహాన్ని నిర్మాణం చేస్తే, వైకాపా ప్రభుత్వం వచ్చాక నూతన భవనాన్ని ప్రారంభించకుండా నిర్లక్ష్యంగా వదిలేసిందన్నారు. అధి కారులు ఈ భవనాన్ని త్వరలో వినియోగంలోకి తెచ్చేవిధంగా చూడాలని ఆదేశించారు. పంచాయితీరాజ్ అతిథి గృహాన్ని పూర్తిగా పరిశీలన చేసి కొన్ని సూచనలు చేశారు. ఎమ్మెల్యే వెంట పంచాయితీరాజ్ డిఇ ప్రసాద్, ఎంపిడిఓ గుమ్మా చంద్రశేఖరరావు, నాయకులు బొర్రు రామారావు, బండ్లమూడి బాబూరావు, దొప్పలపూడి రాజా తదితరులున్నారు.



## కానిస్టేబుళ్ళ కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేసిన జిల్లా అదనపు ఎస్పీ

**నరసరావుపేట క్రైం, డిసెంబర్ 10 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లాలో విధులు నిర్వహిస్తున్న కనుమూసిన కానిస్టేబుళ్ళ కుటుంబాలకు మంగళవారం జిల్లా అదనపు ఎస్పీ జె.వి.సంతోష్ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఏఆర్ విభాగంలో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తూ గుండెపోటుతో మృతిచెందిన ఎన్.వెంకటేశ్వర్లు కుటుంబానికి రూ.లక్ష అందించారు. అదే విధంగా పిడుగురాళ్ళ పోలీస్‌స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తూ గుండెపోటుతో మృతిచెందిన శ్యామ్‌ప్రసాద్ సతీమణి నిర్మలాదేవికి రూ.లక్ష చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ సంతోష్‌తో పాటు ఏఆర్ ఎస్పీ సత్యరాజు, ఏఓ రామారావు, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు మాణిక్యాలరావు పాల్గొన్నారు.



## మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శిక్షణ

**అమరావతి, డిసెంబర్ 10 ప్రభాతవార్త :** అమరావతి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం శిక్షణా కార్యక్రమం జరిగింది. పంచాయితీ కార్యదర్శులు, సర్పంచ్‌లు, సర్వేయర్లు, ఎనర్జీ అసిస్టెంట్‌లు, డిజిటల్ అసిస్టెంట్‌లు, ఏఎన్ఎంలు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎంపిడిఓ టి.పార్వతీ, ఎంపిపి మేకల హనుమంతరావు, ఈవోపిఆర్డి పద్మజ ఈ సందర్భంగా మాట్లాడారు. తొలుత అంబేద్కర్, గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రామాలలో సుస్తిర అభివృద్ధి, లక్ష్యాల సాధన కొరకు శిక్షణ జరిగిందని అధికారులు తెలియజేశారు.



## ధాన్యం రైతులను ఆదుకోవటంలో ప్రభుత్వం విఫలమైంది

### -రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములకా శివసాంబిరెడ్డి

**తెనాలి, డిసెంబర్ 10 (ప్రభాతవార్త) :** రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసే విషయంలో ప్రభుత్వం విఫలమైందని, ఎపి రైతు సంఘం జిలా ్ల ఉపాధ్యక్షులు ములకా శివసాంబిరెడ్డి ఆరోపించారు. మండలంలోని కంచర్లపాలెం, సోమసుందరపాలెం, కొవెవరం గ్రామాల్లో మంగళవారం శివసాంబిరెడ్డి పర్యటించి, రైతులు సమస్యలను అడిగి తెలుసు కున్నారు. ధాన్యం కొనుగోళ్ళకు రైతులు అవసరమైన గోతాలు, రవాణా సమస్యలను పరిష్కరించు కోవాలని తగినన్ని గోతాలను అందించేందుకు అధికారులు చర్యలు తీసు కోవాలని డిమాండ్ చేశారు. ధాన్యం సేకరణ సమయంలో నమోదు చేసిన తేమ శాతానికి మిల్లర్ల వద్దకు వెళ్ళాక తీస్తే తేమ శాతం పెరగటం ఏమిటో రైతులకు అంతుబట్టడం లేదన్నారు. ఈనెల 12వ తేదిన మళ్ళీ తుఫాన్ హెచ్చరికతో రైతుల గుండెల్లో రైళ్ళు పరుగెడుతు న్నాయనీ, దీన్ని ఆసరా చేసుకుని 75కిలోల బస్తాను రూ.1350లకే కొనుగోలు చేస్తూ రైతులను దళారులు దోచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మార్కెట్ యార్డులో వెయ్యికిపైగా గోతాలు ఉన్నా గానీ గ్రామాలకు సరఫరా చేయకపోవటం అన్యాయమన్నారు. రైతులు తరుగుకు సిద్ధంగా ఉన్నా, ధాన్యం కొనే దిక్కు లేకపోవటం దారుణమన్నారు. ప్రభుత్వం మాటల్లో కాకుండా చేతుల్లో రైతాంగాన్ని ఆదుకోవాలని ములక డిమాండ్ చేశారు.



## రోడ్డు ప్రమాదంలో కాలు కోల్పోయిన వ్యక్తికి ఆర్థిక సహాయం

**సత్తెనపల్లి, డిసెంబర్ 10 ప్రభాతవార్త :** రోడ్డు ప్రమాదంలో కాలు కోల్పోయిన ఐనవోలు శ్రీనివాసరావుకు రూ.30 వేలు ఆర్థిక సహాయాన్ని కొత్త రామకృష్ణ మిత్రులు మంగళవారం అందజేశారు. ఇసుక లారీ క్రిందపడి శ్రీనివాసరావుకు కాలును పూర్తిగా తొలగించారు. కాలు తొలగించేందుకు అవసరమైన వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయం అందజేసినట్లు కొత్త రామకృష్ణ తెలియజేశారు. ఆర్యవైశ్య యువజన సంఘం సభ్యులకు కృతజ్ఞతలను బి.రామారావు, స్వామిప్రసాద్, ఐనవోలు సత్య శ్రీనివాసరావు, ఎం.సత్యనారాయణ లు తెలియజేశారు.






చియాన్ విక్రమ్ 'వీర ధీర శూరన్ పార్ట్ 2' టీజర్ విడుదల టాలెంటెడ్ యాక్టర్, స్టార్ హీరో చియాన్ విక్రమ్ 'వీర ధీర శూరన్ పార్ట్ 2' భారీ అంచనాల నడుమ తెరకెక్కుతోంది. ఈ చిత్రానికి ఎస్ యు

## 'వీర ధీర శూరన్ పార్ట్ 2'

అరుణ్‌కుమార్ దర్శకత్వం వహించారు. ఆర్ఆర్ఆర్, విక్రమ్ చిత్రాలను డిస్ట్రిబ్యూట్ చేసి, ముబైకార్, థగ్స్, మురా వంటి చిత్రాలను హెచ్ఆర్ పిక్చర్స్ బ్యానర్ మీద రియా శిబు నిర్మించి మంచి సక్సెస్ అందుకున్నారు. ప్రస్తుతం ఈయన నిర్మాతగా వీర ధీర శూరన్ పార్ట్ 2 రాబోతోంది. ఈ క్రమంలో తాజాగా టీజర్‌ను విడుదల చేశారు.

కిరాణ కొట్టులో హీరో ఉండటం.. సరుకుల కోసం మహిళ రావడం.. తన కూతురికి డిస్టర్బ్ అవుతుంది మెల్లిగా అడుగు అంటూ హీరో అనడం.. జాలీగా తన ఫ్యామిలీతో కలిసి తిరుగుతున్న హీరో ఆ తరువాత వెంటనే గన్‌తో విధ్వంసం సృష్టించడం.. అలా విక్రమ్ పాత్రలోని రెండు కోణాల్ని టీజర్‌లో చూపించాడు. ఇక పోలీస్ ఆఫీసర్‌గా ఎస్ జే సూర్య కొత్తగా కనిపించబోతోన్నారు. ఈ టీజర్‌లో ఈ సినిమాలో విక్రమ్, ఎస్ జే సూర్య, సూరజ్ వెంజరమూడు, దుషార విజయన్‌లు బాగా హైలెట్ అయ్యారు. ఇప్పటికే 'వీర ధీర శూరన్ పార్ట్ 2' చిత్రీకరణ పూర్తయింది.

ప్రస్తుతం చిత్ర బృందం పోస్ట్ ప్రొడక్షన్ వర్క్‌లో బిజీగా ఉంది. ఈ మూవీ నుంచి ఇది వరకు రిలీజ్ చేసిన గ్లింప్స్ యూట్యూబ్‌లో 14 మిలియన్ల వ్యూస్‌ను కొల్లగొట్టి అందరినీ ఆకట్టుకున్న సంగతి తెలిసిందే. తాజాగా రిలీజ్ చేసిన టీజర్‌లో చియాన్ విక్రమ్ నటన, యాక్షన్ సీక్వెన్సులు, విజువల్స్, ఆర్ఆర్ వర్క్ ఇలా అన్నీ కూడా అభిమానుల అంచనాలను మించి పోయాయి. చియాన్ విక్రమ్ డిఫరెంట్ లుక్స్, ఎస్ జే సూర్య పర్ఫామెన్స్, పాత్రలకు ఆడియెన్స్ నుంచి మంచి రెస్పాన్స్ దక్కేలా ఉంది.

# ముఫాసా: ది లయన్ కింగ్


దిలయన్ కింగ్ పై తన ఎక్సయిట్మెంట్ ని రిలీజ్ చేసిన సూపర్ స్టార్ మహేష్ బాబు అప్ కమింగ్ మూవీ ముఫాసా: ది లయన్ కింగ్‌లో ముఫాసాకు వాయిస్ ఓవర్ ఇచ్చిన మహేష్ బాబు ఈ మూవీ, పాత్ర కోసం ఎంతలా ఎదురు చూస్తున్నారో రివిల్ చేశారు.

మోస్ట్ ఎవైటెడ్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ 'ముఫాసా: ది లయన్ కింగ్' డిసెంబర్ 20, 2024న ఇండియాలో ఇంగ్లీష్, హిందీ, తమిళం, తెలుగు భాషలలో విడుదల కానుంది. బారీ జెంకిన్స్ డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రం 2019లో లైవ్‌యాక్షన్ ది లయన్ కింగ్ బ్లాక్ బస్టర్ విజయాన్ని కొనసాగిస్తూ ప్రేక్షకులని అలరించబోతోంది.

తెలుగు డబ్బింగ్ వెర్షన్ లో అభిమానుల కోసం ఒక స్పెషల్ ట్రీట్. 'ముఫాసా'కి సూపర్ స్టార్ మహేష్ బాబు వాయిస్ ఇస్తున్నారు. టాకా పాత్రకు హీరో సత్యదేవ్, టిమోన్ పాత్రకు అలీ, పుంబా పాత్రకు బ్రహ్మానందం, కిరోస్ పాత్రకు అయ్యప్ప పి శర్మ వాయిస్ అందించారు.

ముఫాసా: ది లయన్ కింగ్‌కి వాయిస్ ఇవ్వడం గురించి మహేష్ బాబు తన ఎక్సయిట్మెంట్ ని షేర్ చేసుకున్నారు.


ముఫాసా ఇప్పటివరకు వచ్చిన అత్యంత పాపులర్ పాత్రలలో ఒకటి. ఇది నాకు ఒక డ్రీం కం ట్రూ భావిస్తున్నాను. నేను ఎప్పటి నుంచో చూస్తున్న పాత్రల్లో ఆయన ఒకరు. అతను తన కుటుంబాన్ని చూసుకునే విధానం అద్భుతం. నేను అతని పాత్రను చూడటానికి



ఎదురుచూస్తున్నాను"అన్నారు మహేష్ బాబు.

ఇది నిజంగా ఒక గౌరవం, ప్రతి తరానికి ఇష్టమైన పాత్ర ముఫాసా అని నేను అనుకుంటున్నాను. ప్రేక్షకులు తమ కుటుంబ సభ్యులతో కలిసి సినిమా చూస్తారని భావిస్తున్నాను. ఇది చాలా ఆనందాన్ని ఇస్తోంది, ఎ డ్రీమ్ కంట్రూ" అని తన ఎక్సయిట్మెంట్ ని షేర్ చేసుకున్నారు.

## ఇండియన్ బాక్సాఫీస్‌పై పుష్పరాజ్ రూల్



ఇండియన్ బాక్సాఫీస్‌పై పుష్పరాజ్ రూల్.. రూ.829 కోట్ల వసూళ్లతో ఇండియన్ సినీ చరిత్రలో సరికొత్త రికార్డు!

ఇండియా మొత్తం పుష్ప2 రికార్డుల మోత.. ఇండియన్ బాక్సాఫీస్‌పై పుష్పరాజ్ రూల్.. రూ.829 కోట్ల వసూళ్లతో ఇండియన్ సినీ చరిత్రలో సరికొత్త రికార్డు!

ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్, బ్రిలియంట్ దర్శకుడు సుకుమార్‌ల 'పుష్ప2' ది రూల్.. చిత్రం ఇండియన్ బాక్సాఫీస్‌పై సరికొత్త రికార్డులను క్రియేట్ చేస్తోంది. ఈసెన్సేషన్ కాంబినేషన్‌లో అత్యున్నత నిర్మాణ సంస్థ మైత్రీ మూవీమేకర్స్ సుకుమార్ రైటింగ్ సంస్థతో ఇండియన్ బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్ సినిమాను నిర్మించింది. విడుదలకు ముందే ప్రీరిలీజ్ బిజినెస్‌లో ఇండియాలో సరికొత్త రికార్డును నెలకొల్పిన ఈ సినిమా విడుదల రోజు ప్రీమియర్ నుంచే సన్సేషనల్ బ్లాక్‌బస్టర్ అందు కుంది. అల్లు అర్జున్ నట విశ్వరూపంకు, సుకుమార్ వరల్డ్ క్లాస్ టేకింగ్..ప్రపంచ సినీప్రేమికులు ఫీదాఅయి పోయారు. ఇండియాలో చిత్రం సృష్టించిన రికార్డుల పరం పరకు ఆకాశమే హద్దుగా ఉంది.

## 'పని'తెలుగులో గ్రాండ్ రిలీజ్



ఘనంగా మలయాళ స్టార్ జోజు జార్జ్ "పని" సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్, ఈ నెల 13న తెలుగులో గ్రాండ్ రిలీజ్.

రీసెంట్ గా మలయాళంలో సూపర్ హిట్టయిన స్టార్ హీరో , దర్శకుడు జోజు జార్జ్ సినిమా 'పని' తెలుగులో ఈ నెల 13న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ చిత్రంలో అభినయ కీలక పాత్రలో నటించింది. ఆమ్ వర్ద్ ఎంటర్ టైన్ మెంట్ సంస్థ ఈ చిత్రాన్ని తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తోంది. రాజవంశీ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ గా వ్యవహరిస్తున్నారు. పని సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ ఈ రోజు హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్ లో ఘనంగా జరిగింది.

ఈ కార్యక్రమంలో తెలుగు దర్శకుల సంఘం అధ్యక్షుడు డైరెక్టర్ వీరశంకర్ మాట్లాడుతూ పని సినిమా మలయాళంలో రిలీజ్ మంచి విజయాన్ని సాధించింది. ఇదొక సెన్సబుల్ ఫిల్మ్. పని సినిమా తెలుగులోకి నా మిత్రుడు రాజ వంశీ తీసుకొస్తున్నారు. జోజు జార్జ్ మంచి నటుడు. ఆయన ఎన్నో అవార్డ్ లు అందుకున్నారు. తెలుగు ప్రేక్షకులకూ దగ్గరయ్యారు. పని సినిమా తెలుగులోనూ ఘన విజయం సాధించాలి, రాజ వంశీతో పాటు టీమ్ అందరికీ సక్సెస్ ఇవ్వాలని కోరుకుంటున్నా అన్నారు.

తెలుగు ఫిలించాంబర్ సెక్రటరీ దామోదర ప్రసాద్ మాట్లాడుతూ మలయాళ సినిమా అంటే నాకు ప్రత్యేకమైన గౌరవం. వాళ్లు కంటెంట్ ను గౌరవిస్తారు. అందుకే మంచి విజయాలు సాధిస్తున్నారు. పని సినిమా కూడా అలాంటి స్ట్రాంగ్ కంటెంట్ తో వస్తున్న మూవీ. ప్రేక్షకులు ఈ చిత్రానికి మంచి విజయాన్ని ఇస్తారని ఆశిస్తున్నా అన్నారు. నటుడు జెమినీ సురేష్ మాట్లాడుతూ రాజవంశీ నాకు మంచి మిత్రులు. జోజు జార్జ్ గారికి నేను అభిమానిని. ఆయన మూవీస్ ఓటీటీలో చూస్తుంటాను. ఎప్పుడెప్పుడు ఆయనను కలుస్తానా అనుకున్నాను. ఈ వేదిక మీద కుదిరింది. చిన్న చిన్న ఎక్స్ ప్రెషన్స్ తో కూడా ఆకట్టుకోగల నటుడు. అభినయ మనల్ని ఎన్నో సినిమాలతో ఆకట్టుకుంది. వీరు కలిసి నటించిన పని సినిమా తన పనితనం ఎంటో తెలుగు బాక్సాఫీస్ దగ్గర కూడా చూపించాలి అన్నారు.

మలయాళ ప్రొడ్యూసర్ సిజో వడక్కన్ మాట్లాడుతూ పని చిత్రంతో జోజు జార్జ్, అభినయ వంటి మంచి ఆర్టిస్టులతో పనిచేసే అవకాశం కలిగింది. పని సినిమా మలయాళం, కన్నడ, తమిళంలో మంచి విజయం సాధించింది. తెలుగులోనూ అలాంటి విజయాన్నే సాధిస్తుందని కోరుకుంటున్నా అన్నారు.

నటి అభినయ మాట్లాడుతూ పని చిత్రంతో తెలుగు ఆడియెన్స్ ముందుకు వస్తుండటం సంతోషంగా ఉంది. ఇదొక ఎక్సలెంట్ ఫిల్మ్. జోజు జార్జ్ తో కలిసి నటించడం హ్యాపీగా ఉంది. నటుడిగానే కాదు దర్శకుడిగానూ జోజు జార్జ్ గారు తన ప్రతిభ చూపించారు. నాతో పాటు మా టీమ్ అందరికీ ఎన్నో మంచి మెమొరీస్ ఇచ్చింది సినిమా. తెలుగులో "పని" సినిమా పెద్ద విజయాన్ని అందుకోవాలని ఆశిస్తున్నా అన్నారు.

ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ రాజ వంశీ మాట్లాడుతూ వర్క్ ఈజ్ గాడ్...మనం చేసే పని మనకు దేవుడు. పని సినిమాను తెలుగులోకి తీసుకొస్తుండటం సంతోషంగా ఉంది. ఇది మంచి థ్రిల్లర్ సినిమా. 2 గంటల పాటు ఆడియెన్స్ ను ఎంగేజ్ చేస్తుంది. ఈ చిత్రంలో జోజు జార్జ్ గారు నటిస్తూ అద్భుతంగా రూపొందించారు. ఇలాంటి సినిమా చేయాలంటే ధైర్యం ఉండాలి. నటుడిగా ఆయన గురించి తెలుసుకుని ఆశ్చర్యపోయాను. ఈ సినిమా ఈ నెల 20న ఓటీటీలో రావడం లేదు. తెలుగులో థియేటర్స్ లో సక్సెస్ ఫుల్ గా రన్ కంప్లీట్ చేసుకున్న తర్వాతే ఓటీటీలోకి వస్తుంది. మీరంతా పని చిత్రానికి మంచి విజయాన్ని అందిస్తారని కోరుకుంటున్నా అన్నారు.

## 14 డేస్ గర్ల్ ఫ్రెండ్స్ ఇంట్లో



'14 డేస్ గర్ల్ ఫ్రెండ్స్ ఇంట్లో' ఆద్యంతం నవ్వుకునేలా ఉంటుంది.. స్నీక్ పీక్ లాంచ్ ఈవెంట్‌లో హీరో అంకిత్ కొయ్య

అంకిత్ కొయ్య హీరోగా, శ్రియా కొంతం హీరోయిన్‌గా '14 డేస్ గర్ల్ ఫ్రెండ్స్ ఇంట్లో' అనే చిత్రం రాబోతోంది. శ్రీ సత్య ఎంటర్టైన్మెంట్ బ్యానర్ మీద సత్య ఈ చిత్రాన్ని నిర్మించారు. శ్రీ హర్ష ఈ మూవీకి దర్శకత్వం వహించారు. సోమవారం నాడు ఈ సినిమా నుంచి స్నీక్ పీక్‌ను లాంచ్ చేశారు. ఈ మేరకు నిర్వహించిన ఈవెంట్‌లో..

నిర్మాత సత్య మాట్లాడుతూ, సెన్సిబుల్ మెసెజ్ ఇస్తూనే ఆద్యంతం నవ్వించేలా ఉంటుంది. టీ హబ్‌లో ఈ ప్రొడక్షన్ కంపెనీని స్టార్ట్ చేశాం. కొత్త కంటెంట్‌ను టాలీవుడ్‌కు ఇవ్వాలని అనుకున్నాం. అందుకే ఈ చిత్రాన్ని నిర్మించాం. మా చిత్రానికి పెద్ద వాళ్లు కూడా సపోర్ట్ చేశారు. దీపక్ స్లమ్ డాగ్ మిలియనీర్‌కి పని చేశారు. సింగర్ కార్తీక్ పాట పాడారు. ట్రైలర్ తరువాత మా సినిమాకు మరింత పాజిటివ్ వైబ్ వచ్చింది అని అన్నారు. హీరో అంకిత్ కొయ్య మాట్లాడుతూ.. మనం అమృతం సీరియల్‌ను ఎంత ఎంజాయ్ చేశామో అంతలా మా సినిమాను ఎంజాయ్ చేస్తాం. కొన్ని సార్లు ఎదుటి వాళ్ల కష్టాలను, బాధల్ని చూసి మనం నవ్వుకుంటాం. హర్ష అనే కారెక్టర్ తన గర్ల్ ఫ్రెండ్ ఇంటికి వెళ్లిన తరువాత డోర్ లాక్ అవ్వడం, ఇంట్లోనే పద్నాలుగు రోజులు ఉండటంతో ఎలాంటి పరిస్థితులు ఏర్పడ్డాయి అనేది ఈ సినిమా కథ. మెయిన్ ప్లాట్ రివీల్ చేశాం. సినిమా ఆద్యంతం నవ్వుకునేలా ఉంటుంది. హర్ష చెప్పిన ఈ యూనిక్ పాయింట్ నచ్చింది. అలా మా జర్నీ ప్రారంభం అయింది. పూరి జగన్నాథ్ గారి వద్ద హర్ష పని చేశాడు. మా హీరోయిన్ శ్రియ అద్భుతంగా నటించారు. మరో తెలుగమ్మాయి నటన అందరినీ ఆకట్టుకోబోతోంది. సత్య వద్ద చాలా కొత్త కొత్త ఐడియాలుంటాయి. ఈ సినిమా రిలీజ్ కోసం చాలా వెయిట్ చేస్తున్నాను. మంచి వాళ్లకే ఇలా లేట్ అవుతుంటాయి. క్రిష్ గారి వల్లే మా చిత్రం ఇక్కడి వరకు వచ్చింది. వెన్నెల కిషోర్ గారి ట్రాక్ చాలా బాగా వచ్చింది. త్వరలోనే థియేటర్లోకి రాబోతోంది. అందరినీ ఆకట్టుకునేలా మా చిత్రం ఉంటుంది అని అన్నారు.


సహ నిర్మాత నాగు మాట్లాడుతూ, సత్య ఆర్ట్స్ బ్యానర్‌లో కో ప్రొడ్యూసర్‌గా నేను రావడం ఆనందంగా ఉంది. అంకిత్, వెన్నెల కిషోర్ గారి ట్రాక్ బాగుంటుంది. కొత్త టీంను మీడియా ప్రోత్సహించాలి, ఆదరించాలని కోరుకుంటున్నాను. త్వరలోనే ఆడియెన్స్ ముందుకు రాబోతోన్నాం అని అన్నారు.

డైరెక్టర్ శ్రీ హర్ష మాట్లాడుతూ, టీ హబ్‌లో ప్రొడక్షన్ కంపెనీ ఉందని తెలిసి షాక్ అయ్యా. అక్కడకు వెళ్లి మా నిర్మాత సత్యను కలిశాను. కొత్త వాళ్లమంతా కలిసి ఈ చిత్రాన్ని తీశాం. అంకిత్‌కి కూడా ఇది సోలో హీరోగా మొదటి చిత్రం. మా లాంటి కొత్త వాళ్లని ఎంకరేజ్ చేయండి. మున్ముందు మరింతకంటెంట్‌తో ఆడియెన్స్ ముందుకు రాబోతోన్నామని అన్నారు.

## రుహానీ శర్మ



# 'శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్'



వెన్నెల కిషోర్, రైటర్ మోహన్, వెన్నపూస రమణా రెడ్డి, శ్రీ గణపతి సినిమాస్ 'శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్' నుంచి ఎనర్జిటిక్ పార్టీ సాంగ్ శకుంతలక్కయ్యా రిలీజ్

వెన్నెల కిషోర్ టైటిల్ రోల్ పోషిస్తున్న మూవీ 'శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్'. ఈక్రైమ్ థ్రిల్లర్‌కి రైటర్ మోహన్ రచన, దర్శకత్వం వహిస్తున్నారు. లాస్యారెడ్డి సమర్పణలో శ్రీ గణపతి సినిమాస్ బ్యానర్‌పై వెన్నపూస రమణారెడ్డి నిర్మించిచారు. ప్రమోషనల్ మెటీరియల్ ఇప్పటికే పాజిటివ్ రెస్పాన్స్ తెచ్చుకుంది. రీసెంట్ గా రిలీజ్ అయిన టీజర్ మంచి బజ్ క్రియేట్ చేసింది.

ఈరోజు మేకర్స్ ఈ సినిమా నుంచి శకుంతలక్కయ్యా సాంగ్ ని రిలీజ్ చేశారు. సునీల్ కశ్యప్ ఎనర్జిటిక్ పార్టీ బీట్స్‌తో ఈ సాంగ్ ని కంపోజ్ చేశారు. కాసర్ల శ్యామ్ లిరిక్స్ మాస్ ని ఆకట్టుకున్నాయి. సింగర్ ఉమా నేహ పవర్ ఫుల్ వోకల్స్ మరింత ఎనర్జీని తీసుకొచ్చాయి. ఈ సాంగ్ లో మాస్ డ్యాన్స్ మూమెంట్స్ స్పెషల్ ఎట్రాక్షన్ గా నిలిచాయి. పెర్ఫెక్ట్ పార్టీ సాంగ్ గా అలరించిన ఈ పాట ఇన్సంట్ హిట్ అయ్యింది.

అనన్య నాగళ్ల, సీయా గౌతమ్ కథానాయికలుగా నటిస్తున్న ఈ చిత్రంలో స్నేహ గుప్తా, రవితేజ మహద్యం, బాహుబలి ప్రభాకర్, మురళీధర్ గౌడ్ కీలక పాత్రలు పోషిస్తున్నారు.

ఈ చిత్రానికి ట్యాలెంటెడ్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. మల్లికార్జున్ సినిమాటోగ్రఫీ, అవినాష్ గుర్లింక్ ఎడిటర్. రామజోగయ్య శాస్త్రి, కాసర్ల శ్యామ్ సాహిత్యాన్ని అందించగా, బేబీ ఫేం సురేష్ బిమగాని ఆర్ట్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు. రాజేష్ రామ్ బాల్ ఈ చిత్రానికి ఎగ్జిక్యూటివ్ నిర్మాత. పొలిమేర 2, కమిటీ కుర్రోళ్ల చిత్రాలతో విజయం సాధించిన వంశీ నందిపాటి ఈ చిత్రాన్ని విడుదల చేస్తున్నారు.

ఈ చిత్రం డిసెంబర్ 25న క్రిస్మస్ కానుకగా విడుదల చేయనున్నారు.

# 'ప్రణయ గోదారి' ప్రీ రిలీజ్ ఈవెంట్

**డిసెంబర్ 13న** రాబోతోన్న 'ప్రణయ గోదారి'ని చూసి విజయవంతం చేయండి.. ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో దర్శక, నిర్మాత విఘ్నేశ్..

సదన్ హీరోగా, ప్రియాంక ప్రసాద్ హీరోయిన్‌గా, డైలాగ్ కింగ్ సాయి కుమార్ ముఖ్య పాత్రలో రాబోతోన్న చిత్రం 'ప్రణయ గోదారి'. పిఎల్ విఘ్నేష్ దర్శకత్వంలో రూపొందిన 'ప్రణయ గోదారి' మూవీని పిఎల్‌వి క్రియేషన్స్‌పై పారమళ్ళ లింగయ్య నిర్మించారు. ఈ సినిమా డిసెంబర్ 13న రిలీజ్ కాబోతోంది. ఈ క్రమంలో సోమవారం నాడు ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, ప్రముఖ నిర్మాత రాజ్ కందుకూరి, హీరో సోహెల్ ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ప్రణయగోదారి టీం అంతా కలిసి ఓ చిన్నారి గుండెకు సంబంధించిన ఆపరేషన్ కోసం ఆర్థిక విరాళాన్ని అందించింది. అనంతరం..




సోహెల్ మాట్లాడుతూ, ఓ చిన్న చిత్రం బయటకు రావాలంటే ఎంత కష్టపడాల్సి ఉంటుందో నాకు తెలుసు. డబ్బులు సంపాదించడానికి ఇండస్ట్రీకి రారు. పేరు కోసం ఇక్కడకు వస్తారు. లక్ వస్తే.. డబ్బులు కూడా వస్తాయి. ఇంట్లో ఉన్న డబ్బులన్నీ పెట్టి సినిమాను తీశాను. నష్టపోయాను. నన్ను ట్రోలింగ్ కూడా చేశారు. హిట్టు కొట్టాలనే ఎవ్వరైనా సినిమాను చేస్తారు. ప్రణయ గోదారి టీంలో అందరూ కొత్త వాళ్లే. వారి కష్టాన్ని గుర్తించి థియేటర్‌కు వెళ్లి సినిమాను చూడండి. విలేజ్ బ్యాక్ డ్రాప్‌లో చాలా నేచురల్‌గా చేశారు. కొత్త హీరో, దర్శక, నిర్మాతల్ని ఆడియెన్స్ ఎంకరేజ్ చేయాలి. డిసెంబర్ 13న ఈ చిత్రం రాబోతోంది. అందరూ చూడండి అని అన్నారు.


దర్శక, నిర్మాత విఘ్నేశ్ మాట్లాడుతూ,మా ఈవెంట్‌కు వచ్చిన తీన్మార్ మల్లన్న, రాజ్ కందుకూరి, సోహెల్ గార్లకు థాంక్స్. నేను ఎంతో కష్టపడి ఈ చిత్రాన్ని నిర్మించాను. ఆస్తులన్నీ అమ్ముకున్నా. అప్పులు తెచ్చి మరీ సినిమాను తీశాను. నా అన్న మార్కండేయ కోసం ఈ మూవీని చేశాను. మా అన్న ఈ చిత్రానికి మంచి పాటలు, ఆర్ఆర్ ఇచ్చారు. ప్రసాద్ గారు మంచి విజువల్స్ ఇచ్చారు. చాలా కష్టపడి చిత్రాన్ని అయితే తీశాను. కానీ రిలీజ్ చేయడానికి చాలా కష్టపడ్డాను. మళ్లీ అప్పు చేశాను. సినిమా తీయడం, రిలీజ్ చేయడం అంటే మామూలు విషయం కాదు. ఆ సంగతి నాకు ఇప్పుడు అర్థమైంది. పి.ఆర్.ఓ. సాయి సతీష్ గారు చిన్న చిత్రాలకు దొరికిన అద్భుతమైన వరం. ఆయన వల్లే ఈ చిత్రం ఇక్కడి వరకు వచ్చింది. డిస్ట్రిబ్యూటర్లు కూడా ముందుకు వచ్చి మా సినిమాకు థియేటర్లు ఇస్తామని అన్నారు. మా సినిమా డిసెంబర్ 13న రాబోతోంది. అందరూ వచ్చి చూసి సక్సెస్ చేయండి అని అన్నారు. ప్రముఖ నిర్మాత రాజ్ కందుకూరి మాట్లాడుతూ,'ప్రణయ గోదారి' టైటిల్ నాకు చాలా నచ్చింది. చాలా పాజిటివ్‌గా అనిపించింది. సినిమాల్లో పెద్దది, చిన్నది అని ఉండదు. పెళ్లి చూపులు చిన్న బడ్జెట్‌లో చేశా. కానీ దాన్ని పెద్ద హిట్ చేశారు. అందుకే మంచి సినిమా, చెడ్డ సినిమా అని ఉంటుంది. ప్రణయ గోదారి మంచి చిత్రం అవుతుంది. విఘ్నేశ్ చాలా మంచి వ్యక్తి. మార్కండేయ గారి సంగీతం బాగుంది. ఈ చిత్రానికి మీడియా సహకారం అందించాలి. డిసెంబర్ 13న రానున్న ఈ మూవీని అందరూ చూడండి అని అన్నారు.

ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ, ప్రణయ గోదారి బృందానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. అమ్మ ప్రసవించే సమయంలో ఎలాంటి స్థితిలో ఉంటుందో.. సినిమా రిలీజ్ టైంలో నిర్మాత కూడా అలానే ఉంటాడనిపించింది. చిన్న చిత్రమా? పెద్ద సినిమానా? అన్న తేడా ఎక్కడ పుట్టిందో నాకు తెలీదు. సినిమా అంటే సినిమా అంతే. ఉద్యమ సమయంలో కొన్ని డాక్యుమెంటరీలు నేను కూడా తీశాను. ఈ మూవీ టైటిల్ నాకు చాలా నచ్చింది. ట్రైలర్, సాంగ్స్ నాకు బాగా నచ్చాయి. డిసెంబర్ 13న రాబోతున్న ఈ చిత్రాన్ని ప్రేక్షకులు ఆదరించాలని కోరుకుంటున్నాను అని అన్నారు. హీరోయిన్ ప్రియాంక ప్రసాద్ మాట్లాడుతూ, మా చిత్ర ప్రమోషన్స్ కోసం వచ్చిన రాజ్ కందుకూరి, సోహెల్‌కు థాంక్స్. ఈ చిత్రంతో నేను తెలుగు ఆడియెన్స్ ముందుకు వస్తున్నాను. నా మీద నమ్మకం పెట్టుకుని నాకు అవకాశం ఇచ్చిన దర్శక, నిర్మాతలకు థాంక్స్. డీఓపీ ప్రసాద్ మమ్మల్ని బాగా చూపించారు. మార్కండేయ గారి సంగీతం చాలా బాగా వచ్చింది. సదన్‌తో కలిసి నటించడం ఆనందంగా ఉంది. మా చిత్రం డిసెంబర్ 13న రాబోతోంది. అందరూ ఆశీర్వదించండి అని అన్నారు. ..మ్యూజిక్ డైరెక్టర్ మార్కండేయ మాట్లాడుతూ, ప్రణయ గోదారి ఎంతో విశాలంగా ఉంటుంది. పి ఎల్ విఘ్నేశ్ గారి వల్లే నేను ఈ స్థాయికి వచ్చాను. ఆయన నా మీద పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకున్నాను అని అనుకుంటున్నాను అని అన్నారు.

11-12Pg5exN.qxd:11-12Pg5exN.qxd 01/01/01 9:21 AM Page 1



# అవే నిరసనలు..అవే వాగ్వాదాలు



## వాయిదాల పర్వంలో పార్లమెంటు ఉభయసభలు

## ఎంపిలను హెచ్చరించిన స్పీకర్ ఓంబిర్లా

## రాజ్యసభ ఛైర్మన్‌కు అవిశ్వాసం నోటీసు

**న్యూఢిల్లీ, డిసెంబరు 10:** పార్లమెంటు ఉభయ సభలు నిరసనలు, నినాదాలమధ్య మరోసారి వాయిదాపడ్డాయి. మంగళవారం సభలు ప్రారంభం కాగానే బిజెపి, ఇండియా కూటమి సభ్యుల మధ్య మళ్లీ వాగ్వాదాలుప్రారంభం అయ్యాయి. జార్జిసోరోస్, సోనియా మధ్య ఉన్న లింకులు బహిర్గతం చేయాలంటూ అధికారపక్ష సభ్యులు నిరసనలతో హోరెత్తిస్తే ఇండియా కూటమి సభ్యులు మణిపూర్ హింస, సంభాల్ మసీదు సర్వే, రైతుల ఆందోళన వంటి వాటిపై చర్చ జరపాలంటూ పట్టుబట్టారు. ఒకదశలో స్పీకర్ ఓంబిర్లా తీవ్ర స్వరంతో సభ్యులను మందలించారు. ఎంపిలు సభను అగౌరవ పరుస్తున్నారని ప్రపంచంలోనే మనది అతిపెద్ద ప్రజాస్వామ్యవ్యవస్థ అని అన్నారు. మనం సభ హుందాతనాన్ని కాపాడుకోవాలని సభలో నెలకొంటున్న పరిణామాలు తనను ఎంతో బాధకలిగిస్తున్నాయని, ఈ తీరు ఎంతమాత్రం మంచిది కాదని ఆయన అన్నారు.

ప్రత్యేకించి సభకు విఘాతం కలిగించాలన్న లక్ష్యంతోనే సభ్యులు వ్యవహరించడం విచారకరమన్నారు. వారు అధికారపక్షం అయినా, విపక్షం అయినా సరే ప్రతి ఎంపి కూడా సభా మర్యాదను పాటించాలని తద్వారా ప్రజాస్వామ్య దేవాలయం లాంటి పార్ల మెంటుపై సానుకూల సంకేతాలు ప్రజల్లోకి వెళతాయన్నారు. అంగీకరించడం, అంగీకరించకపోవడం అనేది ఆరోగ్యకర ప్రజాస్వామ్యంలో తరచూ నెలకొంటాయని బిర్లా అన్నారు. రెం డువైపులా కూడా తమతమ తారతమ్యాలను చర్చలతోనే పరిష్కరించుకోవాలని సూచించారు. విపక్ష ఎంపిలు వివిధ అంశాలపై చర్చలు జరపాల్సిందేనని పట్టుట్టారు. బిజెపికి చెందిన సోరోస్ సోనియా గాంధీ ఆరోపణలపై బిజెపి చర్చకు లేవనెత్తితే స్పీకర్ తిరస్కరించారు. సభ సజావుగా సాగేందుకు సహకరించాలని ఆయన కోరారు. స్వల్పసమయం వాయిదా తర్వాత మళ్లీ సమావేశం అయిన తర్వాత బిజెపి ఎంపి సంబిట్ పాత్రా విపక్షంపై ధ్వజమెత్తారు. రాహుల్ గాంధీకి లోక్‌సభలో ఎలా వ్యవహరించాలో తెలియదని, పార్లమెంటులో ఎలా ప్రశ్నలు లేవనెత్తాలో కూడా తెలియదని అన్నారు. పార్ల మెంటరీ వ్యవహారాల మంత్రి కిరెన్‌రిజిజు కూడా అదే పంథాలో పట్టుబట్టారు. సమాజ్‌వాది పార్టీకి చెందిన ఎంపిలు కాంగ్రెస్ మిత్రపక్షాలు తృణమూల్ కూడా బిజెపిపై ఫిర్యాదులు చేసారు. ఇక రాజ్యసభలో అయితే ఛైర్మన్ జగదీప్‌ధన్‌కర్‌పై అవిశ్వాసం నోటీసు ఇచ్చారు. అధికార బిజెపి పక్షసభ్యులు ఇచ్చిన నోటీసులను అనుమతిస్తూ తామిచ్చిన కీలక అంశాల నోటీసులు తిరస్కరిస్తూ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని చెపుతూ అవిశ్వాసం నోటీసు జారీచేయడంతో సభలో మరింతగా ఉద్రిక్తత లేచింది. దీనితో ఉభయసభలు మరుసటి రోజుకు వాయిదా పడ్డాయి.

# కర్ణాటక మాజీ సిఎం ఎస్ఎం కృష్ణ కన్నుమూత

**బెంగళూరు, డిసెంబరు 10:** కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి మహారాష్ట్ర మాజీ గవర్నర్ ఎస్ఎం కృష్ణ (92) కన్నుమూసారు. యుపిఏ ప్రభుత్వ హయాంలో ఆయన విదేశాంగమంత్రిగా కూడా పనిచేసారు. 1932లో జన్మించిన ఎస్ఎం కృష్ణ అంచలంచెలుగా ఎదుగుతూ వచ్చారు. బెంగళూరులోని ఆయన నివాసంలోనే మంగళవారం తెల్లవారుఝామున 2.45 గంటలకు కన్నుమూసారని కుటుంబసభ్యులు తెలిపారు. కొద్దికాలంగా ఆయన అస్వస్థతో ఉన్నారు. మాండ్య జిల్లాలో బుధవారం ఆయన అంత్యక్రియలను పూర్తి ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. అలాగే కర్ణాటక ప్రభుత్వం మూడురోజులపాటు సంతాపదినాలు ప్రకటించింది. మాండ్యజిల్లాలోని సోమనహళ్లిలో 1932 మే ఒకటవ తేదీ జన్మించారు. కాంగ్రెస్ పార్టీతో సుదీర్ఘ అనుబంధం కలిగి ఉన్న ఆయన తన రాజకీయ కెరీర్ చివరిలో బిజెపిలో చేరారు. ప్రజల జీవనప్రమాణాలు పెంపొందించేందుకు అవిరళ కృషిచేసారని, ఎస్ఎం కృష్ణతో తనకు ఎంతో మంచి అనుబంధం ఉందని, ఆయన మరణం తనను ఎంతగానో బాధించిందని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య మాట్లాడుతూ ఎస్ఎంకృష్ణ మరణవార్త వినిచలించి పోయానన్నారు. రాష్ట్ర, కేంద్ర మంత్రిగాను, ముఖ్యమంత్రిగాను నిరుపమాన సేవలందించారని, కర్ణాటకకు ఆయన చేసిన సేవలు చిరకాలం గుర్తుంటాయన్నారు. ఐటిబిటి సెక్టార్‌వృద్ధికి ఎస్ఎం కృష్ణ మూలకారకులని అన్నారు. కాంగ్రెస్‌లో చేరే సమయంతో తనకు మార్గనిర్దేశంచేసిన గురువు అని తన సంతాపసందేశంలో పేర్కొన్నారు. ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ ప్రజాసంక్షేమానికి పాటుపడిన నాయకుడు ఎస్ఎం కృష్ణ అని నిరంతరం వారి శ్రేయస్సు కోసమే పాటుపడ్డారని అన్నారు. మా స్నేహం మాలో పోటీతత్వం పెంచేదని, మా రెండురాష్ట్రాలకు పెట్టుబడులు



ఎస్ఎం కృష్ణ (ఫైల్)

సాధించడంలో పోటీలు పడేవారమని గుర్తుచేసుకున్నారు. ఆయన కుటుంబానికి తనప్రగాఢ సానుభూతిని తెలిపారు. మైసూరు మహారాజ కళాశాలనుంచి డిగ్రీ పట్టా పొందిన ఆయన బెంగళూరు ప్రభుత్వ న్యాయకళాశాలలో లా చదివారు. ఆ తర్వాత అమెరికాకువెళ్లి సదరన్ మెథోడిస్ట్ యూనివర్సిటీలోను, జార్జివాషింగ్టన్ యూనివర్సిటీల్లో కూడా ఉన్నత విద్యను అభ్యసించారు. 1962లో మద్దూరు అసెంబ్లీ స్థానంలో స్వతంత్ర అభ్యర్థిగా గెలిచారు. ప్రముఖ కాంగ్రెస్‌నేత కెవి శంకర్‌గౌడను ఓడించి మరీ గెలిచారు. 1968లో పార్లమెంటుకు మాండ్య ఉప ఎన్నిక ద్వారా ఎన్నికయ్యారు. అయితే ఆయన రాజీనామాచేసి రాష్ట్రానికే పరిమితం అయ్యారు. 1972నుంచి రాష్ట్ర రాజకీయాల్లో చురుకుగా పాల్గొన్న ఆయన 1980లో మళజ్ల లోక్‌సభకు ఎన్నికయ్యారు. 1971లోఒనే కాంగ్రెస్ జాతీయ కమిటీ సభ్యుడుగా ఉన్నారు. కొంతకాలం పాటు అంతకుముందు ప్రజా సోషలిస్టుపార్టీలో పనిచేసారు. 1999లో కాంగ్రెస్ రాష్ట్ర చీఫ్‌గా ఎన్నికయ్యారు. ఆ తర్వాత ముఖ్యమంత్రి అయ్యారు.మహారాష్ట్ర గవర్నర్‌గా 2004 నుంచి 2008వరకూ పనిచేసారు. 2009లో విదేశాంగమంత్రిగా కూడా కొనసాగారు.

# గగన్‌యాన్ కోసం మరోసారి సముద్రయానం పరీక్షలు

**శ్రీహరికోట (తడ), డిసెంబరు 10 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ గగన్‌యాన్ ముందస్తు పరీక్షలు, పరిశోధనలు ముమ్మరం చేసింది. మరోసారి సముద్రంలో రికవరి పరిశోధనలు మొదలయ్యాయి. భారతీయ నావికాదళం, ఇస్రో సంయుక్తంగా వెల్‌డెక్ రికవరి ట్రయల్స్‌ను విజయవంతంగా నిర్వహించినట్లు మంగళవారం ప్రకటించింది. ఇటీవల ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ పిఎస్ఎల్‌వి-సి59 విజయం తర్వాత మాట్లాడుతూ మానవ రహిత తొలి ప్రయోగాన్ని 2025 తొలి రోజుల్లో ప్రయోగిస్తామని ప్రకటించారు. ఈ మేరకు అందుకు సంబంధించి ముందస్తు జాగ్రత్త రికవరీ కార్యక్రమాలు చేపట్టినట్లు తెలుస్తోంది. విశాఖ పట్నం తీరంలో వెల్‌డెక్ షిప్‌ను ఉపయోగించి తూర్పు నౌకాదళ కమాండ్ ట్రయల్స్ నిర్వ హించారు. అంతరిక్షంలో ప్రవేశపెట్టిన క్రూమా డ్యూల్ సముద్రాన్ని తాకిన తర్వాత సాధ్యమైనంత తక్కువ సమయంలో సిబ్బంది క్రూమా డ్యూల్ నుంచి క్షేమంగా బయటకు రాగలిగే ప్రయోగమిది. ఒక ఓడలోని వెల్‌డెక్ నీటితో నింపి తద్వారా పడవలు, ల్యాండింగ్ క్రాఫ్ట్‌లు ద్వారా అంతరిక్షం నుంచి పొరపాటున సముద్రంలో పడే వారిని రక్షించడానికి ఇటువంటి సౌకర్యాలను ముందుగా ఏర్పాటు చేసుకుంటున్నారు. వెల్‌డెక్ లోపల సిబ్బందితోపాటు క్రూమాడ్యూల్‌ను సముద్రం నుంచి లాగి ఓడకు చేర్చడం ఈ పరిశోధన. రికవరీ కోసం ఆపరేషన్ల కార్యక్రమం ట్రయల్స్ సమయంలో ఇండియన్ నేవీ మరియు ఇస్రో ఈ కార్యక్ర మాన్ని విజయవంతంగా నిర్వహించినట్లు ప్రకటించారు. ఈ క్రమంలో రికవరీ బాయ్ యొక్క పనితీరును గమనించారు. ఈ కార్యక్రమాల క్రమాన్ని గ్రౌండ్ పిక్చర్లను ధ్రువీకరించారు. ఇంతకుముందు కూడా ఇటువంటి పరిశోధనలు ఇస్రో చేపట్టిఉంది. అయితే ఎప్పటికప్పుడు మారుతున్న సాంకేతిక వ్యవ స్థలను మరింత మెరుగుపరుచుకొని గగన్‌యాన్ ముందస్తు పరిశోధనలు చేస్తున్నారు. ఇప్పటికే గగన్‌యాన్‌లో విహరించే ఔత్సాహిక యువకు లకు శిక్షణ ఇస్తూ ఈ కార్యక్రమానికి ఇస్రో అత్యంత ప్రాధాన్యత కల్పిస్తోంది.



గగన్‌యాన్ కోసం ఇస్రో సముద్రంలో చేసిన ముందస్తు ప్రయోగ దృశ్యాలు

# సిరియాపై వైమానిక దాడులతో విరుచుకుపడుతున్న ఇజ్రాయెల్



**డమాస్కస్, డిసెంబరు 10:** సిరియాపై ఇజ్రాయెల్ విరుచుకుపడుతోంది. ఇప్పటికే అక్కడి రసాయన ఆయుధ కర్మాగారాలపై దాడులు చేసిన ఇజ్రాయెల్ తాజాగా మరోసారి పెద్దఎత్తున వైమానిక దాడులకు పాల్పడింది. సిరియా రాజధాని డమాస్కస్‌కు 25 కిమీ పరిధి వరకు వైమానిక దాడులకు పాల్పడినట్లు బ్రిటన్‌కు చెందిన సిరియన్ అబ్జర్వేటరీ ఫర్ హ్యూమన్ రైట్స్ వెల్లడించింది. ఈ ఘటనలో క్షిపణి లాంచర్లు, హెలికాప్టర్లు, యుద్ధ విమానాలు ధ్వంసమయినట్లు పేర్కొంది. ఇజ్రాయెల్ దళాలు సిరియా వైపు దూసుకువస్తున్నట్లు పేర్కొంది. దాదాపు 14 యేళ్ల క్రితం సిరియాలో అంతర్యుద్ధం చెలరేగినప్పటి నుంచి అక్కడ జరిగే పరిణామాలను ఇది నిశితంగా పరిశీలిస్తోంది. ఈజిప్ట్, సౌదీ అరేబియా తదితర దేశాలు సిరియాలో ఇజ్రాయెల్ చేస్తున్న దాడులు, చొరబాట్లను ఖండించాయి.

ఆ దేశంలో గందరగోళ పరిస్థితులు నెలకొన్న సమయంలో అదే అదనుగా అక్కడి భూభాగాలను ఆక్రమిస్తూ ఇజ్రా యెల్ అంతర్జాతీయ చట్టాన్ని ఉల్లంఘించిందని ఆరోపించాయి. సిరియాను తిరుగుబాటుదారులు ఆక్రమించుకోవడంతో ఆయుధాలు వారి చేతికి చిక్కకుండా ఉండేందుకు వాటిని ధ్వంసం చేశామని ఇజ్రాయెల్ తన చర్యలను సమర్థించుకుంటోంది. 1974లో సిరియాతో కాల్పుల విరమణ ఒప్పందంతో ఏర్పాటైన గోలన్ హైట్స్‌లో బఫర్ జోన్‌ను సైతం ఇజ్రాయెల్ సైన్యం స్వాధీనం చేసుకుంది.

ఇదిలా ఉండగా సిరియాలో అమెరికా వైమానిక దాడులు చేపట్టడం చర్చనీయాంశమైంది. దీనిపై ఆ దేశ అధ్యక్షుడు జో బైడెన్ మాట్లాడుతూ సిరియాలో అధికార మార్పు సమయంలో దాని నుంచి పొరుగు దేశాలైన జోర్డాన్, లెబనాన్, ఇరాక్, ఇజ్రాయెల్‌కు ముప్పు వాటిల్లే అవకాశం ఉందని అన్నారు. అందువల్లనే అక్కడి ఐసిస్ శిబిరాలు, కార్యవర్గంపై తమ సైనిక దళాలు డజనుకు పైగా వైమానిక దాడులు చేశాయని పేర్కొన్నారు.

తిరుగుబాటుదారులు సిరియాలోని ముఖ్యమైన నగరాలను ఆక్రమించుకోవడంతో ఆ దేశాధ్యక్షుడు బషర్ అల్ అసద్ కుటుంబంతో సహా రష్యాకు పరారై తలదాచుకున్న విషయం తెలిసిందే. దీంతో సిరియా ప్రస్తుతం తిరుగుబాటుదారుల చేతిలో ఉంది.

# సిరియా అంతర్యుద్ధంలో 1.30 కోట్లకు పెరిగిన శరణార్థులు

## తుర్కియే, లెబనాన్‌లో 38లక్షల మందికి ఆశ్రయం

**హైదరాబాద్, డిసెంబరు 10, ప్రభాతవార్త:** సిరియాలో అల్ బషర్ సర్కారు పతనమయ్యాక విదేశాల్లో శరణార్థులుగా వున్న తమ వారిని వెనక్కు రప్పించేందుకు తిరుగుబాటుదారులు ప్రయత్నాలు చేయసాగారు. ఐక్యరాజ్యసమితి, అమ్నెస్టీ ఇంటర్నేషనల్ సంస్థల లెక్కల ప్రకారం సిరియాలో అంతర్యుద్ధం మొదలయ్యాక పొరుగు దేశా లకు వలసవెళ్లిన వారి సంఖ్య కోటీ 30 లక్షల పైమాటే. బషర్ సర్కారు మారణహోమం, అమాయకుల ఊచకోత నేపథ్యంలో లక్షల సంఖ్యలో సిరియన్లు పొట్టచేతప ట్టుకుని, కట్టుబట్టలతో పొరుగునే వున్న తుర్కియే, లెబనాన్‌తో పాటు ఇతర దేశాలకు వలసవెళ్లారు. ఇలా వలసవెళ్లిన వారిలో అత్యధికంగా తుర్కియేలో 31 లక్షల మంది వున్నట్లు ఐక్యరాజ్య సమితి వెల్లడించింది. అయితే ఈ సంఖ్య ఇంకో ఐదారు లక్షలకు పైగానే వుంటుందని చెబుతున్నారు. సిరియా నుంచి వలసవచ్చిన వారిని తుర్కియే మానవతా కోణంలో ఆదుకోవడంతో పాటు వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసింది. ఇందుకోసం సిరియన్ టెంపరరీ ప్రొటెక్షన్ స్టాటస్ పేరుతో తుర్కియే ప్రభుత్వం ఒక చట్టాన్ని తీసుకువచ్చింది. ఈ చట్టం ప్రకారం సిరియా నుంచి వచ్చిన వలసవాదులు తుర్కియేలో ఎంతకాలం అయినా ఆశ్రయం పొందేందుకు వీలుంటుంది. వారికి భోజన, వసతులు, ఉపాధి అవకాశాలు కల్పిస్తారు.

అయితే తుర్కియే దేశ పౌరసత్వం మాత్రం లభించదు. సిరియన్లను తుర్కియే ఆదుకున్న తీరును ఐక్య రాజ్యసమితి ప్రశంసించింది. తుర్కియే తరువాత సిరియన్లు ఎక్కువగా వలస వెళ్లింది లెబనాన్ దేశానికి. ఈ దేశంలో 7.74 లక్షల మంది సిరియన్లు వలసవెళ్లారు. అనధికార లెక్కల ప్రకారం ఈ సంఖ్య మరో 15 లక్షల వరకు వుంటుందని చెబుతున్నారు. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే లెబనాన్ జనాభాలో ఐదోవంతు సిరియన్లు వున్నారు. అంటే ప్రతి ఐదుగురిలో ఒకరు సిరియాకు చెందిన వారుగా కనిపిస్తారని ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల విభాగం వెల్లడించింది. లెబనాన్ తరువాత జర్మ నీలో సిరియన్లు ఎక్కువగా వున్నారు. ఈ దేశంలో 7.16లక్షల మందిసిరియన్లు తలదాచు కున్నారు. ఈ లెక్క మరింత పెరగకుండా వుండేం దుకు జర్మనీ చట్టం చేసింది. తాజాగా మరింత మంది సినియన్లు తమ దేశంలో రాకుండా ఈ చట్టం ఉపయోగపడుతుందని జర్మని అధికారులు చెబుతున్నారు.

తాజాగా శరణార్థి గుర్తింపు కోసం లక్ష మందికి పైగా సిరియన్లు దరఖాస్తు చేసుకోగా అందులో 47,770 మంది దరఖాస్తులను జర్మని తిరస్కరించింది. జర్మని తరువాత ఇరాక్‌లో 2.86 లక్షలు, ఈజిప్ట లో 1.56 లక్షలు, ఆస్ట్రియాలో 98 వేలు, స్వీడన్‌లో 87 వేలు, నెదర్లాండ్స్‌లో 65 వేలు, గ్రీస్ లో 50వేల మంది సిరియన్లు ఆశ్రయం పొందుతున్నారు.

సిరియాలో అసద్ బషర్ పాలన అంతం కావడంతో ఆయా దేశాల్లో శరణార్థులుగా వున్న సిరియన్లు తిరిగి తమ దేశానికి వెళ్లేందుకు ఉత్సాహం చూపుతున్నారు. గడచిన ఎనిమిది నెలల కాలంలో సిరియాలో తిరుగుబాటు దారులు పలు ప్రాంతాలను కైవసం చేసుకుని, బషర్ పాలనకు చరమగీతం పలుకు తున్న సమయంలోనే విదేశాల్లో వున్న 34 వేల మంది సిరియన్లు తిరిగి తమ దేశానికి వచ్చినట్లు అధికార గణాంకాలు చెబుతున్నాయి. రాబోయే రోజుల్లో ఈ సంఖ్య భారీగా పెరిగే వీలుందని ఐక్యరాజ్యసమితి చెబుతోంది.



# 15 నుంచి శ్రీలంక అధ్యక్షుని భారత్ పర్యటన

**న్యూఢిల్లీ, డిసెంబరు 10:** శ్రీలంక కొత్త అధ్యక్షుడు అనుర దిస్సనాయకే తన మొట్టమొదటి విదేశీ పర్యటనగా భారత్‌కు వస్తున్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత తన మొట్టమొదటి విదేశీ పర్యటన భారత్ కావడం విశేషం. ఈ పర్యటన రెండుదేశాలమధ్య నెలకొన్న సంబంధాలను గుర్తుచేస్తుందని విదేశాంగశాఖ ట్వీట్‌చేసింది. శ్రీలంక కేబినెట్ ప్రతినిధి డా.నలిండ జయతిస్సా మాట్లాడుతూ తమ అధ్యక్షుడు పర్యటన డిసెంబరు 15 నుంచి 17వ తేదీవరకూ ఉంటుందని తెలిపారు. తన పర్యటనలో ప్రధాని నరేంద్రమోడీ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ములను కలిసి చర్చలుజరుపుతారని కేబినెట్‌ప్రతినిధి నలిండా జయతిస్స వెల్లడించారు. ఆయన తోపాటు విదేశాంగమంత్రి విజిత హేరాత్, డిప్యూటి ఆర్థికమంత్రి అనిల్‌జయంత ఫెర్నాడో, ఆరోగ్యమంత్రిగా ఉన్న జయతిస్స కూడా ఉంటారని తేలింది. భారత విదేశాంగమంత్రి జైశంకర్ ఇటీవల జరిపిన శ్రీలంక పర్యటనలో భారత్‌పర్యటనకు రావాలని ఆహ్వానించారు. శ్రీలంకలో కొత్తప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆదేశంలో పర్యటించిన మొట్టమొదటి విదేశాంగమంత్రి జైశంకర్‌కావడం గమనార్హం. 225 మందిసభ్యులున్న శ్రీలంక పార్లమెంట్‌లో పూర్తిస్థాయి మెజార్టీ ఉన్న ప్రభుత్వం ఏర్పాటు చేయడం భారత్‌తో సత్సంబంధాలనే కోరుకుంటున్నామని దిస్సనాయకే ప్రకటించడం వంటివి జరిగాయి. ఈనేపథ్యంలోనే దిస్సనాయకే తన మొట్టమొదటి పర్యటనగా భారత్‌ను ఎంచుకున్నట్లు స్పష్టం అవుతోంది.

## ఓ వర్గంపై అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి వివాదాస్పద వ్యాఖ్యలు

# విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ, డిసెంబరు 10:** అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శేఖర్‌కుమార్‌యాదవ్ వివాదాస్పద వ్యాఖ్యలను సుప్రీంకోర్టు సుమోటోగా తీసుకొని విచారణ చేపట్టింది. ఆయన ప్రసంగంపై అలహాబాద్ హైకోర్టును సమాచారం ఇవ్వాలని ఆదేశించింది. విశ్వహిందూ పరిషత్ లీగల్ సెల్ ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో జస్టిస్ శేఖర్‌యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఓ వర్గంపై చేసిన వ్యాఖ్యలపై వివాదం చెలరేగింది. జ్యుడీషియల్ అకౌంటబిలిటీ అండ్ రిఫార్మ్స్ (సిజెఎఆర్) అనే సంస్థ సిజెఐ జస్టిస్ సంజీవ్‌ఖన్నాకు లేఖ రాసింది. హైకోర్టు జడ్జిపై అంతర్గత విచారణ జరపాలని సంస్థ కన్వీనర్ ప్రశాంత్‌భూషణ్ డిమాండ్ చేశారు. ఆయన న్యాయనైతికత, రాజ్యాంగ సూత్రాలను ఉల్లంఘించారని ఆరోపించారు. ఓ వర్గాన్ని కించపరిచే పదాలను సైతం ఉపయోగించారని లేఖలో ప్రస్తావించారు. వ్యాఖ్యలతో అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి పదవికి, న్యాయవ్యవస్థకు చెడ్డపేరు వచ్చిం దన్నారు. ఉమ్మడి పౌరస్మృతిపై విహెచ్‌పి లీగల్ సెల్ నిర్వహించిన ఓ కార్యక్రమంలో జస్టిస్ శేఖర్‌యాదవ్ పాల్గొన్నారు. మెజారిటీ ప్రజల ఆకాంక్షల మేరకు హిందుస్థాన్ నడుస్తుంది తప్పా.. నలుగురిని పెళ్లి చేసుకునే హక్కు ఉంది.. హలాలా చేస్తాం.. ట్రిపుల్ తలాఖ్ ఇస్తాం.. అందుకు మా పర్సనల్ లా అంగీకరిస్తుందని అనలేరని.. ఆ హక్కులు ఇక్కడ పని చేయవంటూ వ్యాఖ్యానించారు. ఆయన తన ప్రసంగంలో కఠ్‌ముల్లా (మూఢ ముస్లిం) అనే పదాన్ని సైతం వాడారు. యుసిసి అంటే అది విహెచ్, ఆర్‌ఎస్ఎస్‌లకు సంబంధించిన విషయం కాదని దేశ సర్వోన్నత న్యాయస్థానం సైతం దీని గురించి మాట్లాడిందన్నారు. కఠ్‌ముల్లాలు అనే మాట అనడం సరైంది కాకపోవచ్చని కానీ, అనేందుకు తాను సంకోచించనన్నారు. ఎందుకంటే వారు దేశానికి ప్రమాదకరమని వ్యతిరేకమన్న ఆయన వారితో జాగ్రత్తగా ఉండాలని వ్యాఖ్యానించారు. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు సర్వత్రా చర్చనీయాంశంగా మారాయి. న్యాయమూర్తిగా ఉన్న ఆయన.. ఇలాంటి వ్యాఖ్యలు చేయడమేమిటని ప్రశిస్తున్నారు.



# దేశ వ్యాప్తంగా ఈ యేడాది 719 విమానాలకు బాంబు బెదిరింపులు

**హైదరాబాద్, డిసెంబరు 10, ప్రభాతవార్త:** ఉత్తుత్తి బాంబు బెదిరింపులు ఇప్పుడు విమానాలకు కూడా సాధారణంగా మారాయి. దేశ వ్యాప్తంగా అన్ని విమానాశ్రయాల పోలీసులకు ఉత్తుత్తి బాంబు బెదిరింపు ఫోన్ కాల్స్ పెద్ద తలపోటుగా మారింది. ఈ ఉత్తుత్తి బాంబు బెదిరింపు ఫోన్ కాల్స్ గతంలోనూ వుండగా ఇప్పుడు ఎక్కువయ్యాయి. విమానాయన సంస్థలకు వస్తున్న బెదిరింపు కాల్స్ వల్ల అనేక విమానాశ్రయాలలో దేశీయ, అంతర్జాతీయ విమానాల ప్రయాణాలకు తీవ్ర ఆటంకం ఏర్పడు తోంది. గడచిన ఐదేళ్ల కాలంలో 809 ఉత్తుత్తి బాంబు బెదిరింపు కాల్స్ రాగా ఇందులో ఈ ఒక్క ఏడాదే 719 బెదిరింపు కాల్స్ రావడం గమనార్హం. 2020లో నాలు గు కాల్స్ రాగా 2021లో రెండు కాల్స్, 2022లో 13 కాల్స్, 2023లో 71 కాల్స్ వచ్చాయి. విమానాలకు బాంబు బెదిరింపు కాల్స్ చేస్తున్న



నిందితులను పోలీసులు స్వల్ప వ్యవధిలోనే పట్టుకుంటుండడం గమనార్హం. తాము కావాలనే బెదిరింపు కాల్స్ చేసినట్లు నిందితులు పోలీసుల ఎదుట అంగీకరించారు. ఉత్తుత్తి బాంబు బెదిరింపు కాల్స్ కట్టడికి పౌర విమానయాన చట్టంలో మార్పులు తెచ్చేందుకు విమానయాన శాఖ కసరత్తులు చేయసాగింది. కొత్త చట్టాల ద్వారా ఉత్తుత్తి బాంబు బెదిరి ంపు కాల్స్ చేసే వారిని కఠినంగా శిక్షించేందుకు విమానయాన శాఖ నిర్ణయించింది.



# అమెరికా పౌర హక్కుల అటార్నీగా హర్మీత్ ధిల్లాన్

**న్యూయార్క్, డిసెంబరు 10:** అమెరికా న్యాయ శాఖకు చెందిన పౌర హక్కుల విభాగానికి అసిస్టెంట్ అటార్నీ జనరల్‌గా భారతీయ సంతతి వ్యక్తి హర్మీత్ ధిల్లాన్‌ను డొనాల్డ్ ట్రంప్ నియమించారు. కాబోయే అధ్యక్షుడిగా ఎన్నికైన ట్రంప్ తనకు చెందిన ట్రూత్ సోషల్ మీడియాలో ఈ విషయాన్ని ప్రకటించారు. తన కెరీర్ మొత్తం పౌరుల హక్కుల కోసం పోరాడినట్లు ఆయన పేర్కొన్నారు. దేశంలో టాప్ ఎన్నికల న్యాయవాదిగా కూడా ఆమెకు గుర్తింపు ఉన్నది. లీగల్ ఓట్లను మాత్రమే లెక్కించాలని ఆమె పోరాటం చేశారు. డార్ట్‌మౌత్ కాలేజీలో ఆమె గ్రాడ్యుయేషన్ చేశారు. యూనివర్సిటీ ఆఫ్ వర్జీనియా లా స్కూల్ నుంచి ఆమె పట్టా పొందారు. యుఎస్ ఫోర్త్ సర్క్యూట్ కోర్టు ఆఫ్ అప్పీల్స్‌లో ఆమె క్లర్క్‌గా చేశారు. సిక్కు మత వర్గీయుల్లో హర్మీత్‌కు గౌరవప్ర దమైన గుర్తింపు ఉన్నట్లు ట్రంప్ తన ట్వీట్‌లో తెలిపారు. రాజ్యాంగపరమైన హక్కులను పరి రక్షించేందుకు ఆమె అవిశ్రాంత పోరాటం చేయ నున్నట్లు చెప్పారు. దిల్లాన్ చండీగఢ్‌లో జన్మించారు. చిన్నతనంలోనే ఆమె తల్లిదండ్రులతో కలిసి అమెరికాకు వలస వెళ్లారు. క్లీవ్‌లాండ్‌లో జరిగిన ఇండియన్ అమెరికన్ జిఒపి కన్వెన్షన్‌లో ఆమె తొలిసారి ప్రసంగించారు. ఈ సమావేశంలో అర్దాస్ చదివినందుకు ఆమెపై వర్ణవివక్ష దాడి జరిగింది.

# తెలుగు రాష్ట్రాల నుంచి శబరిమలకు అదనపు రైళ్లు

**గుంతకల్లు రైల్వే,డిసెంబరు 10,ప్రభాతవార్త:** కేరళలోని శబరిమలలో వెలసిన అయ్యప్ప స్వామి దర్శనార్థం తెలుగు రాష్ట్రాల నుంచి వెళ్లే భక్తాదుల సౌకర్యార్థం రైల్వేశాఖ అదనంగా మరి కొన్ని ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. కాకినాడ పోర్ట్ నుంచి కొల్లాం వెళ్లే నెంబర్ 07173ప్రత్యేక రైలు ఈ నెల 11,18,19,25వ తేదీల్లో ప్రతి బుధవారం రాత్రి 11-50గంటలకు కాకినాడ పోర్ట్ నుంచి బయలుదేరి శుక్రవారం తెల్లవారుజామున 5-30గంటలకు కొల్లాం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో కొల్లాం నుంచి కాకినాడ పోర్ట్ వెళ్లే నెంబర్ 07174ప్రత్యేక రైలు ఈ నెల 13,20,27వ తేదీల్లో శుక్రవారాల్లో ఉదయం 8-40గంటలకు కొల్లాం నుంచి బయలుదేరి శనివారం సాయంత్రం 4గంటలకు కాకినాడ పోర్ట్ చేరుకుంటుంది. మార్గమధ్యలో ఈ రైలు కాకినాడటౌన్, సామర్లకోట, రాజమండ్రి, నిడదవోలు, తణుకు,భీమవరంటౌన్, ఆకివీడు, గుడివాడ, విజయవాడ, తెనాలి, చీరాల, ఒంగోలు, నెల్లూరు,గూడూరు, రేణిగుంట,తిరుపతి, చిత్తూరు, కాట్పాడి,జోలార్‌పేట్,సేలం, ఈరోడ్, తిరుప్పూర్, పోదనూరు, పాల్ఘాట్, త్రిశూర్, అలువ,ఎర్నాకులం,ఎట్టుమనూరు,కొట్టాయం, తిరువళ్ల,చెంగనూరు,కన్యాకులం స్టేషన్లలో నిలుస్తాయి. **సికింద్రాబాద్-కొల్లాం-సికింద్రాబాద్ ప్రత్యేక రైళ్లు :** సికింద్రాబాద్ నుంచి కొల్లాం వెళ్లే నెంబర్ 07175ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 19,26వ తేదీల్లో గురువారాల్లో రాత్రి 8గంటలకు సికింద్రాబాద్ నుంచి బయలుదేరి,శనివారం తెల్లవారుజామున 1-30గంటలకు కొల్లాం చేరుకుంటుంది. తిరుగుప్రయాణంలో కొల్లాం నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 07176ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 21,28వ తేదీల్లో శనివారాల్లో తెల్లవారుజామున 5గంటలకు కొల్లాం నుంచి బయలుదేరి ఆదివారం మధ్యాహ్నం 1-30గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. ఈ రైలు మార్గమధ్యలో మౌలాలి, చెర్లపల్లి, నల్గొండ, మిర్యాలగూడ, నడికూడి, పిడుగురాళ్ల, సత్తెనపల్లి, గుంటూరు, తెనాలి,చీరాల, ఒంగోలు,నెల్లూరు, గూడూరు, రేణిగుంట, కాట్పాడి, వేలూరు, తిరువణ్ణామలై, విల్లుపురం, వృద్ధాచలం, అరియలూరు, శ్రీరం గం, తిరుచిరాపల్లి, డిండిగల్లు, మదురై, విరుదు నగర్, తెన్కసీ, సెంగొట్టాయ్, పునలూరు స్టేషన్లలో నిలుస్తాయి.

11-12Pg6exHMNWJQE.qxd:11-12Pg6exHMNWJQE.qxd 01/01/01 9:57 AM Page 1



# లింగ ఆధారిత హింసను ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలి

## - మహిళా కమిషన్ కార్యదర్శి విద్యాపురపు వసంత బాల



సదస్సులో ప్రసంగిస్తున్న మహిళా కమిషన్ కార్యదర్శి విద్యాపురపు వసంత బాల

**విజయవాడ,డిసెంబరు 10,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రతి ఇంట్లోను మహిళలు లింగ ఆధారిత హింసను ఎదుర్కొంటున్నారని రాష్ట్ర మహిళా కమిషన్ కార్యదర్శి వి. వసంత బాల తెలిపారు. విజయవాడ మారిస్ స్టెల్లా కాలేజ్ ఆడిటోరియం హాల్‌లో లింగ ఆధారిత హింసకు వ్యతిరేకంగా కేంద్ర మహిళా.శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆదేశాలకు అనుగుణంగా జాతీయ మహిళా కమిషన్ న్యూఢిల్లీ సహకారంతో రాష్ట్ర మహిళా కమిషన్ మధ్యాహ్నం సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర మహిళా కమిషన్ కార్యదర్శి వి. వసంత బాల మాట్లాడుతూ పలు రకాలైన హింసలు వ ం ఎ ి ా ళ ు ం ఎదుర్కొంటున్నారని అందులో గృహ హింస, లైంగిక హింస, పని ప్రదేశంలో లైంగిక హింస, వరకట్న హింస, కించపర్చే హింస, మహిళల పట్ల క్రూరత్వం, మాన భంగాలు, వరకట్న మరణాలు, మహిళల అక్రమ రవాణా తదితరమైన ఉన్నాయని వాటిని అరికట్టాలన్నారు. దీనిలో భాగంగా సోషల్ మీడియాలో మహిళలను పలు విధాలుగా హింసించటం జరుగుతుందన్నారు. సోషల్ మీడియాలో హింసను మహిళలు ఏవిధంగా ఎదుర్కోవాలో తెలిపే విధంగా మరియు చట్టాలు, శిక్షలపై ఈ సదస్సులో అవగాహన కల్పించామన్నారు. లైంగిక హింసకు ఎవ్వరూ ఇబ్బంది పడకూడదని చట్టాలపై అవగాహన కల్పించటం జరిగిందన్నారు. హింస ఎదుర్కొనే వారికి మహిళా కమిషన్ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందన్నారు. మహిళా కమిషన్ మెంబర్ బూసి వినిత మాట్లాడుతూ హింసలు, బాల్య వివాహాలు అరికట్టడానికి మహిళలు, విద్యార్థినులు చట్టాలను ఉపయోగించుకోవాలన్నారు. సోషల్ మీడియా ద్వారా అపరిచిత వ్యక్తులతో పరిచయాలు పెంచుకొని సమస్యలను కొనితెచ్చుకోకూడదని విద్యార్థినులకు సూచించారు.. మహిళా కమిషన్ మెంబర్ రుకియా భేగం మాట్లాడుతూ మహిళలు ఏ సమస్య ఎదురైనా ధైర్యంగా కుటుంబ సభ్యులతో పంచుకోవాలని అవసరమైతే సైబర్ విభాగం ఇస్తున్న అత్యవస నెంబర్ 1930 ను ఉపయోగించుకోవాలన్నారు. బాల్య వివాహాలను ప్రభుత్వం నిషేధించిందని, వాటిని ఎవ్వరూ ప్రోత్స హించరాదన్నారు. అదేవిధంగా ఆపదలో ఉన్న మహిళలకు 112 ను ఉపయోగించు కోవాలన్నారు. ఆపదలో ఉన్న మహిళలకు ఆశ్రయం, వైద్య సదుపాయం, కౌన్సిలింగ్‌లు జరుగుతున్నాయన్నారు.

# గంగమ్మకు శివయ్య 'సారె' సమర్పణ

## శ్రీకాళహస్తిలో పండగ వాతావరణ


సారె తీసుకెళుతున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

**శ్రీకాళహస్తి, డిసెంబర్ 10 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయం తరపున గంగమ్మకు సారెను శాస్త్రోక్తంగా వేదమంత్రోర్చరణల మధ్య సమర్పించారు. శాసనసభ్యుడు స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి, తెలుగుదేశం నాయకులు,ఆలయ ఇఓ టి.బాపిరారు ముఖ్యఅతిధులుగా విచ్చేయగా కన్నుల పండువగా మారింది. ఆలయ ఇఓ టి.బాపిరెడ్డి పర్యవేక్షణలో సారె కన్నుల పండువగా మారింది. గతం కన్నా భిన్నంగా కార్యక్రమాల్ని ఏర్పాటు చేసారు.ఈ ఏడాది శాసనసభ్యుడు బబొజ్జల సుధీర్‌రెడ్డి సూచనలతో ఆలయ ఇఓ టి.బాపిరెడ్డి ప్రత్యేక ఏర్పాట్లను చేపట్టారు. అంతేకాక గత మూడు నెలలుగా దేవస్థానం నిర్వహించే కార్యక్రమాల్లో ప్రత్యేకత ఉండాలని నాయకుల ఆదేశాలతో నిర్వాహకులు డ్రమ్ములను ఏర్పాటు చేసారు.డప్పుల మోతతో పట్టణం దద్దరిల్లింది. సుమారు వంద మందికి పైగా తట్టలను నెత్తి పెట్టుకొని బయలుదేరారు. ఏడు గంగమ్మల జాతర పురస్కరించుకొని గంగమ్మకు ఆలయం తరపున సారెను మంగళవారం రాత్రి అత్యంత వేడుకగా తీసుకెళ్ళి సమర్పించారు. ఆలయంలోని అలంకార మండపంలో గంగమ్మలకు సారె, పూజా ద్రవ్యాలను సిద్ధం చేసి వేదపండితులు, ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. అనంతరం మంగళవాయిద్యాల నడుమ సారె పళ్ళాలను నేతలు, అధికారులు తలపై వుంచుకొని అంగరంగ వైభవంగా ఊరేగింపుగా ఆలయం నుండి పట్టణ పురవీధుల మీదుగా గంగమ్మ ఆలయానికి తీసుకొచ్చారు. గంగమ్మ ఆలయ పూజారులకు సారెను అందించారు. వేదపండితులు, ఆలయ అర్చకులు వేదమంత్రోర్చరణల మధ్య గంగమ్మకు శివయ్య సారెను సమర్పించి విశేష పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఓ టి.బాపిరెడ్డిఆలయాధికారులు డెప్యూటీ ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి టెంపుల్ ఇన్సెపెక్టర్ హరియాదవ్, సుదర్శనం నాయుడు సూపరింటెండెంట్ నాగభూషణం, విజయసారధి, ఎంఎల్ఏతో పాటు బిజెపి నాయకుడు, మాజీ ధర్మకర్తల మండలి చైర్మెన్ కోలా ఆనంద్‌కుమార్, తెలుగుదేశం నాయకులు పట్టణ పార్టీ అధ్యక్షుడు విజయకుమార్‌నాయుడు,మాజీ మార్కెట్ కమిటి చైర్మెన్ రంగినేని చెంచయ్యానాయుడు,కాసరం రమేష్, మాజీ కౌన్సిలర్ సుప్రజ, బిజెపి పట్టణ అధ్యక్షుడు గరికపాటి రమేష్, తదితరులు పాల్గొన్నారు.డివైయస్‌పి నరసింహామూర్తి, సిఐ గోపి సారధ్యంలో చక్కటి బందోబస్తు ఏర్పాటు చేసారు. కాగా పారిశుద్ధ్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారు.

# సర్వశక్తి లింగ పూజలతో పవన్ విజయం

## మర్మయోగి మన సిద్ద గురు

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 10 ప్రభాతవార్త** దేశంలోని సర్వశక్తి లింగాలకు పూజలు చేసిన దరిమిలా డెప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎన్నికల్లో విజయం సాధించారని చెన్నైకు చెందిన విజయనగర సామ్రాజ్యం రాజా వంశీకుడు మర్మయోగి మన సిద్దు గురు మంగళవారం తెలిపారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి సమీపంలోని కన్నప్ప కొండను ఆనుకొని ఉన్న 'ఓం కార ఆశ్రమంలో వెలసిన నిత్యానంద స్వామి 18 వ ఆరాధన కార్యక్రమాలకు ముఖ్యఅతిధిగా హాజరయ్యారు.ఈ సందర్బంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ సర్వశక్తి లింగంను ఆరాధించటంతో సినీనటుడు పవన్ కళ్యాణ్‌కు రాజయోగం లభించిందన్నారు. అయితే కూటమి ప్రభుత్వానికి ప్రతిపక్షం ఇబ్బంది ఉందని జోస్యం చెప్పారు.ఈ సందర్బంగా మఠంలో ప్రత్యేక హోమాలు, అన్నదానం,పూజలు జరిపారు. బ్రహ్మర్షి నాగసేన సారధ్యంలో నిత్యానంద స్వామి సమాధికి పూజలు జరిపారు.ఈ సందర్బంగా హాజరైనమర్మయోగి మన్ సిద్ద గురు మాట్లాడుతూ సినీ నటుడు పవన్ కళ్యాణ్ సర్వశక్తి లింగానికి పూజలు చేశారని గుర్తు చేసారు.ఆ సమయంలో తాను ఆయనకు ఆశీర్వదించినట్లు వివరించారు.ఆంధ్ర రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సమర్థవంతంగా పని చేస్తుందని అయితే డెప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్‌ను ఇబ్బంది పెట్టడానికి ప్రతి పక్షాలు సిద్ధమయ్యాయన్నారు. అనేక రకాలుగా ఇబ్బంది పెట్టడానికి ప్రతిపక్ష నేత పన్నాగాలు పన్నుతున్నారని వాటిని ఎదుర్కొని నిలవటానికి ఆయనకు దైవ బలం బలంగా ఉందన్నారు.నాడు ఆయనకు ఆశీర్వదించినపుడు ఆయనకు ఇచ్చిన మాట ప్రకారం ఆయన పేర సర్వశక్తి లింగంతో పుణ్యక్షేత్రాలను సందర్శిస్తూ అక్కడ పూజలు నిర్వహిస్తున్నట్లు మర్మయోగి సిద్దు వివరించారు.

# చట్టాన్ని ఉల్లంఘిస్తున్న ఏ పోలీస్‌నూ వదిలిపెట్టం

## - వైఎస్సార్సీ లీగల్ సెల్ అధ్యక్షుడు మనోహర్‌రెడ్డి స్పష్టీకరణ




**విజయవాడ, డిసెంబరు 10, ప్రభాత వార్త ప్రతినిధి:** రాష్ట్రంలో అడుగడుగునా యథేచ్ఛగా చట్టాల ఉల్లంఘన జరుగుతుందని వైయస్సార్‌సీపీ లీగల్ సెల్ అధ్యక్షుడు మనోహర్‌రెడ్డి ఆరోపించారు. ఐజీ స్థాయి మొదలు కానిస్టేబుల్ వరకు అదే దారిలో సోషల్ మీడియా యాక్టివిస్ట్‌లపై ద్వేషంతో రగులుతున్నానన్నారు. వైయస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో ఎం.మనోహర్‌రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ సోషల్ మీడియా యాక్టివిస్టుల అరెస్టులపై అడ్డదారుల కూటమి నాయకులు చెప్పినట్టు నడుస్తున్నార బెదిరించి కన్ఫెషన్ స్టేట్‌మెంట్లు రికార్డు చేస్తున్నారు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి పోలీసులు యథేచ్ఛగా చట్ట ఉల్లంఘన చేస్తున్నారని, వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమని, ప్రైవేటు కేసులతో న్యాయస్థానంలో నిలబెడతామని వైయస్సార్‌సీపీ లీగల్‌సెల్ విభాగం అ ధ్యక్షుడు ఎం.మనోహర్‌రెడ్డి వెల్లడించారు. మాన్యువల్ పరిధి పోలీసులు దాటుతున్నారన్నారు.రాష్ట్రంలో పోలీస్ వ్యవస్థ మాన్యువల్ ప్రకారం నడుచుకోకుండా కూటమి నాయకుల ఒత్తిళ్లకు లోబడి పని చేస్తోంది. ఐజీ స్థాయి అధికారి మొదలు కిందిస్థాయి కానిస్టేబుల్ వరకు దాదాపు అందరూ అలాగే పని చేస్తున్నారు. నెల్లూరు జిల్లాలో సివిల్ డ్రెస్‌లో, నెంబర్ ప్లేట్ లేని కారులో వెళ్లిన పోలీసులు, ఒక దళిత కుటుంబానికి చెందిన వ్యక్తి (సోషల్ మీడియా యాక్టివిస్ట్)ని దౌర్జన్యంగా ఎత్తుకెళ్లారు. దీనిపై వైయస్సార్‌సీపీ ఇన్‌ఛార్జ్ జిల్లా ఎస్పీకి ఫోన్ చేసినా పట్టించుకోలేదు. చివరికి కారును వెంబడిస్తే అతడిని రావూరు పోలీస్ స్టేషన్‌కి తీసుకొచ్చారు.బెయిలబుల్ కేసుల్లో 41-ఏ నోటీస్ ఇవ్వాలని, అరెస్ట్ చేయడానికి వెళ్లినప్పుడు పోలీసుల ఐడెంటిటీ ఉండాలని సుప్రీంకోర్టు ఆదేశాలున్నా, ఇవేవీ మన రాష్ట్ర పోలీసులకు పట్టడం లేదు. సివిల్ డ్రెస్‌లు ధరించి నెంబర్ ప్లేట్లు లేని కార్లు, బైకులపై వచ్చి దౌర్జన్యంగా తీసుకెళ్లిపోతున్నారు..దీంతో వచ్చిన వారు పోలీసులో లేక గూండాలో కూడా అర్థం కాని దుస్థితి ఉందన్నారు. వైయస్సార్‌సీపీలో ఉంటే మరిన్ని కేసులు పెడతామని బెదిరించే హక్కు పోలీసులకు ఎవరిచ్చారు?. చంద్రబాబు మొదలుకొని మంత్రి లోకేశ్, స్పీకర్ అయ్యన్నపాత్రుడు వంటి వారు సోషల్ మీడియాలో పెట్టిన పోస్టులపై వివిధ పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదులు చేసి 15 రోజులు గడిచినా, పోలీసులు కేసులు నమోదు చేసిన దాఖలాలు లేవు. పోలీసులు బీఎన్‌యస్ యాక్ట్ ప్రకారం నడుచుకోవడం లేదు.అరెస్ట్ చేసినప్పుడు ఎఫ్ఐఆర్ కాపీలు ఇవ్వడం, బంధువులకు తెలియపర్చడం, కోర్టులో ప్రవేశపెట్టే ముందు రిమాండ్ రిపోర్టు వంటివి ఏవీ ఇవ్వడం లేదు. ఒక్కసారి అరెస్ట్ చేసి జ్యుడీషియల్ కస్టడీకి పంపిన తర్వాత వేర్వేరు తేదీలతో అనేక స్టేషన్లలో కేసులు నమోదు చేస్తున్నారు.జైళ్ల నుంచి పీటీ వారెంట్లతో అర్ధరాత్రి అడ్వకేట్లు లేని సమయంలో బంధువులకు సమాచారం కూడా ఇవ్వకుండా మేజిస్ట్రేట్ ఇంటి దగ్గర హాజరు పరుస్తున్నారు. అక్కడ్నుంచి ఎక్కడికి తీసుకెళ్తున్నారో కూడా చెప్పడం లేదు.ఇటీవల ఒక సోషల్ మీడియా యాక్టివిస్ట్ తన స్టేటస్‌లో పార్టీకి చెందిన వీడియో పెట్టుకుంటే ఆ వ్యక్తిని తీసుకెళ్లి విపరీతంగా లాఠీలతో చావబాదారు.

# రాష్ట్రంలో ధాన్యం కొనేవారు లేక రైతుల పరిస్థితి దైన్యం

## దళారీల గుప్పిట్లో విలవిల లాడుతున్న రైతులు

## - మాజీమంత్రి అంబటి రాంబాబు


అన్నదాతకు అండగా రూపొందించిన పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న అంబటి

**విజయవాడ,డిసెంబరు 10,ప్రభాతవార్త ప్రతి నిధి:** రాష్ట్రంలో ధాన్యం కొనే వారు లేక రైతుల పరిస్థితి దైన్యంగా మారిందని మాజీ మంత్రి అంబటి రాంబాబు ఆరోపించారు. దళారీల గుప్పిట్లో విలవిల లాడుతున్న రైతులు రాష్ట్రంలో గిట్టుబాటు ధరకు రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేయాలని కోరుతూ ఈ నెల 13వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంను విజయవంతం చేయాలని కోరుతూ 'అన్నదాతకు అండగా వైయస్ఆర్ సిప్ది పేరుతో రూపొందించిన పోస్టర్ ను తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో నేతలు ఆవిష్కరించారు. మాజీమంత్రులు అంబటి రాంబాబు, వెల్లంపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్సీ లు లేళ్ళ అప్పిరెడ్డి, రుహుల్లా, మంగళగిరి వైయస్ఆర్ సిపి సమన్వయకర్త వేమారెడ్డి, మాజీ లిడ్ క్యాప్ చైర్మన్ కాకుమాను రాజశేఖర్, రాష్ట్ర ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొర్మి కనకారావు, పార్టీ రాష్ట్ర కార్యదర్శులు నారాయణమూర్తి, నిమ్మకాయల రాజనారాయణ తదితరులు పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం మాజీ మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ. ఈ రాష్ట్రంలోని రైతులకు అండగా నిలిచేందుకు, ధాన్యం కొనుగోళ్ళలో ప్రభుత్వంపై వత్తిడి తెచ్చి, రైతులకు న్యాయం చేసేందుకు ఈ నెల 13న రాష్ట్ర వ్యాప్త కార్యక్రమాలకు వైయస్ఆర్ కాంగ్రెస్ అధినేత వైయస్ జగన్ పిలుపునిచ్చారు. ఈ రోజు రాష్ట్రంలో రైతుల పరిస్థితి అతి దారుణంగా ఉంది. ఈరోజు మంగళగిరి నియోజకవర్గంలోని చిర్రావురు, గుండిమెడ గ్రామాల్లో రాశులుగా పోసిన ధాన్యంను చూసి, రైతులతో మాట్లాడటం జరిగింది. ఈ సందర్భంగా వారి ఆవేదన అర్థమయ్యింది. ఈ ఏడాది అకాల వర్షాలు, వాయుగుండాల వల్ల రైతుల పంట దిగుబడి ఇరవై నుంచి ముప్పై బస్తాలకే పరిమితం అయ్యింది. చివరికి ఆ ధాన్యంకు కూడా గిట్టుబాటు ధర కల్పించలేని దుర్మార్గమైన పరిస్థితిని ఈ రాష్ట్ర ప్రభుత్వం కల్పించింది. మంత్రి మనోహర్ స్పందించడం లేదు పౌరసరఫరాలశాఖ మంత్రి మనోహర్ రైతుల వద్దకు వెళ్ళి ప్రతి గింజా కొంటానంటూ హామీ ఇచ్చారు. రైతులు ఫోన్ లో మెసేజ్ చేస్తే చాలు వెంటనే స్పందించి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. నిజమని నమ్మిన రైతులు ఎన్నిసార్లు ఫోన్ చేసినా, మెసేజ్ చేసినా పట్టించుకున్న వారే లేరు. తక్కువ రేటుకే రైతులు ధాన్యం అమ్ముకుంటున్నారు.

# దీపం పథకంతో ప్రతి ఇంటా కాంతుల పంట

## - 42 రోజుల్లో 80.37లక్షల సిలిండర్లు బుకింగ్ - రు.463.81కోట్లు లబ్దిదారుల ఖాతాల్లో జమ: మంత్రి నాదెండ్ల మనోహర్

**విజయవాడ, డిసెంబర్ 10, ప్రభాత'వార్త' :** రాష్ట్రంలో దీపం పథకం వల్ల ప్రతి ఇంటా కాంతుల పంట వెల్లివిరుస్తోందని రాష్ట్ర పౌరసరఫరాల, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. ప్రతి పేద ఆడబిడ్డకు ఏడాదికి 3 ఉచిత గ్యాస్‌సిలెండర్లు ఇస్తామన్న హామీని కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుందన్నారు. నవంబర్ 1న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దీపం 2 పథకానికి శ్రీకారం చుట్టిన 42 రోజుల్లోనే 59.84లక్షల మంది 80.37 లక్షల సిలెండర్లు బుక్‌చేయగా, 58.30 లక్షల మందికి 62.30 లక్షల సిలెండర్లు డెలివరి చేశామన్నారు. ఇందుకు రు.463.81కోట్లను ఆయా లబ్దిదారుల ఖాతాల్లో జమ చేశామన్నారు. దీపం-2 పథకంతో ప్రతి పేదవాటి ఇంట దీపపు కాంతులు విరాజిల్లుతునా న్నయన్నారు. కుటుంబాల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన దీపం-2 పథకం రాష్ట్రంలో వున్న ఒక కోటి 55 లక్షల మంది గ్యాస్‌కార్డుదారులకు అర్హత వుండేలా పథకాన్ని రూపొందించామన్నారు. దీపం2 పథకానికి రు.2,684 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. మొదటి విడతకు అయ్యే ఖర్చు రు.894 కోట్లు మొత్తాన్ని పెట్రోలియం సంస్థలకు అందించామన్నారు. దీపం2 పథకం కింద అర్హులైన కుటుంబాల వారు తమ మొదటి సిలెండర్ పొందడం కోసం అక్టోబర్ 29 నుండి 2025 మార్చి 31 వరకు బుక్‌చేసుకోవచ్చన్నారు. ఉచితంగా సిలండర్ కావాలనుకున్న వారు ముందుగా సొమ్మును చెల్లిస్తే పట్టణ ప్రాంతాల్లోవారికి బుక్‌చేసిన 24 గంటల్లోపు, గ్రామీణ ప్రాంతాలవారికి 48 గంటల్లో గ్యాస్ డెలివరి చేస్తారని, డెలివరీ అయిన 48 గంటల్లో ఖాతాదారుల ఖాతాల్లో జమచేస్తామన్నారు.

# సేల్‌డీడ్‌ల ఏకపక్ష రద్దు సరికాదు: హైకోర్టు

**విజయవాడ డిసెంబర్ 10 ప్రభాతవార్త ప్రతినిధి:** ముందస్తుగా ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా ఏకపక్షంగా విక్రయ దస్తావేజు లను రద్దు చేయడం సరికాదని హైకోర్టు స్పష్టం చేసింది. సంబంధిత వ్యక్తులకు నోటీసులిచ్చి వారు వాదనలు చెప్పుకొనేందుకు అవకాశం ఇవ్వడం తప్పనిసరని తేల్చిచెప్పింది ఏకపక్షంగా సేల్‌డీడ్‌ను రద్దు చేస్తే ఆస్తి హక్కును కోల్పోయే ప్రమాదం ఉందని పేర్కొంది. రిజిస్ట్రేషన్ నిబంధనల్లో పేర్కొనకపోయినా రూల్స్ లో ఉన్నట్లుగా భావించి నోటిసివ్వాలని పేర్కొంది. సుప్రీంకోర్టు సైతం ఈ విషయంలో స్పష్టత ఇచ్చిందని గుర్తు చేసింది. పిటిషనర్ల సేల్‌డీడ్‌లను రద్దు చేస్తూ రెవెన్యూ అధికారులిచ్చిన ఉత్తర్వులను రద్దు చేసింది ఈ తీర్పు చట్టప్రకారం పిటిషనర్లకు నోటీసులిచ్చి తాజాగా తగిన చర్యలు చేపట్టేందుకు అధికారులకు అడ్డంకి కాదని స్పష్టం చేసింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఆర్.రఘునందన్‌రావు ఇటీవల ఈ తీర్పు ఇచ్చారు. విశాఖ జిల్లా సబ్బవరం మండలం గాలి భీమవరానికి చెందిన జె.బంగారం అనే వ్యక్తి ఇరువాడ అసకపల్లి గ్రామాల్లోని తనభూమిని జి.నాగేశ్వరరావు ఎన్.రమణ షేక్ ఆసిఫ్ పాసాలకు 2013లో విక్రయించారు. సబ్బవరం రిజిస్ట్రార్ కార్యాలయంలో విక్రయ ప్రక్రియ పూర్తి చేసి దస్తావేజులు జారీ చేశారు.

# హోంమంత్రి వంగలపూడి అనితకు హైకోర్టులో ఊరట

**విజయవాడ,డిసెంబరు10,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనితకు హైకోర్టులో ఊరట లభించింది. అనితపై 2018లో నమోదైన చెక్ బౌన్స్ కేసును హైకోర్టు కొట్టి వేస్తూ తీర్పు వెలువరించింది. తన వద్ద తీసుకున్న రూ.70 లక్షల అప్పు చెల్లించేందుకు అనిత ఇచ్చిన చెక్ చెల్లలేదని పిటిషన్ దారుడు వేగి శ్రీనివాసరావు కేసు పెట్టారు. దీనిపై విశాఖపట్నం కోర్టులో విచారణ జరగగా.. అనంతరం ఆ కేసు కాస్త ఏపీ హైకోర్టుకు చేరింది. అయితే తాజాగా హోంమంత్రి అనిత, ఫిర్యాదుదారుడు శ్రీనివాసరావు రాజీ కుదుర్చుకున్నారు. కేసు విచారణలో భాగంగా మంగళవారందృశ్య మాధ్యమం ద్వారా హోంమంత్రి, ఫిర్యాదు దారుడు ధర్మాసనం ఎదుట హాజరయ్యారు. ఈ మేరకు తాము రాజీ కుదుర్చుకున్న విషయాన్ని కోర్టుకు నివేదించారు. వివరాలు నమోదు చేసుకున్న హైకోర్టు కేసును కొట్టివేస్తూ తీర్పు వెలువరించింది. కాగా, తనపై నమోదైన చెక్‌బౌన్స్ కేసు విషయంలో హైకోర్టును హోంమంత్రి వంగలపూడి అనిత ఆశ్రయించారు. ఇరుపక్షాల మధ్య రాజీ కుదిరిందని, ఈ మేరకు తనపై విశాఖ 7వ స్పెషల్ మేజిస్ట్రేట్ కోర్టులో నమోదైన కేసును కొట్టేయాలంటూ హైకోర్టును ఆమె కోరారు. దీనికి సంబంధించిన విచారణ ఈనెల 3న జరిగింది. అయితే ఇరుపక్షాలు ఏ విధంగా రాజీ కుదుర్చుకున్నారో చెప్పకపోవడాన్ని ఆక్షేపించింది హైకోర్టు. అలాగే పిటిషనర్ శ్రీనివాసరావుతో ధర్మాసనం నేరుగా మాట్లాడింది. ఎంత మెత్తానికి రాజీ కుదుర్చుకున్నారని ప్రశ్నించింది. అనితపై తప్పుడు కేసు పెట్టారంటూ కింది కోర్టులో వచ్చిన అభియోగాలపైనా ఆరా తీసింది తాను తప్పుడు కేసు పెట్టలేదని శ్రీనివాసరావు కోర్టుకు చెప్పారు. నగదు కోసం తిరగలేకే రాజీ చేసుకున్నట్లు ఆయన చెప్పుకొచ్చారు. హోంమంత్రి అనిత తరఫు న్యాయవాది సైతం ఇద్దరూ రాజీ కుదుర్చుకున్నట్లు హైకోర్టుకు తెలిపారు.

# అమరావతిలో చేపట్టాల్సిన పనులకు ఆమోదం

## ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

**విజయవాడ డిసెంబర్ 10 ప్రభాతవార్త ప్రతినిధి:** రాజధాని అమరావతిలో చేపట్టాల్సిన పనులకు ఆమోదం తెలుపుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సీఆర్డీఏ ఆమోదించిన 20 సివిల్ పనులకు ఆమోదముద్ర వేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. రాజధాని పరిధిలో చేపట్టనున్న 20 సివిల్ పనులకు రూ.11467 కోట్ల మేరవ్యయం అవుతుందని ప్రభుత్వం పేర్కొంది. ప్రపంచ బ్యాంకు ఆసియా అభివృద్ది బ్యాంకు సంయుక్తంగా ఇవ్వనున్న రుణంతో ఈ పనులు చేపట్టేలా ప్రభుత్వం కార్యాచరణ చేపట్టింది. గెజిటెడ్ , నాన్ గెజిటెడ్ అధికారులు, ఉద్యోగుల నివాసం అపార్ట్‌మెంట్లు, ఐఎఎస్ అధికారులు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ నివాసాల నిర్మాణం పూర్తికి నిధుల విడుదలకు ఆమోదం తెలిపొంది. న్యాయమూర్తులు, మంత్రులు సీనియర్ ఐఎఎస్ అధికారుల బంగ్లాల నిర్మాణం కోసం నిధుల మంజూరుకు ఆమోదముద్ర వేసింది. ప్రభుత్వ కాంప్లెక్స్ నిర్మాణంలో భాగంగా సచివాలయ టవర్లు, అసెంబ్లీ రాజధాని పరిధిలో మౌలిక సదుపాయాల నిర్మాణం కోసం ఈ విధుల్ని వెచ్చించాలని నిర్ణయించింది. అమరావతిలో కొండవీటి వాగు, పాలవాగు వెడల్పు చేయటంతో పాటు శాఖమూరు, నీరుకొండ వద్ద రిజర్వాయర్ నిర్మాణం కోసం సీఆర్డీఏ రూ.1585 కోట్లు వెచ్చించనుంది. హ్యాపీనెస్ట్ ప్రాజెక్టులో భాగంగా 12 టవర్లుతో 1200 అపార్ట్‌మెంట్ నిర్మాణం కోసం రూ.984 కోట్లు కేటాయించింది. రాజధాని పరిధిలో వరద నీటి కాలువలు డ్రెయిన్లు, నీటి సరఫరా నెట్‌వర్క్ సీవరేజీ , యుటిలిటీ డక్టులు, పాదచారుల బాట, సైకిల్ ట్రాక్‌ల ఏర్పాటుకు నిధులు వెచ్చించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది.

# రెరాలో ఒకే రోజు 85 పెండింగ్ దస్త్రాల పరిష్కారం



**విజయవాడ డిసెంబర్ 10 ప్రభాతవార్త ప్రతినిధి:** కొత్త గృహనిర్మాణ ప్రాజెక్టులు, లేఅవుట్ల రిజిస్ట్రేషన్లు సంబంధించి రాష్ట్ర స్థిరాస్తి వ్యాపార ప్రాధికార సంస్థ(ఏపీ రెరా) వద్ద పెండింగ్‌లో 85 దస్త్రాలను ఒక్కరోజులో పరిష్కరించినట్లు పురపాలక పట్టణాభివృద్దిశాఖ మంత్రి నారాయణ తెలిపారు. ఆయన మీడియాకు తన కార్యాలయం నుంచి విడుదల చేసిన ప్రకటనలో రేరా స్థిరాస్థి సమస్యలను వేగవంతంగా పరిష్కరిస్తుందన్నారు.ఈ నెల ఒక్క 9వ తేదినే కీలకమైన డాక్యుమెంట్లు పరిశీలించి పరిష్కరించామన్నారు,.ఇది మంచి పరిణామన్నారు.వెంటనే ఈ దిశలో ముందుకు వెళ్ళాలన్నారు.ఇక నుంచి వారానికి రెండు రోజులపాటు కమిటీ సమావేశమై పెండింగ్‌లో మిగతా 500 దస్త్రాలను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని పురపాలక పట్టణాభివృద్దిశాఖ మంత్రి నారాయణ అధికారులను ఆదేశించారు. కొత్త ప్రాజెక్టుల రిజిస్ట్రేషన్ల కోసం వ్యాపార సంస్థలు రెరాకు చేసే దరఖాస్తుల్లో అసంపూర్తి సమాచారం ఇస్తుండటంపై అధికారులు నోటీసులిస్తున్నారు. అడిగిన సమాచారం తిరిగి రెరాకు సమర్పించడంలో జరుగుతున్న జాప్యం కారణంగా దస్త్రాలు పరిష్కారానికి నోచుకోవడం లేదు. వ్యాపార సంస్థల తరపున ఎక్కువ మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లు దరఖాస్తులు చేస్తున్నారు. అసంపూర్తి వివరాలపై రెరా నుంచి సర్వేయర్తకు వెళ్తున్న సమాచారం వ్యాపార సంస్థల నిర్వాహకులకు చేరడం లేదు. ఈ విషయంలో కొందరు సర్వేయర్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు మంత్రి నారాయణ దృష్టికి వచ్చింది. ఇక నుంచి ప్రాజెక్టు నిర్వాహకుల ఫోన్ నంబర్లు తీసుకొని నేరుగా మాట్లాడాలని అధికారులకు సూచించారు.

# విజయసాయిరెడ్డి నోటికొచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదు: పంచుమర్తి అనురాధ

**విజయవాడ డిసెంబర్ 10 ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాంగ్రెస్‌పార్టీ భూబకాసురులు రాష్ట్రంలో వేల ఎకరాలు కబ్జా చేశారని శాసనమండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ ఆరోపించారు. ప్రభుత్వ భూముల నుంచి దేవాదాయ , అసైన్డ్ భూముల వరకు అన్నీ కొట్టేశారని ఆగ్రహావం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వానికి వచ్చిన వారిలో 68 వేల ఫిర్యాదులు భూకబ్జాలపైనే ఉన్నాయన్నారు. బెదిరింపులతో కాకినాడ పోర్టు భూములను రూ.12 కోట్లకే కొట్టేశారన్నారు. వైకాంగ్రెస్‌పార్టీ హయాంలో మంత్రులు , ఎమ్మెల్యేలు పాలన గాలికొదిలేసి భూముల కబ్జాపైనే దృష్టి పెట్టారు. చిత్తూరు జిల్లాలో పెద్దిరెడ్డి, విథున్‌రెడ్డి వెయ్యి ఎకరాలు కబ్జా చేశారు. మదనపల్లె సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో రికార్డులు తగలబెట్టారు. పల్నాడులో పిన్నెల్లి బ్రదర్స్ రూ.వెయ్యి కోట్ల విలువైన భూములను కొట్టేశారు. అనంతపురం జిల్లాలో కేతిరెడ్డి బ్రదర్స్ సోలార్ భూములను కూడా వదల్లేదు. మహిళామంత్రులు రోజా, ఉష శ్రీచరణ్ కూడా భూకబ్జాలు చేశారు. చంద్రబాబుపై విజయసాయిరెడ్డి నోటికొచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదు అన్నారు.

# పవన్ కళ్యాణ్ పేషీకి బెదిరింపు కాల్స్

## పోలీసుల అదుపులో మల్లిఖార్జునరావు

**విజయవాడ,డిసెంబరు 10,ప్రభాతవార్త ప్రతినిధి** ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్‌ను చంపేస్తామంటూ ఓ ఆగంతకుడు ఆయన పేషీకి ఫోన్ కాల్స్ చేయడంతో పాటు సందేశాలు పంపించడం కలకం సృష్టించిన విషయం తెలిసిందే. బెదిరింపు కాల్స్,సందేశాల గురించి పేషీ లోని సిబ్బంది పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్ళారు. అనంతరం ఈ విషయాన్ని పోలీసు ఉన్నతాధికారులకు వివరించారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు వేగవంతం చేశారు. బెదిరింపు కాల్స్ చేసిన నూక మల్లిఖార్జునరావును అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు సమాచారం. నిందితుడు మద్యం మత్తులో బెదిరింపు కాల్స్ ఏసినట్లు పోలీసులు గుర్తించారు. రహస్య ప్రాంతంలో ఇతనిని విచారిస్తున్నారు. పవన్ కళ్యాణ్ పేషీకి 9505505556 నెంబరు నుండి కాల్ వచ్చినట్లు గుర్తించారు. ఎన్టీఆర్ జిల్లా తిరువూరుకు చెందిన మల్లిఖార్జునరావు పేరుతో ఉందని పోలీసులు తేల్చారు.

# మంగళహారతులతో దుర్గమ్మ ప్రచార రథానికి స్వాగతం

**ఇంద్రకీలాద్రి, డిసెంబర్ 10, ప్రభాత'వార్త' :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం నేతృత్వంలో శ్రీ దుర్గమ్మవారి ప్రచార రథం పలు గ్రామాలకు చేరుకోగా మంగళవారం ఆయా పల్లెలకు చెందిన భక్తులు విశేష ఆదరణ కనబరిచారు. శ్రీ అమ్మవారి రథానికి మంగళ హారతులు సమర్పించారు. శ్రీ అమ్మవారి రథం సాగుతుండగా భక్తులు రథం వెంబడి నడుస్తూ పలు ప్రదర్శనలు నిర్వహించారు. అరకు, సత్తివాడ, నెల్లిమర్ల, రామతీర్ధం తదితర గ్రామాల్లో అమ్మవారి ప్రచారరథం భక్తులకు సమాచారం అందిస్తూ ముందుకు సాగింది. ఈ సందర్భంగా నిర్వహించిన గ్రామోత్సవాల్లో ఆయా గ్రామ ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు. దుర్గమ్మవారి ఆలయంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి రు.1,00,116లను విరాళంగా మంగళవారం విజయవాడకు చెందిన పునుమల్లి శ్రావణి, ఓం ప్రకాష్‌లు అందించారు. దాతలకు దుర్గమ్మవారి దర్శనానంతరం ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటోలు అందించారు. దుర్గమ్మవారిని మంగళవారం జాతీయ జర్నలిస్టులు దర్శించుకున్నారు. జాతీయ జర్నలిస్టు యూనియన్ అధ్యక్షుడు రాస్‌బిహారీ, ప్రధాన కార్యదర్శి మనోజ్ తివారి, ఉపాధ్యక్షులు శివకుమార్,


డిప్యూటి ఇఓ ఎం రత్నరాజుకు బంగారుగాజులందిస్తున్న దాతలు

జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాధ్యక్షుడు ఎండి వివిస్ ఆర్ పున్నంరాజు, ప్రధాన కార్యదర్శి లతో పాటు 18 రాష్ట్రాలకు చెందిన జర్నలిస్టులు దుర్గమ్మ దర్శనానికి వచ్చారు. వారికి దుర్గమ్మవారి దర్శనానంతరం ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటోలు అందించారు.

11-12Pg7exHMNWJQE.qxd:11-12Pg7exHMNWJQE.qxd 01/01/01 10:41 AM Page 1





మున్సిపల్ కార్మికులకు దుస్తులు పంపిణీ చేస్తున్న గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ

## భారత సేవాశ్రమం కార్యక్రమాలు ప్రశంసనీయం

### నిర్వాహకులను అభినందించిన గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ

**హైదరాబాద్ (ముషీరాబాద్), డిసెంబరు 10, ప్రభాతవార్త:** భారతసేవాశ్రమం ఆధ్వర్యంలో పేదల కోసం వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహించటం అభినందనీయమని తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ అన్నారు. మంగళవారం లోయర్‌ట్యాంక్‌బండ్‌లోని భారతసేవాశ్రమంలో నిరు పేదలకు, మున్సిపల్ కార్మికులకు దుప్పట్లు, చీరలు తదితర వస్త్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గవర్నర్ భారతసేవాశ్రమంలోని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భారతసేవాశ్రమం నగర అధ్యక్షులు స్వామి మునీశ్వరానంద, కార్యదర్శి స్వామి వెంకటేశ్వరానంద ఆధ్వర్యంలో దాదాపు వెయ్యి మందికి బట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ నిరుపేదలను ఆదుకునేందుకు స్వచ్ఛంద సంస్థలు కూడా ప్రభుత్వంతో కలసి రావాలని పిలుపునిచ్చారు. సేవా కార్య క్రమాలలో భారతసేవాశ్రమం ఆదర్శంగా తీసుకోవాలని, వారు పాఠ శాలలో విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫామ్స్ వంటివి అందచేయటమే కాకుండా దేశంలో ఎక్కడ విపత్తు వచ్చినా ఆదుకునేందుకు ముందు ఉంటారని అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు, పేదలు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్లను అడ్డం పెట్టుకుని రాజకీయాలు చేయడం సరికాదు

### మంత్రి దామోదర రాజనర్సింహ

**హైదరాబాద్, డిసెంబరు 10, ప్రభాతవార్త:** ఆశా వర్కర్లను అడ్డం పెట్టుకుని రాజకీయాలు చేయడం ప్రతిపక్ష పార్టీ నాయకుల దిగజారుడు తనానికి నిదర్శనమని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అస్తిత్వాన్ని చాటేలా విజయోత్సవాలు జరుగు తుంటే తట్టుకోలేని ప్రతిపక్ష పార్టీ నేతలు ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఆశా వర్కర్లను రెచ్చగొట్టారని విమర్శించారు. ఈ మేరకు మంత్రి దామోదర మంగళవారం గత పదేళ్ల పాలనలో ఆశా వర్కర్ల వేతనాల పెంపుపై ఎన్నిసార్లు నిరసనలు, ధర్నాలు చేసినా పట్టించుకోని వాళ్లు ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తున్నారని, ఇది వారి ద్వంద్వ వైఖరికి నిదర్శనమని పేర్కొన్నారు. 2015లో వేతనాలు పెంచాలని 105 రోజుల పాటు ధర్నా చేసిన ఆశా వర్కర్లను గత ప్రభుత్వం పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. 2018, 2020, 2021, 2023 సంవత్సరాలలో ఆశా వర్కర్లు సమ్మెలు, ధర్నాలు చేశారని గుర్తు చేశారు. అప్పుడు ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించలేని వాళ్లు ఇప్పుడు ఎందుకు మాట్లాడుతున్నారని ప్రశ్నించారు. ఆశా వర్కర్లు సంయమనంతో వ్యవహరించాలని, రాజకీయ ప్రేరేపిత ధర్నా, నిరసనలు తెలిపి వారి ఉచ్చులో పడొద్దని విజ్ఞప్తి చేశారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ప్రభుత్వం ఊరుకోదని హెచ్చరించారు. ఆశా వర్కర్ల నిరసనలో సొమ్మసిల్లి పడిపోయి ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రహీం బీకి మెరుగైన చికిత్స అందించాలని ఉస్మానియా సూపరింటెండెంట్‌ను ఈ సందర్భంగా మంత్రి దామోదర ఆదేశించారు.

## 14న దొడ్డి కొమురయ్య కురమ ఆత్మగౌరవ భవనాన్ని ప్రారంభించనున్న సిఎం

### అధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్ష

**హైదరాబాద్, డిసెంబరు 10, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఈ నెల 14న దొడ్డి కొమురయ్య కురుమ ఆత్మగౌరవ భవనాన్ని ప్రారంభిస్తున్నట్టు బిసి సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. భవన ప్రారంభోత్సవం సందర్భంగా అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. సమీక్షా సమావేశంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఎమ్మెల్సీ ఎగ్గె మల్లేశం, బిసి సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీధర్, హెచ్‌ఎండిఎ కమిషనర్ సర్ఫరాజ్, బిసి సంక్షేమ శాఖ కమిషనర్ బాలమాయదేవి, జిహెచ్ ఎంసి కమిషనర్ ఇలంబర్తి, ఐఅండ్‌పిఆర్ కమిషనర్ హరీష్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు. ప్రారంభో త్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, కురుమ సంఘం భవనానికి విద్యుత్ కనెక్షన్, వాటర్ కనెక్షన్ పూర్తి చేయాలని అధికారులు సమన్వయం చేసుకొని అన్నిఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. ప్రారంభోత్సవం కోసం జనసమీకరణ చేయాలని ఎమ్మెల్సీ ఎగ్గె మల్లేశంకి, కురుమ సంఘం ప్రతి నిధులకు మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. ఈ నెల 14న నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని కోకాపేట్ వద్ద దొడ్డి కొమరయ్య కురమ సంఘ ఆత్మగౌరవ భవనాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించనున్నారు. కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్యతోపాటు హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పాల్గొనున్నారు. దొడ్డి కొమ రయ్య ఆత్మగౌరవ భవన ప్రారంభోత్సవానికి దాదాపు 30వేల మంది సభలో పాల్గొన నున్నారు. ఇందుకు సంబంధించి జన సమీకరణ చేయాలని కురుమ సంఘం ప్రతినిధులకు ఎమ్మెల్సీ ఎగ్గె మల్లేశంకు మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు సభ స్థలపరిశీలన తదితర వాటిని కలెక్టర్, పోలీస్ అధికారులు పరిశీలించాలని ఆదేశించారు.

## ఎక్సైజ్ శాఖలో అదనపు బాధ్యతలు..

# అధికారుల సతమతం

### ఒక్కో అధికారికి రెండు మూడు బాధ్యతలు

**హైదరాబాద్, డిసెంబరు 10, ప్రభాతవార్త :** తెలంగాణ ఎక్సైజ్ శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయకుండా ఉన్న అధికారులతోనే కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. బాధ్యతలు ఉన్న వారికే అదనపు బాధ్యతలు అప్పగిస్తుండటంతో సదరు అధికారులు సతమతమవు తున్నారు. ఒక్కో అధికారికి రెండు మూడు బాధ్యతలను అప్పగిస్తుం డటంతో మిగతా వారు ఖాళీగా ఉండే పరిస్థితి నెలకొందని ఆ శాఖలో కొందరు అంతర్గతంగా చర్చించుకుంటున్నారు. ముఖ్యంగా కొందరు సిఐలు కమిషనర్ కార్యాలయంలో రిపోర్టు చేసినా వారికి ఇప్పటి వరకు పోస్టింగ్ ఇవ్వకపోవడం విశేషం. దీంతో వారికి జీతాలు అందక అవస్తలు పడుతున్నారు. రీ ఆర్గనైజేషన్ ప్రకారం ఎక్సైజ్ శాఖలో కొత్త పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం జీఓ జారీ చేసినప్పటికీ ఇప్పటి వరకు ఆ దిశగా ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులు ఏర్పాట్లు చేయడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

కొత్త పోలీస్ స్టేషన్లను ఏర్పాటు చేస్తే విధులు లేక ఖాళీగా ఉన్న వారికి బాధ్యతలు అప్పగించడంతో పాటు ప్రస్తుతం అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తున్న వారికి కొంతమేర ఉపశమనం కలుగుతుందని ఆ శాఖ అధికారులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. గతంలో తెలంగాణ నుంచి ఏపీకి మద్యం అక్రమంగా తరలించే వారనీ, ప్రస్తుతం ఆ రాష్ట్రంలో ఏర్పడిన కొత్త ప్రభుత్వం మద్యంను తక్కువ ధరకే విక్రయిస్తుండటంతో అక్కడి నుంచి అక్రమంగా తెలంగాణకు తీసుకుని వచ్చి అక్రమంగా విక్రయిస్తున్న సంఘటనలు వెలుగు చూశాయి.

ఏపీ నుంచి తెలంగాణకు అక్రమ మద్యం సరఫరాను అరికట్టాలంటే ఎక్సైజ్ చెక్ పోస్టులు పటిష్టంగా ఉండాలనీ, దీనికి సంబంధించి కొత్త స్టేషన్లను ఏర్పాటు చేసి సిఐలకు బాధ్యతలు అప్పటించాలని ఆ శాఖ ఉద్యోగులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా ఎలాంటి బాధ్యతలు అప్పగించకుండా ఖాళీగా ఉన్న సిఐలకు ఆయా ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లలో విధులు అప్పగించాలన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# వెంకటరెడ్డి రిమాండ్‌లో ఉన్నప్పుడు టీవీలు, ఫ్రిజ్ కొనుగోలుపై హోంమంత్రి అనిత అసహనం

**విజయవాడ డిసెంబర్ 10 ప్రభాతవార్త ప్రతినిధి:** గనుల శాఖ మాజీ డైరెక్టర్ వెంకటరెడ్డి జిల్లా జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న సమయంలో జైలు అధికారులు సకల సౌకర్యాలు కల్పించిన అంశంపై హోంమంత్రి అనిత వంగలపూడి తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ అంశంపై ఆమె విచారణకు చేపట్టి ,బాధ్యులపై తగిన చర్యలు చేపట్టాలని జైళ్ళ శాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు. ఆర్థిక అరాచకాలకు పాల్పడిన నిందితుడు జైలులో ఖైదుగా ఉంటే కొత్త ఫ్రిజ్ టీవీలు ఎందుకు కొన్నారు? ఆ సమయంలో ఏం జరిగింది? నిజం చెప్పండి. ఎవరి ప్రోద్బలంతో ఇదంతా చేశారు? ఎప్పుడూ లేనిది ఆ సమయంలోనే ఎందుకు హడావుడిగా కొని, కారాగారానికి తరలించారు? అని హోం మంత్రి వంగలపూడి అనిత జిల్లా జైలు అధికారులను ఆరా తీసినట్లు కీలక సమాచారం.. అవినీతిపరులకు కొమ్ముకాసి మీ ఉద్యోగానికి ఎసరు తెచ్చుకోవద్దని ఆమె హెచ్చరించారు. విజయవాడలోని జిల్లా జైలును ఆమె ఆకస్మికంగా తనిఖీ నేపథ్యంలో ఖైదీల బ్యాంకర్‌లకు వెళ్లి వారితో మాట్లాడారు. ఆహారం, వసతులు, ఆరోగ్యం గురించి వాకబు చేశారు. అనంతరం జైలు సూపరింటెండెంట్ పాల్, జైలర్లు గణేష్ వేణు, డిప్యూటీ జైలర్ నాయక్‌తో మాట్లాడారు. గనుల శాఖతో అక్రమాలకు సంబంధించి ఏసీబీ అరెస్టు చేసిన ఆ శాఖ మాజీ డైరెక్టర్ వెంకటరెడ్డి ఈ ఏడాది సెప్టెంబరు 27 నుంచి నవంబర్ 16 వరకు రిమాండ్ ఖైదీగా విజయవాడ జైల్లో ఉన్నారు. ఆ సమయంలో టీవీలు, ఫ్రిజ్‌ను కొని జైలులో పెట్టడంపై ఆరోపణలు వెల్లువెత్తాయి. కారాగారంలో ఇన్ని వసతులు కల్పించాల్సిన అవసరం ఏముందని మంత్రి జైలు అధికారులను ప్రశ్నించారు. ఇన్సులిన్, ఇతర మందులు భద్రపర్చుకునేందుకు ఒక ఫ్రిజ్ కావాలని అక్టోబరు 4నజైలు వైద్యులు రాతపూర్వకంగా అడిగారని అయితే తాను దానిపై సంతకం పెట్టలేదని పర్యవేక్షకుడు మంత్రికి వివరణ ఇచ్చినట్లు తెలిసింది. నేను ఆ నెల 7 నుంచి 15 వరకు వ్యక్తిగత పనులపై సెలవులో ఉన్నా. 7 న ఫ్రిజ్ కావాలని మళ్లీ రాసినట్లు చెప్పారు. 10న జైలుకు కొత్త ఫ్రిజ్ వచ్చింది.

దానిని డాక్టర్ గదిలో ఉంచారు. 16 న నేను రౌండ్స్‌లో ఉండగా టీవీ కావాలని వెంకటరెడ్డి అడిగారు. రెండు బ్యారక్‌లలో టీవీలు పనిచేయడం లేదు.

# గడీల తల్లి మనకొద్దు.. గరీబోళ్ల తల్లి కావాలి

### తెలంగాణ తల్లి విగ్రహంపై కవిత విమర్శలు తగదు

### ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



**హైదరాబాద్, డిసెంబరు 10, ప్రభాతవార్త:** గడిల తల్లి మనకొద్దు గరీబోళ్ల తల్లి మాకు కావాలని నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల మనోభావాలను గుర్తించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కృషితో విగ్రహం రూపొందించారని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. సీఎల్పీ మీడియా హాల్‌లో మంగళ వారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ 4 కోట్ల ప్రజల ఆకాం క్షలను సోమవారం నెరవేర్చిన శుభదినం అని అన్నారు. తెలంగాణను ఇచ్చిన సోనియాగాంధీ పుట్టిన రోజును ఘనంగా జరుపుకున్నాం. తెలంగాణ సిద్ధించి పదేళ్లు అయినా ఏ ఒక్కరోజు తెలంగాణ తల్లిని అధికారి కంగా ఎందుకు ప్రకటించలేదని కెటిఆర్‌ను బీర్ల ప్రశ్నించారు. కవిత మహిళల గురించి మాట్లాడు తున్నారు.. మహిళా గవర్నర్‌ను దూషించిన ఘనత మీ నాయకునిదని ఆయన గుర్తు చేశారు. ఆర్టీసి బస్ లో డాన్స్ చేయమన్న మీ అన్న కేటీఆర్ మహిళల గురించి పలుచనచేసి మాట్లాడారని ఆయన అన్నారు. కవులు, మేధావులతో చర్చించి సెక్రెటేరియట్‌లో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించుకున్నామని ఆయన తెలిపారు. తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణకు రావాలని కేసీఆర్‌ను మంత్రి పొన్నం ప్రభాకర్ ఆహ్వానిస్తే రాలేదని ఆయన అన్నారు. అధికారంలోకి వచ్చాక తెలంగాణ తల్లి విగ్రహాన్ని గాంధీభవన్‌కు తరలిస్తామని కేటిఆర్ అంటు న్నందుకు సిగ్గుండాలని ఆయన అన్నారు. పేదోళ్ల తల్లి, కవుల కళాకారులకు ప్రతీక, మేధావుల ఆలోచనల మేరకే తెలంగాణ తల్లి విగ్రహం రూపొందించాం. తెలంగాణ తల్లి విగ్రహం గురించి మాట్లాడితే కెటిఆర్, హరీశ్‌రావు నాలుకను తెలంగాణ ప్రజలు కోస్తారు జాగ్రత్త అని ఆయన హెచ్చరించారు. 2007లో ఆలేరు నియోజకవర్గం బేగంపేటలో తెలంగాణ తల్లి విగ్రహ నమూనా తయారు అయింది. ఆ నమూనాతోనే ఉన్న విగ్రహన్ని ప్రభుత్వం రూపొందిం చిందని ఆయన తెలిపారు. తెలంగాణ తల్లిని చూస్తే చాకలి ఐలమ్మ, ఉద్యమకారులు, పేదోళ్ల గుర్తొస్తారని ఆయన అన్నారు. గడిల తల్లి కాదు గరీబోళ్ల తల్లి కావాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అనుకున్నారు. ఏనాడు తెలంగాణ తల్లి గురించి, సెంటిమెంట్ గుర్తించని మీరు బిఆర్ఎస్ నాయకులు ఇప్పుడు మాట్లాడుతున్నారు. చిల్లర మల్లర రాజకీయాలు చేస్తే ప్రజలు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు.

# చెన్నమనేనికి హైకోర్టు తీర్పు చెంపపెట్టు

### బిఆర్ఎస్ పార్టీ వేములవాడ ప్రజలకు క్షమాపణలు చెప్పాలి: ఆది శ్రీనివాస్

**హైదరాబాద్, డిసెంబరు 10, ప్రభాతవార్త:** చెన్నమనేని రమేష్‌పైన హైకోర్టు ఇచ్చిన తీర్పు కెసి ఆర్‌కు చెంపపెట్టు వంటిదని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. సిఎల్‌పిలో ఆయన మీడి యాతో మాట్లాడుతూ చెన్నమనేని రమేష్ భారతపౌరుడు కాదని తెలిసినా కెసిఆర్ ఆయనకు ఉద్దేశ పూర్వకంగానే టికెట్ ఇచ్చాడని ఆరోపిం చారు. జర్మన్ పాస్‌పోర్ట్‌తో తిరు గుతున్నప్పటికీ కెసిఆర్ ఆయనకు పోటీచేసే అవకాశం ఇచ్చి చట్టసభల్లో భారత పౌరుడిని వేములవాడ నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహించ కుండా కుట్రల చేశారని దుయ్యబట్టారు. చెన్న మనేని రమేష్‌తోపాటు కెసిఆర్‌కు కూడా తగిన శిక్ష పడాలని ఆయన డిమాండ్ చేశారు. వేములవాడ ప్రజలకు కెసిఆర్, బిఆర్ఎస్ పార్టీ క్షమాపణ చెప్పాలని కోరారు. నిజాలు దాచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాడని కోర్టు స్పష్టంగా వ్యాఖ్యానించిందని ఆయన తెలిపారు. కేంద్ర అధికారులను మేనేజ్ చేసి కోర్టు తీర్పు ఆల స్యం చేశారని ఆయన విమర్శించారు. కోర్టు తీర్పు తర్వాత కూడా చెన్నమనేని రమేష్ అబద్ధాలు ఆడుతున్నాడని విమర్శించారు. చెన్నమనేని భారతదేశానికి వస్తే ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాలని ఆయన కోరారు. జర్మనీ పాస్‌పోర్ట్ మీదనే ఆయన 45సార్లు ప్రయాణం చేశారు. అయినా బుకాయిస్తున్నాడు. ఒసిఐ కార్డ్ హోల్డర్ అయిన చెన్నమనేనికి అసలు ఓటువేసే హక్కు కూడా లేదు. చెన్నమనేని రమేష్ జర్మనీ దేశాన్ని కూడా మోసం చేశారు. 15 యేళ్ల న్యాయ పోరా టంలో గెలిచానని ఆయన తెలిపారు. చెన్నమనేని రమేష్‌ను చట్టప్రకారం శిక్షించాలని ఆయన అన్నారు. చెన్నమనేని అప్పీల్‌కు వెళ్తే పైకోర్టులో కూడా న్యాయపోరాటం చేస్తానని అన్నారు.

# హుస్నాబాద్‌ను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతాం

### బొమ్మ వెంకన్న విగ్రహం ఏర్పాటు చేసిన చౌరస్తాకు నాకా చౌరస్తాగా పేరు పెట్టుకుందాం

### రవాణా, బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



**హుస్నాబాద్ రూరల్, డిసెంబరు 10, ప్రభాతవార్త :** హుస్నాబాద్ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మంగళవారం రాత్రి పట్టణంలోని నాగారం రోడ్డులో మాజీ ఎమ్మెల్యే బొమ్మ వెంకటేశ్వర్లు విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఈ ప్రాంత ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసే విషయంలో ఈ ప్రాంత మాజీ ఎమ్మెల్యేలు చాడ వెంకటరెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, వొడితల సతీష్‌కుమార్, పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్‌ల సలహాలు తీసుకుంటామన్నారు. మాజీ ఎమ్మెల్యే బొమ్మ వెంకన్న హయాంలోనే ఈ ప్రాంత అభివృద్ధి మొదలైందని, ఆయనతో మంత్రికి ఉన్న ఆప్యాయతను గురించి వివరించారు. విద్యార్థి నాయకుడిగా ఉన్నప్పుడు ఆయన నుండి ఎన్నో విషయాలు నేర్చుకున్నామన్నారు. గతంలో ఈ ప్రాంతంలో కాంగ్రెస్ ,కమ్యూనిస్టుల మధ్య గడ్డి వేస్తే కాలిపోయో అంత విభేదాలు ఉండేవని బొమ్మ వెంకన్న ,చాడ వెంకటరెడ్డిలు ఇక్కడ సామరస్య వాతావరణం ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. రాజకీయాలు వేరు అభివృద్ధి వేరు అని గత పదేళ్ల కాలంలో ఈ ప్రాంత రైతుల ఆకాంక్ష మేరకు గౌరవెల్లి ప్రాజెక్టును కాంగ్రెస్ హయాంలోనే శంకుస్థాపన చేశామని కాని అది నిర్లక్ష్యానికి గురైందన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిసి మంత్రి అయిన తర్వాత మొదటి బడ్జెట్‌లోనే ప్రాజెక్టు పనుల పూర్తికి 431కోట్లు మంజూరు చేయించినట్లు వివరించారు. ఈ ప్రాజెక్టులోకి త్వరలోనే నీరు వస్తాయని నీటిని భయటకు పంపించేందుకు ఏర్పాటు చేసే డిస్ట్రిబ్యూషన్ కెనాల్ నిర్మాణంలో కొంత మంది రైతులు నష్ట పోవాల్సి వస్తుందని ఆ విషయంలో కాస్త బాద అనిపించినా రైతు లందరూ సహక రించాలన్నారు. అక్క న్నపేట మండలంలోని చౌటపల్లి లో త్వరలోనే ఇండస్ట్రీ యల్ పార్క్ ఏర్పాటు చేయనున్నామని ఇందుకు భూములు ఇస్తూ సహ కరిస్తున్న రైతులకు కృతజ్ఞతలు తెలిపారు. భూములు కోల్పోయిన రైతులకు తగిన న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. బొమ్మ వెంకన్న విగ్రహం ఏర్పాటు చేసిన నాగారం చౌరస్తాలో మరో ముగ్గురు నాయకులైన దేశినిచిన్న మల్లయ్య, లక్ష్మీకాంతరావు, బద్దం ఎల్లారెడ్డిల విగ్రహాలు సైతం ఏర్పాటు చేసి నాకా చౌరస్తాగా నామకరణం చేస్తామన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి బొమ్మ వెంకన్న కుమారుడు, మాజీ హౌజ్‌హెడ్ చైర్మన్ బొమ్మ శ్రీరాంచక్రవర్తి అధ్యక్షత వహించారు. అంతకుముందు మంత్రి పొన్నం మినీస్టేడియంలో మున్సిపల్ ఆధ్వ ర్యంలో సిఎం కప్ 2024 ప్రారం భోత్సవంలో పాల్గొని కబడ్డీ, వాలీబాల్ పోటీలను ప్రారంభించారు.

# డంపింగ్ యార్డ్స్ రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ : మంత్రి నారాయణ

**యడ్లపాడు, డిసెంబర్ 10, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రా ష్ట్రం 2025 అక్టోబర్ 2నాటికి డంపింగ్ యార్డ్స్ రహిత రాష్ట్రంగా నిలిచేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో కృషిచేస్తున్నామన్న రాష్ట్ర పురపాలక



శాఖ మంత్రి వర్యులు పి నారాయణ మంగళవారం స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ చైర్మన్ పట్టాభిరామ్, స్థానిక శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు, గుంటూరు నగరపాలక సంస్థ కమీషనర్ పులి శ్రీనివాసులు, జిందాల్ ఏపి ప్రెసిడెంట్ ఎంవి చారి, అధికారులతో కలిసి మండల పరిధిలోని కొండవీడు రెవెన్యూ కొత్తపాలెం పంచాయితీ పరిధిలోని జిందాల్ వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్‌ని సందర్శించారు. ప్లాంటు పరిశీలన అనంతరం మీడియా ప్రతినిదులతో పురపాలక శాఖ మంత్రివర్యులు మాట్లాడుతూ ప్రజల మీద గత ప్రభుత్వం విధించిన చెత్త పన్ను రద్దుచేసి, చెత్తని సమర్దవంతంగా నిర్వహణ చేయడం ద్వారా శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకున్నట్లు అయ్యిందని, 2014-19మధ్యలో సాలిడ్ వేస్ట్ మేనేజ మెంట్ పై వివిధ రాష్ట్రాలు, దేశాల్లో స్టడీ చేసి ఉత్తమ విధానాలతో అంధ్రప్రదేశ్‌లో పది ప్రాంతాల్లో ప్లాంట్‌లు ఏర్పాటు చేయాలని నిర్ణయం చేయడం జరిగిందని, అందులో భాగంగా గుంటూరు, విశాఖపట్నం జిల్లాల్లో ప్లాంట్ల ఏర్పాటుకు స్థల సేకరణ జరగడం, ప్లాంట్ల నిర్మాణ పనులు వేగంగా చేపటడ్డం జరిగిందని, తదుపరి ప్రభుత్వం మారిన తర్వాత చెత్త మీద పన్నులు విధించడంలో చూపిన శ్రద్ధ చెత్త నిర్వహణపై చూపకపోవడం చెత్త నిర్వహణకు దోహదం చేసే వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్‌ల నిర్మాణం పై దృష్టి సారించక పోవడం వలన రాష్ట్రంలో షుమారు 85లక్షల మెట్రిక్ టన్నుల చెత్త నిల్వలు ఉంచారన్నారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనతి కాలంలోనే గత ప్రభుత్వాలు పోగు చేసిన లెగసి వ్యర్థాలను క్లియర్ చేయడానికి చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ప్రతి రోజు షుమారు 6890 మెట్రిక్ టన్నుల వ్యర్థాలు ఉత్పత్తి జరిగితే అందులో గుంటూరు, విశాఖపట్నం జిందాల్ అధ్వర్యంలో నడుస్తున్న ఫ్లాంట్‌లో 2160 టన్నుల వ్యర్థాలను ట్రీట్మెంట్ చేస్తున్నారన్నారు. ప్లాంటు వలన 50నుండి60 కిలోమీటర్ల పరిధిలోని కార్పోరేషన్లు, మున్సిపాలిటీలు, గ్రామ, నగర పంచాయితీల్లో వ్యర్దాల సమర్ద నిర్వహణకు మార్గం సుగమమైందన్నారు. త్వరలో కాకినాడ, నెల్లూరు, కడప, కర్నూల్, అనంతరపురం దగ్గర వేస్ట్ టు ఎనర్జీ



ప్లాంట్లు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాబోయే 3ఏళ్ల కాలంలో రాష్ట్రంలోని 123 మున్సిపాలిటీల్లో సాలిడ్ లిక్విడ్ వేస్ట్ నిర్వహణ, త్రాగునీరు, రోడ్లు ఏర్పాటుకు ప్రతి పాదనలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి వర్యులు అదేశించారన్నారు. గత ప్రభుత్వ హయాంలో అమృత్-2 ఏఐఐబి నిధుల వినియోగంపై నిర్లక్ష్యం వలన కేంద్ర ప్రభుత్వం నుండి అందే నిధులు సక్రమంగా అందలేదని, త్వరలో వాటిసద్వినియోగంపై దృష్టి పెడతామన్నారు.

# శ్రీ సత్య సాయి జిల్లాలో 13 న వైఎస్సార్సీ ర్యాలీ సక్సెస్‌కు గట్టి ప్రయత్నాలు

**అనంతపురం, డిసెంబర్ 10 ప్రభాతవార్త బ్యూరో** మాజీ మంత్రి, శ్రీ సత్యసాయి జిల్లా వైసీపీ అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ ఒకవైపు మండల, గ్రామ కమిటీలు వేస్తూ మరోవైపు నియోజకవర్గంలో అసమ్మతి వాదులతో పోరాటం చేస్తూ ముందుకు వెళ్తోంది. పెనుకొండ తో పాటు ఇతర నియోజకవర్గాల్లో పర్యటించి పార్టీ కార్యకర్తలను కలుసుకునేందుకు ప్రయత్నాలు ఈనెల 13వ తేదీన శ్రీ సత్య సాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో ఎమ్మెల్యే దిద్దికుంట శ్రీధర్ రెడ్డి ఇంటి వద్ద నుంచి పార్టీ కార్యకర్తలు, నాయకులతో ర్యాలీగా జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్దకు వెళ్లి కలెక్టర్ కు రైతు సమస్యలపై వినతి పత్రం ఇవ్వనున్నారు. పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమంలో హిందూపురం, మడకశిర, కదిరి వైసీపీ సమన్వయకర్తలు పాల్గొనే అవకాశం ధర్మవరం, పుట్టపర్తి, రాప్తాడు నియోజకవర్గ సమన్వయకర్తలు ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొనే అవకాశాలు తక్కువగా ఉన్నాయని తెలియ వచ్చింది. అయితే ఆయా నియోజకవర్గాల నుంచి మండల స్థాయి నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొనే అవకాశం ఉంది. ఇది ఉండగా శ్రీ సత్య సాయి జిల్లాలో పార్టీ బలోపేతానికి ఉషశ్రీ చరణ్ సన్నాహాలు చేస్తోంది అని, అవకాశం దొరికినప్పుడల్లా ఫీల్డ్ కి వెళ్లి కార్యకర్తలకు భరోసా ఇస్తోంది అని అభిప్రాయము కూడా ఉంది.. ఒకానొక సమయంలో పోలీస్ స్టేషన్ కూడా వెళ్లి తమ పార్టీ కార్యకర్తలకు, నాయకులకు జరుగుతున్న అన్యాయంపై ప్రశ్నించిన సంఘటనలు కూడా ఉన్నాయి. పెనుగొండ, హిందూపురం, మడకశిర, పుట్టపర్తి నియోజకవర్గాల్లో పార్టీ జిల్లా అధ్యక్షులు హోదాల్లో ఉషశ్రీ చరణ్ కొద్దిమేర పర్యటించి కార్యకర్తలు కలుసుకున్నట్లు సమాచారం.. ఇంట గెలిచి రచ్చ గెలవాలని సామెత తరహాలో పార్టీ సమన్వయకర్తగా ఉన్న పెనుగొండ నియోజకవర్గం లో పట్టు కోసం ఉషశ్రీ చరణ్ యత్నిస్తోంది. పెనుకొండ నియోజకవర్గంలో మాజీ మంత్రి శంకర్ నారాయణ, పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ మధ్య ఆధిపత్య పోరు నడుస్తోంది. పట్టు కోసం ఇద్దరు నేతల వర్గీయులు ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. ఇటీవల శంకర్ నారాయణ వర్గానికి చెందిన ముగ్గురు నాయకులను వైసీపీ అధిష్టాన వర్గం సస్పెండ్ చేయడం చర్చనీయాంశమైంది. ఈ సంఘటన తర్వాత అక్కడ గ్రూపు రాజకీయాలు చల్లబడ్డాయి. ఇదిలా ఉండగా పార్టీ బలోపేతం కోసం మండల కమిటీలు, గ్రామ కమిటీలు వేసేందుకు ఉషశ్రీ చరణ్ ప్రయత్నాలు మొదలుపెట్టింది. నేరుగా కొన్ని మండలాలకి వెళ్లి నాయకులతో చర్చించి కమిటీలు వేస్తోంది.. శ్రీ సత్య సాయి జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో ఉషశ్రీ చరణ్ తిరిగి పార్టీ నాయకులతో కలిసి పనిచేయాలని ఆలోచనలో ఉంది. శ్రీ సత్యసాయి జిల్లాలో పుట్టపర్తి, కదిరి, హిందూపురం, ధర్మవరం, మడకశిర, పెనుకొండ, రాప్తాడు నియోజక వర్గాలు ఉన్నాయి.. ఆయా నియోజకవర్గాల సమన్వయకర్తలు , పార్టీ జిల్లా అధ్యక్షురాలు కలిసి ఏ మేరకు కార్యక్రమాలు నిర్వహిస్తారన్నది వేచి చూడాలి.. ఇప్పటికీ ఎమ్మెల్యేలుగా ఫీలయ్యే వాళ్ళు కొందరు నియోజకవర్గంలో ఉన్నారు.

ఎన్నికల్లో ఓడిన కొందరికి బలుపు తగ్గలేదని , అందుకే నియోజకవర్గాల్లో పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారని విమర్శలు ఉన్నాయి. డిసెంబరు, జనవరి నెలలో మూడు ఆందోళన కార్యక్రమాలు నిర్వహించేందుకు వైసీపీ అధిష్టాన వర్గం ప్రణాళిక రూపొందించింది.

# హస్తం గుర్తుతో ఉన్న తెలంగాణ తల్లి మాకొద్దు

### తెలంగాణ భవన్‌లో పంచామృత అభిషేకం చేసిన కవిత



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 10:** వేలాది ఉద్యమకారులు నాడు తెలంగాణ తల్లి విగ్రహాన్ని పెట్టుకున్నారని ఎంఎల్‌సి కవిత తెలిపారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎందుకు అంగీకరించడం లేదని ప్రశ్నిం చారు. తెలంగాణ భవన్‌లో తెలంగాణ తల్లికి పాలా భిషేకం, పంచామృత అభి షేకం చేశారు. అనంతరం నిరసన దీక్షలో కవిత, బిఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కవిత మీడియాతో మాట్లాడారు. తెలంగాణ తల్లి విగ్రహ మార్పుపై బిఆర్ఎస్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్న విషయం తెలిసిందే. బతుకమ్మ పండుగను విగ్రహంలో ఎందుకు చేర్చలేదని అడిగారు. తొమ్మిది మంది కళాకారులను సన్మనిస్తామన్నారని, కళాకారుల జాబితాలో మహిళలు ఎక్కడ? అని నిలదీశారు. కళాకారులు విమలక్క, మల్లు స్వారాజ్యం, సంధ్యలాంటి వారు కనిపించడంలేదా? అని విమర్శలు గుప్పించారు. తెలంగాణ పేద ప్రజలు ఎప్పటికీ అలాగే ఉండాలా? అని ధ్వజమెత్తారు. మహిళలకు ఇస్తామన్న రూ.2500 హామీ ఏమైందని, స్ఫూర్తి నింపే తెలంగాణ తల్లి విగ్రహం కాదని కాంగ్రెస్ తల్లిని పెట్టుకున్నారని, ఉద్యమ కాలం నాటి ప్రతీకలను అవమానించే యత్నమని, సచివాలయంలో పెట్టిన కాంగ్రెస్ తల్లిని తిరస్కరిస్తున్నామన్నారు. ఉద్యమకారులకు సాయం చేయాలే కానీ అవమానించవద్దని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని మాత్రమే పెట్టుకోవాలని ప్రభుత్వం గెజిట్ ఇచ్చింది. ప్రజల అభిప్రాయాలను గౌరవించాలి. ఉద్యమకాలం నాటి తెలంగాణ తల్లి విగ్రహాన్ని ప్రజలు కోరుకున్నారని, ప్రభుత్వ ప్రజలను భయపెట్టడం సరికాదని పేర్కొన్నారు. ఈ కార్య్రమంలో ఎంఎల్‌సి కవిత, బిఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.



ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తుదారుల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తున్న డా.చిన్నారెడ్డి, దివ్య.

## ప్రజావాణికి అందిన దరఖాస్తులు 424

**హైదరాబాద్ (బేగంపేట) డిసెంబరు 10, ప్రభాతవార్త:** మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో మంగళవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 424 దరఖాస్తులు అందాయి. వీటిలో పంచాయతీరాజ్, గ్రామీణా భివృద్ధి శాఖకు సంబంధించి 108 దరఖాస్తులు, మైనార్టీ సంక్షేమశాఖకు సంబంధించి 100, రెవెన్యూ సమస్యలకు సంబంధించి 65, విద్యుత్‌శాఖకు సంబంధించి 57, పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ సంబంధించి 13, ప్రవాసీ ప్రజావాణికి సంబంధించి 5, ఇతర శాఖలకు సంబంధించి 76 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డా.చిన్నారెడ్డి, ప్రజాపాలన ప్రత్యేక అధికారి దివ్య ఈ కార్యక్రమంలో పాల్గొని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్‌కు వచ్చిన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.




## టిపిఎల్ ఛాంపియన్‌గా హైదరాబాద్

**ఢిల్లీ:** టెన్నిస్ ప్రీమియర్ లీగ్ (టీపీఎల్)-2024 టోర్నీలో హైదరాబాద్ స్ట్రయికర్స్ జట్టు చాంపియన్‌గా నిలిచింది. యశ్ ముంబై ఈగల్స్ జట్టుతో జరిగిన ఫైనల్స్‌లో హైదరాబాద్ స్ట్రయికర్స్ 51-44 పాయింట్లతో గెలిచి మూడోసారి టెన్నిస్ ప్రీమియర్ లీగ్ టైటిల్‌ను సొంతం చేసుకుంది. హరీట్ డార్ట్, బెంజమిన్ లాక్, ఒలింపియన్ విష్ణువర్ధన్లతో కూడిన హైదరాబాద్ స్ట్రయికర్స్ జట్టుకు గ్రాస్‌కోర్టు జాతీయ మాజీ చాంపియన్ సురేశ్ కృష్ణ కోచ్‌గా వ్యవహరించాడు. తొలి మ్యాచ్‌లో జరిగిన మహిళల సింగిల్స్‌లో హరీట్ డార్ట్ 14-11తో జెనెప్ సోన్‌మెజ్‌పై గెలిచి హైదరాబాదుకు శుభా రంభం అందించింది. రెండో మ్యాచ్‌గా జరిగిన పురుషుల సింగిల్స్‌లో ముంబైకు చెందిన కరణ్ సింగ్ 14-11తో బెంజమిన్ లాక్‌పై గెలిచాడు. అలాగే మూడో మ్యాచ్‌గా జరిగిన మిక్స్డ్ డబుల్స్‌లో విష్ణువర్ధన్-హరీట్ డార్ట్ ద్వయం 16-9తో జెనెప్ సోన్మెజ్-జీవన్ నెడుంజెళియన్ జోడీని ఓడించింది. ముంబైకు చెందిన జీవన్ నెడుంజెళియన్-కరణ్, హైదరాబాద్‌కు చెందిన విష్ణువర్ధన్-బెంజమిన్ లాక్‌జోడీల మధ్య నాలుగో మ్యాచ్ జరిగిన పురుషుల డబుల్స్ పోరు 10-10తో టైగా ముగియడంతో హైదరాబాద్ స్ట్రయికర్స్ జట్టుకు టైటిల్ ఖరారైంది.



### మహిళల ఆసియా కప్ హాకీ టోర్నీలో..

## భారత్ రెండో గెలుపు

### మలేసియా 5 గోల్స్ తేడాతో ఓటమి

**ఢిల్లీ:** జూనియర్ మహిళల ఆసియా కప్ హాకీ టోర్నమెంట్‌లో డిఫెండింగ్ చాంపియన్ భారత జట్టు వరుసగా రెండో విజయం నమోదు చేసింది. మస్కట్‌లో మలేసియా జట్టుతో జరిగిన గ్రూప్ ఎ రెండో లీగ్ మ్యాచ్‌లో జ్యోతి సింగ్ నేతృత్వంలోని భారత జట్టు 5-0 గోల్స్ తేడాతో ఘనవిజయం సాధించింది. భారత్ తరఫున ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ దీపిక మూడు గోల్స్‌తో హ్యాట్రిక్ నమోదు చేసింది. ఆమె 37వ నిముషం, 39వ నిముషం, 48వ నిముషాల్లో గోల్స్ చేసింది. వైష్ణవి ఫాల్కే 32వ నిమిషంలో, కనిక సివాచ్ 38వ నిమిషంలో ఒక్కో గోల్ అందించారు. మ్యాచ్ మొత్తంలో భారత జట్టుకు ఎనిమిది పెనాల్టీ కార్నర్లు, రెండు పెనాల్టీ స్ట్రోక్‌లు లభించాయి. ఇందులో మూడు పెనాల్టీ కార్నర్లను, ఒక పెనాల్టీ స్ట్రోక్‌ను భారత జట్టు గోల్స్గా మలిచింది. మిగతా ఐదు పెనాల్టీ కార్నర్లను, మరో పెనాల్టీ స్ట్రోక్‌ను భారత్ లక్ష్యానికి చేర్చి ఉంటే విజయం తేడా మరింత భారీగా ఉండేది. కాగా మరో మ్యాచ్‌లో దక్షి ణ కొరియా 7-2 గోల్స్ తేడాతో చైనీస్ తైపీ జట్టును ఓడించింది. ఐదు జట్లున్న గ్రూప్ ఎలో రెండేసి విజయాలు సాధించిన భారత్, చైనా జట్ల ఖాతాలో ఆరు పాయింట్ల చొప్పున ఉన్నాయి. అయితే చైనా చేసిన గోల్స్ 27 కంటే భారత్ చేసిన గోల్స్ 17 తక్కువగా ఉండటంతో చైనా టాప్ ర్యాంక్‌లోను, భారత్ రెండో ర్యాంక్‌లోను ఉన్నాయి. బుధవారం జరిగే మూడో లీగ్ మ్యాచ్‌లో చైనాతో భారత్ తలపడుతుంది.

## తెలుగు టైటాన్స్‌కు ఘోర అవమానం

### 21 పాయింట్ల తేడాతో హరియానా ఘన విజయం

**ఢిల్లీ:** ప్రొకబడ్డీ లీగ్ (పీకేఎల్)లో తెలుగు టైటాన్స్ జోరుకు హరియాణా స్టీలర్స్ చెక్ పెట్టింది. పుణెలో జరిగిన ఈ ప్రొకబడ్డీ లీగ్ మ్యాచ్‌లో హరియాణా ఏకంగా 21 పాయింట్ల తేడాతో టైటాన్స్‌ను ఓడించింది. స్టీలర్స్ 46-25 స్కోరుతో తెలుగు టైటాన్స్ జట్టును చిత్తు చేసింది. రెయిడర్ వినయ్ (7) ఆరంభం నుంచే క్రమం తప్పకుండా పాయింట్లు తెచిప్పెట్టడంతో హరియాణా ఆధిక్యంలోకి వెళ్లింది. తర్వాత మరో రెయిడర్ శివమ్ పతారే (12) కూతలో పాయింట్ల వేగం పెంచడంతో స్కోరు అమాంతం పెరిగిపోయింది. మిగతా వారిలో ఆల్రౌండర్ మొహమ్మద్ రెజా (5), డిఫెండర్లు రాహుల్ (4),సంజయ్ (3) రాణించడంతో స్టీలర్స్ ఎదురులేని విజయం సాధించింది. టైటాన్స్ తరఫున స్టార్ రెయిడర్ ఆశిష్ నర్వాల్ (13) అదరగొట్టాడు. 14 సార్లు కూతకెళ్లిన ఆశిష్ రెయిడింగ్లో 11 పాయింట్లు చేశాడు. ప్రత్యర్థి రెయిడర్లు నిలువరించి రెండు టాకిల్ పాయింట్లు సాధించాడు. కెప్టెన్ విజయ్ మాలిక్ 5, డిఫెండర్ అంకిత్ 2 పాయింట్లు చేశారు. కాగా మొత్తం 12 జట్లు పోటీపడుతున్న ప్రొ కబడ్డీ లీగ్‌లో ఇప్పటి వరకు 18 మ్యాచ్‌లు ఆడి హరియాణా 14 మ్యాచ్‌ల్లో గెలిచింది. కేవలం 4 మ్యాచ్‌ల్లో ఓడిపోయింది. దీంతో 72 పాయింట్లతో టాప్ ర్యాంక్‌లో కొనసాగుతోంది. కాగా తెలుగు టైటాన్స్ జట్టు 18 మ్యాచ్‌లు ఆడగా, వాటిలో 10 విజయాలు, 8 పరాజయాలతో 54 పాయింట్లు సాధించి ఆరో స్థానంలో నిలిచింది. అనంతరం జరిగిన రెండో మ్యాచ్‌లో దబంగ్ ఢిల్లీ 30-26 స్కోరుతో పుణేరి పల్టన్‌పై గెలుపొందింది. దబంగ్ జట్టును



కెప్టెన్ అశు మలిక్ (13) ముందుండి నడిపించాడు. 19 సార్లు రెయిడింగ్‌కు వెళ్లి 13 పాయింట్లు తెచ్చి పెట్టాడు. కాగా జట్టులోని నవీన్ కుమార్ (4), యోగేశ్ (3), ఆశిష్ (2) స్కోరు చేశారు. పుణేరి జట్టులో అత్యధికంగా రెయిడర్ మోహిత్ గోయత్ 7 పాయింట్లు చేశాడు. మిగతా వారిలో పంకజ్ మోహితె(5), ఆకాశ్ షిండే (4), అమన్ (3) రాణించారు. దబంగ్ ఢిల్లీ 17 మ్యాచ్‌లు ఆడి 8 విజయాలు, 5 పరాజయాలు, 4 టైలతో కలిపి మొత్తం 56 పాయింట్లతో నాలుగో స్థానంలో ఉంది. పుణేరి పల్టన్ 18 మ్యాచ్‌లు పూర్తి చేసుకుని, అందులో 7 మ్యాచ్‌ల్లో నెగ్గి, 8 మ్యాచ్‌ల్లో ఓడింది. మరో 3 మ్యాచ్‌లను టైగా ముగించి 49 పాయింట్లతో ఏడో ర్యాంక్‌లో ఉంది.



## అత్యంత దీన స్థితిలో టీమిండియా

### భారత్ బ్యాట్స్‌మన్ల ఫెయిల్యూర్

### దెబ్బతిన్న జట్టు ప్రదర్శన

### ఏడు టెస్టుల్లో 50 ఓవర్ల లోపే ఆలౌట్

**ఢిల్లీ:** ఈ ఏడాది టీమిండియా అత్యంత దయనీయ పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతోంది. 2024లో భారత జట్టు ఏకంగా 7 టెస్టు మ్యాచ్‌ల్లో 50 ఓవర్లు కూడా నిలబడలేక కుప్పకూలి ఘోర వైఫల్యాలను మూటగట్టుకుంది. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ 2024-25లో భారత బ్యాట్స్‌మెన్‌ల ప్రదర్శన ప్రత్యేకంగా ఏమీ లేకుండా పోయింది. అడిలైడ్ టెస్టులో కూడా టీమిండియా ఓటమికి అతి పెద్ద కారణం పేలవ బ్యాటింగ్. ఈ ఏడాది టెస్టుల్లో భారత బ్యాట్స్‌మెన్‌లు ఎక్కువ సమయం క్రీజులో ఉండలేక పోతున్నారు. దీని కారణంగా జట్టు ప్రదర్శన కూడా దెబ్బతింది. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ రెండో మ్యాచ్ టీమిండియాకు ఘోరంగా మారింది. ఈ మ్యాచ్‌లో టీమిండియా 10 వికెట్ల తేడాతో ఓటమి చవిచూడాల్సి వచ్చింది. రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ టీమిండియా బ్యాటింగ్ ఓటమికి ప్రధాన కారణం. అడిలైడ్ టెస్టులో భారత్ జట్టు రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ 200 పరుగుల మార్కును అందుకోలేకపోయింది. ఏ బ్యాట్స్‌మెన్ కూడా ఎక్కువ సమయం క్రీజులో గడపలేకపోవడం ఆశ్చర్యకరమైన విషయమైంది. మొత్తంగా పరుగులు చేయడంలో, ఆస్ట్రేలియా బౌలర్లను ఎదుర్కోవడంలో కూడా భారత బ్యాట్స్‌మెన్స్ విఫలమయ్యారు.

అడిలైడ్ టెస్టులో టీమిండియా బ్యాటింగ్ ఎంత దారుణంగా ఉందో రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ కలిపి మొత్తం టీమ్ 100 ఓవర్లు కూడా ఆడలేకపోయిందనే వాస్తవాన్ని బట్టి అంచనా వేయవచ్చు. ఈ మ్యాచ్‌లో తొలి ఇన్నింగ్స్‌లో టీమిండియా కేవలం 44.1 ఓవర్లలోనే కుప్పకూలింది. అదే సమయంలో రెండో ఇన్నింగ్స్‌లో కేవలం 36.5 ఓవర్లకే పరిమితమైంది. అయితే ఇది తొలిసారి కాదు. ఈ ఏడాది టెస్టుల్లో 7 సార్లు భారత జట్టు 50 ఓవర్లలోపే ఆలౌట్ కావడం విశేషం. దీంతో టెస్టుల్లో అత్యంత అవసరమైన సహనాన్ని, ఓపికను భారత బ్యాట్స్‌మెన్‌లు టెస్టుల్లో ప్రదర్శించలేకపోతున్నారని స్పష్టమవుతోంది. విదేశాల్లోనే కాకుండా స్వదేశంలో కూడా భారత జట్టు 50 ఓవర్లలోపే చాలాసార్లు ఆలౌట్ అయింది. ఈ ఏడాది ప్రారంభంలో దక్షిణాఫ్రికాతో జరిగిన కేప్ టౌన్ టెస్టులో కేవలం 34.5 ఓవర్లు మాత్రమే ఆడగలిగింది. ఆ తర్వాత, ఇటీవల న్యూజిలాండ్‌తో జరిగిన స్వదేశంలో జరిగిన సిరీస్‌లో టీమిండియాకు ఇలాంటి పరిస్థితి ఎదురైంది. పూణె టెస్టులో 45.3 ఓవర్లు ఆడి ఆలౌట్ అయింది. ఇది కాకుండా ముంబై టెస్టులో కేవలం 29.1 ఓవర్లకే పరిమితం కాగా, బెంగళూరు టెస్టులో ఒక ఇన్నింగ్స్‌లో భారత బ్యాట్స్‌మెన్ 31.2 ఓవర్లు మాత్రమే ఆడగలిగింది. ఇక బోర్డర్‌గవాస్కర్ ట్రోఫీ 2024-25లో టీమిండియా ఇప్పటివరకు కేవలం 2 మ్యాచ్‌లు మాత్రమే ఆడింది. అయితే, ఈ కాలంలో భారత జట్టు 3 ఇన్నింగ్స్‌ల్లో 50 ఓవర్లలోపే ఆలౌట్ అయింది. అడిలైడ్ టెస్టుకు ముందు పెర్త్‌లో కూడా టీమిండియాకు ఇదే పరిస్థితి కనిపించింది. పెర్త్ టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో కూడా టీమిండియా 49.4 ఓవర్లకే పరిమితమైంది. అయినప్పటికీ భారత జట్టు రెండవ ఇన్నింగ్స్‌లో పునరాగమనం చేసింది. దీంతో ఈ మ్యాచ్‌ను గెలుచుకుంది. అసలు టెస్టుల్లో ఎందుకు భారత్ జట్టు వైఫల్యం చెందుతుందనేదానిపై భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు వర్గాల్లో ప్రస్తుతం చర్చనీయాంశమైంది.



## వన్డేలో వెస్టిండీస్ విక్టరీ

### చిత్తుగా ఓడిన బంగ్లాదేశ్

**ఢిల్లీ:** వెస్టిండీస్ 6 సంవత్సరాల నిరీక్షణకు తెరదించి బంగ్లాదేశ్‌పై తొలి విజయాన్ని సాధించి కమ్ బ్యాక్ ఇచ్చింది. రూథర్‌ఫోర్డ్ 113 పరుగులతో అద్భుత ఇన్నింగ్స్ ఆడగా, కెప్టెన్ షై హోప్ 86 పరుగులతో జట్టును నడిపించాడు. బంగ్లాదేశ్ కెప్టెన్ మెహిదీ హసన్ 74 పరుగులు చేసినప్పటికీ, జట్టు 11 వరుస ఓటముల పరంపరను నిలిపే క్రమంలో వెస్టిండీస్ విజయం సాధించింది. టాస్ గెలిచిన బంగ్లాదేశ్ కెప్టెన్ మెహిదీ హసన్ మిరాజ్ బ్యాటింగ్ ఎంచుకున్నప్పటికీ జట్టు శుభారంభం పొందలేకపోయింది. సౌమ్య సర్కార్ 19 పరుగుల వద్ద అల్జారీ జోసెఫ్ బౌలింగ్‌లో ఔట్ అయ్యాడు. లిటన్ దాస్ రొమారియో షెపర్డ్ బౌలింగ్‌లో కేవలం 2 పరుగులకే ఔటయ్యాడు. ఓపెనర్ తాంజిద్ హసన్ 46 బంతుల్లో అర్ధశతకం పూర్తి చేశాడు, కానీ సెంచరీకి చేరుకోలేక 60 పరుగుల వద్ద జోసెఫ్ బౌలింగ్‌లో వికెట్ కోల్పోయాడు. అనంతరం మెహిదీ 101 బంతుల్లో 74 పరుగులు చేయగా, చివరి ఓవర్లలో మహ్మదుల్లా అజేయంగా 50 పరుగులు చేసి జట్టుకు మంచి స్కోరు అందించాడు. జాకర్ అలీ కూడా 40 బంతుల్లో 48 పరుగులు చేసి సపోర్ట్ ఇచ్చాడు. జట్టుకు నిర్దేశించిన లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో వెస్టిండీస్ ఆరంభంలోనే బ్రెండన్ కింగ్ (9), ఎవిన్ లూయిస్ (16) వికెట్లను కోల్పోయింది. అయితే కెప్టెన్ షై హోప్ (86) తన పట్టును నిలబెట్టుకుని రూథర్‌ఫోర్డ్‌తో కలిసి భాగస్వామ్యాన్ని చక్కగా కొనసాగించాడు. రూథర్‌ఫోర్డ్ తన అద్భుతమైన ప్రదర్శనతో 80 బంతుల్లో 113 పరుగులు చేశాడు. ఈ ఇన్నింగ్స్‌లో అతను 7 ఫోర్లు, 8 సిక్సర్లు బాదాడు. హోప్, జస్టిన్ గ్రీవ్స్ (41 నాటౌట్) మధ్య జరిగిన భాగస్వామ్యం వెస్టిండీస్‌ను విజయతీరాలకు చేర్చింది. షై హోప్ తన ఆత్మవిశ్వాసంతో జట్టును ముందుకు నడిపాడు, అలాగే గ్రీవ్స్ అవసరమైన వేగాన్ని జోడించాడు.

# వాణిజ్యం

## పర్సనల్ లోన్ రీ-ఫైనాన్స్‌తో ప్రయోజనాలు!

**ముంబై, డిసెంబరు 10:** పర్సనల్ లోన్ రీఫైనాన్సింగ్ అంటే ఇప్పటికే ఉన్న లోన్ స్థానంలో కొత్త లోన్ ఇవ్వడం. కొత్త రుణం సాధారణంగా కొత్త నిబంధనలు, షరతులతో వేరే బ్యాంకు లేదా సంస్థ నుండి తీసుకోబడుతుంది. కొత్త రుణం నుండి పాత రుణం చెల్లించబడుతుంది. మీరు కొత్త నిబంధనలతో రీఫైనాన్స్ చేసిన రుణాన్ని చెల్లించడం ప్రారంభిస్తారు. సాధారణంగా రుణగ్రహీతలు మెరుగైన వడ్డీ రేటును పొందడానికి, తిరిగి చెల్లించే వ్యవధిలో మార్పు లేదా ఆర్థిక భారాన్ని మెరుగైన మార్గంలో నిర్వహించడానికి ఈ ఎంపికను ఎంచుకుంటారు. రీఫైనాన్సింగ్ ఎలా పని చేస్తుంది? రీఫైనాన్సింగ్ అనేది మీ ఫైనాన్స్‌ను ఆప్టిమైజ్ చేయడానికి కఠినమైన పరిశీలన ఉంటుంది. పరిస్థితులు, ఖర్చులు మొదలైన వాటిపై ప్రత్యేక శ్రద్ధ అవసరం. మీప్రస్తుత రుణాన్ని అంచనా వేయండి. రీఫైనాన్సింగ్ ఆప్షన్లను సెర్చ్‌చేయండి. అలాగే నిర్ణయం తీసుకునే ముందు పొదుపులను లెక్కించండి. సరైన వ్యూహంతో రీఫైనాన్సింగ్ మీకు ఆర్థిక సౌకర్యాన్ని సాధించడంలో సహాయపడుతుంది. ఏదైనా నిర్ణయం తీసుకునే ముందు మీ ఆర్థిక సలహాదారులను సంప్రదించడం మర్చిపోవద్దు. రీఫైనాన్సింగ్ ఆప్షన్ బ్యాంకుల వడ్డీ రేట్లను సరిపోల్చండి. రేట్లు లేదా ప్రాసెసింగ్ ఫీజులను తగ్గించే ప్రమోషనల్ ఆఫర్‌ల కోసం చూడండి. కొత్త రుణదాతను ఎంచుకున్న తర్వాత, రీఫైనాన్సింగ్ కోసం మీ దరఖాస్తును సమర్పించండి. ఇందులో సాధారణంగా మీరు మీ ప్రస్తుత లోన్ వివరాలు, ఆదాయ పత్రాలు, క్రెడిట్ చరిత్ర, గుర్తింపు మొదలైన వాటి గురించి సమాచారాన్ని అందించాలి. దరఖాస్తు ఆమోదించబడినట్లయితే, కొత్త రుణదాత మీ ప్రస్తుత రుణాన్ని నేరుగా చెల్లిస్తారు లేదా పాత రుణాన్ని సెటిల్ చేయడానికి నిధులను అందిస్తారు. దీని తర్వాత ప్రస్తుత నిబంధనల ప్రకారం కొత్త రుణాన్ని చెల్లించడం ప్రారంభించండి. మీ పాత రుణ ఖాతా క్లోజ్ చేసినట్లు నిర్ధారించుకోండి. మీ మునుపటి బ్యాంకు రుణం పూర్తిగా చెల్లించినట్లయితే ఎన్‌ఓసీ సర్టిఫికేట్ తీసుకోవడం మర్చిపోవద్దు. అన్ని బకాయిలు చెల్లించినట్లు ఈ రుణదాతలు కొత్త లోన్‌లపై ప్రాసెసింగ్ రుసుములను వసూలు చేయవచ్చు. మీప్రస్తుత లోన్ ప్రీపేమెంట్ పెనాల్టీకి సదుపాయాన్ని కలిగి ఉండవచ్చు. రీఫైనాన్సింగ్ నుండిపొదుపు ఈ ఖర్చులను అధిగమించలేదని నిర్ధారించుకోండి. రీఫైనాన్సింగ్ కోసం దరఖాస్తు చేసిన తర్వాత మీక్రెడిట్ నివేదికను చాలా పరిశీలిస్తుంది బ్యాంకు. ఈ అవసరాలను తీర్చడానికి మీక్రెడిట్ స్కోర్ తగినంత ఎక్కువగా ఉందని ముందుగానే నిర్ధారించుకోండి. ఎందుకంటే క్రెడిట్ స్కోర్ తక్కువఉండి ముందస్తుగా దరఖాస్తు చేసుకుంటే రిజెక్ట్ అయిన తర్వాత మీ క్రెడిట్ స్కోర్‌పై ప్రభావం చూపే అవకాశం ఉంది.




## 32 యేళ్లుగా చలామణిలో అతిపెద్ద నోటు

**న్యూఢిల్లీ, డిసెంబరు 10:** ప్రస్తుతం భారతదేశంలో రూ.500 నోటు అతిపెద్ద నోటు. అయితే దేశంలో రూ.10,000 నోటు చెలామణిలో ఉన్న సమయముండి. అది కూడా స్వాతంత్ర్యానికి ముందు. 1938 సంవత్సరంలో రూ.10,000 నోటును విడుదల చేశారు. ఈ నోటు భారతదేశ చరిత్రలోనే అతిపెద్ద నోటు. నోటు ఎందుకు తెచ్చారు? స్వాతంత్ర్యానికి ముందే ఇంత పెద్ద నోటును చలామణిలోకి తీసుకురావడం గొప్ప విషయమనే చెప్పాలి. ఇంత పెద్ద నోట్లు చలామణిలోకి రావడానికి కారణం ఏంటో తెలుసా? ఈనోటు ప్రధానంగా వ్యాపారులు, వ్యాపారవేత్తల కోసం అధిక విలువైన లావాదేవీల కోసం ప్రవేశపెట్టినట్లు తెలుస్తోంది. 1957లో దేశంలో 25పైసలు, 50పైసలు ప్రవేశపెట్టారు. అయితే బ్రిటిష్ ప్రభుత్వం 1954లో ఈనోటు చలామణిని నిలిపివేసింది. హోర్డింగ్‌ను ఎదుర్కోవడం, బ్లాక్‌మార్కెట్ కార్యకలాపాలను అరికట్టడమే దీనిని మూసివేయడం ఉద్దేశ్యమని ప్రభుత్వం పేర్కొంది. నిజానికి, రెండవ ప్రపంచ యుద్ధం ప్రారంభమైన తర్వాత, దేశవ్యాప్తంగా హోర్డింగ్ సంఘటనలు పెరుగుతున్నాయి. అయితే, 1946 జనవరిలో, ప్రవేశపెట్టిన ఎనిమిది సంవత్సరాల తర్వాత, బ్రిటిష్ ప్రభుత్వం రూ.10,000 నోటును ఉపసంహరించుకోవాలని నిర్ణయించింది. రెండవ ప్రపంచ యుద్ధం సమయంలో పెరిగిన హోర్డింగ్, బ్లాక్ మార్కెటింగ్ కార్యకలాపాలపై ఆందోళనల మధ్య ఈ చర్య తీసుకుంది. అధిక విలువ కలిగిన నోట్ల రద్దు ఈ సమస్యలను అరికట్టేందుకు దోహదపడుతుందని ప్రభుత్వం భావించింది. దీనితో పాటు రూ.5000 నోటు కూడా చెలామణిలోకి తీసుకువచ్చారు. అయితే ఇది 1978లో మరోసారి నిలిపివేశారు. ఈసారి కూడా బ్లాక్‌మార్కెటింగ్‌ను అరికట్టాలన్నదే ప్రభుత్వం ఉద్దేశం. అందుకే ఆ నోట్లను రద్దు చేసింది ప్రభుత్వం. పెద్ద నోట్లు కావడంతో సాధారణ ప్రజలు వీటిని వినియోగించలేరు. ప్రధానంగా వ్యాపారులు వీటిని వినియోగించారు. భారతీయ రిజర్వ్ బ్యాంక్ డేటా ప్రకారం, ఆ సమయంలో ఈ నోట్ల మొత్తం విలువ సుమారు రూ.7,144 కోట్లు.దేశంలో ఈ నోట్లను మళ్లీ చలామణి చేసే అంశాన్ని పరిశీలించారు. రఘురామ్ రాజన్ కమిటీ వారిని వెనక్కి తీసుకురావడాన్ని పరిశీలించాలని సూచించింది. అయితే భారత ప్రభుత్వం ఈ సూచనను అంగీకరించలేదు.




## సిఎన్‌జి కార్లకు యమా డిమాండ్!

**న్యూఢిల్లీ, డిసెంబరు 10:** ఇప్పటికే ఇవికార్లు ప్రజాదరణ పొందినా సీఎన్‌జీ కార్ల అమ్మకాలు కూడా బాగా పెరిగాయి. సీఎన్‌జీ అనేది ఐసీఈశక్తితో నడిచే వాహనాలలో మరింత పర్యావరణ అనుకూలమైన ఎంపిక. అయితే సీఎన్‌జీ కార్లు పెట్రోల్ కార్లల్లా సులభంగా అందుబాటులో లేవు. భారతీయ ప్యాసింజర్ వాహనాల మార్కెట్‌లో కొన్ని ఎంపికలు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. ఈ నేపథ్యంలో సీఎన్‌జీ పెట్రోల్, డీజిల్ కార్ల మధ్య ప్రధాన తేడాలను తెలుసుకుందాం. ఉద్గారాలు, మైలేజ్, ఇంజిన్ జీవితకాలం తక్కువ ఉద్గారాల విడుదలతో పాటు మెరుగైన మైలేజీ సీఎన్‌జీ వాహనాలను యూజర్లకు మరింత చేరువ చేస్తున్నాయి. ఇది మార్కెట్లో అత్యంత పరిశుభ్రమైన శిలాజ ఇంధనం, పెట్రోల్ లేదా డీజిల్ వంటి ఇతర పునరుత్పాదక ఇంధన వనరుల కంటే చౌకగా వస్తుంది. సగటున పెట్రోల్ కార్ల కంటే సమానమైన ఇంధనంతో సీఎన్‌జీతో నడిచే కార్లు 25 శాతం ఎక్కువ దూరం ప్రయాణించగలవు. క్లీనర్ బర్నింగ్ ఇంధనం కారణంగా పెట్రోల్ కార్లతో పోల్చినప్పుడు సీఎన్‌జీ కార్లు ఎక్కువ ఇంజిన్ జీవితకాలాన్ని అందిస్తాయి. దీని వల్ల ఇంజన్ తక్కువ అరిగిపోతుంది. నిర్వహణ పెట్రోలు ఇంజిన్లు సాధారణంగా సీఎన్‌జీ ఇంజిన్ల కంటే తక్కువ ఖర్చుతో ఉంటాయి. సీఎన్‌జీ ఇంజన్లు ఉన్న కార్లను రిపేర్ చేయడానికి ప్రత్యేక పరికరాలు అవసరం. సీఎన్‌జీ ట్యాంకులు అదనంగా తనిఖీ చేయాలి. అందువల్ల సీఎన్‌జీ కార్లకు నిర్వహణ సమస్యలు ఎక్కువ. పెట్రోల్ కార్ల నిర్వహణకు మెకానిక్‌లు ప్రతిచోటా అందుబాటులో ఉంటారు. అయితే సీఎన్‌జీ మెకానిక్‌లు అంతలా ఉండదు. అందువల్ల నిర్వహణ అనేది భారం అవుతుంది.




## పెరిగిన విద్యుత్ వినియోగం..

**ముంబై, డిసెంబరు 10:** గత సంవత్సరంతో పోలిస్తే నవంబర్‌లో భారతదేశ విద్యుత్ వినియోగం 5.14 శాతం పెరిగి 125.44 బిలియన్ యూనిట్లకు (బియు) చేరుకుంది. నవంబర్ 2023లో ప్రభుత్వ డేటా ప్రకారం విద్యుత్ వినియోగం 119.30 గిగావాట్లు. ఒక రోజులో అత్యధిక సరఫరా (పీక్ పవర్ డిమాండ్ మెట్) కూడా 2024 నవంబర్‌లో 204.56 గిగావాట్ల నుండి 207.42 జిడబ్ల్యూకి స్వల్పంగా పెరిగింది. గరిష్ట విద్యుత్ డిమాండ్ ఈ ఏడాది మేలో ఆల్ టైమ్ గరిష్ట స్థాయి 250 గిగావాట్లకు చేరుకుంది. రాత్రి సమయంలో ఆల్ టైమ్ హై పీక్ పవర్ డిమాండ్ 243.27 గిగావాట్లు సెప్టెంబర్ 2023లో నమోదైంది. ఈసంవత్సరం ప్రారంభంలో విద్యుత్ మంత్రిత్వ శాఖ మే నెలలో పగటి పూట 235 గిగావాట్లు సాయంత్రం వేళల్లో 225 గిగావాట్లు జూన్‌లో పగటిపూట 240 జీడబ్ల్యూ, సాయంత్రం వేళల్లో 235 గిగావాట్లు గరిష్ట విద్యుత్ డిమాండ్‌ను అంచనా వేసింది. ఈ వేసవిలో గరిష్ట విద్యుత్ డిమాండ్ 260 గిగావాట్లకు చేరుకోవచ్చని మంత్రిత్వ శాఖ అంచనావేసింది. అయితే,మంచివాణిజ్య, పారిశ్రామిక కార్యకలాపాలతో పాటు ఉష్ణోగ్రత తగ్గడం వల్ల రాబోయే రోజుల్లో విద్యుత్ వినియోగానికి డిమాండ్ స్థిరంగా ఉంటుందని వారు చెప్పారు.



## ఫ్రెషర్లకు ఆఫర్ లెటర్ల వెల్లువ


**న్యూఢిల్లీ, డిసెంబరు 10:** దేశంలోని పలు టెక్ కంపెనీలు యువ నిపుణుల (ఫ్రెషర్లు) నియామకానికి ఆసక్తి కనబరుస్తున్నాయి. పెరుగుతున్న సాంకేతిక అవసరాల నేపథ్యంలో ఈట్రెండ్ ఊపందుకుంది. దాదాపు 74 శాతం కంపెనీలు ఇదే విధానం అనుసరిస్తున్నాయి. దీనివల్ల చదువుకున్న పూర్తయిన వెంటనే యువతకు ఉద్యోగావకాశాలు లభిస్తాయి. తద్వారా జీవితంలో స్థిరపడటానికి, ఉన్నత స్థాయికి చేరుకోవడానికి అవకాశం కలుగుతుంది. ఇటీవల విడుదలైన ఓ సర్వేలో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. వరుసలో ముందున్నాయి. స్టాక్ డెవలప్‌మెంట్, ఎస్ఈవో నైపుణ్యం, డిజిటల్ సేల్స్ తదితర ఆదునిక డిజిటల్ నైపుణ్యాలు కలిగిన వారికి అవకాశాలు విపరీతంగా పెరిగాయి. యువ నిపుణులకు ఉద్యోగాలు కల్పించేవాటిలో ఇ-కామర్స్ సంస్థలు, టెక్ స్టార్టప్ లు ముందున్నాయి. ఈ



దేశంలోని పలు కంపెనీలలో యువ నిపుణుల నియామకాలు జోరుగా జరుగుతున్నాయి. దాదాపు 74 శాతం కంపెనీల యజమానులు వీరిపై ఆసక్తి చూపుతున్నారు. ప్రతి ఏటా ఈ నియామకాల శాతం పెరుగుతోంది. గతేడాదితో పోల్చితే ఈ సారి నాలుగు శాతం పెరిగింది. ఇ-కామర్స్, రిటైల్, ఇంజినీరింగ్ తదితర రంగాలలో ఉద్యోగాల కోసం ఎదురు చూసే యువతకు మంచి అవకాశాలు పెరిగాయి. పెరుగుతున్న టెక్నాలజీకి అనుగుణంగా వివిధ నైపుణ్యాల కలిగిన ఉద్యోగుల అవసరాలు కంపెనీలకు పెరిగాయి. వాటికి అనుగుణంగా నిపుణులను నియమించుకునేందుకు వివిధ కంపెనీలు ఎదురు చూస్తున్నాయి. దీంతో కళాశాలనుంచి బయటకు వచ్చే యువతకు స్వాగతం పలుకుతున్నాయి, బెంగళూరు, ముంబై, చెన్నై తదితర నగరాల్లో ఈ రంగాలకు సంబంధించిన దాదాపు 62శాతం యజమానులు తమ కంపెనీలలో ఫ్రెషర్లకు అవకాశాలు కల్పించేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఇంజినీరింగ్, రిటైల్ రంగాల్లో యువతకు అవకాశాలు పుష్కలంగాఉన్నాయి. వీటిలో దాదాపు 54శాతం యజమానులు యువ నిపుణుల కోసం ఎదురుచూస్తున్నారు.

## ఎటిఎంల నుంచి పిఎఫ్ విత్‌డ్రా

**న్యూఢిల్లీ, డిసెంబరు 10:** ఉద్యోగులు పదవీ విరమణ తర్వాత నిరంతర ఆదాయం కోసం వారి ఉపాధితో పాటు ఇపిఎఫ్ఒలో పెట్టుబడి పెట్టే అవకాశం ఉంది. ఇపిఎఫ్ఒలో పెట్టుబడి పెట్టిన మొత్తంలో కొంత భాగాన్ని పదవీ విరమణ తర్వాత పెన్షన్‌గా అందుకుంటారు. ఇప్పుడు ఇపిఎఫ్ఒ నియమాలు మారవచ్చు. ఈ మార్పు తర్వాత పెట్టుబడిదారులు చాలా ప్రయోజనం పొందుతారు. ఇపిఎఫ్ఒ 3.0ని తీసుకురావాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఇదిఅమలులోకి వచ్చిన తర్వాత ఇపిఎఫ్ఒ నియమాలలో చాలా మార్పులు ఉంటాయి. ఈ మార్పుల తర్వాత పెట్టుబడి దారులు ప్రావిడెంట్ ఫండ్స్ నుండి ఉప సంహరించుకోవడం, పెట్టుబడి పెట్టడంలో మరింత సులభతరం కావచ్చు. ప్రస్తుతం ఉద్యోగులు తమ జీతంలో 12శాతాన్ని మాత్రమే ఇపిఎఫ్ఒకు చేరుతుంది. నివేదికల ప్రకారం ఇపిఎఫ్ఒ 3.0 ప్రాజెక్ట్ అమలు చేస్తే ఉద్యోగులు తమ సహకారం వాటాను కూడా పెంచుకోవచ్చు. అంటే అతను 12శాతం కంటే ఎక్కువ పెట్టుబడి పెంచుకోవచ్చు. చాలామంది ఇపిఎఫ్ఒ ఉద్యోగులు 12 శాతం కంటే ఎక్కువ పెంచుకోవాలని భావిస్తుంటారు. కానీ పరిమితి కారణంగా అలా చేయలేకపోతున్నారు. అయితే ఇపిఎఫ్ఒ 3.0 ప్రారంభించిన తర్వాత వారి కోరిక మేరకు పెట్టుబడి పెట్టవచ్చు. ప్రావిడెంట్‌ఫండ్ నుండి పాక్షిక ఉపసంహరణలు చేయడంలో ఇబ్బంది ఎదుర్కొంటున్న వారి కోసం ఇపిఎఫ్ఒ 3.0 అమలు తర్వాత ఉద్యోగులు ఏటీఎంల ద్వారా ప్రావిడెంట్‌ఫండ్ నుండి డబ్బునుతీసుకోవచ్చు. ఈనిబంధన అమలులోకి వచ్చిన తర్వాత పీఎఫ్ ఖాతా నుంచి డబ్బును విత్‌డ్రా చేయడం సులభం అవుతుంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14